
UNIVERSAL
LIBRARY
OU_204623
UNIVERSAL
LIBRARY



శ్రీ వేమనయోగి



శ్రీరామ-నృసింహ మూర్తులు

శ్రీవ దృష్ట్రక్ర దార్తిసంహరణక్ర ద్యోగో యయో ర్వర్తతే
లోకారాధనతత్పరా ఖలజనవ్యాపాదనవ్యాపృతా



శ్రీరామ నృసింహమూర్తి కవులు.

లోకేఽస్మి న్నవతేరతు స్సుమహితా శాంతోగ్రరూపా చ యా
తా శ్రీరామ నృసింహ మూర్తి విలస త్సజ్జా జయే తేతరామ్॥



I have the pleasure to enrol Sri. Gandham Sreeramamurty and Sri.Irrinki Narasimhamurty who are popularly known as " Sreerama Narasimha Murty Kavulu " as our Court Poets. Hereafter they are entitled to the privileges of our Court.

Gadwal,
1-3-1945.

Youvaraja Saheb of Gadwal.
(For Maharani Saheba of Gadwal

విజ్ఞప్తిః

వేమన జీవిత సంగ్రహః

పురాకిల వేమనాఖ్యో మహాయోగీ సుబోధాంధ్రభాషాయాం పద్యరూపేణ ఐహికాముష్మికవిషయాన్ సర్వాన్ మానవలోకాయ సమ్యక్ న్యబోధయత్. తాన్యేవపద్యాని 'వేమగీతా' ఇత్యాఖ్యయా గ్రథ్యా ద్యాం వాచ్యాం అనుష్టుప్ ఛందసా ఆవాభ్యా మనూదితాని. ఆంధ్రభాషాయాం "అన్న" ఇతిపద మాదృతి సూచకమ్. తతో వేమః "వేమన్న" ఇతి ప్రథితో బభూవ. "వేమన" ఇతి చ తద్రూపాంతర మస్తి. వేమనకవి రాంధ్రదేశే కొండవీడునామ్నిపట్టణే క్రీ॥ శ॥ చతుర్దశ శతాబ్దే నందన కార్తికశుక్ల పౌర్ణమాస్యాం షడశీత్యుత్తర త్రయోదశశతతమవత్సరా దారభ్య షణ్ణవత్యుత్తరత్రయోదశ శతతమవత్సర పర్యంతం కొండవీడు రాజ్యం పాలయతః కొమరగిరి వేమభూపాలాత్ మల్లమాంబారాజ్ఞ్యాం తృతీయపుత్రో ఽ జని. అయమేవ షణ్ణవత్యుత్తరత్రయోదశ శతతమవత్స రాదారభ్య చతుర్వింశత్యుత్తర చతుర్దశ శతతమ వత్సరపర్యంతం రాజ్యం పరిపాలయతః అనవేమ మహీపాలస్య కనిష్ఠసోదరో భూత్వా బమ్మెర పోతనామాత్యస్య సహాధ్యాయీసన్ సహజ పరిణయా విభ్రాజమానః సోమశేఖరాఖ్యగురుశుక్రూషయా సంస్కృతాంధ్ర భాషాసాహితీ మనర్గళాం సంపాద్య వివిధరాజభోగా ననుభూయ స్వసమక్షమేవ వింశతి హాయనేషు సంవృత్తం రాజ్యపతన ముద్వీక్ష్య మనఃపరిపాకేన పురాకృత సుకృత విశేషేణ చ సంభూతసమగ్రవైరాగ్యః కాలవశాత్ ఘటనా వశాచ్చ హృదయ కుహరోత్థితం భావోద్రేకమేవ పద్యరూపేణ వ్యక్తీ కుర్వన్ సహస్రశః పద్యా న్యుపగీయ అంతే కటారుపల్లీనామ్నిగ్రామే శార్వరీ చైత్రశుక్ల నవమ్యా మష్టషష్టివర్షీయః భౌతికశరీర ముత్సృజ్య సం పాప్తేతి ప్రతీతిః"

సాహితీ - తద్వ్యాప్తిశ్చ

సంస్కృతీయా రాట్ పాలకశబ్దా వాంధ్రభాషాయాం "రెడ్డి, కాపు" ఇతి వ్యవహృతౌస్తః. తతఏవ పర్వతకుటుంబగతాః "భూపాల్" ఇతి బిరుదనామ్నా వ్యవహ్రియంతే. కొండవీడు సంస్థానే ఏతద్వేమనవంశీయానాం భూపాలకనామవ్యవహృతిః వేమభూపాల్, కృష్ణరామ భూపాల్ ఇత్యాదినామభిః వ్యక్తీక్రియతే. వేమన కుటుంబస్థః పెదకోమటి వేమనాఖ్యః శృంగారదీపికా సమాఖ్యాం అమరుకకావ్యస్య సంస్కృత వ్యాఖ్యాం సప్తశతీ సారనామకం గాథాసప్తశత్యనువాదం చ వ్యరరచత్. అస్య పెదకోమటి వేమనాఖ్యస్య జీవిత చరిత్రం వేమభూపాలీయ నామాంతరేణ పర్థితం పార్వతీ పరిణయాఖ్య సంస్కృతనాటకకర్తా వామనభట్టనామధేయేన విరచితమ్. తథా కుమారగిరి భూపాలః వసంత రాజ్యాభిధేయం సంస్కృతకావ్యం విరచయామాస. కుమారగిరే ర్జామాతా కాటయవేమనాభిఖ్యః కాళిదాస రూపకానాం వ్యాఖ్యాం విలిలేఖ. తతః ఏతత్ కొండవీడు రెడ్డి సంస్థానాధీశాః సంస్కృతాంధ్రయోః కృతికర్తారః కృతిభర్తారశ్చ బభూవురితి వ్యక్తమేవ. తస్మాత్ వేమన యోగీచ సంస్కృతాంధ్ర భాషాద్వితయే ఒపి విద్వానితి వ్యక్తిః నిర్వివాదైవ. అతఏవ ఎఱ్ఱాప్రగ్గడ శ్రీనాథాద్యాంధ్ర కవివరేభ్య ఏతత్సంస్థాన మాశ్రయ మదాత్. వేమనకవి రాంధ్రవాఙ్మయచ్ఛందసి సంస్కృత వాఙ్మయగతానుష్టుప్ ఛందస్తులితేషు లలితేషు విశాలభావకలితేషు ఆట వెలది నామకపద్యేషు అనుపమవేదవాక్యాని పరికటికృత్య స్వకీయాం ప్రతిభా మాంధ్రలోకే పాచీకటత్. కేవలపారిభాషికపదగూఢం సర్వోపనిషత్సారం వేదాంతశాస్త్రం సర్వసాధారణ వ్యవహారభాషాయాం వ్యక్తీకృత్య మహోజనాదృతిం ప్రాప. వేమనకవేః రచనాయాం తత్ర తత్ర "మానినీ మనోజమందిరానందైక లోలుడు, ఊర్ధ్వలోకసుఖము, ఆభిజాత్యమదము, విశ్వదాభిరామ" ఇత్యాదయ స్సంస్కృతపదప్రయోగా

స్సంతి. తథాపి ప్రాయశః సంస్కృతభగవద్గీతేవ ఆంధ్రభాషాయాం సర్వ సుబోధఫణిత్వా వేమనకవితా రాజతే. అపి చ తత్ర తత్ర జ్ఞ-ంక, అ-ప్రాణ, ఋగ్యజు-యోగ్య, ఇత్యాది లాక్షణికాః యతివిశేషా స్సంతి. ప్రకృతిరూపయోః గృహగేహశబ్దయోః వికృతా "గీము" ఇతి వ్యవహృతిరే వాస్తి. కింతు వేమనకవిః "గురము" ఇతిచ వ్యాజహార. ఏవమాది విషయాః పాఠకానాం సర్వత్ర విశదా భవంతి.

వేమనాఖ్యో మహాయోగీ "కుతోజని? కస్యాం భాషాయాం గీతాలాప మకరోత్?" ఇత్యేవం రూపేణ వివాదేనాలమ్. తద్గీతాసారప వాస్మాభిః ఆస్వాద్యః. వేమనకవినాశుధారయా తాంతాం పరిస్థితి మనుసృత్య సద్యఏవ గుంఫితాని పద్యాని లేఖనసౌకర్యరహితే తస్మిన్ కాలే కేవలభావకుసుమసౌరభాభ్రూణలోలుపశిష్యాశయః కి యన్మాత్రం నిర్దుష్టం ధారయితుం శక్నువంతి? విచింతయంతు. కేచన ఏతన్నగ్నసత్య మనాలోచయంతః 'వేమస్య భావభాషాదయః న సమీచీనాః' ఇతి వృథా తన్నిందయా తృప్తిమంతో దృశ్యంతే. సర్వ మేత దహం మమేత్యను సంధానసహిత మేవ. "తత్ మమేత్యనుబంధ మసజ్జడదుఃఖాత్మకం శవ రూపంచ,అహమిత్యేతత్ వస్తు సత్యజ్ఞానాసందాత్మకం శివరూపం చ"ఇత్యేవ వేమనయోగీ ముహుర్ముహుః స్వప్రోక్తపద్యేషు ప్రతిపాదయామాస. మంగళపదపర్యాయశివశబ్దవ్యాహృత్యా జాతిమతాతిగం వేమనయోగినం శైవమతస్థం మత్వా కేచన నిందంతి. వినాఫలాపేక్షయా పరసంతుష్టి మనుద్దిశ్య పరాభిప్రాయదాస్య మనవలంబ్య అస్థిరబాహ్యసౌఖ్య మతీత్య శాశ్వతాంతరసౌఖ్యమేవ వాంఛతః అధ్యాత్మగీతికాం గాయతః కవి కోకిలస్య లోకకృతదూషణ భూషణాదిభిః కావాహానిః? కోవాలాభః?

ఆంధ్రపదేశే సమ్యగాంధ్రసంస్కృతభాషానుభూతి మర్జిత్వా భక్తిజ్ఞానఘనౌ ప్రశస్తపదపద్యకవీభూత్వా 'స్వయంతీర్ణః పరాం స్తారయే,' దితి న్యాయానుసారేణ స్వయంతీర్ణా లోకే సూక్తిబీజవిక్షేపం కృత

వంతో త్యాగయ్యవేమననామధేయో సర్వేషామపి చిరస్మరణీయో. "త్యాగయ్యః నారదాంశసంభూతః వేమనః సనత్కుమారాంశసంభూతః" ఇతి ప్రతీతిరప్యస్తి. త్యాగయమహాత్మనః పదసాహిత్యే కేవల గానకళా రిరంసుభ్యో గాయకజనేభ్యో ఽపభ్రంశరూపం ప్రాపితే అధునికాః సంస్కృతాంధ్రభాషావేత్తారః తన్నిర్దుష్టం కృత్వా సరోపనిషత్సారమితి జుఘుషుః. పదసంఖ్యాపి షోడశసహస్రపరిమితా లబ్ధా. వేమనయోగిన స్సాహిత్యమపి తథైవ విభ్రంశిత మభూత్. ప్రకీ॥ శ॥ పంచవింశత్యుత్త రాష్టాదశశతతమవత్సరాదారభ్యైవ మహతాం యత్నేన "వేమనాథ్యో మహాయోగీ కవిః పండితశ్చ" ఇతి లోకే పరిచితో ఽభూత్. వేమనకవేః పద్యాని ద్రావిడకర్ణాటాంగ్లప్రభృత్యాది భాషాసు పరివర్తితా న్యభూవన్. శ్రీమతాం సి. పి. బ్రౌన్, క్యాంబిల్, మాక్లీన్, త్యాగరాయశెట్టి కంపెనీ, వావిళ్లకంపెనీ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, వెంకట పార్వతీశ్వరకవులు, శేషాద్రిరమణకవులు, వరదాచార్యులు, వంగూరి సుబ్బారావు, కట్టమంచి రామలింగారెడ్డి, కూర్మా వెంకటరెడ్డినాయుడు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ప్రభృతీనాం ఆంధ్రభాషాభిమానినాం మహా త్మనాం మహోద్యమేన వేమనకవిసాహితీమహిమా అస్మద్దృష్టిపథం ఆజగామ. వేమనపద్యాని పంచసహస్రాణి లబ్ధా ని. వ్యావహారిక్యా మభివ్యక్తాని మహాత్మనాం వాక్యాని సంస్కృతభాషాయాం పరివర్తితాని గణ్యతాం యాంతి. తతః తేషు ప్రతిసహస్రం సంస్కృత్య సంస్కృత భాషాయా మనుష్టుప్ఛందసా లోకే ప్రకటయితు మావయో స్సంకల్పోఽజని.తదనుసారేణ వేమగీతాయాం ప్రథమసహస్రం ప్రకటయ్య మహాజనేభ్య స్సమ్యగర్పితమ్. తతత్ ప్రథమసహస్రస్య శ్రీవావిళ్ళ ముద్రణాలయోదిత గ్రంథస్య మాతృకాత్వేన గృహీతః. కృపయాయది సహృదయాః అత్రత్యాన్ గుణదోషాన్ సూచయేయుః తర్హి ద్వితీయ ముద్రణే ద్వితీయసహస్రే చ తత్సూక్త్యనుసారేణ సంస్కర్తుం యతిష్యావహే.

పంచదశ శతాబ్దానంతరం మల్లాణచరిత్రకర్తా ఎడపాటి ఎఱ్ఱా ప్రగ్గడః ఏకామ్రలింగశతకకవిర్నఱ్ఱణాః తోభ్యచరిత్రకర్తా పింగళి ఎఱ్ఱనార్యః అన్యవాదకోలాహలగ్రంథకర్తా శివయోగీంద్రః నాగరఖండ రచయితా తురగారామకవిః ఇత్యాదయః కేచన ఆధ్యాత్మిక కవయఏవ స్వస్వగ్రంథాదౌ వేమనకవిం తుష్టువుః. శృంగారప్రబంధకవయస్తు న తథా.

శృంగారకవిస్తు పామరజనగాహ్యం శృంగారరసమే వాభివర్ణ్య తద్రసపిపాసూన్ ప్రభూన్ ప్రజాశ్చ సమాకృష్య ధనం హృత్వా భోగలం పటోభవేత్. ఆధ్యాత్మికకవిస్తు యద్యద్వస్త్వస్తి తత్ర "నిత్యం కి మనిత్యం కి మితి,సత్యం కి మసత్యం కి"మితి చ సవిమర్శం విదిత్వా ఆత్మరతోభూత్వా లోకే సద్రూపం నిత్యరూపం వస్తు ప్రకటయతి. కింతు ప్రభుభిర్వా ప్రజాభిర్వా ధనభోగరూపసంబంధం నేచ్ఛతి. తతః ఆధ్యాత్మికకవిం విజ్ఞాయ ఆదృతవంతః ప్రాజ్ఞా అతివిరళా స్సంతి. తత్రేదం నిదర్శనం పశ్యత. ఆధ్యాత్మికకవిః "యోషిచ్ఛరీరే చక్షుః శ్రోత్రం ఘ్రాణం ఉరః పాణిపాదం ఇత్యాదయః అవయవాః సర్వే మాంసవసాదివికారాః రక్తపూరితాః మజ్జామేదో ఽస్థిశ్లేష్మాదికాసహ్యవస్తుసమవాయసంభరితాః తస్మాత్ త్వం స్త్రీలోలుపో మాభూః" ఇతి విరక్తిమార్గంబోధయతి. శృంగారకవిస్తావత్ "స్త్రియశ్చక్షుషి పద్మపత్రే, కంఠః శంఖసన్నిభః, యానం హంస యానసమానం,వచాం స్యమృతమయాని, అధరోష్ఠలాలాజల మమృతమేవ సైవ తవ ఆరాధ్యదేవతా" ఇతి వర్ణయన్ ప్రాగేవ మోహోద్ధస్వతోనిమగ్నం పురుషం పొనఃపున్యేన మోహే నిమజ్జయతి. సో ఽపి అజ్ఞానాద్ధేతోః తదుక్తి మభినంద్య తస్మైబహుళం విత్తం దత్వా స్వయ మధోగతిం ప్రాప్నుయాత్. అంధః. అంధాశ్రియేణ గర్తే న పతతి కిమ్? విషదిగ్ధస్య నరస్య తిక్తరసః మధురఇవ వర్తతే. తథైవ మోహగ్రస్తస్య లాలాజలం అమృతం కిం న స్యాత్?. స్త్రీణామవయవేషు పద్మపత్ర

శంఖాది ఉపమానవస్తూ న్యారోప్య స్త్రీమోహే సంసక్తో భవతి. న పున స్తేషు రమ్యోపమానవస్తుషు తావన్మాత్ర మానందం ప్రాప్నోతి. అపి చ ఆత్మనోవ్యామోహేన కేవల స్త్రీపురుషవ్యవస్థయా నాతిసంతృప్తః సముద్రపర్వత మేఘచంద్ర గురుబుధాదిష్వపి పుంస్త్వం నదీభూమితారా దిషు స్త్రీత్వం చ ఆరోప్య కథాః నిర్మాయ స్వయం భ్రాంతో భూత్వా లోకం భ్రామయతి. ప్రేమ్ణి సుఖమస్తీతి వదతి. కింతు తత్ప్రేమ స్త్రీపురుష శృంగారక్రీడాసు పరిమితం కరోతి. మాతృప్రేమ విశ్వ ప్రేమాది సహజనిష్కళంకప్రేమ తస్య దృష్టిపథం నాయాతి. వస్తుతః ప్రభవః పండితాశ్చైవ లోకోద్ధరణసమర్థాః యద్యేతే పతితాః భవేయుః తదా లోకస్య అధోగతిం వినా కిమస్తి? బుద్ధాశోకాదీన్ ద్వితాన్ వర్జయిత్వా బహవః ప్రభవః దుర్వ్యసనలోలుపా ఏవేత్యుక్తిః సత్యేతరా న భవతి. యథా పాశ్చాత్యాః భౌతికశాస్త్రజ్ఞానకుశలాః తథా తత్త్వశాస్త్రే భారతీయాః కోవిదాఇతి వచనం వినాధ్యాత్మికకవీన్ కేవలశృంగార కవిభిః వృథారోపిత ప్రభావకవిభిర్వా కథం రూఢం భవేత్?

ఆధ్యాత్మికకవిః లోకే రాజాశ్రయ మనాదృత్య దైవమేవ శరణ్య మితి చింతయన్ దైవబలేన విరుద్ధప్రవృత్తి ముపశమయన్ ఆత్మనైవ ఆత్మని రమతే. సామాన్యలౌకికజ్ఞానయుతః ప్రభుర్వా జనోవా లోకా తిగం తం కథం ఆదియతే? ప్రభూణాం మనస్తత్త్వమేవ ఉపలభ్య రచనాం కుర్వతే కవయే ఒనేకాగ్రహారాదిదానైః ప్రభుసత్కార స్సిద్ధ్యతి. లోకపరిపాటి రేతాదృశీ.

వేమనకవిః స్వకవితాయాం సహజోపమాలంకారాదిచమత్కృతిం దర్శయామాస. తథాపి సి. పి. బ్రౌన్‌ప్రభృతిభిః లోకజ్ఞైః రచితాభి రాంగ్లా దివ్యాఖ్యాభిరేవ వేమనకవిః స్వసాహిత్యేనసహ విద్వాధికానాం దృక్పథ మాజగామ. నోచేత్ వేమనసాహిత్యస్య కావాగతిస్స్యా దితి నవిద్మః.

వేమనయోగీ స్వయమేవవక్తా స్వయమేవశ్రోతా చ భూత్వా "సర్వంఖల్విదంబ్రహ్మేతి"సూత్రానుసారేణ జ్ఞానం లోకే సర్వత్ర ప్రకాశయామాస. తతఏవ వేమనపద్యాని ఆత్మబోధామృతరూపాణి సర్వోపనిషత్సారభూతాని సద్యోమోక్షప్రదానీతి చ వ్యవహ్రియంతే.

అపి చ ప్రకృతిపరిశీలనశక్తిః, సృష్టితత్త్వవిజ్ఞానం, శబ్దశాస్త్రపరిజ్ఞానం, భావసంశుద్ధిః, కల్పనాపటిమా, వర్ణనాచాతురీ, ఉపమానసంధానపాటవం, ప్రభుమిత్రకాంతాసమ్మితబోధనం, వాస్తవికస్థితిగ్రహణం, వచస్సౌలభ్యం, సహజధారా, లోకకల్యాణాశయః ఇత్యాదయః అన్యే చ గుణాః కవిజనాశ్రయాః వేమనకవిపుంగవే ద్యోతంతే.

ఏకదా విశ్వమానవహృదయకుహరేషు యో వేదః ఆనందచంద్రికాః ప్రసారయామాస, తస్య ప్రభావః, యశ్చ తదా ప్రతిష్ఠితార్యపవిత్రధర్మవిజయధ్వజః తస్య ప్రభావశ్చ క్రమేణ కాలగర్భే ఽస్తమితోఽభూత్. కేవలపామరజనగ్రాహ్యపౌరాణికాచారా స్సర్వత్ర వ్యాప్తా బభూవుః. తత ఆర్యాణాం ఆధ్యాత్మికశక్తిః పురుషార్థప్రవణతాచ వినష్టాసీత్. తత్త్వజ్ఞానం వినశ్య మిథ్యాజ్ఞానం వవృధే. అన్యోఽన్యసహకారభావేన ప్రకల్పితగురులాఘవభావేనాసూయాపి లోకే ప్రవృద్ధా. ఆత్మతంత్రా యా భారతీయార్యజాతిః పురైకదా యావత్ప్రపంచస్య స్వాతంత్ర్యసందేశ మదాత్, సైవ భావదాస్యవశాభూత్వా నిర్వీర్యాఽభవత్. అనుసూయాతాచారవశాత్ శ్వవృత్తితుల్యా సేవావృత్తిః ఆర్యజాతిం కృపణాం కృత్వా అపయశఃపంకే న్యపాతయత్. భూయః వాస్తవికదివ్యతత్త్వజ్ఞానదీధితయః యదా దిక్షు భాసంతే తదైవ ఆర్యజాతేః దాస్యవిముక్తిః భవతి. తత్త్వ జ్ఞానమేవ పారతంత్ర్యాబ్ధితరణే నౌకాయతే. తస్యవిశేషతః ప్రజాతంత్రేణ ఆలంబనేన భవితవ్యమ్.

అస్య వేమనయోగినః తత్త్వశాస్త్రే మనశ్శుద్ధివిరహితమూర్తిపూజా తీర్థయాత్రా శ్రాద్ధాద్యాచారాణాం చ స్థానం న దృశ్యతే.

వినాదైవోపాస్తిం వినాసత్కర్మాచరణం సాఙ్గాద్దేవపవావతీర్య ప్రజానాం కష్టనష్టాని వ్యుదస్యతీతి అలసానాం మిథ్యావాదస్య ప్రసక్తిర్నాస్తి. సత్యశాంత్యహింసాదయాశౌచ దైవచింతాది సద్గుణానాం నిత్యాచరణే యదా స్థానం కల్పయితుం శక్నోతి, తదైవ తేషాం సార్థకతా భవతీతి పతస్య పరమలక్ష్యమ్. నిఖలప్రాణికోటిషు మానవపవ సత్యాసత్యే వస్తు తత్త్వం చ విమ్రష్టుం సమర్థో బుద్ధిమాంశ్చ ఖలు? ఆత్మనః కష్టకాలే కరావలంబం దత్త్వా ఆనంద భోగానుభూత్యర్థం సర్వవస్తుజాతం కల్పయిత్వా సాహాయ్యం కుర్వతఃవిశ్వస్య విశ్వసాక్షిణః విశ్వేశ్వరస్య కృతజ్ఞతా ప్రదర్శనమేవ మానవస్య నిత్యవ్రతంహి. ఆత్మసాక్షిగురుబోధేన నివృత్తాజ్ఞానతమసః సంతః జ్ఞానభానూదయేన తత్త్వం గృహీత్వా బంధైః దుఃఖైశ్చ విముక్తాః శాశ్వతానంద పరిపూర్ణాశ్చ భవితుం స్వస్వరూపాను సంధానసాధన మేవైత ద్గ్రంథలక్ష్యమ్.

అమలినేన చిత్తేన ఏతద్గ్రంథస్థవిషయాన్ స్వీకృత్య ప్రాజ్ఞాః ఇతోఽధికపవిత్రోద్గ్రంథ రచనాయై ఆవశ్యాః ధృత్యుత్సాహా చికీర్షవః ఆశీర్భిః అనుగృహ్ణంతు భవంత ఇతి బుధాన్ ప్రార్థయావః.

శ్రీరామ నృసింహమూర్తి కవీ.

విజ్ఞప్తి

వేమన జీవిత సంగ్రహము

"వేమన, యను యోగిపుంగవుఁడు వ్యావహారిక ఆంధ్రభాషా పద్యముల సమస్త ఐహికాముష్మిక విషయములను మానవలోకమునకు బాగుగ ప్రబోధముఁగావించెను. ఆపద్యములే 'వేమగీతా' అనుపేర సంస్కృతభాషను అనుష్టుప్ ఛందమున మాచే ననువదింపఁబడెను. ఆంధ్ర భాషయందు "అన్న" అను పదము ఆదృతిసూచకము. అందువలన వేమన్న అని పిలువబడినవాఁడా యెను. 'వేమన' అనియు రూపాంతరము కలదు. వేమనకవి ఆంధ్రదేశమందు "కొండవీడు' అను పట్టణమున క్రీ॥శ॥ 14వ శతాబ్దమందు నందన సం॥ కార్తికశుద్ధ పూర్ణిమనాఁడు 1388 సం॥ మొదలు 1396 సం॥ వరకు కొండవీడు రాజ్యమును పరిపాలించిన కొమరగిరి వేమభూపాలునివలన మల్లమాంబారాణి యందు తృతీయ పుత్రుఁడుగ జన్మించెను. ఈవేమనయే 1396 సం॥ మొదలుకొని 1424 సం॥ వరకు రాజ్యమును పరిపాలించిన అనవేమభూపాలునకు కనిష్ఠసోదరుఁడుగ బమ్మెర పోతనామాత్యునకు సహాధ్యాయిగనుసై సహజమగు ప్రతిభకలిగి సోమశేఖరగురు శుశ్రూషచే అనర్గళముగ సంస్కృతాంధ్రభాషాసాహితి నార్జించి వివిధరాజభోగముల ననుభవించి తన యెదుటవే సుమారిరువది సంవత్సరములలో కలిగిన రెడ్డిరాజ్య పతనము నుద్దేశించి మనఃపరిపాకముచేతను పురాకృత సుకృత విశేషముచేతను పుట్టిన సమగ్రవైరాగ్యము కలవాఁడై కాలవశమునను, ఘటనావశమునను హృదయకుహరమున రేకెత్తిన భావోద్రేకమే పద్యముల రూపమున బయల్వెడల వేలకొలది పద్యములపాడి తుదకు "కటారుపల్లె" అను గ్రామమున శార్వరి సం॥ర వైత్రశుద్ధ నవమినాఁడు 68 సంవత్సరముల వాఁడై భౌతికశరీరమును విడిచి పరమపదమును పొందెనని ప్రతీతి.

సాహితి - తద్వ్యాప్తి

సంస్కృతమందలి "రాట్,పాలక" శబ్దములు ఆంధ్రభాషను "రెడ్డి, కాపు" అని వ్యవహారమునఁగలవు. అందువలన కొండవీడు సంస్థానమందలి ఈవేమన వంశీయులకు "భూపాల్" అను పేరు వ్యవహారమున కలుగుట "వేమభూపాల్, కృష్ణరామభూపాల్" అనునామములచే వెల్లడియగు చున్నది. వేమన కుటుంబమందలి పెదకోమటి వేమన శృంగారదీపికయను పేర అమరుక కావ్యమునకు సంస్కృతవ్యాఖ్యయు, సప్తశతీసారమను పేర గాథాసప్తశతి కనువాదమును రచించెను. 'వేమభూపాలీయ'మను నామాంతరమున ప్రఖ్యాతిచెందిన యీ పెదకోమటివేమన జీవితచరిత్ర ఫార్వతీ పరిణయమను సంస్కృతనాటకము రచించిన వామనభట్టు రచించెను. అట్టులనే కుమారగిరి భూపాలుఁడు వసంతరాజీయ మను సంస్కృతకావ్యము రచించెను. కుమారగిరిఅల్లుడు కాటయవేమన కాళి దాసనాటకములకు వ్యాఖ్య రచించెను. అందువలన నీ కొండవీడు రెడ్డి సంస్థానాధీశులు సంస్కృతాంధ్రముల కృతికర్తలు, కృతిభర్తలు అగుట విశదము. అందువలన వేమనయోగియు సంస్కృతాంధ్రములను నీ యుభయభాషల ప్రవీణుఁడనుట నిర్వివాదమే. అందువలననే ఎఱ్ఱాప్రగ్గడ శ్రీనాథాది ఆంధ్రకవివరుల కీసంస్థాన మాశ్రయమొసగెను. వేమనకవి ఆంధ్రవాఙ్మయచ్ఛందస్సున సంస్కృతవాఙ్మయమున అనుష్టుప్ ఛందము వలె లలితములు విశాలభావకలితములునగు "ఆటవెలది" అనుపద్యముల సాటిలేని మేటివేదవాక్యములఁ బ్రకటించి తనప్రతిభను ఆంధ్రలోకమున వెల్లడించెను. కేవల పారిభాషికపదములచే నిగూఢము, సర్వోపనిషత్సార సమన్వితమునగు వేదాంతశాస్త్రము సర్వసాధారణ వ్యవహారికభాషను వెల్లడించి విబుధుల ఆదరమునొందెను. వేమనకవి రచనయందు అక్కడక్కడ "మానినీమనోజ మందిరానందైకలోలుఁడు, ఊర్ధ్వలోకసుఖము, ఆభిజాత్యమదము, విశ్వదాభిరామ". మొదలగు సంస్కృతపద ప్రయోగ

ములునుకలవు. అయినను తఱచుగ సంస్కృతభాషయందలి భగవద్గీతవలె ఆంధ్రభాషయందు అందఱకుఁ దెలియఁదగుపద్ధతినే వేమనకవితశోభిల్లెను. అక్కడ క్కడ జ్ఞ - ంక, అ - ప్రాణ, ఋగ్యజు - యో గ్య, మొదలగు లాక్షణికములగు యతివిశేషనులును కలవు. ప్రకృతి రూపము లగు గృహగేహశబ్దములు వికృతినిగీము, అని వ్యవహరింపఁబడుచుండెను. వేమనకవి మాతము "గురము" అనియువాడెను. ఈ మొదలగు విష యములు పాఠకులకు నంతట విశదముకాగలవు.

వేమనయోగి ఎక్కడపుట్టెను? ఏభాషను పద్యములుపాడెను? ఇట్టి వివాదముచే మనకుఁ బ్రయోజనములేదు. వానిగీతాసారమే మన కాస్వాదింపందగినది. వేమనకవి ఆశుధారగ నాయాపరిస్థితుల ననుసరించి అప్పటికప్పుడు పొడమినపద్యములు లేఖన సాధనములు లేని యాకాలమున కేవల భావకుసుమ సౌరభము మాత్ర మాఘ్రాణింపఁ జేరిన శిష్యభ్రమరములు నిర్దుష్టముగనెట్లు నిలిపియుంచగల సమర్థత వహించునో యోచింపుడు. కొందఱీ నగ్నసత్యము నూహింపనేరక "వేమనకవి భావభాషాదులు బాగుగలేవు." అని వృథాగా వేమన్నను నిందించుటతోత ృప్తిఁజెందువారును కనబడుచున్నారు. సర్వము అహం, మమ (నేను, నాది) అను వానితో కూడినదియే. అందు మమ (నాది) అనునది అసజ్జడాత్మకశవరూపము, అహం అనునది సత్యజ్ఞానానందాత్మక శివరూపము. అని వేమనయోగి మాటిమాటికి తనపద్యములయం దుద హరించెను. మంగళపదపర్యాయశివశబ్దవ్యాహృతిచే జాతిమతములకు నతీ తుడగు వేమనయోగిని శైవమతస్థుఁడని తదితరులు కొందఱు నిందించు టయుఁగలదు. ఫలాపేక్షలేక పరసంతుష్టి నుద్దేశింపక పరాభిప్రాయదాస్య మవలంబింపక అస్థిరమగు బాహ్యసౌఖ్యముల నధిగమించి శాశ్వతాంతర సౌఖ్యమేవాంఛించి ఆధ్యాత్మికగీతికల నాలపించు కవికోకిలకు లోకకృత దూషణ భూషణాదుల ప్రసక్తియేమి ?

ఆంధ్ర పర్వదేశమున సంస్కృతాంధ్రభాషల పాండిత్యమ
ర్జించి భక్తిజ్ఞానముల ఘనులై ప్రశస్త పదపద్యకవిత్వములఁ దాము
తరించి లోకమును తరింపఁ జేయ సూక్తిబీజముల వెదజల్లిన మహనీయులు
త్యాగయవేమననామధేయులేయని యందఱుకుఁ దెలిసినదే. త్యాగయనాక
దాంశసంభూతుఁడనియు వేమన సనత్కుమారాంశసంభూతుఁడనియుఁ
బ్రతీతియుఁగలదు. మహాత్ముఁడగుత్యాగయ్య పదసాహిత్యము కేవలగాన
రసపిపాసువులగు గాయకజనులచే నపభ్రంశముగాఁ నేటి సంస్కృతాంధ్ర
భాషావేత్తలు దానిని నిర్దుష్టపరుప సర్వోపనిషత్సారమని వెల్లడియైనది.
పదసంఖ్యయు 16 వేలకుమించి లభ్యమైనది. వేమనయోగిపద్యసాహిత్య
మును ఆ విధమునఁనే అపభ్రంశముచెందిన దాయెను. క్రీ॥ శ॥ 1825 సం॥
మొదలుకొని మహనీయుల మహత్తరకృషిచే వేమనయోగియుఁ గవిగా
పండితుఁడుగా లోకమునకుఁ బరిచితుఁడాయెను. వేమనకవిపద్యములును
ద్రావిడ, కర్ణాటక, ఆంగ్ల, ప్రష్యాదిభాషల ననువదింపఁబడెను. శ్రీయు
తులు సి. పి. బ్రౌన్, క్యాంబిల్, మాక్లిన్ త్యాగరాయశెట్టికంపెనీ,
వావిళ్ళకంపెనీ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, వెంకటపార్వతీశ్వర
కవులు, వరదాచార్యులు, వంగూరి సుబ్బారావు, కట్టమంచి రామలింగా
రెడ్డి, కూర్మా వెంకటరెడ్డినాయుడు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ మొద
లగు ఆంధ్ర భాషాభిమానుల మహత్తరకృషిచే వేమనకవి సాహితీమహిమ
మన దృష్టిపథమును పొందెను. వేమనపద్యములును 5 వేలకు మించి
లభ్యమైనవి. వ్యావహారికమున వెల్లడించిన మహాత్ములవాక్యములు
సంస్కృతభాష ననువదింపఁబడి గౌరవముఁ గాంచుచున్నవి. అందువలన
వేమనపద్యములయందలి యొక్కొక్కవేయియు సంస్కరించి సంస్కృత
భాషలో ననుష్టుప్ఛందస్సునఁ బ్రకటించుటకు మాకు సంకల్పము
కలిగినది. దానిననుసరించి "వేమగీతా" ప్రథమసహస్రము ప్రకటించి
బుధవరేణ్యుల కర్పించుచున్నారము. ఈ ప్రథమసహస్ర పద్యములకు
శ్రీ వావిళ్ళ ముద్రణాలయ ప్రచురితగ్రంథమే మాతృకగా గ్రహింపఁ

బడినది. బుధులు దయతో నిందలిమంచిచెడ్డలఁదెలిపిన ద్వితీయముద్రణ మున వారివారి సూక్ష్యానుసారముగసంస్కరించుటకుఁ బ్రయత్నింతుము. 15వ శతాబ్దానంతరము మల్లణచరిత్రకర్త ఎడపాటి ఎల్లాప్రగ్గడ,ఏకామ్ర లింగశతకకర్త లక్ష్మణకవి, తోళ్యచరిత్రకర్త పింగళి ఎల్లనార్యుఁడు, అన్య వాదకోలాహల గ్రంథకర్త శివయోగీంద్రుఁడు, నాగరఖండరచయిత తురగారామకవి మొదలగు ఆధ్యాత్మిక కవులుమాత్రము తమ తమ గ్రంథములమొదట వేమనకవిని స్తుతించిరి. కాని శృంగార ప్రబంధకవులు మాత్రమెవ్వరును నట్లు చేయలేదు.

సాధారణముగ శృంగారకవి సామరజనగ్రాహ్యమగు శృంగార రసమును మాత్రము పర్ణించి శృంగారరసపిపాసువులగు ప్రభువులఁ బ్రజల నాకర్షించి ధనముగుంజి భోగలంపటుఁడగును. ఆధ్యాత్మిక కవిమాత్ర మట్లుగాక నిత్యానిత్యములను సత్యాసత్యములను సవిమర్శముగఁ దెలిసికొని తానానందించి లోకమునకు సద్రూపము నిత్యరూపమునగు వస్తువును ప్రకటించును. కాని ప్రభువులచేత ప్రజలచేత ధనభోగరూప సంబంధమును మాత్ర మిచ్చగింపఁడు. అందువలన నాధ్యాత్మిక కవిని గుర్తించి ఆదరించు ప్రాజ్ఞులు తక్కువగనుందురు. ఆ విషయమున నీ నిదర్శనముఁగాంచుఁడు.

ఆధ్యాత్మికకవి "స్త్రీ శరీరమందలి నేత్రములు, శ్రోత్రములు, ఘ్రాణము, ఉరము, పాణిపాదములు మొదలగు సమస్తావయవములు మాంసవసాదివికారములు, రక్తపూరితములు, మజ్జామేదోస్థిశ్లేష్మాది కాసహ్యవస్తు సముదాయసంభరితములు. అందువలన నీవుస్త్రీలోలుఁడవు కాకుము." ఇట్లు విరక్తిమార్గమును పరిబోధించును. శృంగారకవి అట్లు కాక "స్త్రీ నేత్రములు పద్మపత్రములు, కంఠము శంఖసన్నిభము. నడక హంసనడక, మాటలుఅమృతమయములు, అధరోష్ఠలాలాజలమమృతమే. అందువలన , ఆ నీ ప్రేయసియే నీకారాధ్య ప్రేమదేవత" ఇట్లువర్ణించి అంతకుపూర్వమే మోహసముద్రమునఁ దనంతఁదాను మునిగియున్న

వానిని తిరిగి తిరిగి ముంచును. వాఁడుకూడ అజ్ఞానకారణమున శృంగార కవిమాటల మన్నించి పుష్కలముగ ధనమొసంగి తానుమాత్రము స్వయముగ నధోగతిని బొందుచున్నాఁడు. గ్రుడ్డివాఁడు గ్రుడ్డివాని నాశ్రయించిన గోతిలోపడకుండునా? పాముకాటుతిన్న నరునకు చేదు తీయగానుండునుగదా! అటులనే మోహాగ్రస్తునకు లాలాజల మమృతము కాక మఱేమికాగలదు? స్త్రీ యవయవంబులఁ బద్మపత్రశంఖాది ఉపమాన వస్తువుల నారోపించి స్త్రీ వ్యామోహమున సంసక్తుఁడగును. కాని పద్మాదులగు రమ్యోపమాన వస్తువులయందు మాత్రము అట్టి యానంద మును గాంచఁడు. ఇంకను తనవ్యామోహమునకుఁ గేవల స్త్రీ పురుష వ్యవస్థచే సంతృప్తిఁగాంచక సముద్రపర్వతమేఘచంద్ర గురుబుధాదుల యందు పుంస్త్వము, నదీభూమితారాదులయందు స్త్రీ త్వ ము నారోపించి కథలు నిర్మించి స్వయముగ భ్రాంతుఁడై లోకమును భ్రమిం పఁజేయుచున్నాఁడు. "ప్రేమయందు సుఖముకలదు."అని పలుకునుకాని ఆప్రేమ స్త్రీపురుష శృంగారక్రీడలకే పరిమితముఁజేయును. మాతృ ప్రేమ,పితృప్రేమమొదలగు సహజనిష్కళంకప్రేమలువానిదృష్టిపథమును బొందవు. సర్వసాధారణముగ ప్రభువులు, పండితులుమాత్రమే లోకము నుద్ధరింప సమర్థులు. అట్టి వీరిరువురు పతితులుకాగ నిఁకలోకమున కధో గతికాక మఱేమికాగలదు? బుద్ధుఁడు, అశోకుఁడు మొదలగు నేయల్ప సంఖ్యాకప్రభువులోతప్ప మిగిలినవారందఱు దుర్వ్యసన లోలురనుమాట అసత్యముకాఁజాలదు. పాశ్చాత్యులు భౌతికశాస్త్రమున నెట్లునేర్పరులో అటులనే భారతీయులుఁ దత్త్వశాస్త్రమున పండితు లనుమాట ఆధ్యాత్మిక కవులను తప్పించిన వృథారోపిత పరిభావకల్పితులగు కేవల శృంగారకవులవలన నెట్లు రూఢికాగలదు? ఆధ్యాత్మికకవి లోకమున రాజాశ్రయము నాదరింపక దైవమే శరణ్యమని భావించి దైవబలముచే విరుద్ధప్రవృత్తినుపమింపఁజేసి తనంతఁదానానందించుచుండును. సామాన్య లౌకికజ్ఞానముకల ప్రభువులు కాని పరిజలుకాని లోకాతీతుఁడగు నట్టి

ఆధ్యాత్మికకవిని నెట్లూదరించఁగలరు? ప్రభువుల మనస్తత్త్వము గుర్తించి రచనలు సాగించిన కవు లనేకాగ్రహారాదిదానములఁ బ్రభుసత్కారములఁ బడసిరి. లోకపరిపాటి యీవిధముగనే కనబడుచున్నది.

వేమన తన కవిత్వమున సహజోపమాలంకారాది చమత్కృతులఁ గనబరచెను. అయినను (శ్రీ) సి. పి. బ్రౌన్ మొదలగు లోకజ్ఞులచే రచింపఁబడిన ఆంగ్లాదివ్యాఖ్యలచే వేమనకవి తనసాహిత్యముతో విద్యాధికుల దృక్పథమునుపొందెను. కాదేని వేమన సాహిత్యమునకు నేగతి పట్టియుండెడిదో! వేమన యోగి తానేపలుకువాడుగఁ దానేవినువాడుగను "సర్వంఖల్విదం బ్రహ్మేతి" సూత్రము ననుసరించి జ్ఞానము లోకమంతట ప్రకాశింపఁజేసెను. అందువలననే వేమనపద్యములు ఆత్మబోధామృత రూపములు, సర్వోపనిషత్సారభూతములు, సద్యోమోక్షప్రదములు అని వ్యవహరింపఁబడెను.

ప్రకృతిపరిశీలనశక్తి, సృష్టితత్త్వవిజ్ఞానము, శబ్దశాస్త్రపరిజ్ఞానము భావసంశుద్ధి, కల్పనాపటిమ, వర్ణనాచాతురి, ఉపమానసంధానపాటవము, పరిభుమిత్రకాంతాసమ్మితబోధనము, వాస్తవికస్థితిగ్రహణము, వచస్సౌలభ్యము, సహజధార, లోకకల్యాణాశయము మొదలగు కవిజనాశ్రయములగు ననేక గుణములు వేమనకవిపుంగవునియందుఁ గనబడుచున్నవి.

ఒకానొకప్పుడు విశ్వమానవహృదయకుహరముల నేవేద మానంద చంద్రికలవెదజల్లినదాయెనో దానిప్రభావము, అప్పుడు పరిస్థింపఁబడిన యేయార్యపవిత్రధర్మవిజయధ్వజముకలదో దాని ప్రభావమును, క్రమముగఁగాలగర్భమున నస్తమించినదాయెను. కేవల పామరజన గ్రాహ్యపౌరాణికాచారము లంతటవ్యాపించెను. అందువలన నార్యుల ఆధ్యాత్మికశక్తి, పురుషార్థప్రవణతయు నష్టమైనవి. తత్త్వజ్ఞానమునశించి మిథ్యాజ్ఞాన మభివృద్ధిజెందెను. అన్యోన్యసహకార మంతరించి గురులఘు భావముచే నసూయయు లోకమందభివృద్ధిఁజెందెను. ఏభారతీయార్యజాతి పూర్వమొకప్పుడు అనుభవపూర్వకముగ యావత్ప్రపంచమునకు స్వాతంత్ర్య సందేశమొసంగెనో అట్టి భారతీయార్యజాతి భావదాస్య వశమున నిర్వీర్యమైన దాయెను. అనుసూయాచారవశమున శ్వవృత్తి

తుల్యమగు సేవావృత్తి ఆర్యజాతిని దీనతఁజెందించి అపయశఃపంకమునఁ బడ్రదోసెను. తిరిగి వాస్తవికదివ్యతత్త్వజ్ఞానకాంతు లెప్పుడు దిక్కుల భాసిల్లునో అప్పుడే ఆర్యజాతికి నిజమగు దాస్యవిముక్తి యగును. తత్త్వ జ్ఞానమే పారతంత్ర్యసముద్రముఁదరించుటకు నౌక కాఁగలదు. అట్టి తత్త్వజ్ఞానమునకును విశేషముగ ప్రజాదరణ మాలంబనము కావలసి యున్నది.

ఈవేమనయోగి తత్త్వశాస్త్రమున మనశ్శుద్ధిలేని విగ్రహారాధన, తీర్థయాత్ర, శ్రాద్ధాదికాచారములకుస్థానముకనఁబడదు. దైవోపాసనమాని సత్కర్మాచరణములేక సాక్షాత్ దేవుఁడేయవతరించి ప్రజల కష్టనష్టములఁ బోఁగొట్టఁగలఁడను జడుల మిథ్యావాదమున కిందు పరిసక్తియేలేదు. సత్య శాంతి అహింసా దయాశౌచ దైవచింతాది సద్గుణములకు నిత్యా చరణమున నెప్పుడు స్థానముకల్పించుటకు సమర్థుఁడగునో అప్పుడే ఆ యా సద్గుణములకుఁదగినప్రయోజనమును బడయఁగలఁడని యీగ్రంథము యొక్క పరమలక్ష్యము. నిఖలప్రాణికోటుల మానవుఁడే సత్యాసత్యవస్తు తత్త్వమును విమర్శించుటకు సమర్థుఁడు, బుద్ధిమంతుఁడునుకదా! తన కష్టకాలమునఁ జేయూత నొసగి ఆనందభోగాదు లనుభవించు టకు సమస్త వస్తుజాతమును కల్పించి సహాయపడు విశ్వమునకు విశ్వ సాక్షికి విశ్వేశ్వరునకుఁ గృతజ్ఞత ప్రదర్శించుటయే మానవునకు నిత్య వ్రతముకాఁగలదు. ఆత్మసాక్షిగురుప్రబోధమునఁదొలగింపఁబడినఅజ్ఞానాంధ కారముగల సత్పురుషులు జ్ఞానభానూదయమునఁ దత్త్వమెఱింగి బంధ ములనుండి దుఃఖములనుండి విముక్తులు శాశ్వతానంద పరిపూర్ణులునగు టకు స్వస్వరూపానుసంధాన సాధనమే యీ గ్రంథలక్ష్యము.

మాత్సర్యరహితహృదయముల నీ గ్రంథవిషయములు స్వీకరించి ప్రాజ్ఞులు ఇతో ఽధికపవిత్రోద్గ్రంథ రచనకొఱకు మాకు ధృత్యుత్సాహ ములు కలుగుటకు ఆశీస్సుల ననుగ్రహించిన వారలగురుగాక యని ప్రార్థించుచున్నారము.

శ్రీరామ నృసింహమూర్తి కవులు.

(సంస్కృతమునకు ఆంధ్రానువాదము)

ఆదరోక్తిః

ఇమౌ వేమగీతా రచయితారౌ శ్రీరామ నృసింహాభిధేయౌ శతావధానినౌ (సంస్కృతాంధ్రభాషయోరనర్గళనిరవద్యాశుకవితా ప్రబంధచాతురీధురీణౌ) ఉభయభాషాప్రవీణౌ (ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాచ్యభాషాపట్టభద్రౌ) శ్రీ గద్వాల సంస్థానాస్థానకవివరేణ్యౌ (మహారాజ్ఞ్యాః ఆదిలక్ష్మీదేవ్యాః పరిపాలనకాలే యువరాజాసాహబ్ కృష్ణరాను భూపాలేన గౌరవసమర్పితాస్థానకవియోగ్యతాపత్రౌ) వ్యాసప్రోక్త సంస్కృతభాగవత సంహితాం సలక్షణయా శైల్యా యథాతథ మాంధ్ర భాషాయాం పద్యకావ్యరూపేణ అనూద్య చరితార్థతాం ప్రాప్తౌ వ్యాస ప్రణీత మహాభారతమధ్యభాగస్థితాం భగవద్గీతాం (పూర్వగీతాం. ఉత్తర గీతాంచ) యథావత్ ఆంధ్రభాషాయాం తేటగీతపద్యేషు అనూద్య చ స్వప్రతిభాం ఆధ్యాత్మికానుభూతిం చ ప్రకటయామాసతుః. అపి చ మహాత్మాగాంధీ (పరిపక్వత శ్రీకృష్ణావతారతత్త్వమ్) ఇత్యాఖ్యం ఖండకావ్యం స్వతంత్రభావైః సంస్కృతభాషాయాం విరచ్య స్వకీయం భావగాంభీర్యం సహృదయేభ్యోఽ దర్శయతామ్. ఏవ మేతౌ సహృదయ లోకస్య ఇతః పూర్వమేవ సుపరిచితౌ.

పంచదశశతాబ్దాం ఆంధ్రయోగీ వేమనాఖ్యః స్వకీయయా అనుభూత్యా తత్కాలస్థసాంఘికదురాచారాన్ ఉద్ఘాట్య ఆర్థిక వ్యావహారిక నైతిక ఆధ్యాత్మికాదివిషయాన్ సంస్కరణపూర్వకం యథేచ్ఛ మాంధ్రభాషాయాం ఆటవెలదిపద్యరూపేణ జగౌ. తేషు వేమనకవిగీతేషు ఆటవెలదిపద్యేషు ప్రథమసహస్రం సంస్కృతీకృత్య ప్రకటయ్య చ యావత్పృథివ్యాం చ పి వేమనయోగివరస్య నిరుపమాం ప్రతిష్ఠాం సంపాదితవంతౌ ఇమౌ శ్రీరామ నృసింహమూర్తికవివరౌ అతీవ ప్రశంసనీయౌ.

అనయోః రేవంభూతా వేమగీతా స్థాలీపులాకన్యాయేన మయా పర్యవలోకితా. సంస్కృతభాషాయా మనువదితాయాః ఏతయోః శ్లోమగీతాయాః అనువాదసౌష్ఠవం (సమూలప్రచురణాత్) విజ్ఞానాం విదమేవ భవతి. తతః తదుద్ఘాటన మప్రస్తుతమితి మన్యే. ఇయం వేమగీతా యాసు యాసు భాషాసు వ్యాఖ్యాతా భవతి తత్తద్భాషావేత్తృభిః తత్ర్పతిభాం సువిదితా భవతి. అథ వేమనయోగినో జీవితం,సాహితీ, తదాద్యప్తిః ఇత్యేతే

అన్యే చ అంశాః గ్రంథకర్తృభ్యాం కథితపూర్వా ఏవ. తతః పునరుల్లేఖనం చర్వితచర్వణమేవ స్యాత్. ఏతత్ ప్రథమం శ్లోకసహస్రం ప్రసంగశుద్ధి విరాజమానం సమ్యక్ మనః ప్రవిశ్య మానవం అజ్ఞానాంధతమసాత్ నివర్త్య హృదయపరివర్తనేన సత్పథానుగామినం కర్తుం సర్వదా శక్నోతి ఇత్యుక్తిః నిర్వివాదైవ.

ప్రభావప్రకటనార్థం ప్రగల్భవచాంస్యుక్త్వా వృథా కల్పితబిరుదాని ధృత్వా పామరజనపఠనీయాని యానికానిచిత్ శృంగారికావ్యాని విరచ్య లోలాత్మనః ప్రభూన్ పరిజాశ్చ వశీకృత్య ధనం హృత్వా దురభ్యాసవశంగతానాం శృంగారకవీనాం మధ్యే ఏతాదృశా మాధ్యాత్మికసత్కవీనాం స్థానం నలభేతేతి నగ్నసత్యమేవ. తథాపి పదపద్యకవితయోః భక్తిజ్ఞాననిజానుభూతికలితాధ్యాత్మికతత్త్వ ప్రోత్థితభావతరంగైః ఆత్మానందాయైవ స్వయంగానం కృత్వా ముక్తిపథం గతా ఆంధ్రదేశీయా త్యాగయవేమనాఖ్యా పుణ్యపురుషా భాసేతే. తథైవ ప్రకృతకవి స్వసుఖాయైవ స్వరచనా ఇతి ప్రకటయంతా అచిరాదేవ సంస్కృతాంధ్రయోః అనేకాన్ ఉద్గ్రంథాన్ రచయిత్వా సర్వేషామపి అభినందేయ భవతః. జాతిమతబాహ్యన్యాయధర్మసత్య పరిపాదనాయైవ ఉద్దిష్టః అయంగ్రంథః జనానాంమౌఢ్యతమో నివారయతి. నాత్రసంశయః.

ఆంధ్ర్యాం తత్రాపి వ్యావహారికభాషాయాం పామరజనసుబోధార్థం పండితజనానామపి దురవగాహాని తత్త్వరహస్యాని నిక్షిప్య స్వప్రతిభాం వేమనయోగీ విశదయామాస. వ్యావహారికభాషాతః సంస్కృతానువాదః అతిక్లేశజనక ఇతి తద్విదాం విదితమేవ. తమిమం క్లేశకర మనువాదం శ్రీరామ నృసింహమూర్తికవి సహృదయహృద్యం యథాతథా సాధయామాసతుః ఇతి వక్తవ్యమ్.

తథా చ అనయోః సకలభాగ్యసంధానాయ భగవంతం ప్రార్థయన్ సాంజలిబంధ మేతా అభినందంశ్చ.

J. Narayanaswamy, M. A.,

MAHARAJA'S COLLEGE. VIJAYANAGARAM.

ఓమ్

శ్రీ వేమనయోగీన్ద్రాయ నమః

వేమగీత (ప్రథమసహస్రము)

సమూలము (తెలుఁగువివరణము)

శ్రీ రా మ న్న సిం హ మూ ర్తి క వు లు:

శ్రీ వేమనయోగీన్ద్ర స్తుతి

శ్రీ వేమాహ్వాయ యోగివర్య! పతితా నుద్ధర్తుకామో జనాన్
తత్తాత్పర్యం ప్రతిపాదయ న్సువచనై ర్హృద్యాన్ద్రిపద్యాత్మకై ర్
సందేశం భువి యం త్వ మద్భుత మదాః ప్రాక్ ప్రాక్తమేవాధునా
శ్రీ రామాఖ్యాం గిరి భాషితుం ప్రదిశ నో ధార్ష్ట్యం నమస్తే! నమః.

తా॥ వేమన యోగీంద్రా! పతితులనుద్ధరించుటకొఱకుఁ దత్తాత్పర్యముఁ బ్రతిపాదించుటకునై మనోహరములగు నాంధ్రపద్యముల లోకమునకునీవే యద్భుత సందేశమింతకుపూర్వమిచ్చితివో దానినే యిప్పుడు సంస్కృత భాషలోఁబలుకుటకు (శ్రీరామనృసింహమూర్తికవులమైన) మాకుఁ దగిన దిట్టతనమును బ్రసాదింపుము. నీకిదే నమస్కారము.

శ్రీ మత్సనత్కుమారాంశం వేదవేదాంగవేదినమ్ ।
దిగంబరం కుమారాభం స్తువో వేమాఖ్య యోగినమ్॥

తా॥ సనత్కుమారాంశసంభూతుఁడును, వేదవేదాంగవేదియు, దిగంబరుఁడును, బాలకునివంటివాఁడునునగు వేమన యోగిని స్తుతించెదము.

నైతిక విభాగము

1 ఆత్మశుద్ధిలేని యాచారమదియేల?, భాండశుద్ధిలేని పాకమేల?
/ చిత్తశుద్ధిలేని శివపూజయేలరా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆత్మశుద్ధ్యా వినాచారః పాకో భాండే శుచిం వినా ।
చిత్తశుద్ధ్యా వినా వేమ! శివపూజా నిరర్థికా ॥

తా॥ పరిశుభ్రపరచని పాత్రతోపండిన వంటకములు, హృదయపరిశుద్ధ్యములేనివాని యాచారములు, మనశ్శుద్ధిలేనివాని భగవత్పూజయు

నిష్ప్రయోజనమే సుమా॥ వి॥ అనాచారాత్ భవేద్భ్రష్టః, అత్యాచారేణ మూర్ఖతా, ఆచారవ్యవహారేషు, సమచిత్తోభవే త్సుఖీ॥

2 **నిక్కమైనమంచి నీలమొక్కటెచాలు, తళుకు బెళుకుతాళ్లు తళ్లెడేల?**
చదువఁ బద్య మరయఁ జాలదా యొక్కటి, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏకేనాలం జాతినీలమణినా కిం బహూపలైః?।
రసయుక్తం పద్య మేకం పఠితుం వేమ! యుజ్యతే॥

తా॥ విలువలేని తళ్లెడు కంకరరాళ్ళకంటె అమూల్యమగు నొక్కయింద్రనీలమాణిక్యమేచాలు, అట్లే పనికిమాలిన యనేకపద్యములు చదువుటకంటె సరసమగు నొక్కపద్యము చదువుటకుసరిపోదా? (దీనినిబట్టి వేమనయోగికి పద్యములసంఖ్య పెంచుటకంటె ప్రతి పద్యము పరిపూర్ణ యోజనకరముగా నుండుటయే హితవని తెలియుచున్నది. అందువలన వేలకొలది వేమనపద్యముల యందునను ప్రతిపద్యమునకు విశిష్టతకలదు.)

3 **గాజుకుప్పెలోనఁ గడగుచు దీపంబ, హెట్టులుండు జ్ఞానమట్టులుండుఁ**
దెలిసినట్టివారి దేహంబులందున, విశ్వదాభిరామ వినురవేమ॥

కాచగోళగతో వేమ! యథా దీపో విభాసతే।
తథైవ విదుషాం చాపి జ్ఞానం దేహే ఽవతిష్ఠతే॥

తా॥ గాజుచిమినీలోని దీపపుకాంతి వెలుపల కెట్లుప్రకాశించునో అట్లే జ్ఞానుల దేహములోని ప్రశాంతమగు బ్రహ్మతేజస్సును బయటకు గోచరించుచుండును. వి॥ (భర్తృ) నమశ్శాంతాయ తేజసే(గీత-శం॥భా) తేజః :- త్వగింద్రియవ్యతిరేకేణ ప్రకాశవిశిష్టా యా త్వక్॥

4 **పెట్టిపోయలేని వట్టినరులు భూమిఁ, బుట్టనేమి వారు గిట్టనేమి?**
పుట్టలోనఁ బెదలు పుట్టవా? గిట్టవా?, విశ్వదాభిరామ వినురవేమ॥

దానధర్మ క్రియాహీనైః పుంభి ర్వేమ! నిరర్థకైః।
జాతైః కింవా? మృతైః కింవా? వల్మీకేతు ఘుణైర్యథా॥

తా॥ పుట్టలోఁబెదపురుగులుపుట్టుచుఁజచ్చుచునున్నట్లులోకోపకారులు కాని నరులు లోకమున పుట్టినను చచ్చినను నొకటే॥ వి॥ (శం॥ మణి)

జీవన్మృతః కస్తు? నిరుద్యమోయః 2 ధన్యోఽస్తికో? యస్తు పరోపకారీ॥

5 తాముగన్నవారుఁ దముఁగన్నవారును, జచ్చుటెల్లఁ దమకు సాక్షికాదె?
బ్రతుకుటెల్లఁ దమకు బ్రహ్మకల్పంబులా?, విశ్వదాభిరామ వినురవేమ॥

మృతి స్స్వాపితృపుత్రాణాం సాక్ష్యం భవతి చాత్మనః।
వేమ! నృణాం జీవితాని బ్రహ్మకల్పావధీని కిమ్? ॥

తా॥ తాముకన్న కొడుకులు కూతుళ్ళు, తమ్ముఁగన్న తల్లియుఁ దండ్రియుఁ జచ్చుట తమకు సాక్ష్యములగుచుండ నీక తమ బ్రతుకనేక బ్రహ్మకల్పములుండునని భావించుట యెంతయవివేకము! వి॥ జాతస్య మరణం ధ్రువమ్ 2 అనిత్యాని శరీరాణి విభవో నైవ శాశ్వతః, నిత్యం సన్నిహితో మృత్యుః, కర్తవ్యోధర్మసంగ్రహః ॥

6 ఎఱుకమాలుమనుజుఁ డేమేమిచదివినఁ, జదివినంతసేపె సద్గుణియగుఁ।
గదిసి తామరందుఁ గప్ప కూర్చున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

అజ్ఞ స్స్వధీతిసమయే ద్యోతతే గుణవానివ।
వేమ! పద్మస్యోపరిష్టాత్ నిషణ్ణో దర్దురో యథా ॥

తా॥ అజ్ఞాని చదువుచున్నంతవరకుమాత్రము చెరువులోని తామర యందు కప్పకూర్చున్నప్పుడువలె సద్భావముతో మెలంగును.

7 వేరుపురుగుచేరి వృక్షంబుఁ జెఱచును, చీడపురుగుజేరి చెట్టుఁ జెఱచు,
గుత్సితుండుచేరి గుణవంతుఁ జెఱచురా, విశ్వదాభిరామ వినురవేమ॥

కృమికీటా వధశ్చోర్ధ్వం ధ్వంసేతే వృక్ష మాశ్రితౌ।
తథా నాశయతేఽభ్యేత్య గుణినం వేమ! కుత్సితః ॥

తా॥ క్రింద వేరుపురుగుచేరి మొదలంట పుడుమును పైనచీడపురుగు చేరి యాకులు మొదలగువానిని నాశనముచేయునట్లు దుర్మార్గుడు సన్మార్గునిదరిఁజేరి సమూలముగ నాశనముఁజేయును. వి॥(శం॥ మణి) కిం వా విధేయం విదుషాపరీయత్నాత్? పరసం చ ధర్మం 2 వాసో న సంగ స్సహకై ర్విధేయః? మూర్ఖైశ్చ, నీచైశ్చ,ఖలైశ్చ, పాపైః ॥

ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండుఁ, జూడఁజూడ రుచుల జాడవేఱు
పురుషులందుఁ బుణ్యపురుషులు వేఱయా, విశ్వదాభిరామ వినురవేమ॥

కర్పూరం లవణం చైకరూపం భిన్నా రుచి స్తయోఃl
వేమైవం పుణ్యపురుషాఃపురుషేషు విలక్షణాఃll

తా॥ ఉప్పు, కర్పూరము, ఒకేవిధమగు రూపముఁగలిగియున్నను, వాని వాని రుచులు వేరువేరుగా నుండునట్లు మానవులలో పాపాత్ములు, పుణ్యాత్ములు ఆకారమున నొకేవిధముగానున్నను, వారివారి గుణములచే ప్రవర్తనచే వేరువేరుగనుందురు. వి॥ కాకఃకృష్ణఃపికఃకృష్ణఃకోభేదఃపికకాకయోఃl వసంతకాలే సంప్రాప్తే, కాకఃకాకఃపికఃపికఃll

9 అనువుగానిచోట నధికులమనరాదు, కొంచెముండుటెల్లఁ గొదువకాదు
కొండ యద్దమందుఁ గొంచెమైయుండదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అనానుకూల్యే స్వాధిక్యం నవాచ్యం వేమ! నమ్రతాl
నలోపాయ మహోద్రిఃకిం? నయాతి ముకురేఽల్పతామ్ll

తా॥ కొండ యద్దమందు గొంచెముగఁగన్పించినను దాని గొప్పదన మునకేమియు భంగపాటు కలుగనట్లు మన కనుకూలము కానిచోటఁ దగ్గి యున్నను మనగొప్పదనమునకును భంగపాటు కలుగనేరదు.

10 చంపఁదగినయట్టి శత్రువుచనచేతఁ, జిక్కఁజేసినఁ గీడుసేయరాదు
పాసఁగ మేలుఁజేసి పామ్మనుఁజేచావు, విశ్వదాభిరామ వినురవేమ॥

యదృచ్ఛయా రిపు ర్వధ్య ఆత్మహస్తగతోఽపిచేత్ l
నహింస్యా ద్వేమ! సమ్యక్త్వంగచ్ఛేత్యుక్తిశ్చ తద్వధఃll

తా॥ చంపుటకుఁదగిన శత్రువుచేతికిచిక్కినను చంపకవేఱొమియుఁగీడుఁ జేయక తిరిగి మేలునేచేసి వానికి హృదయపరివర్తనముకల్గించి శత్రు భావముతొలగించి విడిచిన వానికదియే చంపినదానికంటె నెక్కువశాస్తి.

11 తామసించి చేయఁదగ దెట్టికార్యంబు, వేగిరింప నదియు వినమగును
పచ్చికాయఁదెచ్చి పండబెట్ట ఫలమౌనె?, విశ్వదాభిరామ వినురవేమ॥

అవిమృశ్య కృతం కార్యం మౌఢ్యాద్యద్విషమం భవేత్ l
లూనశ్మశ్రులాటు ర్వినాస్యతఃఫలం భవతి వేమ! కిమ్? ll

తా॥ ఏపనియైనను అవివేకముచే తొందరపడి చేయక విమర్శించి చేయవలెను. లేనియెడల పచ్చికాయనుకోసిన ఫలమునకుఁజెడినట్లు ఫలితమును కోల్పోవును. వి॥ (భారవి) సహసా విదధీత న క్రియా,మవివేకఃపరమాపదాం పదమ్, వృణతేహి విమృశ్యకారిణం, గుణలుబ్ధాఃస్వయమేవసంపదఃll

12 **నీళ్ళలోన నోడ నిగిడి తిన్నఁగఁబాఱు, భైట మూరెడైనఁ బారికలేదు**
నెలవుదప్పుచోట నేర్పరికొఱగాఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

జలే ధావతి వేమ! ద్రాక్ నౌ స్థ్సలే సమనాగపి।
అస్థానే తు ప్రవీణోఽపి న కించి దుపయుజ్యతే ॥

తా॥ జలమున ఓడ ఎంతదూరమైన ప్రయాణముచేయును. కాని నీరులేని స్థలమున నొక మూరెడైన వెళ్ళలేదు. అట్లే ఎంత నేర్పరియైనను తనకు అనుకూలముగాని ప్రదేశమున నేమియు చేయఁజాలడు. కాన అందుకు చింతించవలసిన పనియుండదు.

13 **నీళ్లిలోన మొసలి నిగిడి యేనుఁగుఁబట్టు, భైటఁ గుక్క చేత భంగపడును**
స్థానబలముకాని తనబల్మికాదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

జలే గ్రాహో గజం కర్షేత్ స్థలే త్వాకృష్యతే శునా।
తత్ స్థానబలమేవ స్యాత్ వేమ! న స్వీయ మణ్వపి ॥

తా॥ జలమున మొసలి ఏనుగును సైతము లాగివేయఁగలదు. కాని నీటికి వెలుపల కుక్కచేఁ జిక్కుపడిపోవును. తనబలిమి స్థానబలముచేతనే శోభించును.

14 **కులములో నొకండు గుణవంతుఁడుండెనా, కులము వెలయు వానిగుణముచేత**
వెలయువనములోన మలయజంబున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

కులే యద్యస్తి గుణవాన్ తద్గుణై శ్శోభతే కులమ్।
వేమ! చందనవృక్షేణ భాసితం కాననం యథా ॥

తా॥ అడవిలోనొక్క మంచిగంధపుచెట్టున్న అడవికంతకు పరిమళముచే గౌరవము వచ్చునట్లు వంశమునకేయొక్కఁడు గుణవంతుఁడు

బయలుదేరినను వాని మంచిగుణముచే నా వంశమునకంతకు శాశ్వతమ, గౌరవము కల్గును. వి॥ శీలంపరంభూషణమ్ (భర్తృ).

15 పంది పిల్లలీనుఁ బదియు నైదింటిని, కుందరంబు పెట్టుఁ గొదమునొకటి
ఉత్తముఁడగు పుత్రుఁడొక్కఁడు చాలడా?, విశ్వదాభిరామ వినురవేమ

క్రోడీ వేమ! సకృత్సూతే దశ పంచ చ శాబకాన్ ।
కరిచ్యేకం తు కలభం పుంసై కేనాప్యలం సతా ॥

తా॥ పంది ఒకేసారి ఐదు,పది ఇట్లు ఎక్కువపిల్లలనీనును.ఏనుగుఏపఁడ్రెండు సంవత్సరములకో ఒకేయొక్క పిల్లనుగనును. ఏనుగుపిల్లకున్న గౌరవము పఁదిపిల్లలకు రాజాలదు. అట్లే వంశమునకు పేరుతేగల ఉత్తముఁడగు పుత్రుఁడొక్కఁడే పుట్టినను సంతోషించతగినదే. కాని అపరియోజకులగు పెక్కుమంది సంతానముతో ప్రయోజనమేమిటి ?

16 ఎఱుఁగువానిఁదెల్ప నెవ్వఁడైననుజాలు, నొరులకశక్యమె భువిని నోగుఁదెల్ప?
ఏటివంకఁదీర్ప నెవ్వరితరమయా, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానీ సుబోధ్య స్సర్వేషాం నారాధ్యోహి జడ స్తథా ।
కస్సమర్థో వేమ! నదీ వక్రగత్యపనోదనే? ॥

తా॥ నదీప్రవాహము ఒకదరినికోసి మఱియొకదరిని మెట్టవేయును. మఱల ఆ దరినికోసి యీ దరినిమెట్టనేయును. ఆ యేటివంకర ఆయేఱే కూడదీసికొనవలెను, కాని మఱెవరికి శక్యమగును ? అట్లే తెలిసినవానికి నెవరైనఁదెలియఁజెప్పవచ్చును. కాని మూర్ఖునకెవరుతెలియఁజెప్పఁగలరు? వాని మూర్ఖత సరిచేసికొనుట కతఁడే ప్రయత్నించవలెను. వి॥ (భర్తృ) అజ్ఞస్సుఖమారాధ్యః, సుఖతర మారాధ్యతేవిశేషజ్ఞః, జ్ఞానలవదుర్విదగ్ధం, బ్రహ్మాపి నరం నరంజయతి.

17 అల్పుఁడెపుడుఁబల్కు నాడంబరముగాను, సజ్జనుండుఁ బల్కుఁ జల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబుమ్రోగునా?, విశ్వదాభిరామవినురవేమ॥

అల్ప స్సాడంబరం బ్రూతే నసజ్జనస్తు ప్రశాంతతః ।
యథా కాంస్యం నిస్స్వనతే తథా వేమ! న కాంచనమ్ ॥

తా॥ కంచుమోగినట్లు బంగారము మోగదు. అట్లే అల్పుఁడాడం బరముగఁ బేలును. కాని మంచివాఁడు ప్రశాంతముగ సమాధానమిచ్చును.

18 ఓగునోగుమెచ్చు నొనరంగ నజ్ఞాని, భావమిచ్చిమెచ్చుఁ బరమలుబ్ధు
పంది బురద మెచ్చుఁ బన్నీరు మెచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అసాధుం శ్లాఘతే ఽ సాధుఃఅజ్ఞానీ లుబ్ధమేవ చ।
ప్రస్తౌతి సూకరఃపంకం పన్నీరం వేమ నైకదా॥

తా॥ పంది బురదమెచ్చుకొనును. కాని పన్నీరును మెచ్చుకొనదు. అట్లే చెడ్డవాఁడు చెడ్డవానినే మెచ్చును. కాని మంచివానిని మెచ్చడు.

19 గంగపాయుచుండుఁ గదలనిగతితోడ, ముతికివాగు పాయు మోగితతోడ
దాతయోర్చినట్లుధముఁ డోర్వఁగాలేడు, విశ్వదాభిరామ వినురవేమ॥

మంద్రగత్యా వహేద్గంగా మలకుల్యా రవేణ చ।
యథా దాతా తుమావాంత్యాత్ తథా వేమ! న చాధమఃII

తా॥ మురుగుకాలువ హోరుగా ప్రమోతతో ప్రవహించును. గంగా నది లోతుకలిగి ప్రశాంతముగ ప్రవహించును. అట్లే దాతృత్వము లేని వాఁడు కేకలు బొబ్బలువేయును, కాని దాత గాంభీర్యముకలిగి ప్రశాంతముగ నట్టమునకు తట్టుకొని చక్కని సమాధాన మిచ్చును.

20 కానివానిచేతఁ గాసువీసముఁబెట్టి, వెంటఁదిరుగుపెల్ల వెట్టితనము
పిల్లిపట్ట కోడిఁ బిలిచినఁ బల్కునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

విత్తం దత్త్వా ఽ సతే పుంసే మౌఢ్యం తత్ప్రష్ఠగామితా।
వేమాహయాతోఽ పి కిం బ్రూయాత్?మార్జాలో ధృతకుక్కుటఃII

తా॥ కోడినిపట్టుకొన్నపిల్లి మనమెంతపిలిచినను మనపిలుపు విననట్లు మనము చెడ్డవానికి కొంతడబ్బునిచ్చి అది రాబట్టుకొనుటకు వాని వెనువెంట నెన్నిసార్లు తిరిగినను మఱి ప్రయోజనము కనబడదు.

21 పిసినివానియింటఁ బీనుఁగువెడలినఁ, గటువుకోలలకును గానులిచ్చి
వెచ్చమాయెనను చు వెక్కి-వెక్కిడ్చురా, విశ్వదాభిరామ వినురవేమ॥

శవే భూతే లోభిగేహే ధనం దత్త్వాంధనాదయే।
'అహో! మమధనం నష్టమితి' వేమ! ప్రరోదితిII

తా॥ లోభివానియింట నెవరైన చనిపోయినప్పుడు ఆ పీనుగును తీసికొనిపోవుటకు దహనసంస్కారాదులు చేయుటకు కట్టెలు మొదలగు వానికి ధనమీయవలసివచ్చిన, ఆ లోభి చనిపోయిన వ్యక్తినిగుఱించికంటె ధనమయిపోయి నందులకు వెక్కి వెక్కి యెంతకాలమో యేడ్చుచుండును. వి॥ త్రివిధం నరకస్యేదం ద్వారం నాశక మాత్మనః, కామః క్రోధః తథాలోభః తస్మాదేత త్త్రయంత్యజేత్. (గీత)

22 కష్టలోభివాని కలిమికి నాసించి, బడుగువాఁడు తిరుగుఁ బరిణమించు
తిరుఁగువెంట నక్క తగిలినచందంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

దరిద్రోఽనుసరేత్ కాంక్షన్ సంపదం కష్టలోభినః।
వేమానుసృత్య గోమాయుః మేషపృష్ఠం గతో యథా॥

తా॥ గొఱ్ఱెపోతువెంటనక్క, వ్రేలాడుఅవయవమెప్పుడైన క్రిందపడిన పట్టుకొనిపోయి తినవచ్చునని తిరుగుచుండును. అట్లే పేదవాఁడు లోభి ధనమునాసించి వానివెంటవెంట వెట్టిపనులు చేయుచుఁ దిరుగుచుండును.

23 లోభివానిఁజంప లోకంబులోపల, మందువలదు వేఱె మతముగలదు
సైకమడుగ వేగ భగ్గునఁబడిచచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

విషాద్వై ర్లోభినం హంతు మల మస్తి పృథఙ్మతమ్।
స యదాఽ భ్యర్థ్య తే విత్తం వేమాశు మ్రియతే తదా॥

తా॥ పిసినిగొట్టువానిఁజంపుటకు వేఱే విషముమొదలైనవి అవసరము లేదు. వానిని జంపుటకు చక్కనిపద్ధతికలదు. చందా అడిగిన, ఈయవలసివచ్చిన అప్పటికప్పుడు హఠాత్తుగా గుండెఆగి చనిపోఁగలఁడు. మోహ, మద, మాత్సర్యములకు, కామ, క్రోధ, లోభములే పునాదులు. ఈ ఆఱుగుణములు శతృపులవలె వ్యక్తులకు బాధఁగల్గింతునవి.

24 కనియుఁగానలేడు కదలింపఁ డానోరు, తినియు విననఁ లేడు విస్మయముగ
సంపదకలవాని సన్నిపాతకమడి, విశ్వదాభిరామ వినురవేమ॥

శృణ్వ న్నశృణుతే వేమ! పశ్యన్నపి నపశ్యతి।
రుద్ధవక్త్రో ధనీ తిష్ఠేత్ సన్నిపాతజ్వరీ యథా॥

తా॥ సంపదకల లోభి సన్నిపాతజ్వరరోగివలె చూచుచుండియు చూడ లేడు. వినుచున్నట్లుండియు వినలేడు. మోరు మెదపడు.

25 తానుగుడువలేక తగులేది యాప్తులఁ, జేరనీయఁడట్టిజనటిపశువు
చేనిలోన బొమ్మఁజేసి కట్టినయట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వయం నభుఙ్క్తే చాప్తేభ్యో నదదాతీహ యః ఖలః।
స పశు ర్వేమ! సస్యేషు న్యస్తపాంచాలికోపమః॥

తా॥ చేలో దృష్టి దోషము తగులకుండ దిట్టిబొమ్మను భీకర రూపముతో నుంచెదరు. ఆ దిట్టిబొమ్మకు ఆ చేనుతో ప్రయోజనము లేదు. మఱియొకరిని చేరకుండ భయపెట్టును. అట్లే కొంతమంది పశువులవంటి మనుష్యులు తమసుపద తామును అనుభవింపరు. ఆప్తులను చేరనీయరు.

26 పూర్వజన్మమందుఁ బుణ్యంబు సేయుని, పాపి ధనము కాశపడుటయెల్ల
విత్తమురిచి కోయవెదకినచందంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

పూర్వజన్మని యః పుణ్యం నాకరో దిహ వేమ! సః।
నాప్నోతి ధన మన్యుప్తబీజః ఫలమివ ధ్రువమ్॥

తా॥ చేను ఊడ్చక సస్యమును పెంచక ధాన్యమందలి ఆశచే కోతకు కొడవలివేసికొని వెళ్లు పిచ్చివైతువలె పాపి పూర్వమేమియు పుణ్యకార్యములు చేయక అదృష్టము లేక ధనముకొఱకై పలువిధంబుల సంపాదించుటకు ప్రయత్నించును. వి॥ వనేజనే శత్రుజలాగ్నిమధ్యే, మహార్ణవే పర్వతసంకటేచ, సుప్తప్రమత్తంవిషమస్థితంవా, రక్షంతిపుణ్యాని పురాకృతాని॥

27 భూపతికృపనమ్మి భూమిఁజెఱుచువాఁడు, పరిజలయుసురుదాకి పడునుబిదప
ఎగురవేయు బంతి యెందాకనిలుచురా, విశ్వదాభిరామ వినురవేమ॥

కృపాం విశ్వస్య భూపస్య ప్రజాద్రోహీ వినశ్యతి।
కందుకో వేమ! విక్షిప్తః కియత్కాలం వసే ద్భువి?॥

తా॥ ఎగురవేయుబంతి ఎగురవేయచుండిననే వైకెగురుచుండును. లేదా క్రిందపడిపోవును. అట్లే ప్రభువుల అండఁజేరి వారిని మెప్పించుచు సాధారణప్రజకు కీడుచేయుచుండువాఁడు తుదకు ప్రజల యుసురుతగిలి అటు ప్రభుల ఆదరణకు నిటు ప్రజల ఆదరణకుకూడ చెడి నశించును.

28 ఇనుమువిటిగానేని నినుమాయఁ ముమ్మా ఁ, గాచి యతుకఁ నేర్చుఁ గమ్మరీడు
మనసువిటిగానేని మతియంట నేర్చునా, విశ్వదాభిరామ వినురవేమ॥

తప్తాపి ద్విస్త్రి రయో భగ్నం సంధాతుం లోహకారకః।
శక్నోతి న మనో భగ్నం వేమ! సంధీయతే క్వచిత్ ॥

తా॥ కమ్మరి ఇనుపకడ్డీ విరిగిపోయిన రెండుమూడు సార్లైనకాచి శ్రమపడి యేలాగో అతుకఁగలఁడు. కాని ఒకసారి విసుగుచెంది మనస్సు విటిగిన అట్టి మనస్సును నెవ్వడుకాని యెట్టులైనకాని అతుకఁజాలఁడు.

29 నీళ్ళలోనఁ జేప నెటి మాంసమాశకు గాలమందుఁజిక్కి కూలుఁగాదె?
ఆశపుట్టి మనుజుఁ డారీతిఁజెడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

మాంసాకాంక్షీ జలే మత్స్యో బడిశే వేమ! బధ్యతే।
ఆశాపాశశతై ర్బద్ధో వినశ్యతి తథా నరః ॥

తా॥ గాలమందలి ఎఱను ఆశించి నీటిలోని చేప చచ్చుచున్నట్లు దురాశాపీడితుఁడును, ఆశచే ఁబలుపాట్లుపడి నశించుచున్నాడు (వి)ఆశయా బద్ధతే లోకే కర్మణా బహు చింతయా, ఆయుఃక్షీణం న జానాతి తస్మాత్ జాగృత జాగృత. 1 తృష్ణాఽధమయఃస్వర్గపదం కిమస్తి? 2 కో వాదరిద్రోహి?విశాలతృష్ణఃస్, 3 శ్రీమాంశ్చకో? యస్య సమస్తతోషః 4 కింవాఽమృతం స్యాత్ ? సుఖదా నిరాశా 5 శతోర్మహాశ్రుతమో ఽస్తి కో వా ? కామస్సకోపానృతలోభతృష్ణఃస్॥ శం॥ మణి॥

30 నరహరి యనవచ్చు నారాయ ణనవచ్చు, మేలు మేలటంచు మెచ్చవచ్చు
కొంగుకాసువిడిచి గొబ్బునరాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

వక్తుం శక్యా నృసింహేతి వేమ! నారాయణేతిచ।
సాధుసాధ్వితి శ్లాఘోక్తిఃన తథా స్యాద్ధి దాతృతా ॥

తా॥ నరసింహా అనవచ్చు, నారాయణా అనవచ్చు. నీవు ఇంద్రుఁడవు చంద్రుఁడవుఅని ఎదుటవానినిమెచ్చవచ్చు. కాని ఎదుటివాఁడు ఆపదతో చచ్చుచున్నను రొంటినున్న పైసయయినను నిచ్చుటకు చేయరాదు.

31 మేడిపండుఁజూడ మేలిమైయుండును, పొట్టవిచ్చిచూడఁ బురుగులుండు
పిటికివానిమదిని బింకమిలాగురా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఔదుంబరఫలం రమ్యం తద్గర్భం కృమిసంకులమ్ ।
తథా భీరోశ్చ మనసి దార్ఢ్యం వేమ! కథం భనేత్? ॥

తా॥ మేడిపండు పైకి చూచుటకు ఎట్టిగా బాగుగనేయుండును. కాని చిదిపిచూచిన లోపల అన్నియు పురుగులేయుండును. అట్లే యెంత సిరియున్నను, పైకి యెంత అందచందములు కలిగియున్నను త్యాగబుద్ధి, ధైర్యములేనివాఁడు నిత్యము పిరికితనముచేతనే యేడ్చుచు దార్ఢ్యము (బింకము) లేక దిగులు కలిగియుండును.

32 తలనుపాగ పైన తగుపచ్చడము బొజ్జ, చెవులపోగు లరసి చేరు నర్థి
శుద్ధపశువటంచు బుద్ధిలో నెఱుఁగక, విశ్వదాభిరామ వినురవేమ॥

మూర్ధ్న్యష్టిషం కర్ణ యోశ్చ భూషే శాటీం మహోదరమ్ ।
వీక్ష్యార్థీ వేమ! సంయాతి పశురి త్యవిమర్శయన్ ॥

తా॥ ఒక్కొకడు తలపాగాచుట్టి తగిన దుస్తులువై చికొని, తగినబొజ్జ కాయపుష్టి కలిగి ఆడంబరముగ నుండుట చూచి అర్థి యతఁడుదాత యనుకొని తనకేమైన లాభించకపోవునా? యని దరికిచేరి దీనత్వముగ తన కష్టములు చెప్పుకొనసారంభించును. అంతియకాని అతడు ఆడంబరపుగొడ్డు, శుద్ధ పశువు అనిమాత్రము పైవేషమునుచూచి గమనించఁడు.

33 భూమియందుఁ బుణ్యపురుషులులేకున్న, జగములేలనిల్చు బొగులుఁగాని
అంత తఱుచు దొరకఁ రాడనాడనుగాని, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యుర్వ్యాం పుణ్యపురుషాఃన వసంతి జగం త్యహో ।
కథం తిష్ఠంతి? తే వేమ! తత్ర తత్ర వసంతి హి ॥

తా॥ ఈప్రపంచమున నందఱును దుర్మార్గులేకారు. పుణ్యపురుషులును కలరు. అట్టి పుణ్యాత్ములే లేనియెడల సృష్టి నశించిపోవును. కాని దుర్మార్గు లున్నంత యెక్కువగ సన్మార్గులుండరు. వి॥ కేసంతిసంతోఽఖిల వీతరాగాఃఅపాస్త మోహాఃశివత త్వనిష్ఠాఃఽ (శం॥ మణి)

34 చిత్తశుద్ధికలిగి చేసినపుణ్యంబు, కొంచెమైన నదియుఁ గొదువకాదు
విత్తనంబు మట్టిపృష్ఠంబునకు నెంత, విశ్వదాభిరామ వినురవేమ॥

చిత్తశుద్ధ్యా కృతం పుణ్యం న స్వల్పమపి హీయతే ।
కియన్మాత్రం వేమ! బీజం న్యగ్రోధస్య మహాతరోః ? ॥

తా॥ మట్టిచెట్టు విత్తనము చాల చిన్నదైనను అందుండి బయలుదేరు వృక్షము మాత్రము చాల గొప్పది. అట్లే చిత్తశుద్ధితో చేసెడి పుణ్య కార్యము స్వల్పమైనదైనను దానఁగలుగు ఫలితముమాత్ర మధికతమము.

85 · ఇంటియాలివిడిచి యిల జారకాంతల, వెంటఁదిరుగువాఁడు వెట్టివాఁడు
పంటచేను విడిచి పరిగె యేరినయట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

విహాయ గృహిణీం వేమ! జారకాంతాసు యో రతః ।
స స్యాత్ సస్యపరిత్యాగాత్ ఉంఛగ్రాహీవ భగ్నధీః ॥

తా॥ పంటచేను విడిచి యక్కడక్కడ రాలిన పరక యేఱికొనుటకు పర్యత్నించు మూర్ఖుఁడెట్టివాఁడో యిటియందలి సలక్షణయగుభార్యను విడిచి జారకాంతగోరువాఁడంతటి వెట్టివాడు (రమ్యం కులస్త్రీరతమ్.)

86 రాజవరులకెపుడు రణరంగములచింత, పరనుమునులకెల్లఁ బరమునింత
అల్పనరుల కెప్పు డతివలపైచింత, విశ్వదాభిరామ వినురవేమ॥

రాజ్ఞాం రణాంగణే చింతా పరే చింతా తపస్వినామ్ ।
అధమానాం నృణాం వేమ! చింతా యోషిత్సు సర్వదా ॥

తా॥ మహర్షులకు నిత్యము పరమాత్మ విచారణ యందే యాలోచన, ఉత్తమక్షత్రియులకు యుద్ధకార్యములయందే ఆసక్తి. అట్లే అల్పులకు, నీచులకు, ఆడవాళ్ళగొడవలనినచే యిష్టము వి॥ (భర్తృ) నాన్యన్మనోహారి నితంబినీభ్యో, దుఃఖైకహేతు ర్న చకశ్చిదన్యః.

87 తల్లిదండ్రిలపయి దయలేనిపుత్రుండు, పుట్టనేమి? మతియు గిట్టనేమి?
పుట్టలోనఁ జెదలు పుట్టవా? గిట్టవా?, విశ్వదాభిరామ వినురవేమ॥

మాతాపిత్రోః కృపా యేషాం నాస్తి తై ర్నిచమానవైః,
జాతై ర్వేమ! మృతైః కింవా? వల్మీకే తు ఘుణై ర్యథా ॥

తా॥ పుట్టలో ఁజెదలు పుట్టుచుఁ, జచ్చుచునుండునట్లు, తల్లిదండ్రుల పయిదయలేని పుత్రులు పుట్టినను, పెరిగినను, చచ్చినను ఒకటే.

38 ఆభిజాత్యమునను నాయువుగల నాళ్ళుఁ, దిరుగుచుండురు భ్రమఁ దిప్పలేక
ముటికిభాండమందు ముసురు నీగలభంగి, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆభిజాత్యమదే నాజ్ఞాఃయావజ్జీవంభ్రమంతి హి ।
మలభాండే పరివ్యాప్తా వేమ! వై మక్షికాఇవ ॥

తా॥ ముటికికుండ నంటిపెట్టుకొని యీగలు దానిని విడువలేక దానిచుట్టుననే ముసరుచుండునట్లు మూర్ఖులు 'ఇదినాకొంప,ఇదినాభూమి, ఇది నా సంతానము' అని మమకారముతో వానినే యంటిపెట్టుకొని విడువలేక ఆయుపున్నంతవరకు భ్రమించుచుందురు.

39 కుండపగిలెనేని గోత్తదికుదురును, భూతలంబునందుఁ బొందుగాను
కూలఁబడిననరుఁడు కుదురుట యరుదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

భిన్నే కుంభే నవం కుంభం ప్రాప్తుం శక్యం యథోచితమ్ ।
ప్రభ్రష్టో మానవో వేమ! న ప్రాపోన్తి యథాస్థితిమ్ ॥

తా॥ కుండ పగిలిపోయిన కోత్తకుండ కుదుర్చుకొనవచ్చు. కాని కూలబడిపోయిన నరుఁడుమాత్రము మఱి కుదురుట యరుదు.

40 దొంగమాటలాడ దొరుకునా మోక్షంబు?, చేతకానికూత చెల్లదెపుడు
గురువుపద్దుకాదు గుణహీనమదికాని, విశ్వదాభిరామ వినురవేమ॥

కింస్యాన్ముక్తి శ్ఛద్మవాక్యైఃన యుక్తం వ్యర్థజల్పితమ్ ।
తద్గురో ర్ఋణం న స్యాత్ వై గుణ్యం వేమ! కేవలమ్ ॥

తా॥ ప్రబోధకులమని కొందఱు దుష్టులు చేతకాని కూతలు, దొంగ మాటలు పలికి లోకుల వంచింతురు. అందువల్ల వినువారికి చెప్పువారికి కూడ ఫలితముండదు. అట్టివారు గుణవంతులుకారు.

41 అనఁగననఁగరాగ మతిశయిల్లుచునుండుఁ, దినఁగఁదినఁగ వేము తీపినుండు
సాధకమునఁ బనులు సమకూరు ధరలోన, విశ్వదాభిరామ వినురవేమ॥

గీతే గీతే రాగవృద్ధిఃభుక్తే భుక్తే చ మాధురీ ।
నింబే తు స్యాత్ క్రియా స్సర్వా వేమ! వశ్యాఃకృతేకృతే ॥

తా॥ పాడినకొలది రాగ మభివృద్ధిచెందును. తినిన కొలది చేదై నవేప చెక్కయుఁ దీయగనుండును. అట్లే సాధించినకొలది పనులునెర వేరును.

42 తేనెతెఱలజూడఁ దేనెటీఁగయెఱుంగు, సుచరసంబుజూడ భ్రమరమెఱుఁగు
పరమయోగిజూడ భక్తుఁ డెఱుంగును, విశ్వదాభిరామ వినురవేమ॥

సరఘూ మధుకోశానాం భృంగ స్సుమరసస్య చ ।
భక్తిమాఁ యోగివర్యాణాం వేమ! జానాతి పద్ధతిమ్ ॥

తా॥ తేనెయున్నచోటు తేనెటీగకు, మకరందముజూడ తుమ్మెదకుఁ దెలిసినట్లు మహాత్ములజూడదైవభక్తులకు మాత్రమే తెలియును. వి॥ విద్వానేవ విజానాతి, విద్వజ్జనపరిశ్రమమ్.

48 శివునియనుభవంబు సృష్టిలోపలలేక, సంశయంబుచెడదు సాధకులకు
చెలఁగుదివ్వెలేక చీఁకటివాయునా ?, విశ్వదాభిరామ వినురవేమ॥

వినా శివానుభూతిం స్యు స్సాధకా నాస్త సంశయాఃఁ ।
వినా దీపం దీప్తిమంతం తమః కిం వేమ! నశ్యతి? ॥

తా॥ దీపపువెలుగులేక చీఁకటిపోనియట్లు, పరమాత్మానుగ్రహముచేకలుగు అంతస్సాక్షిప్రేరణమునకాని సాధకులకు సంశయము విడిపోదు.

44 కపిలగోవుపాలు కరిచెడైనను జాలుఁ, గడవెడైనసేమి ఖరముపాలు?
భక్తికలుగుకూడు పట్టెడైనను జాలు, విశ్వదాభిరామ వినురవేమ॥

దర్వీమితం చ గోక్షీరం యోగ్యం కుంభ మితేన చ ।
ఖరక్షీరేణ కిం? వేమ! భక్త్యాత్తాన్న ం లఘు ప్రియమ్ ॥

తా॥ కపిలగోవుపాలు ఒక్కగరిచెడైనను మేలే, కాని గాడిదపాలు కుండెడైనను మనకేమిప్రయోజనము? అట్లే భక్తితోకూడిన అన్నము పట్టెడైననుమంచిదె కాని, విసుగుకొనుచు, కసరుకొనుచు పెట్టినఅన్నము ఎంతయెక్కువైనను నిష్ప్రయోజనమే.

45 బండమీదచెలమ పాటించితీర్థవ్విన, నలయుఁ గెక్కుడగు మఱాళిలేదు
గుంటపట్టుచెలమ కులముద్ధరించురా, విశ్వదాభిరామ వినురవేమ॥

పాషాణే కూపఖననాత్ ఫలాభావః పృథుశ్రమః ।
పూర్తం నిమ్నస్థలే కూపం వేమాత్మకుల ముద్ధరేత్ ॥

తా॥ నీరూరనిరాతిబండపై నూయితీర్థవ్వినశ్రమకాని ఫలితముండదు. నీరూరెడిపల్లపుప్రాంతమున నూయి తీర్థవ్వినశ్రమతక్కువ, ఫలితమధిక

ముగనుండును. అట్లే దురదృష్టవశమునఁదోచెడి నిష్ప్రయోజకకార్యముల ఫలిత ముండకపోవుటయే కాక అధిక్షేపమకు ఎల్పడనిసచ్చును.

46 మాటదిద్దవచ్చు మఱివంకలేకుండ, దిద్దవచ్చుగాయి తిన్నగాను
మనసుదిద్దరాదు మహిలోనెంతవారికి, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్వక్రీ క్రియతే చూతాగ్ర పత్ర క్రియతే ఋజు ।
ఋజుకర్తుం మనో వేమ! న శక్యం ఖలు కస్యచిత్ ॥

తా॥ మాటను సరిదిద్దికోవచ్చు. ఎంతపెంకిలంచిన సములపుకొని సరిదిద్దవచ్చు. కాని మూర్ఖునుపట్టుపలగల మనస్సునుమాత్రము ఎంతవారికైన సరిదిద్దుకొనుట సాధ్యముకాదు. (అసాధ్యము)

47 స్వానుభూతిలేక శాస్త్రజ్ఞానములచే, సంశయింపబడదు సాధకునకు
చిత్తదీపమునకుఁ జీకటిపోవునట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వానుభూతిం వినా శాస్త్రజ్ఞానాన్ని సాధకస్య ।
సంశయో వేమ! నాప్నోతి దీపస్యేవ తమోహరం ॥

తా॥ దీపముచలన చీకటిపోవును. కాని, దీపం లేకుండగ వ్రాయబడిన బొమ్మవలన చీకటిపోదు. అట్లే, సాధకునకు ఆత్మజ్ఞానముచే సంశయ ముపీడును. కాని, కేవలశాస్త్రజ్ఞానముచే సంశయముపోదలచాలదు.

48 పురుషుఁడొన్నొకతుఁడు బుట్టింపఁ బెంపలఁగ, పాపనింతయేనుఁ బాపరమున
మదిని గుంటికుక్క మాంసంబుఁ దిన్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

జన్మనాం ప్రథమోహ్యేకః పురుషః పాపసంభవః ।
కరోతి వేమ! శ్వా పంగుః శ్వాది మాంసాశనో యథా ॥

తా॥ కుక్క మాంసమునిమిటమరిగి కుంటి కాలుపగలియుక్కడపు వెళ్ళలేక తనమనస్సులోనే మాంసమునిన్నట్లు భావించుకొనును గాని చప్పరించుకొనుట తప్పనిచెందుచుండును. అట్లే కొందరికలీనేర లజ్ఞాని పుట్టినదిమొదలుకొని పాపస్మృతులలోచనలో చేయుచుండుటచే పాపసంచయుండును.

49 పరగరాతిగుండు పగులఁగొట్టఁగవచ్చు, కొండఁదన్ని పిండుగొట్టవచ్చు
కఠినచిత్తుమనసు కరగింపఁగారాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

భేత్తుం శక్య శ్శిలాగోళ శ్శై లా భూర్ణయితుం తథా ।
కర్కశానాం మనో వేమ! ద్రవీకర్తుం న శక్యతే ॥

తా॥ ఎట్టిరాతిగుండు నైన పగులగొట్టవచ్చు. కొండలన్ని పిండిపిండిగ కొట్టవచ్చు. కాని కఠినాత్ముని హృదయము మాత్రము కరిగించలేము. వి॥ (భర్తృ) న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్,

50 మిరెపగింజఁజూడ మీవనల్లగనుండు, గొటికిచూడ లోనఁ జుఱుకుమనును
సజ్జనులగువారి సారమిట్టులనుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

మరీచోపరిభాగ స్థ వర్ణతో వేమ! మేచకః ।
దష్టో రూషో భవే దంతస్సతాం సారోపి తాదృశః ॥

తా॥ మిరియప్పగింజ పైకి నల్లగ సాధారణముగనున్నను కొంచెంసంతన చుఱుకుమనును. అట్లేసత్పురుషులు పైకిసాధారణముగకనబడినను వారి ప్రభావముమాత్రము దుస్సహముగ నుండును.

51 మృగమదమునుజూడ మీదనల్లగనుండు, పరిమళిల్లు దానిపరిమళంబు
గురువులైనవారి గుణములీలాగురా, విశ్వదాభిరామ వినురవేమ॥

కస్తూరీ వర్ణతో నీలా తస్యాగంధో ముదావహః ।
యే తు సద్గురవో వేమ! ఏవం మేతాదృశా గుణాః ॥

తా॥ కస్తూరి పైకి నల్లగనేయుండును. కాని దానిపరిమళముమాత్రము గుబాళించుచుండును. అట్లే మహనీయులు పైకి ఆకారముచే తగుమాత్ర ముగనున్నను వారిగుణములు, ప్రభావములు, మాత్రము ఆశ్చర్యము కల్గించును.

52 ఇచ్చువానియొద్ద నీనివాఁడుండిన, జచ్చుఁగాని యీవి సాఁగనీఁడు
కల్పతరువుక్రింద నిచ్చచెట్టున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యచ్ఛాతా నసే ద్దాతుః పార్శ్వే దానం న పర్వతే ।
అధః కల్పతరో ర్వేమ! యథాజీవ నిరుద్యమే ॥

తా॥ అన్నికోరికలనీడేర్చెడి కల్పవృక్షము మొదట ప్రత్యక్షమై ఆపరించి యెవ్వరినిఁజేరనీయకయుండునట్లు దాతదగ్గర లోభిచేరి వాఁడసునెవ్వరికిని నయాపైసా అయినను నీనీఁడు.

53 అల్పబుద్ధివాని కధికారమిచ్చిన, దొడ్డవారిచెల్లఁ దొలఁగఁగొట్టు
చెప్పుదినెడికుక్క చెఱుకుతీపెఱుఁగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అల్పబుద్ధా వధికృతే శ్రేష్ఠాన్ సర్వాన్ వ్యపోహతి ।
సాదరశ్వాన శ్వా కిం చేక్షు రా స్వేమ! మాధురీమ్? ॥

తా॥ చెప్పుతినుకుక్కకు చెఱకుతీపి తెలియనట్లు అల్పబుద్ధివానికి అధికారమువచ్చిన అధికులసంగతి వానికితెలియదు. కాన వారిని దరికి చేర నీయక తఱుమగొట్టుచుండును.

54 తప్పులెన్నువారు తండోపతండంబు, లుర్విజనులకెల్ల నుండుదప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెఱుఁగరు, విశ్వదాభిరామ వినురవేమ॥

దోష స్సర్వజనానాం స్యాత్ సర్వే దోషగవేషిణఃl ।
వేమ! దోషాన్వేషిణ స్తు స్వదోషం న విదంతి హి ॥

తా॥ తప్పులెన్నువారు తండోపతండములుగనుందురు. కాని అందరకు నేదో యొకవిధమగు తప్పుండకమానదు. ఇక విశేషమేమన ? తప్పులెన్నువారికి తమ తప్పులుమాత్రము గోచరించవు.

55 ఆలివంకవార లాత్మబంధువులైరి, తల్లివంకవారు తగినపాటి
తండ్రివంకవారు దాయాదు లౌదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వబాంధవా దారపక్షే మాతృపక్షే యథోచితాఃl ।
పితృపక్షే జనా యే తు దాయాదా వేమ! సర్వశఃl ॥

తా॥ ఆలివంకవారలు ఆత్మబంధువులు. (ముఖ్యులు) తల్లివంకవారు సాధారణ బంధువులు. తండ్రివంకవారలు దాయాదులు (పగవారు)

56 పదుగురాడుమాట పాటియై ధరఁ జెల్లు, నొక్కఁడాడుమాట యెక్కఁడెందు
ఊరకుండువాని కూరెల్లనోపదు, విశ్వదాభిరామ వినురవేమ॥

అనేకోక్తం వచో గ్రాహ్యం ఏకోక్తం వేమ! నేష్యతే ।
తూష్ణీం భూతం వరం జేతుం పురం సర్వం న శక్యతే ॥

తా॥ ఎక్కువమంది చెప్పునది న్యాయము. కాని ఒక్కడుమాత్రము చెప్పునది న్యాయముగతోచదు. అందువల్ల ఊరుకొన్నవానికి నెవరును సరిపోరు.

57 కొండెగాడుచావ గొంపదనుక్కబోను, వంతుకింతెకాని వగపులేదు
కొంకనక్కచావ నొక్కలేమిటికేడ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

నాస్తి చింతా జగతి గేహం ప్రాప్తోస్తి పిశునే మృతే।
వృకే మృతే కిం రుదంతి? మేషా వేమ! స్వచేతసి ॥

తా॥ తమను అపకారియగు కొంకనక్క (తోడేలు) చచ్చినచో గొప్పలెందులకేడ్చును? అట్లే చాడీలుచెప్పి ప్రజలకు అపకారముచేయు దుర్మార్గుడు చచ్చిపోయిన మనుము కొంపదగ్గరకు పోనుదురుకాని అట్టి వాని చావునకు విచారించువారెవ్వరు నుండరు

58 కోతిబట్టితెచ్చి క్రొవ్వుపట్టముగట్టి, కొండముచ్చులెల్ల గొలిచినట్లు
నీతిహీనునొద్ద నిర్భాగ్యు లుందురు, విశ్వదాభిరామ వినురవేమ॥

చోరా గిరిచరా నీత్వా కృత్వా సూత్వాంబరం కనిమ్।
యచ్ఛార్చంతి తథా నేమ! నిర్భాగ్యా నీతివర్జితమ్ ॥

తా॥ కోతినితెచ్చి కొవ్వుపట్టలు చుట్టబెట్టి కొండముచ్చులు కొలిచినట్లు నీతిహీనుని నిర్భాగ్యులు సేవించుచుందురు.

59 చాకివాడుతోలు జీకావబడజేసి మైబుచ్చి మంచివడువుజేయు
బుద్ధిచెప్పువాడు గుర్వ్దివనేమయూ?, విశ్వదాభిరామ వినురవేమ॥.

రజకో లులితం కృత్వా వస్త్రం శుద్ధం కరోతి హి।
హితోపదేష్టా శిష్యేత యది స్యా ద్వైస వేమ! కిమ్?॥

తా॥ చాకలి బట్టను బండమీదబెట్టి యుతికి యేలాగైన ముతికి నంతయుబోగొట్టి సరిశుభ్రమగు వస్త్రముగ తయారుచేయును. అట్లే గురువు బుద్ధిచెప్పి శిష్యుని మంచివానినిగ తయారుచేసేయెడల నెన్ని గుద్దులు గుద్దినను నష్టమేమి యుండును?

60 పాలుపుచ్చదార పాపరపండ్లలోన, జాలబోసి వండ జవికిరావు
కుటిలమానవునకు గుణమెట్లుకలుగురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

శర్కరాక్షీరసమ్మిశ్ర గోధూంబీపాక ఏవ చ।
న రోచతే హి దుర్బుద్ధేః గుణో వేమ! కథం భవేత్?॥

తా॥ చేదుకల పాపరపండ్లలో నెంత పంచదార పాలు పోసి వండినను అవి తినుటకు పనికిరావు. అట్లే కుటిలస్వభావముకల దుష్టునకు నెంత హితబోధ చేసినను మంచిగుణము మాత్రము కలుగదు.

61 పట్టనేర్చుపాము పడగ నోరగఁజేయుఁ, జెఱుపఁజూచువాఁడు చెలిమిఁ జేయుఁ
జంపఁదలఁచురాజు చనువిచ్చుచుండురా, విశ్వదాభిరామ వినురవేమ॥

సాచీకరోతి త్వయి రోషగం దివండు ర్వేమ! నాశకః।
మైత్రీం కరోతి రాజా చ జిఘాంసుః కురుతే ప్రియమ్॥

తా॥ కఱుపఁదలఁచిన పాము పడగనోరగవంచును. పాడు చేయఁ దలఁచిన దుష్టుఁడు కపటమైత్రినెరపును. చంపఁదలఁచిన ప్రభువు దరికిఁ బేరుసట్లు చనువిచ్చుచుండును. కాన తెలిసి సంచరించుడు.

62 పూర్వవాసనఁల పుణ్యాత్మునిఁలిమి, యూటచెలనుఁతి నూరునెపుడు
ఎంచతీకొఁగినను నెప్పటియట్లుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాగ్వాసనాయుతస్యా శ్రీ ర్వేమ! పుణ్యాత్మనా స్సదా।
ఝరీవ స్యందతే ఽ స్యేభ్యో దత్తాపాస్తే యథాతథమ్॥

తా॥ అదృష్టవంతుని యైశ్వర్యము ఊటబావివలె నెందఱి కొసఁగినను నెప్పటియట్లు తరుగుటేక పెరుగుచునేయుండును.

63 కానివానితోడఁ గలిసివర్తించెనా, హానివచ్చు నెంత వానికైన
తాటిక్రిందఁబాలు తాగినచందమా, విశ్వదాభిరామ వినురవేమ॥

యది లిప్తే ఖ్సనుం దుష్టైఃభవే ద్ధ్రాని స్సతో ఽపి చ।
వేమాధస్తా త్తాళతరోఃపయఃపానసమం హి తత్॥

తా॥ తాటిచెట్టుక్రింద పాలుతాగినను కల్లేయందురు. అట్లే దుష్టునితో కలిసి సంచరించిన నెంత మంచివానికైన హానికలుగక మానదు.

64 ఎఱుకలేనిదొరల నెన్నాళ్ళుగొలిచిన, బ్రతుకులేదు వట్టి భ్రాంతికాని
గొడ్డుటావు పాలు గోరినఁజేపునా? విశ్వదాభిరామ వినురవేమ॥

అజ్ఞాన్ ప్రభూన్ కియత్కాలం భజతోఽపి న జీవికా।
ఆకాంక్షతోఽపి వంధ్యాగౌఃవేమ! ప్రస్నౌతి కిం పయః?॥

తా॥ గొడ్డుటావుదగ్గరఁజేరి యెట్లుమచ్చికచేసికొనినను అదియేలాగున పాలు చేపదో అట్లే మూర్ఖులగు ప్రభువుల నెట్లుకష్టపడి సేవించినను తమ వట్టిభ్రాంతిచే వెట్టిచేయుటకాని బ్రతుకుదెరువుమాత్రము లభ్యముకాదు.

65 గొడ్డుటావుఁబిదుకఁ గుండఁ గొంపోయినఁ, బండ్లనూడఁదన్ను బాలులేవు
లోభివాని నడుగ లాభంబులేదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

వంధ్యాంధేనుం వేమ! దోగ్ధు ఘట్టే నీతేఽభిభిర్దతః।
పాతయే న్న పయో దత్తే న లాభో లుబ్ధయాచ్ఞయా॥

తా॥ గొడ్డుటావును పాలు పిదుకుటకు కుర్చున్న సండ్లూడులాగున తన్నును. కుండపగులును. కాని పాలుమాత్రము శూన్యము. అట్లేలోభిని యాచించినవానికి లాభముకలుగదు సరికదా నష్టముకూడ కలుగును.

66 హీనగుణమువాని నిలుసేరనిచ్చెనా, హానివచ్చు నెంతవానికైన
ఈఁగ కడుపుఁజొచ్చి యిట్టట్టుఁజేయదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యది గేహే విశే న్నీచో హానిస్స్యా స్మ్మహతోఽపి చ।
పరిత్యజ మతిక్షుద్రం లాభం వేమ! కరోతి హా॥

తా॥ ఈగ కడుపులో ప్రవేశించి నానా వికారచేష్టలు కలిగించునట్లు గుణహీనుని తనయింటిలోఁబ్రవేశింపనిచ్చిన నెంతవానికైన హాని చేకూరఁగలదు.

67 ధార్మికునకుఁగాని ధర్మంబుఁగనరాదు, కష్టజీవికెట్లు కానఁబడును?
నీరుఁజొరక లోతు నిజముగాఁదెలియదు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేద్యో ధర్మో ధార్మికేన న తథా కష్టజీవినా।
అప్రవిశ్య జలే వేమ! జ్ఞాయతే నా హ్యగాధతా॥

తా॥ నీటిలోదిగినవానికి నీటియొక్కలోతు తెలియును. కాని పైవాని కెట్లు తెలియఁగలదు? అట్లే ధర్మాత్మునకు ధర్మము సంగతి తెలియును. కాని కఠినుఁడగు పాపికి ధర్మముసంగతి యెట్లు తెలియఁగలదు?

68 తనకుఁబాల్పిప్పి లేక దాత లీయరటంచు, దోషబుద్ధిచేత దూఱఁజెల్ల
ముక్కువంకరఁజూచి ముకురంబుదూఱుఁబే, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాప్తిం వినైవ దాతారో నదాస్యంతీతి గర్హ్యాణమ్ ।
స్వనాసావక్రతాం వీక్ష్య వేమ! దర్పణమూషణమ్ ॥

తా॥ దాతలు తనకీయనప్పుడు అర్థి వారిని నిందించకూడదు. తనకు ప్రాప్తి లేదని సమాధాన పడవలెను. అట్లుగాక తనకు ప్రాప్తిలేనిదానిని వారీయలేదని దూషించిన నది యద్దములో తనముక్కువంకరఁజూచుకొని అద్దమును నిందించినట్లుగ నుండును.

69 తండ్రికిన్నసుగుణి తనయుఁడుగల్గినా, పిన్నపెద్దతనము లెన్నఁదగదు
వాసుదేవువిడిచి వసుదేవు నెంతురా?, విశ్వదాభిరామ వినుర వేమ॥

గుణీ పితు స్సుతస్లాఘ్యో న గణ్యా బాలవృద్ధతా ।
వేమ! త్యక్త్వా వాసుదేవం వసుదేవం స్మరంతి కిమ్? ॥

తా॥ వసుదేవుఁడులండి. వాసుదేవుఁడు(కృష్ణుఁడు)కొడుకు. కృష్ణుఁడు గొప్పవాఁడు అందువలనకృష్ణునే(కొడుకునే)అందలినుకలంచుచుందురు. పెద్దతనము ప్రవర్తనవలననే కలుగకలదుకాని వయస్సుచేతనుకాదు.

70 చెప్పలోనిదాయి చెవిలోనిజోరీగ, కంటిలోనినలుసు కాలిముల్లు
ఇంటిలోనిపోరు నింతింత కాదయా, విశ్వదాభిరామ వినుర వేమ॥

ఉపాసహే శిలా వేమ! శ్రోత్రేచ పశుముక్తకా ।
కంటకం పదృష్టిశేషం దుర్భరా కలహో గృహే ॥

తా॥ చెప్పునసున్నబెడ్డ, చెవియంటిలోజోరీగ, కంటిలోని నలక, కాలిలోనిముల్లు ఎంతగ బాధించునో ఇంటిలోని కలతలుకూడ అట్లే యెంతగనో బాధించఁగలవు.

71 ఆఁకటికిఁదొలంగు నాచారవిధులెల్ల, జీఁకటికిఁదొలంగుఁ జిత్తశుద్ధి
వేఁకటికిఁదొలంగు వెనుకటివిగువెల్ల, విశ్వదాభిరామ వినుర వేమ॥

సదాచారాః ప్రభవా వేమ! క్షమసా చిత్తశుద్ధతా ।
గర్భోత్పత్త్యా చ పూర్వస్థం దార్ఢ్యం దేహస్య నశ్యతి ॥

తా॥ గర్భవతికి వెనుకటి వింకము తగ్గునట్లు ఆకలిగొన్నవారికి సదాచారములన్నియు నశించునట్లు, అజ్ఞానమువలన (క్షమోగుణము వలన) చిత్తశుద్ధియు నశించును.

72 కోపమునను ఘనత కొంచెమైపోవును, కోపమునను మిగుల గోడుఁజెందు
కోప మడఁచెనేని గోరికలీడేర్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

కోపేన ఘనతా సద్యోత్ కోపే నైతి వ్యథాం భృశమ్।
యది సంహరతే కోపం వేమ! సిద్ధ్యతి వాంఛితమ్॥

తా॥ కోపమువలన గౌరవము చెడును. దుఃఖము కలుగును. కాన కోపమణచుకొనినచో కోరికలు సిద్ధించఁగలవు. (వి) త్రివిధం నరక స్యేదం ద్వారం నాశకమాత్మనః, కామఃక్రోధస్తథాలోభస్తస్మాచ్చేత్తత్త్రయం త్యజేత్ (గీత)

73 పరగ లేమిచేత బంధువుల్ పగవారు, పరగ లేమిచేఁ బరముఁ దప్పు
పరగ లేమిచేఁ బరపతి తప్పురా, విశ్వదాభిరామ వినురవేమ॥

దారిద్ర్యే బాంధవో వైరీ దారిద్ర్యే హీయతే పరమ్।
దారిద్ర్యే వేమ! మర్త్యానాం వినశ్యే దాత్మగౌరవమ్॥

తా॥ దారిద్ర్యముచే బంధువులు శత్రువులగుదురు దారిద్ర్యముచే నిహపరసౌఖ్యములకు దూరుఁడగును. దారిద్ర్యముచే గౌరవమును నశించును.

74 చిక్కియున్నవేళ సింహంబునైనను, పిల్లి యనుక్కిచేరి బాధఁజేయు
బలిమిలేనివేళఁ బంతంబు నెల్లను, విశ్వదాభిరామ వినురవేమ॥

కృశీభూతం మృగేంద్రం చ సాల్వోఽప్యేవ వేమ! బాధతే।
యదా బలం విలుప్తం స్యా త్తదా ప్రష్టాఽపి తం ద్రుహ్యతే॥

తా॥ చిక్కియున్నప్పుడు సింహమునైనను పిల్లి యనుక్కుచేరి బాధించును. అందువలన మనకు బలిమితగ్గినప్పుడు పంతము, పట్టుదలలు సనికిరావు.

75 ఎదుటితనబలంబు నెంచుకోనేరక, దీకొని చలమున నడర్చనేని
ఎలుగు దివ్వెనేల కేగినచందమా, విశ్వదాభిరామ వినురవేమ॥

బలం పరస్యాత్మనశ్చ స జానన్ యోఽభిపద్యతే।
స వేమ! దీపికాసేవిభల్లూకసదృశో భవేత్॥

తా॥ తనబలము ఎదుటివానిబలము తెలిసికొని పెనఁగినచపలయును, అట్లుకాదేని ఎలుగుగొడ్డు మంటకోసిపోయినచందముగనుండును.

76 దుండగీనికొకడు కొండీడుచెలికాడు, బండరాజునకును పాడుమంత్రి
కొండముచ్చునకును కోతియువిందౌను, విశ్వదాభిరామ వినురవేమ॥

ధూర్తస్య సూచకో మిత్రం కుమంత్రీ మూఢభూపతేః ।
వానరోబాంధవో వేమ! చోరస్యగిరిచారిణః ॥

తా॥ 'యథారాజా తథాప్రజాః' అన్నట్లు ఎటువంటివానికి అటువంటి వాడేదరిజేరుచుండును. దుండగునకు కొండెగాడు చెలికాడు. బండరాజునకు పాడుమంత్రి, కొండముచ్చునకు కోతిచుట్టము.

77 ఔనటంచు నొక్కడాడినమాటకు, గాదటంచుబలుక ఋణముపట్టు
దానినిల్వడీయడు దాతలుదిగవలె, విశ్వదాభిరామ వినురవేమ॥

సాధునిర్ధారితో క్తోపి నేతి గర్హ్యా ఋణాద్భవేత్ ।
తాం తు వేమ! స్థిరీకర్తు మవతీర్ణాః పితామహాః ॥

తా॥ 'ఔను, అనియొకడన్నమాటకు 'కాదు, అని అనుటకు ఋణము కూడపట్టదు. కాని ఆవిషయము ఔనో కాదో తేల్చుకొనుటకు మాత్రము వారల తాతలవంటివారికి కూడ చాలకాలమునకైన తోలదు.

78 తనదుబాగుగోరి ధర్మంబుజెప్పిన, దిట్టచుందురీ మొఱకు లట్టయెచుట
గడ్డివేయుచుండ బోట్లగొడ్డు కొమ్ముజించు, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రేయో విచింత్య సర్వేషాం వేమ! ధర్మం బ్రవంతియే ।
తా న్నిందంతి భువి మూర్ఖో హిన స్తి తృణదం వృషః ॥

తా॥ పోట్లగొడ్డు తనకు గడ్డివేయుచుండిన వానినే యది కొమ్ముతో పొడుచును. అట్లే మూర్ఖులు తమ బాగుకోరి యెవడైన హితవుచెప్పబూనుకొనిన నెట్టయెదుట వానినే దూషింతురు.

79 ✓ బహుశాస్త్రకావ్యములను బరికింపగావచ్చు, బహుశబ్దచయము బలుకవచ్చు
సహనమొక్కటబ్బ జాలకష్టంబురా, విశ్వదాభిరామ వినురవేమ॥

అనేకకావ్యపఠనం బహుశబ్దాభిభాషణమ్ ।
కథంచి చ్ఛక్యతే వేమ! దుర్లభా హి సహిష్ణుతా ॥

తా॥ కావ్యములు చదువవచ్చు. వ్యాకరణములు వల్లించవచ్చు. ధర్మపన్నాలు, శ్రీరంగనీతులు చెప్పవచ్చు. కాని తమకంటె అధికులను చూచి సహనము కలిగియుండుట మాత్రము కష్టమైనపని.

80 ఘనము నీరువెడలఁ జచ్చుటే సిద్ధంబు, నీటనుండినేని నిగిడిపడును
అండ తొలఁగునెడల నందఱుపనియింతె, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్గత స్సలిలాన్మత్స్యో మ్రియతే నాత్రసంశయః ।
జలస్థఃప్లవతే వేమ! తథానర్వేనిరాశ్రయాః ॥

తా॥ చేప నీటిలో నెగిరి యెగిరిపడును. ఆనీటినుండి చేప బయటకు వచ్చిన చావవలసినదే కాని బ్రతుకుటయుండదు. అట్లే తమకున్న అండ (ఆధారము) తొలఁగిన ప్రతివారిపనియు నట్లేయగును.

81 ఏకమత్య మొక్క-డావశ్యకం బెద్ద, దానిబలిమి నెంతయైనఁ గూడు
గడ్డివెంటిఁబెట్టి కట్టరా? యేనుఁగున్, విశ్వదాభిరామ వినురవేమ॥

ముఖ్యం వేమైకమత్యం స్యా త్తద్బలేన మహత్బలమ్ ।
రజ్జుం కృత్వా శుష్కతృణైః కిం న బధ్నంతి సామజమ్? ॥

తా॥ గడ్డివెంటిఁబెట్టి ఏనుఁగును కట్టివేయవచ్చును. కాన ఐకమత్యము చాల ముఖ్యమైనది. దానిబలిమిచే నెట్టికార్యమునైన సాధింపవచ్చును.

82 ఈతవచ్చినపుడు లోతనిపించునా?, పాతపోషి కరయ భయముకలదె?
కోతికొమ్మనెక్కి- కుప్పించిదూకదా, విశ్వదాభిరామ వినురవేమ॥

నాగాధతాభయం వేమ! తరణోపాయశాలినః ।
ప్రాగ్దోషిణస్తు కిం భీత్యా కపిశ్చంక్రమతే నకిమ్? ॥

తా॥ ఈతవచ్చినపుడు లోతనిపించదు. కోతి యలవాటు చొప్పున నిర్భయముగ కొమ్మలపైన దుముకును. అట్లే పాతనేరగాఁడును విడులకు జంకక నేరములఁ జేయుచునేయుండును.

83 వ్యాధి నెఱుఁగలేని వైద్యమదేలరా?, కొడువఁ దెలియలేని కోర్కి-లేల?
మనసుఁదెలియలేని మర్మజ్ఞలేటికి?, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం పైద్యే నాగదజ్ఞేన? కిమనోపజ్ఞకాండయా? ।
చిత్తానభిజ్ఞైః కిం? వేమ! మర్మజ్ఞైః ఫలారుమ్మ ర్థునీ ॥

తా॥ వ్యాధినెఱుఁగని వైద్యము, తన తోమము తెలియని కోరికలు, వృద్ధమైనట్లు మనసు మర్మము తెలియనిమర్మజ్ఞ తృమునసిద్ధ యోజనమే.

84 లవణమెంత దానిలాభంబుగనెంత, కొద్దిదనుచు సెన్నఁగూడునయ్యా?
భోగమేటికి నుపభోగంబె లెక్కగు, విశ్వదాభిరామ వినురవేమ॥

లవణం స్యా త్కియ ద్వేమ! తల్లాభ స్తు కియా నితి।
న మంతవ్యో హి భోగైః కిం? ఫలం స్యా దుపయోగతః॥

తా॥ ఉప్పు, అనగెంతటిది? స్వల్పపువెలకలది, అంతట దొరకునది అని నిరసించకూడదు. దాని ఉపయోగమేగొప్పది. ఆలాగుననే సృష్టియందలి ప్రతివస్తువును, ప్రతివ్యక్తిని, నవసరములుగనే పరిగణించవలయును.

85 బొనరంగవచ్చు నైనదికానిది, యన్యుఁడెయటనుండి యడుగఁడేని
నిలిచియడుగువాఁడుఁ గలిగిననిలువఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యగ్రేఽన్యో జనస్థిన్తా వా న పృచ్ఛేత్ సాధ్వసాధ్వపి।
సాధ్విత్యేవ వదే ద్వేమ! యది ప్రష్టా న తిష్ఠతి॥

తా॥ తెలిసినవాఁడు యెదుటనుండి ప్రశ్నించకుండిన ఐనది, కానిది, తెలిసినట్లుగనే మాట్లాడవచ్చును. అడుగువాఁ డుండిన మఱి తెలియని వాఁడు నిలబడుట యరుదు.

86 ఫణికిఁగోరలుండ భయమొందునట్లలే, వెఱుతురయ్య దుష్టనిభవమునకుఁ
గోరలూడఁదార్చి మీరునా? దుష్టత, విశ్వదాభిరామ వినురవేమ॥

అహేరివ కూరదంష్ట్రాత్ త్రసేయుః దుష్టవైభవాత్।
దౌష్ట్యం వేమ! కథం తిష్ఠేత్? వీతదంష్ట్రఫణాభృతః॥

తా॥ విభవముతోకూడిన దుష్టునకు కోరలతోకూడిన పామునకువలె భయపడుదురు. కోరలుపెరికిన పామువలె వైభవ ముడిగిన దుష్టుఁడును ప్రజల కపకారము చేయలేక యొకచోట పడియుండును.

87 నూఱుబలుకవచ్చు నుడివార్తియుఁగారాదు, వార్తకన్న సాక్షి పలవడెన్న
పరఁగలేనివార్త భంగపాటునుదెచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

వచశ్శతం వేమ! వాచ్యం నైకం లేఖ్యం మనాగపి।
సాక్ష్యం న యుక్తం లేఖాయాః అసల్లేఖా తు హానయే॥

తా॥ శతంవద, ఏకం మా లిఖ, నూరు చెప్పు, ఒకటివార్తియవద్దు. ఒకటిప్రాయము. సాక్షివికాకుము. తప్పుడుప్రాతలు భంగపాటునుమా.

88 దరినినున్న వాఁడు తప్పకదట్టుండు, ఎడమపడినవాఁడు దుడుకుగడును
అనుసరించువారి కయ్యెడుఁగార్యముల్, విశ్వదాభిరామ వినురవేమ॥

దణ్ణో నూనం సమీపస్థ ప్రౌఢో దూరస్థలస్థితః।
యే చరం త్యనుసృత్యేహ వేమ! సిద్ధ్యంతి తత్క్రియాః॥

తా॥ 'ఎదుటనున్నవాఁడు పెండ్లికొడుకు, అన్నట్లు ఎప్పుడును దగ్గరగ నున్నవాఁడు సమర్థుఁడుగా తోచును. ఎప్పుడు దరికిచేరనివాఁడు పెంకిగ తోచును. అందువలన కార్యసాధకుఁడెప్పుడును అనుసరించి సంచరించును.

89 కాదుకాదుగురులు కాగుణింతముఁజెప్ప, శాస్త్రపాఠములను జదివిచెప్ప
ముక్తిదారిఁజూపు మూలమె గురుఁడగు, విశ్వదాభిరామ వినురవేమ॥

న కాగుణితబోధేన న శాస్త్రాధ్యాపనేన చ।
భవంతి గురవో వేమ! స్యాద్గురు ర్ముక్తిదర్శకః॥

తా॥ తమకు జన్మతరించు తరుణోపాయము బోధించువారు గురువులుకాని, కా గుణింతము చెప్పువారినికాని, శాస్త్రాధ్యయనము చేయించువారినికాని గురువులుగా తలంపరాదు. వి॥ అవిద్యాహృదయ గ్రంథి బంధమోక్షోభవేద్యతః, తమేవ గురురిత్యాహు ర్గురుశబ్దార్థవేదినః.

90 ద్వారబంధమునకు దలుపులు గడియలు, వలెనె నోటి కొప్పుఁ గలనియమములు
ధర్మమెఱిఁగిపలుక ధన్యుఁడౌభువిలోన, విశ్వదాభిరామ వినురవేమ॥

కవాటా శ్చార్గళా వేమ! ద్వారబంధే యథాస్థితాః।
తథా వక్త్రస్య నియమాః ధన్యస్సాన్య ద్ధర్మవాచకః॥

తా॥ ద్వారబంధమునకు తలుపులు గడియలునున్నట్లే మాట్లాడుటకు నోటికిని కొన్ని నియమములు కలవు. ఆ నియమముల నుల్లంఘించి యిష్టము వచ్చినట్లు మాట్లాడకూడదు. అట్టి ధర్మమెఱిగి మాట్లాడినవ్యక్తి ధన్యుఁడనిపించుకొనును.

91 చురికతోడఁ గోయఁ జొప్పడునేకాని, దానిపిడినిగోయఁ దరమె? నీకుఁ
దెలివిలేని మేని బలిమేమిచేయును?, విశ్వదాభిరామ వినురవేమ॥

చురికా కృంతనే దక్షా తత్త్సరు ర్న తథా మనాక్।
వినా జ్ఞానేన కింకుర్యా? ద్వేమ! శారీరికం బలమ్॥

తా॥ కత్తితో దేనినైనఁ గోయవచ్చును. కాని దాని పిడితో దేనిని కోయలేము. అట్లే బుద్ధిబలములేని కేవల శరీరబలముతో నేకార్యమును సాధించలేము.

92 సకలవిద్యలందు సంపన్నుఁడైయున్న, నట్టివారు పరిచయములనఁ జొక్క పెరటిచెట్టుమందుఁ బరికింప మెచ్చరు, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వవిద్యాసు సంపన్నా యే తే పరిచయా స్తదా।
లఘువో వేమ! నేహంతే ప్రాంతవృక్షభవౌషధమ్॥

తా॥ అన్ని విద్యలయందు పరిపూర్ణపాండిత్యము కలవారైనను పరిచయములు పెరటిచెట్టుమందువలె తేలికగా చూడఁబడుదురు.

93 మంచినీరుఁబోయ మల్లెపూయునుగాని, ఫలితమెనరుఁజెట్లు? పనిఁజొరమిని వంటఁ జేయ కెట్లు వంటకమబ్బును?, విశ్వదాభిరామ వినురవేమ॥

జలాసేకాత్ వేమ! మల్లీ పుష్పయుక్తా భవే ల్లతలు।
అక్రియస్య ఫలం కుత్ర చాపాకా దోదనం కథమ్? ॥

తా॥ వంటచేసికొన్నకాని అన్నము లభింపదు. మంచినీళ్ళు పోయుచుండినకాని మల్లెపూయదు. అట్లే మనము పనులు ప్రారంభించి చేయుచుండినకాని ఫలితమెట్లు కలుగఁగలదు?

94 కసవునుదినువాఁడు ఘనఫలంబులరుచి, కానలేడుకాదె? వానియట్లు చిన్నచదువులకును మిన్నజ్ఞానము రాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

రసం ఫలానాం స్వాదూనాం తృణభూదీ న వేత్తి హి।
తథా వేమాల్పవిద్యానాం జ్ఞానం భవతి నాధికమ్॥

తా॥ గడ్డితినువానికి పండ్లరుచి యేమి తెలియఁగలదు? అట్లే చిన్న చిన్న చదువులు చదువువారికి అధికమగు జ్ఞానమెట్లు లభింపఁగలదు?

95 తల్లియున్నయపుడె తనయుగారాబము, నామెపోవఁ దన్ను నరయ రెవరు మంచికాలమపుడె మర్యాద నాశ్చించు, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యస్తి మాతా వేమాస్తే లాలనా స్వస్య తన్మృతా।
న కోఽపి పశ్యే త్యాత్మానం కాలే గౌరవ మార్జయ॥

తా॥ తల్లియున్నయపుడె తన గారాబమంతయు చెల్లును. కాని ఆమె పోయినవెనుక తన్నెవరు గారాబముగ చూతురు? అట్లే నీకు మంచికాలముగా నున్నపుడె మర్యాద నార్జించుటకు కూడ ప్రయత్నించుము.

96 గట్టుమీఁదనున్నఁ గాన్పించు సర్వము, దెలిసితేఁబడినఁ దెలియు నెల్ల
లోకవిషయములను లోనిరహస్యముల్, విశ్వదాభిరామ వినురవేమ॥

దృశ్యతే హి తటస్థేన సర్వం వేద్యం చ వేద్యతే।
వేమైవం లోకవిషయా అంతర్గుహ్యాశ్చ తత్త్వతః ॥

తా॥ గట్టుమీఁదనుండి చూచిన గట్టుకు అవతల విషయములు నివతల విషయములుకూడ గోచరించును. అట్లే యేవిధమగు మనుకారముల లోన మునుఁగక నీవు మధ్యస్థుఁడవుగ నుండిన లోక విషయములు, లోని రహస్యములుకూడ స్పష్టముగ తెలియఁబడఁగలవు.

97 టుంకమతుకకున్నఁ బొంకంబుగారాదు, స్వర్ణభూషణంబు జగమెఱుంగ
భటుఁడు వెంటలేక పృథువు శోభించునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

టుంకసంధానరహితం న సాధు స్వర్ణభూషణమ్।
భటేన రహితో వేమ! కిం ప్రభు స్సాధు శోభతే? ॥

తా॥ ఎంతటి బంగారపు నగకైన టుంకములేకుండ శోభరాదు. అట్లే బంటులేకుండ ప్రభువును రాణించఁడు.

98 మేకమెడదగ్గఁబట్టి మెడచన్నుఁగుడువఁగా, నాకలేలయూను? నాసగాకి
లోభివానినడుగ లాభంబుగల్గునే? విశ్వదాభిరామ వినురవేమ॥

ధృత్వా మేషగళం వేమ! పిబేద్యది గళస్తనమ్।
న హన్యున్నివృత్తి ర్వ్యర్థాశా లోభియాచ్ఞా తథా నృథా ॥

తా॥ మేకమెడదగ్గఁబనున్న చన్ను కుడుచుకొనుచుండిన భ్రాంతికాని పాలువచ్చి ఆకలి తీర్చునా? అట్లే భ్రాంతి తీరక లోభినెంతగా వేడుకొనినను లాభము కలుగునా?

99 మునుదెలిపినవారు మదనవ్యమైరిల, తిరిగిచెప్పితనుచుఁ దిట్టవలదు
తెలియఁజెప్పినమఱి తెలిసికోలేకయూ, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాగ్బోద్ధారో వినష్టాస్స్యుః పునర్భూతే భవా నితి ।
న నిందే త్సుప్రోక్తమపి వేమ! నజ్ఞాయతే హితత్ ॥

తా॥ మునుపు ఈ లాగున ననేకులు నీతులు బోధించి ముదనష్ట మయినారు. వేమన్నా ! నీకేమైన పిచ్చా ? వెఱ్ఱా ? మఱల నీవు నీతులు చెప్ప మొదలిడినావు. అని యేమియు నన్నుతిట్టవద్దు. ఎన్నిసార్లు ఎంత మంది ఏ విధమునఁ దెలిఁయఁజెప్పినను అజ్ఞానపులోకము తెలిసికొనలేదు.

100 **నీతిఁదెలియఁజెప్పి నిజముగ వేమన, పాతకములెల్లఁ బాఱఁదొలఁచె**
లోతుతత్త్వ మరసి లోకులకును జెప్పె, విశ్వదాభిరామ వినురవేమ॥

నీతి ముద్ఘాట్య వేమాఖ్యో న్యమీధత్ పాతకాని చ ।
అగాధతత్త్వం లోకానాం వేమ! సమ్యక్ న్యబోధయత్ ॥

తా॥ నిజముగ చెప్పవలెనన్న నీ వేమనయే బాగుగ నీతులఁజెప్పి అగాధమగు తత్త్వరహస్యము లోకములకు వెల్లడించి పాతకములఁబాపఁ దోలుటకుఁ బ్రయత్నించి చరితార్థుఁడైనవాఁడు.

సాంస్కృతిక విభాగము

101 **కల్లగురుఁడుకట్టు నెల్లకర్మంబుల, మధ్యగురుఁడుకట్టు మంత్రతంత్రము**
ఉత్తముండుకట్టు యోగసామ్రాజ్యంబు విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! కర్మసు సర్వేషు నిబధ్నా త్యధమో గురుః ।
మంత్రేషు మధ్యమశ్చైవ యోగసామ్రాజ్య ఉత్తమః ॥

తా॥ అధముఁడగు గురుశబ్దవాచ్యుఁడు కర్మకాండసంటఁ గట్టును. మధ్యముఁడగు గురువు మంత్రతంత్రముల నంటఁగట్టును. ఉత్తముఁడగు గురువు సహేతుకముగు యోగసామ్రాజ్యము నందించును.

102 **తా వసించుచోటఁ దగ నర్జదాయినా, సౌఖ్యములభూమి జనఁగవలయు**
కొలకు లింకసేని గొంగలఁదుండునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వనివాసస్థలే కష్టం భవేద్యది సుఖస్థలమ్।
వ్రజేత్ భుమ్యేక్ర హ్రదే వేమ! బకా స్తత్ర వసంతి కిమ్? ॥

తా॥ కొలకు లింకినఁగొంగలచట నుండవు. అట్లే మనమున్నచోట నేదైన నలజడి కలిగిన సౌఖ్యము కలుగుచోటునకుఁ బోవలయును.

108 కాకిగూటిలోనఁ గోకిలనునినట్లు, భ్రమరమువుచుఁ బువు ప్రతికినట్లు
గురునిగొల్చువెనుక గురువుతానౌనయా, విశ్వదాభిరామ వినురవేమ॥

యథా పికః కాకనీడే కీటః కుట్యామళే ర్యథా।
గుర్వర్చానంతరం చాత్ర స్తథా వేమ! స్వయం గురుః ॥

తా॥ కాకి గూటిలోని కోకిలవలె, తుమ్మెదరూపు నొందిన పురుగువలె సద్గురువు నాశ్రయించిన శిష్యుఁడు గురువువెనుక తానే గురువు కావలెను. వి॥ సత్సంప్రదాయసంయుక్త బ్రహ్మవిద్యా విశారదః, ఏవమాదిగుణోపేతో దేశికోఽశేషవందితః॥

104 అధికుఁడైనరాజొకల్పునిఁజేపట్ట, వానిమాటచెల్లు వసుధలోన
గణకులొప్పియున్న గవ్వలుచెల్లవా?, విశ్వదాభిరామ వినురవేమ॥

మహారాజస్వీకృతేఽల్పే తదాజ్ఞా పరిపాల్యతే।
గణకాంగీకృతా వేమ! వరాకా మూల్యసంయుతాః ॥

తా॥ గణకు లంగీకరించిన గవ్వలుకూడ నాణెములుగ విలువకలవి యగును. అట్లే యధికుఁడైన రాజుయొక్క పాలికముగల యల్పుని యొక్క మాటలును జెల్లుబడియగును.

105 ఉత్తమునికడుపున నొగుజన్మించిన, వాఁడు చెఱుచు వాని వంశమెల్ల
చెఱుకువెన్నపుట్టి చెఱుచదాతీపెల్లె? విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యుత్తమస్య కుక్షౌ స్యాత్ ఖలో వేమ! సతత్కులమ్।
హినస్తిక్షోఃఖలూద్భూయ మంజరీ హంతి మాధురీమ్ ॥

తా॥ చెఱుకున వెన్నపుట్టి చెఱుకులీపిని పాడుచేయుచున్నది. అట్లే చెడ్డవాఁడు మంచివానికిఁ బుట్టి యా మంచివాని వంశపరిశిష్టయంతయు మంటఁగలుపుచున్నాఁడు. వి॥ కోటరాంతర్భవోవహ్ని స్తరుమేకం దహిష్యతి, కుపుత్రస్తు కులే జాతః, స్వకులం నాశయేత్ పరమ్ ॥

106 ✓ ఎలుగుతోలుఁదెచ్చి యెందాకనుతికిన, నలుపెక్కాకయేల తెలుపుఁగల్గు?
కొయ్యబొమ్మఁదెచ్చి కొట్టిగుణియూనె?, విశ్వదాభిరామ వినురవేమ॥
పరిఘాళితం భల్లుకస్య చర్మ నైతి పలఘుతామ్ ।
తాపీతా ప్రతిమా దారోః కిం మేము! గుణినీ భవేత్?॥

తా॥ ఎలుగుబంటితోలుఁ దెచ్చి యెంత యుతికినను నలుపేకాని తెలుపుకాదు. అట్లే కొయ్యబొమ్మను (మొద్దును) దెచ్చి యెంతకొట్టి బుద్ధిగఁబిపినను గుణము రానేరాదు.

107 కుక్కతోఁకఁదెచ్చి గొట్టంబుఁజేర్చినఁ, గోరీతినుండుఁ గొంతతడను
ఎంతఁజెప్పఁడెడుగు పంతంబుమానునా?, విశ్వదాభిరామ వినురవేమ॥
యావచ్ఛ్వపుచ్ఛం నాళస్థంతావదేవ భవే ద్ధృజు ।
బహూపదిష్టోఽపి ఖలస్స్వార్థం కిం మేము! ముంచతి?॥

తా॥ కుక్కతోకఁదెచ్చి యప్పటివఁ గొట్టములోనుంచిన సంపన్నంచ సేపే గొట్టమువలెనుండి మరల నెప్పటివలె వంకరగును. అట్లే యెంతగా బోధించినను చెడుగు తనపద్ధతి విడనాడనేరదు.

108 ప్రుచ్చు యాత్రపోయి ముల్లెపుస్తకమిచ్చి, ప్రొద్దుపొద్దుటికి యింటిముందు
కుక్కయిల్లుసొచ్చి కుండలు పెరికునా?, విశ్వదాభిరామ వినురవేమ॥
చోరో యాత్రాస్థలం ప్రాప్య హృత్వా పుస్తక మాగతః ।
ప్రభుంనేక్షేత కిం మేము! శ్వా భాండాన్భేత్తుమేవ హి॥

తా॥ దొంగ యాత్రాస్థలము చేరినను సందు యాత్రికుల మీఁదఁ ముల్లెనపహరింపఁ బూచునే కాని దేవునిదర్శనము చేసికొనుటకు తీరక యుండదు. కుక్క యింటిలోఁబ్రవేశించి కుండలుపెరుకును. [illegible] యిట్టి లోని వినోదపుకక్ష్యలఁ జూచుటకు దానికి కాంక్షయుండునా?

109 గుణయుతునకుమేలు గోరంతఁజేసినఁ, గొండయంతయుఁ వానికుండఁ జేతి
కొండకొద్దిమేలు గుణహీనుఁడెఱుఁగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥
కృతం గుణవతే ప్రాయ ఆల్పం వర్ధతిమానవే ।
అగుణాయ కిల ప్రాజ్ఞాస్తి? కిమ! ప్రోక్తం? ప్రభాస్యతే॥

తా॥ గుణవంతునకు మేలు గోరంత చేసినను వాని మంచిగుణముచే నది కొండంతయగును. గుణహీనునకుఁ గొండంత మేలుచేసినను నది నిష్ప్రయోజనమే. వి॥ పరగుణపరమాణూ న్పర్వతీకృత్య నిత్యం, నిజ హృది వికసంత స్సంతి సంతః కియంతః॥

110 మాటనిలుపలేని మనుజుండు చండాలుఁ, డాజ్ఞలేనిరాజు నాడుముండ
మహిమలేనిపల్కు మంటఁజేసినపులి, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలోఽస్థిరవాక్ మర్త్యః ధ్వస్తాజ్ఞో భూప అంగనా।
వేమ! ద్వైవం నిర్మహిమ వ్యాఘ్రో మృన్మిశ్రితః ఖలు ॥

తా॥ మాట నిలుపుకొనలేని మనుజుఁడు చండాలుఁడు. ఆజ్ఞ నమలు జరుపలేని ప్రభువు ఆడుముండ, మహిమలేనిపలుకు మన్నుతోఁ జేసినపులి.

111 ఇంచుకంతబోన మీశ్వరార్పణమన్న, పుణ్యలోకమునకుఁ బోవునతఁడు
అన్నదానమునకు నధికదానములేదు, విశ్వదాభిరామ వినురవేమ॥

శివార్పితా తిక్కంచిదన్నాత్ పుణ్యలోకం వ్రజే న్నరః।
అన్నదానాన్మహోత్కృష్టం దానంవేరు! న ఎద్యతో ॥

తా॥ ఈశ్వరార్పణముగ కొంచెము అన్నదానము చేసినను నట్టిదాత పుణ్యలోకమునకుఁ బోవును. అన్నదానమునకు మించినదానము మఱి యొకటిలేదు. వి॥ అన్నస్య తుల్యం దానం హ్యస్తి ॥

112 వెఱ్ఱివానిమిగుల విసిగించఁ గారాదు, వెఱ్ఱివానిమాట వినఁగరాదు
వెఱ్ఱికుక్కఁబట్టి వేటాడఁబచ్చునా ? విశ్వదాభిరామ వినురవేమ ॥

నోద్వేజయేత్ ఖలూన్మత్తం నేయా దున్మత్తజల్పితమ్ ।
అలర్కేణసమం వేమ! కిం కార్యా మృగయారతిః ॥

తా॥ వెఱ్ఱివానిని విసుగించకూడదు. వెఱ్ఱివాని మాటలువినకూడదు. వెఱ్ఱికుక్కతో వేటను వెళ్ళకూడదు.

113 ఖరమునేనినిండ గంధంబుఁబూసిన, నేమియయ్యఁ గోకి యెగసిపన్ను
ఈడుకానివాని యిష్టమిలాగురా, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వాంగే గంధం విలింపంతు ఖర స్తాడంయుతేఽగ్రిణా ।
కర్తాఽనర్థజనాథ్యర్థా వేమ్మపం సాధ్వీ నిస్సృతా ॥

తా॥ గాడిదకు సరదాగా గంధము రాయఁబూనిన దానికదితెలియక తన్నుటకే చూచును. అట్లే సరసమెఱుఁగని వారల పద్ధతియు నుండును.

114 విడువవలయు నూరు విశ్రాంతిలేకున్న, విడువవలయు నాలి విషమురెలసి
విడువవలయు రాజు విపరశీకానన్న, విశ్వదాభిరామ వినురవేమ॥

సుఖాపేతం త్యజేద్గ్రామం త్యజేద్భార్యా మసద్గుణామ్।
రాజానమప్యదాతారం త్యజేద్వేమాఖు బుద్ధిమాన్ ॥

తా॥ విశ్రాంతిలేని గ్రామమును, వ్యతిరేకముగా నడచు భార్యను, పిసినిగొట్టు ప్రభువును విడిచిపెట్టిననే సుఖము లభించును.

115 ఎడ్డెఁదెలుపవచ్చు నేడాదికైనను, మూర్ఖుఁదెలుపవచ్చు మూఁడుమనల
మొప్పెఁదెలుపరాదు ముప్పదేండ్లకునైన, విశ్వదాభిరామ వినురవేమ॥

బోధ్యోజడో నత్సంవత్సరేణ బోధ్యో మౌన్యేకమాసతః।
త్రింశదబ్దైరపి మనాక్ వేమ! మూర్ఖో న బోధ్యతే ॥

తా॥ ఎంత మాటలు రానివానినైన నొక మాసములోను నెంత మోటువానినైన నేడాదిలోను తెలిసినవారినిగాఁ జేయవచ్చును. కాని మూర్ఖుని మాత్రము ముప్పది సంవత్సరములకైనఁ దెలిసినవానినిగాఁ జేయలేము.

116 అడితప్పువార లభిమానహీనులు, గోడెఱుఁగనివాఁడు కొండికాఁడు,
నూడిగీడు సేయఁగూరికుండు తలపోయ, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రతిశ్రుతిం యే త్యజంతి వేమ! తే మానపరిత్యాగాః।
పరదుఃఖానభిజ్ఞోఽల్పో మిత్రద్రోహీ ఖలః ఖలు ॥

తా॥ ఆడితప్పువారలు అభిమానము లేనివారు. కష్టము తెలిసికొన లేనివాఁడు అల్పుఁడు. కలిసిమెలిసియుండి మిత్రద్రోహము చేయు వాఁడు మహాక్రూరుఁడు. వి॥ ప్రాణానపి పరిత్యజ్య, మానమేవాభిరక్షయేత్, ప్రాణాస్తరంగచపలా మాన మాచంద్రతారకమ్॥

117 వానరాకడమతి ప్రాణంబుపోకడ, కానఁబడదు ఘనునకైనఁగాని
కానఁబడినమీఁదఁ గలి యెట్లునడచురా? విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! వర్షాగమంచైవ ప్రాణనిర్గమమేవ చ।
మనీష్యపి న జానాతి జ్ఞాతే తిష్ఠే తత్కలిః కథమ్? ॥

తా॥ వానరాకడ, ప్రాణము పోకడ, ఇట్టి దైవిక సంఘటన లెంతటి మానవమాత్రులకైనను, దెలియఁ జాలరు. అట్లు తెలియఁబడిన నీక మానవునకు మానవాతీతుఁడగు దైవమునకు సంతర మేముండును? ముందు సృష్టి యెట్లునడుచును?

118 నోటిపుప్పికెల్ల నొప్పిలేకుండగా, ఆకుపోకసున్న మొమధంబు,
పెట్టకుండెనేని పెనురోతవేయురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వక్త్రదుర్గంధనాశాయ నాగవల్లీదళం సుధామ్।
క్రముకం చౌపధం దేయాత్ నోచే ద్వేమ! జుగుప్స్యతే ॥

తా॥ భోగ్యవస్తువగు ఆకు, వక్క, సున్నముతోకూడిన తాంబూలము నోటిపుప్పికి నోటికంపునకు నుపయోగించు మందుకాని మఱియొకటి కానేరదు.

119 పరులమోసపుచ్చి ధర ధనమార్జించి, కడుపునింపుకొనుట కానిపద్ధ
ఋణముఁజేయుమనుజుఁ డెక్కువకాలమా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నంచయిత్వా పరా న్నిష్ట సూర్జయిత్వోదరంభరిః।
ప్రతిష్ఠాం నాప్నుయా ద్వేమ! ఋణీ ప్రాప్నోతి కిం ప్రథామ్? ॥

తా॥ పరుల మోసపుచ్చి ధనముగడించి కడుపునిండ కొనుట సరియైన పద్ధతికాదు. అదంతయు వారలకు ఋణమే. ఋణముఁజేసెడి మనుజునకు గౌరవము కలదా?

120 పాల నీడిగింటఁ గోరిలుచునుండెనా, మనుజులెల్లఁగూడి మద్యమండ్రు
నిలువఁబగనిచోట నిలువ నిందలువచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

శాండికస్య గృహే పీతం క్షీరం మద్య మితీర్యతే।
అస్థాతవ్యస్థలే వేమ! స్థితి ర్నిందాస్పదా ఖలు ॥

తా॥ కల్లుగీయువానియింటఁ బాలుత్రాగుచున్నను కల్లే యందురు. అట్లే నిలువకూడనిచోట నిల్చిన నిందలపాలుఁగాక తప్పదు.

121 తుమ్మచెట్ల ముండ్లు తోడనెపుట్టును, విత్తులోననుండి వెడలినట్లు
మూర్ఖునకుఁ గుబుద్ధి ముందుగఁబుట్టును, విశ్వదాభిరామ వినురవేమ॥

బీజాదేవోద్భవం త్యాశు కంటకాః కంటకద్రుమే ।
మూర్ఖస్య ఖలబుద్ధి శ్చ వేమ! సంజాయతే తథా ॥

తా॥ తుమ్మచెట్లకు ముండ్లు పుట్టుకతోనే పుట్టుకొని వచ్చును. అట్లే మూర్ఖునకు చెడ్డబుద్ధి పుట్టుకనుండియే వచ్చును. సంస్కరణకట్టివాఁడు పనికిరానేరఁడు.

122 ఒకటికిఁంద నొక్క టొనరలబ్ధముఁబెట్టి, వలనుగ గుణియింప వరుసపెరుఁగు
అట్టిరీతినుండు నౌదార్యఫలములు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏకయా గుణితా వేమ! ఏకసంఖ్యా హ్యాధస్తనయా ।
వర్ధతే ఖలు తద్రూప మౌదార్య స్యాపి సత్ఫలమ్ ॥

తా॥ ఒక సంఖ్యక్రింద మఱియొక సంఖ్యపెట్టి గుణించిన నెంతయేని వరుస పెరుగును. అట్లే యౌదార్యఫలముబును నుత్తరోత్తరాభివృద్ధిఁ జెందుచుండును.

123 వంటకుదురునపుడు వంటకమమృతంబు, కంటికింపుగాను కానుపించు
ఒడలఁదినినతిండి వడిమించఁగనుదోరు, విశ్వదాభిరామ వినురవేమ॥

సుపక్వం భక్ష్య మమృతం లోచనప్రీతిదాయకమ్ ।
భోజనే నామితే నాశు వేమ! సంప్రాప్తన్నయాస్మృతిమ్ ॥

తా॥ వంటకుదురునపుడు వంటకము (వండినపదార్థము) కంటి కింపుగ కనఁబడును. మితముగఁ దినిన నారోగ్యమును కలుగును. మితముతప్పి తినిన మృతినితేగలదు. వి॥ అతి సర్వత్ర వర్జయేత్॥

124 వంటతప్పినపుడు వంటకము విషంబు, కంటఁజూడఁగానె కంటగించు
కంటకమునఁదిన్న కడి గండమైవచ్చు, విశ్వదాభిరామవినురవేమ॥

దుష్పాకేన విషం భక్ష్యం లోచనగ్లానిదం భృశమ్ ।
తాదృగ్భక్ష్యే వేమ! భుక్తే కబళం మృత్యుదాయకమ్ ॥

తా॥ వంటకుదురనప్పుడు వంటకము విషముగనగును. కంటికింపుగను నుండదు. అట్లు కంటగించుకొనుచుఁ దినినపదార్థ మొకముద్దయైనను ప్రాణము తీయఁగలదు.

125 ప్రభువుకోతియైనఁ బ్రగడలు పందులు, సైనికుండు పక్కి సేన పసులు
వీస్గులక్ష్యచయము లెలుకలుఁబిల్లులు, విశ్వదాభిరామ వినురవేమ॥

పరిభుః కపిశ్చే త్సచివాః క్రోడా వేమ! భటాః ఖగాః ।
సేనా చ పశవ శ్చాశ్వాః గజా శ్చాఖుబిడాలకాః ॥

తా॥ "యథా రాజా తథా ప్రజాః" అన్నట్లు ప్రభువు కోతియైన (చపలుఁడైన) మంత్రులు పందులు (లంచము మేయువారు) సైనికులు పశులు (ఆజ్ఞకు దొరకకుండ నెగిలిపోవువారు) సైన్యము పశుసమూహమే (మస్తుగ తిని పశువులుగ సంచరించువారు) ప్రజలు గుల్లలు, ఎలుకలు, పిల్లులు (వశముతప్పి యన్యోన్యము హింసించుకొనునవే)

126 చంపఁదలఁచురాజు చనువర్గలంబిచ్చు, చెఱుపనున్నపగఱ చెలిమిఁజేయు
కఱవనున్న పాము నెత్తిగాచుకొనియుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

వధోద్యుక్తో న్యపో వేమ! దత్తే ప్రీతిం వినాశకృత్ ।
మైత్రీం కుర్యా ద్రిపు రోగ్గి చందోద్యుక్తో నిరీక్షతే ॥

తా॥ చంపవలెననియున్నప్రభువు చనువిచ్చుచుండును. పాడుచేయవలెననియున్న శత్రువు మైత్రిఁ జేయుచుండును. కఱవనున్న పాము పగబట్టి సమయమునకు నిరీక్షించుచునే యుండును.

127 దిక్కులేనిరోగి దీనతఁజూపిన, పురుషుఁడిహమునఁదుఁ బూజ్యుఁడగును
పరమునందువాని భాగ్యమేమనవచ్చు?, విశ్వదాభిరామ వినురవేమ॥

యది క్షీణో త్యనాథస్య రోగిఁభో దీనతాం నరః ।
వేమేహ స పుమాన్పూజ్యః పరత్రాప్యురుభాగ్యవాఁ ॥

తాఁ దిక్కులేని రోగి దైన్యము పోగొట్టిన మహానీయుఁ డిహమునఁ బూజ్యుఁ డగును. పరమున వాని యదృష్టము చెప్పనలవియేకాదు.

128 ఇమ్మొదప్పువేళ నెమ్మొలన్నియుఁదప్పి, కాలమొక్కరీతి గడుపవలయు
విజయుఁ డనునుఁదప్పి విరటుని గొల్వఁడా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అనానుకూల్యే త్యక్తోష్టః నయేత్కాలం కథంచన ।
వేమ! జిష్ణు ర్నానుకూల్యే విరటం కిం న సేవతే? ॥

తా॥ మన కనుకూలమగు సమయమున సుఖము విడిచి యేమో యొకవిధమున కాలము గడుపవలయును. విజయుఁడు (అర్జునుఁడు) నీలుకాని సమయమున విరటుని సేవింపలేదా ?

129 గూబయొక్కనట్టి గురముఁబాడుగఁబెట్టి, వెళ్లిపోదురెంత వెఱ్ఱివారొ!
గూబయేమిచేసె? గుఱు మేమిచేయును?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఘూకేనాధిష్ఠితం గేహం త్యక్త్వాన్యత్ర వ్రజం త్యహో!।
పశ్యోన్మాదం మనుష్యాణాం తాభ్యాం వేద్మీహ కిం కృతమ్? ॥

తా॥ గుడ్లగూబ యొక్కనయిల్లు పాడుగఁబెట్టి మఱొకచోటునకు మానవులు వెఱ్ఱులై వెళ్ళిపోదురు. తన యదృష్టమును మించి గూబేమి చేయఁగలదు ? గృహమేమి చేయఁగలదు ?

130 వేము బాలుఁదోసి వెయ్యేండ్లుపెంచిన, జేదువిడిచి తీపిఁ జెందఁదెపుము
పోగుగుణమువిడిచి యుచితజ్ఞుఁడునుకాఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

క్షీరేణ సర్పితో సించ వేమ! వర్ష సహస్రకమ్ ।
నిష్ఫలం వర్జయత్యేవ మధుర స్నిగ్ధా దుష్టస్య నోచితి ॥

తా॥ వేపచెట్టునకు బాలుఁదోసి వెయ్యేండ్లు పెంచినను చేదు విడిచి తీపిని బొందఁజాలదు అట్లే నీచుఁడు పోగుగుణమువిడిచి యుక్తాయుక్త వివేకజ్ఞానము కలవాఁడునుఁ గాఁజాలఁడు

131 పంద నధికుఁజేసి పవరలబుగమఁబంప, భూతిపోవు గాన్యభంగమగును
పాముపాఁకు బంటు పనికిరాఁదొంతును, విశ్వదాభిరామ వినురవేమ॥

పూరం కృత్వా వేమ! భీరుం యది యుద్ధే నియోజయేత్।
నిష్ఫలమేవ వీర్యహరి ర్నాలం భీరు కృతోద్యమే ॥

తా॥ పిరికివెధవను సెంకరగా బోధిప్రోత్సహించి పంపినను యుద్ధమునకు సిద్ధపడక పాఱిపోయి యపకీర్తిఁ దెచ్చును. దానివలన కార్యభంగమగుటయే తప్ప ప్రయోజనములేదు పిట్టపిరికివెధవను సందులకును నుపయోగింపరాదు.

132 పంటిసిక్కుకేల కుండేటిపనుపల్లు? పిరికిబంటుకేల విడుగునాడుగు?
మనసులుండఁజేసి మూఁడుమనసరు ప్రభు? విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ పంగోः కుక్కురస్య కిం వా శశక ధాపనైः?।
భీరోः కిం శూరబిరుదైः? వృద్ధాయాः కిం దరస్మితైः?॥

తా॥ కుందేలువలె పరుగులు కుంటికుక్కకెందులకు? యుద్ధవీరునకు బోలె బిరుదుగొడుగు పిటికిబంటునకెందులకు? యువతికిబోలె ముస ముసినగవ్వలు ముసలిముండకెందులకు?

138 గురుబృహస్పతియును గుణమించుకయులేక, చండమూకుకిచ్చె శాపమపుడు గురుడు కోపమూనకూడ దెన్నటికిని, విశ్వదాభిరామ వినురవేమ॥

గురుర్బృహస్పతి శ్చండో ర్దదౌ శాపం హి నిర్గుణః।
కదాసి వేమ! స్వే చిత్తే గురుः ప్రోధం న ధారయేత్॥

తా॥ దేవగురుడు బృహస్పతియు వివేకభ్రష్టుడై చండమూకుకు కోప మణచుకొనలేక శాపమిచ్చెను. సాధారణ గురుశబ్దవాచ్యుండును నెట్టి సమయమునను కోప ముపయోగింపకూడదు.

139 ఆత్మనెఱుగనిస్తుతి నట్టిట్టు జేసిన, వాని మెచ్చువాడు నట్టివాడె ముక్కుడిదియుఁబాడ మూర్ఖుండు మెచ్చునా? విశ్వదాభిరామ వినురవేమ॥

స్వయం పరో వర్ణనాప్రజ్ఞాం యः స్తౌత్యాగ్నిం జడో నరः।
గాయంతీం శ్లాఘతే విభ్రాన్తः స కింవేమ! జడోజనः?॥

తా॥ ముక్కులేనిది పాడినను మూర్ఖుడు మెచ్చుకొనును. అట్లే తన సంగతితెలియక తన్నుఁగూర్చియేవేవో యెఱుటివాఁడు పొగడుచున్నను మూర్ఖుడు సంతోషమునే వెలిబుచ్చును.

140 భగము పాలుదెచ్చి కాచిచక్కఁజేయ, భక్ష్యమగునె? యెన్న భ్రష్టుఁడట్లె ఎంతయేనిజెప్పి యెసగిం పబోసఁగునే?, విశ్వదాభిరామ వినురవేమ॥

సంపచ్య గార్దభక్షీరం యది శర్కరయాప్లవమ్।
భక్ష్యం భవేత్కిమ్? మూర్ఖోఽపి నేయమాగ్యో న తథైవ కదా॥

తా॥ గాడిదపాలందెచ్చి కాచి పంకెఱ చేసినను నది తాగుటకెట్లను కూలమైనదికానో యట్లే చెడిపోయినవాడును సులభుగా భ్రష్టుఁడింపఁ బడినను సరియైనవాడు కాఁజాలఁడు.

136 పొట్లకాయరాయి పొదిగిత్రాటనుగట్ట, లీలతోడ వంకలేక పెట్టుగు
కుక్కతోకగట్ట గుదురు నాచక్కగా, విశ్వదాభిరామ వినురవేమ॥

బుజుతా మశ్నుతే రజ్జ్వా శిలాబద్ధా పటోలికా।
తథా బద్ధశ్శునఃపుచ్ఛం త్యజే త్కిం వేమ! వక్రతామ్?॥

తా॥ పొట్లకాయచివర రాతిని త్రాటితోకట్టిన నది వంకలేక తిన్నగా పెరుగఁగలదు. అట్లే కుక్కతోఁకకు కట్టిన వంక కుదురఁగలదా? (అన్నియును సంస్కరణ కుపయుక్తములై నవి కానేరవు)

137 బండబూతులాడు పరమనీచుండెన్న, దండివారిగొప్ప తా నెట్టుగునె?
చందనంబుసుగత పందియే మెట్టుగును?, విశ్వదాభిరామ వినురవేమ॥

అవాచ్యవాదీ నీచాత్మా సతాం జానాతి కిం ప్రధామ్?।
వేమ! చందనసౌరభ్యం కిం వేత్తి గ్రామశూకరః?॥

తా॥ మంచిగంధపుయొక్కసంగతి పందికేమి తెలియును? అట్లే బండబూతులఁబల్కు పరమనీచునకు గొప్పవారలసంగతి యేమి తెలియఁగలదు?

138 కులమునీఁజేసి గురువునువధియింప, బొసఁగ నేనుఁగనుమ బొంకు బొంకె
పేరుధర్మరాజు పెనుపేఁచవిత్తయా, విశ్వదాభిరామ వినురవేమ॥

'గజ,ఖత్యన్నతం పాపిహ గురుం హంతుం కులం చహన్।
వేమ! నామ్నా ధర్మరాజో నింబబీజోపమఃఖలు॥

తా॥ కులమును సర్వనాశనముఁజేసి గురువగు ద్రోణుని వధింప 'అశ్వత్థామ చచ్చెను, అని గట్టిగాను, ఏనుఁగు, అని నెమ్మదిగను ధర్మరాజబద్ధమాడెను. ఇట్టి వారలు నేతి బీరకాయలవలె పేరుకు మాత్రము ధర్మరాజులుకాని విషబీజములే సుమా.

139 విన్నసుద్దికొంత విననిసుద్దులుకొన్ని, వింతసుద్దులెన్నో వినఁగఁజెప్పు
తానుగన్నయట్టె ధాంబికుం డెప్పుడు, విశ్వదాభిరామ వినురవేమ॥

కించి చ్ఛ్రుతం ధాంధిక స్తు కించిదేవాశ్రుతంవచః।
చిత్రం చిత్రం వదే ద్వేమ! సాక్షాద్దృష్ట మివాధికమ్॥

తా॥ విన్నవికొన్ని, వినవివికొన్ని, వింతలైనవికొన్ని యిట్లే డాంబికుఁడు తాఁను కళ్లారాచూచినట్లే యబద్ధములఁజెప్పి ప్రజలమోసగించును. అజ్ఞానులవే నమ్మి మోసపోదురు.

140 పుడమిఁదిరిగిపడయు పుణ్యంబులెల్లను, గ్గు సాధుజనులఁగన్నయపుడె
పడిననీరుసదిని గడుఁదెటయైయుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

దేశాటనేఁ యుత్పుణ్యం దర్శనేవైవ తత్సతామ్।
వర్షాంబుమలినం వేమ! నదీసంగాద్ధి నిర్మలమ్॥

తా॥ దేశాటననలని పుణ్య మాయాస్థలముల సత్పురుషులఁగాంచి వారివారి యనుభవసూక్తుల వినుటవలననే కలుగును. పవిత్రమగునదిని జేరుటచేతనేకదా పిల్లకాలువలకుఁ బవిత్రత? వి॥ యస్తు పర్యటతే దేశాన్ యస్తు సేవేత పండితాన్, తస్య విస్తారితా బుద్ధి స్తైలబిందు రివాంభసి॥

141 బంటుతలెను లేవఁ బండితమ్మన్యుండు, సాధుపండితుండు శాంతుఁడగును
కుక్కమొఱుఁగేమి గుఱ్ఱమునకులెక్క?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉత్థితే పండితమ్మన్యే భటవత్ వేమ! పండితః।
శాంతోభవేత్సాధ్య దశ్వస్య కా హానిర్భషతా శునా॥

తా॥ పండితుఁడు కాక పండితుఁడనని భావించుకొను నీచుఁడు పరమ శాంతులగు నుద్దండ పండితులపై కవియును. అయినను వారు ప్రశాంత ముగనేయుందురు. కుక్కలు మొఱిఁగినమాత్రమున గుఱ్ఱమునకులెక్కా?

142 మాలఁన్నియలకు మంచిరూపుబున్న, ముట్టెనే? త్రిశంకుపట్టి నాఁడు
కానిపనులఁజేయ ఘనులాసపడుదురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలకన్యాసౌరూప్యం, దృష్ట్వా త్రైశంకవః పురా।
న మేనే వేమ! నేచ్ఛంతి, హ్యకార్యకరణం ఘనాః॥

తా॥ మాతంగకన్యలు వరించివచ్చినను వారికి రూపమున్నను హరిశ్చం ద్రుఁడు వారలఁదాకెనా? కానిపనులఁజేయుటకు మహనీయులాసపడరు.

143 విద్యలేనివాఁడు విబుధులసభలోన, నుండఁగానె పండితుండుగాఁడు
కొలనిహంసలకడ కొక్కెరయున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

విదుషామంతికే వేమ! విద్యాహీనో వసే ద్యది।
న విద్వాన్ భవితుం యోగ్యో, హంసమధ్యే బకో యథా॥

తా॥ కొలనిలోఁ హంసల దగ్గఱ కొంగయున్నట్లు విద్యావిహీనుఁడు విబుధుల సభలోనున్నంత మాత్రమున పండితుఁడు కానేరఁడు.

144 వ్యాధికలిగెనేని వైద్యునిచేతను, మందుదినకకాని మానదెందు
చెంత దీపమిడక చీకటిపాయునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యది వ్యాధి ర్భవే ద్దేహే నాపైతి హ్యౌషధాదృతే।
వేమ! తన్నికటే దీప మకృత్వాపైతి కిం తమః?॥

తా॥ దగ్గఱ దీపము పెట్టినకాని చీకటి పోనేరదు. అట్లే వైద్యము చేయించుకొనకున్నను, మందు తినకయున్నను వ్యాధి నివారణకాదు. వి॥ పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే, తచ్ఛాంతి రౌషధై ర్దానై ర్జపహోమార్చ నాదిభిః॥

145 చక్షులున్నఁ దగిన చాయుయేర్పడుఁ గాని, శాస్త్రములెఱుఁగఁదగిన జ్ఞానమెందవు
అబ్బియున్నవాని కండయుండునుఁదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

చక్షుర్యస్తి తే భవేచ్ఛాయా జ్ఞానం స్యాచ్ఛాస్త్రదర్శనే।
జనకే చ స్థితే వేమ! స్వాశ్రయో విద్యతే ఖలు॥

తా॥ గొడ్డుగున్ననే నీడ యేర్పడును. అట్లే తండ్రియున్ననే తన కాధారము. అట్లే శాస్త్రాధ్యయనమువలననే జ్ఞానము లభించును.

146 చీముకారుపంటఁ జెదలుపట్టినయింట, పురుగుపట్టుగుంటఁ బుసులకంట
బిడ్డచీకుచంట బిగియుండనేర్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నిధిలే దతి దూష్యేఽస్మి, వేమ! గేహే ఘుణాన్వితే।
కృమిగర్తే స్తనేపీతే దార్ఢ్యం కిం సాధు తిష్ఠతి?॥

తా॥ చీముకారు పంటికి, చెదలుపట్టిన యింటికి, పురుగుపట్టిన గుంటకు, పుసులుకలిగినకంటికి, బిడ్డచీకు చంటికి, పూర్వపుబిగి రానేరదు.

147 కాననంబుఁజేరి కడుశ్రమనొందిన, యా నలుండు రాజ్యమొందె మరలఁ
గష్టములకునోర్వఁ గర్గవాసుఖములు?, విశ్వదాభిరామ వినురవేమ॥

వనం గత్వా శ్రమక్లిన్నః ప్రాప రాజ్యం తతో నలః।
సహతే వేమ! కష్టాని య స్ససౌఖ్యాని విందతే॥

తా॥ అడవిలో ననేక కష్టము లనుభవించి నలమహారాజు తిరిగి రాజ్యము నొంది సుఖించెను. కష్టములకు నోర్చుకొనిన సుఖములుకూడ రావచ్చును. వి॥ దివ్యవ్రతం కిం చ? సమస్తధైర్యమ్॥

148 వసుధనెడ్డికేల వైద్యకార్యంబులు?, గుడ్డివానికేల గునుగుపరుగు?
బుడ్డవానికేల పో గుప్పిగంతులు?, విశ్వదాభిరామ వినురవేమ॥

అశుచేః కిం వైద్యకార్యైః ? కి మంధస్య ప్రధావనైః ।
బృహదండయుతస్యాపి కిం వేమాశువిలంఘనైః ? ॥

తా॥ గ్రుడ్డివానికి గునుగుపరుగు, బుడ్డవానికి కుప్పిగంతులు నెట్లు లాభదాయకములుకావో, అట్లే ఎడ్డెవానికారోగ్యనియమములు, వైద్య కార్యములు ప్రయోజనమును గల్గించనివే.

149 రజ్జులాడరాదు రణభూమిలోపల, బుజ్జగింపరాదు బొంకువాని
నొజ్జతోడ వాదు లొనరంగమానరా, విశ్వదాభిరామ వినురవేమ॥

న హి బ్రూయాత్ ప్రగల్భోక్తిః రణే చాసత్యవాదినమ్।
న లాలయే త్తథా వేమ ! గురుణా చ న తర్కయేత్ ॥

తా॥ యుద్ధభూమిని డాంబికములు పనిచేయవు. అబద్ధమాడువానిని బుజ్జగించిన ప్రయోజన ముండదు. గురువుతో వాదన మంచిదికానేరదు.

150 మాటఁజెప్పవినని నునుజుఁడు మూర్ఖుడు, మాటవిన్న నరుఁడు మాన్యుఁడగును
మాటవినఁగఁజెప్ప మానుటకూడదు, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రోతా వచసో మర్త్యో మూర్ఖ శ్రోతాతిమానితః ।
శ్రుతేఽశ్రుతేపి వేమార్యః న త్యజే త్కథనోద్యమమ్ ॥

తా॥ మంచిమాటలఁజెప్పుచుండ వినినివాఁడుమూర్ఖుఁడు. వినినవాఁడు మాన్యుఁడు. చెప్పెడి మంచిమాటలు వినువారులేరని మానుట మాత్రము కూడదు. వి॥ మూకోస్తికోవా ? బధిరశ్చ కో వా ? వక్తుం న యుక్తం సమయే సమర్థః, తథ్యం సుపథ్యం న శృణోతి వాక్యమ్॥

151 మాటఁదెలిసి యొకనిమాటకుఁబ్రతిఁజెప్ప, సంతసించు నతఁడుఁ జాలమెచ్చు
మనసుఁదెలియఁజనిన గునియుచు ననుసేదొ, విశ్వదాభిరామ వినురవేమ॥

భావజ్ఞః పరవాక్యస్య ప్రత్యుక్తిం యది భాషతే ।
తుష్యే ద్వేమ ! పరీక్షంసే త్స నోచే దాత్మని కుత్సతి ॥

తా॥ ఎదుటివాని మాటలధోరణి గ్రహించి వానికిఁదగినట్లు వలుకఁగా నతఁడు సంతసించును. కాని వాని ధోరణి గ్రహించక వేఱుగ ననిన నసంతుష్టిచే నేదియో గొణుగుకొనును.

152 భారతమునఁబల్కు- పలుధర్మములయందు, సత్యనిష్ఠ మేటిసత్యముకద?
వసుధ దానఁగలుగు వస్నెయె మిన్నయా, విశ్వదాభిరామ వినురవేమ।।

భారతోక్తేషు సర్వేషు ధర్మేష్వపి చ సూనృతమ్।
ఉత్తమం వేమ! తత్సత్య, భావాశ్శేయఃప్రదా భువి॥

తా॥ సత్యనిష్ఠయే యన్నిటికన్నను మిన్న. భారతమునఁ జెప్పఁబడిన ననేక ధర్మములయందును నదియేకదా చెప్పఁబడినది? వి॥ సత్యం చ కిం? భూతహితం సదైవ॥

153 పలుతెఱంగులుగనుపగయుండుచోటులఁ, జిటుకురునక ప్రియమెచెప్పవలయుఁ
గాల్పఁదగినయగ్ని కెట్లోనుండదా? విశ్వదాభిరామ వినురవేమ॥

ద్వేషస్థలేషు బహుధా ప్యుదాసీనఃప్రియం వదేత్।
దాహకఃపావకో వేమ! వసేన్న హి కిమింధనే?॥

తా॥ కాల్చతగినయగ్ని కట్లోనే యిమిడియున్నట్లు శత్రుత్వమున్న చోట నా శత్రుభావము బహిర్గతము కానీక ప్రియమునే పల్కుచు నణఁగి యుండవలెను.

154 పరులచిత్తమొప్పి పాలనఁజేసిన, నిలస్వదత్తమునకు నినుచుడియుగు
నవనిఁ బరులదత్తమపహరింపఁగరాదు, విశ్వదాభిరామ వినురవేమ॥।

యది రక్షేత్పరై ర్దత్తం, స్వదత్తా ద్విగుణం భువి।
అన్యై ర్దత్తం ధనం వేమ! న హరే జ్జాతు మానవఃll

తా॥ ఇతరులిచ్చినదాని నపహరింపక దానిని రక్షణఁజేసినఁ, దానిచ్చు దాని ఫలితమునకంటె రెట్టింపు ఫలమువచ్చును.

155 పట్టివిడువరాదు పదిలక్షలకిపైన, పెట్టిదెప్పరాదు పేదకైన
పెట్టిగొలువరాదు విభుఁడట్టిఘనుఁడైన, విశ్వదాభిరామ వినురవేమ॥

గృహీత్వా న త్యజే ద్వేమ! దశలక్షఫలే న వా।
వదే ద్దత్వార్థినే నాధ్యమపి చార్చే ద్వృథా విభుమ్॥

తా॥ పట్టిన మంచికార్యము యొక్క పట్టుదల పదిలక్షలు వచ్చినను మధ్య విడువరాదు. ఎట్టి పేదకైనను పెట్టి యిటుల పెట్టితి నటులఁ

బెట్టితి నని చెప్పరాదు. యజమాని యెంత మంచివాడైనను ప్రతి ఫలము లేకుండ వెట్టిచాకిరి చేయఁగూడదు.

156 దొమ్మ తగులుబట్టెకు వాతలు వేసిన,నది బ్రతికిన, దాని పాలను రోతయని మనము విడుతుమా? అట్లే కార్యసాధకునకుఁ గ్రియతోఁ బ్రయోజనముకాని వ్యక్తితోఁ బ్రయోజనమేమి?

157 తనయుఁడెవ్వఁడేని తనతండ్రికంటెను, పేరుఁదెచ్చునట్టి పెద్దయైన జనకుహీనుఁజేయసాహసించినఁ జేటు, విశ్వదాభిరామవినురవేమ॥

సుతః కశ్చిత్ పితు ర్వేమ! ఘనో యద్యపి వర్తతే।
తథాపి పితరం హీనం కర్తుం నేచ్ఛే త్తతోఽత్యయః॥

తా॥ కుమారుఁడు తండ్రికంటె ఘనుఁడైనను తండ్రిని మాత్రము హీనునిఁజేయఁగూడదు. అట్లుఁజేసినఁ జేటుమూడును. వి॥ కుతో హి భీతిః సతతం విధేయా? లోకాపవాదాత్, భవకాననాచ్చ॥

158 తండ్రిమాటలువిని తల్లినిదెగటార్చి, పరశురాముఁ డేమిబాముకొనియె? నిలువనీడలేక కులగిరిఁజేరడాఁ? విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రుత్వా వచః పితు ర్వేమ! హత్వా మాతర మంజసా।
భార్గవః కిం ఫలం ప్రాప? జగామాద్రిం నిరాశ్రయః॥

తా॥ తండ్రి మాటలు విని తల్లిని నటికి పరశురాముఁడేమిబాము కొనెను? నిలువ నీడలేక కుల గిరియగు మహేంద్ర పర్వతమునఁబడి యుండఁడా? వి॥ మాతాపితృ నిమం దైవం సర్వేషాం న హి విద్యతే, తస్మాత్సమర్చయే న్నిత్యం పితరా దేవరూపిణా॥

159 ఢీకొనంగఁదగదు డెంద మెఱుంగక, యడుగవచ్చి కొంత యనినవాని జెప్పనంత వినియు మెప్పుగాఁ బలుకుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

వక్తుకామార్థినో భావ మజానన్నేవ ధిక్కృతిమ్ ।
న కుర్యాత్తేన భణితం శ్రుత్వా వేమ! ప్రియం వదేత్ ॥

తా॥ ఎదుటివాఁడు చెప్పఁ దలఁచుకొన్నదంతయుఁ జెప్పినమీదట విని దాని మంచిచెడ్డల గుర్తించి యతఁడు సంతృప్తిఁజెందులాగునఁ బలుకుము. అంతేకాని మధ్యనే కస్సుబుస్సుమని యతఁడనుదానిని వినక వాని యభిప్రాయమెఱుఁగక ఢీకొనకుము.

160 **ఖలులతోడిపొందు కలుషంబుఁ గల్గించు, మానదెంతమేటి మానికైన**
వానిజేరదీయ వలవదు చెడుదువు, విశ్వదాభిరామ వినురవేమ॥

సంగో దుష్టైస్సమం వేమ! భవే త్పాపకరో గురుః ।
మహర్షేశ్చాపి నాపైతి తత్సంగో మాస్తు నశ్యసి ॥

తా॥ దుర్మార్గులతో పొందు నష్టకష్టములకు నిలయమగును. ఎట్టి మహానీయునకైనను నది హానిచేయకమానదు. కాన నట్టి నీచుల దరిఁజేర నీకుము. చెడిపోదువు.

161 **అనువుఁగానిబంటు నల్వుఁడేలినయెడ, మానిమలయునొండె మగుడునొండె**
మూలమాటలోల దొరికినచందంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

అల్పేన పాలిం[illegible] ప్రాప్తే సర్వం ఘటఃఁ ।
నిపర్తతే వా వైమై[illegible] ప్రాణాలంబాటనోపమం ॥

తా॥ అలవికాని బంటును నల్వుఁడేలుసెడల నాబంటు యజమానిమాట వినిపించుకొనఁడు. సరికదా యెదుఱుతిరిగి దెబ్బలాడును. అట్టివానిఁ జేఁబట్టుట దూలము, చేతికి నూతకట్టుగా నైకొనుటవంటిది సుమా.

162 **వీడవలయువాని గూడినశ్రేష్ఠము, వీటివాడలందు వెలయువాఁడు**
పాడుచేయుపనులు పరిపాటికొలఁదిని, విశ్వదాభిరామ వినురవేమ॥

త్యాజ్యపూరుషసంగత్యా హానిస్స్యా త్సర్వవీధిషు ।
స ఏవ వర్తతే వేమ! దుష్క్రియానిరతో హి సః ॥

తా॥ విడిచిపెట్టివేయవలసిన వానినిఁజేరదీసిన ప్రమాదము వాటిల్లును. వాఁడు ప్రతి వీధిని తిరిగి పరిపాటికొలది పనుల పాడుచేయుచుండును.

163 విజయుఁడైనవాఁడు విల్లుఁదినంతనే, కుజనులైనవారు కూలిరిగద
భజనఁజేయునతఁడు విజయముఁగాంచఁడా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కుజనా శ్చాపతన్ వేమ! విజయే ధృతకార్ముకే ।
భజనాభిరతో నూనం విజయం నైతి కిం భువి? ॥

తా॥ విజయుఁడు విల్లుఁ బట్టినంతమాత్రమునఁ గుజనులెల్లరును నేలఁ గూలిరి. దైవము నాశ్రయించి భజనఁజేయునతఁడు విజయముఁ గాంచుటలో నబ్బురమేముండును ?

164 వానభయముచేత వడిదూరెదరులోన, నెండకెంతనైన మొండిచఱుతు
కేల లోకజనులు మేలోర్వకుందురు?, విశ్వదాభిరామ వినురవేమ॥

వృష్టిభీత్యా విశే దంతఃసహతే తీక్ష్ణమాతపమ్ ।
కథం లోకే జనా వేమ! న సహంతే శుభం ఫలమ్? ॥

తా॥ లోకులకు మేలు పనికిరాదు కాబోలు, మేలు పనికివచ్చేడిదైన చల్లనైన వానకుఁ దాఁగెదరేమి ? తీవ్రమగు నెండకైనను మొండిచరతురేమి ?

165 న్యాయశాస్త్ర మన్యాయ మన్యాయ మొనరించు, ధర్మశాస్త్ర మొసఁగు దుర్మతంబు
జ్యోతిషంబు జనుల నీతులఁదప్పించు, విశ్వదాభిరాము వినుఁగవేమ॥

అన్యాయాయ న్యాయశాస్త్రం,ధర్మశాస్త్రం తథైవ చ ।
దుర్మతాయ జ్యోతిషం తు వేమ!స్యా దవినీతయే ॥

తా॥ న్యాయశాస్త్ర మన్యాయమును, ధర్మశాస్త్రము దుర్మతమును, జ్యోతిషము అవినీతిని కూడ కల్గించగలవు. హృదయము నడిగి తెలిసికొనుము. నిజము గుర్తించఁగలవు.

166 తనకుఁగల్గు పెక్కుతప్పులటుండఁగా, నోరుల నేరమెంచు నోగెపుడును
చక్కిలంబుఁజూచి జంతిక నగినట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! స్వదోషబాహుళ్యే సరదోషాన్ ఖలో జనః ।
గణయేత్ శష్కులీం దృష్ట్వా యథా హసతి యంత్రికా ॥

తా॥ చక్కిలమును జూచి జంతిక నవ్వినట్లు తనకు పెక్కుతప్పులుండ నితరుల నేరములెంచుచు నీచుఁడు హేళనఁజేయుచుండును.

167 పక్షిజాతిఁబట్టి పరఁగ హింసలఁబెట్టి, గూండ్లుకట్టి యందుఁ గుదురఁబెట్టి,
ఉంచువారి కట్టివంచనరాదొకో, విశ్వదాభిరామ వినురవేమ॥

పక్షిజాతిం గృహీత్వాతు హింసయిత్వా చ నిర్దయమ్ ।
నిబధ్య పంజరే వేమ! న్యసతాం తద్గతి ర్భవేత్ ॥

తా॥ చిలుక గోరువంక మొదలగు పక్షులను తమ వినోదార్థము పంజరముల బంధించియుంచి హింసలపాలు చేయుదురు. అట్టి వారలసుసూత్ర మట్టి వంచన రాకుండునా?

168 దేహమూలమందు దేహి దేవుఁడటంచుఁ, దెలిసియున్న బుధులు తీర్థయాత్ర
లరయఁబోరు జగతి నాత్మతత్త్వమెయున్కి, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహీ దేవో దేహమూల మితి జానంతి యే బుధాః ।
న యాంతి తే తీర్థయాత్రా ఆత్మారామా హి వేమ! తే ॥

తా॥ దేహమందున్న దేహియే దేవుడని తెలిసికొనిన బుధులు తీర్థయాత్రలు గమనింపరు. జగత్తంతయు నాత్మస్వరూపముగనే మాచెదరు. ఆత్మయన తాను. వి॥ దేహబుద్ధ్యాతు దానోహం, జీవబుద్ధ్యా త్వదంశకః, ఆత్మబుద్ధ్యా త్వమేవాహ మితి మే నిశ్చితా మతిః॥

169 పుక్కిటిసతివాని పూజింపదోమంబు, ఉరమునుఁతివాని యూహలెన్న
నెత్తి యువిదవాని బత్తియే వరమిచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

పూజా ముఖస్థదారస్య నోచితోర్ధ్వయోషితః ।
రమ్యోహో వేమ! మూర్ధస్థదారభక్తిః ఫలప్రదా ॥

తా॥ నోటిమాట మాత్రము కలవానిని పూజింపరు. హృదయము మంచిదైనవానిఁ బూజింతురు. అంతకంటె మేధావియగు విజ్ఞానిని పూజించుటయే మతీయును నుత్తమముగ భావింతురు.

170 పుట్టినజనులెల్లఁ బూనమిని మనియున్న, పట్టుసేఁగజలులు పట్టవెపుము
యమునిలెక్కఁ జొచ్చు నవలఁబర్గుమనుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

సంజాతా యది జీవేయు ర్జనా భువి జగత్యు వే ।
నమము ర్వేమ! కాలస్య సూర్యనా స్యా గ్రణీరధికా ॥

తా॥ పుట్టిన జీవి మరణించకుండ నుండిన లోకములే చాలవు. కాన సృష్టి యెంతపెఱిగిన నంత తఱుగునకే కారణము కాఁగలదు.

171 పక్షిజాతిఁబట్టి పరఁగహింసలఁబెట్టి, కుక్షినిండఁ గూడు కూరుటకును
వండితినెడివాఁడు వసుధఁ జండాలుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

గృహీత్వా పక్షిణో వేమ! హత్వా స్వోదరపూర్త్తయే।
సంపచ్య భువి యో భుఙ్క్తే నూనం చండాల ఏవ సః ॥

తా॥ పొట్టనిండ కూడు కూరుకొనుటకుఁగాను పక్షిజాతిని బట్టి కాళ్లు రెక్కలు విఱిచి హింసలఁబెట్టి తుదకు పీకి నులిమి చంపి వండుకొని తినెడి వాఁడు పరమ చండాలుఁడు నీచుఁడుసుమా!

172 తాను వెలయుభూమిఁ దనరంగఁదిరిగెడు, జనులఁగాంచి పొంచి పరఁగఁజుచు
కుక్కబుద్ధియగుట గుణమేలమానును?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వనివాసస్థలే వేమ! సంవీక్ష్య చరతో జనాన్ ।
దశతి శ్వా కథం నీచః గుణం నైసర్గికం త్యజేత్? ॥

తా॥ కుక్క తన నీచపుబుద్ధికొలది తాను సంచరించు పరిదేశమందలి జనులనే పొంచియుండి కఱచును. అట్లే నీచుఁడు తన కాశ్రయమిచ్చిన వారికే ద్రోహమొనర్చును.

178 గనులఁబుట్టు లోహగణమునందెల్లెడఁ, బనికివచ్చు నొక్క యినుమెచాల
నైనఁ జులకఁబరతు రదిహెచ్చుగానుంట, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాయ స్సర్వలోహేషు ఖనిజేషూపయుజ్యతే ।
బహుధా ప్యతిబాహుళ్యాత్ క్రియతే తత్ర లాఘవమ్ ॥

తా॥ గనులలోఁబుట్టు లోహములన్నిటికన్న నినుమే యుపయుక్తమైనది. కాని యది యెక్కువగా దొరకుటవలనఁ జులకనఁగఁబూతురు అతి పరిచయమువలన నవజ్ఞత కలుగును.

174 కాంతసిందురంబుఁ గడుపిత్తరోగికి, నొనర మధువుతోడ నొసఁగినంతఁ
దనరు దేహబలము ధన్యుఁడై గల్గెకు, విశ్వదాభిరామ వినుతవేమ॥

మధునా కాంతసిందూరం దత్తం చేత్ పిత్తరోగిణః ।
దేహదార్ఢ్యం భవేత్తేన ధన్యో వేమ! సుఖీ భవేత్॥

తా॥ కాంతసిందూరము పైత్యరోగికి తేనెతో సేవింపనిచ్చిన దేహార్ద్యము కలిగి రోగవిముక్తుఁడగును. శాస్త్రాధ్యయనము మానవులకు మేలు చేకూర్చఁగలదు.

175 బుతమన్యతమెఱుంగ నెవ్వరితరమగు?, స్థితియు గతియుఁదెలియఁ దేటపడును
విన్నమాత్రమునన వివరింపఁగారాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యాసత్యగతిం జ్ఞాతుం శక్తాః కే వేమ! చింతయ ।
క్రమాత్ స్థితి ర్గతి ర్వ్యక్తా న తథా శ్రుతిమాత్రయా ॥

తా॥ సత్యాసత్యములు నాకస్మికముగఁ దెలిసికొనుట నెవ్వరికిని శక్యముకాదు. నిజము నిలకడమీదఁనే తెలియఁగలదు. అందువలన విన్నంత మాత్రమున వివరింపఁగూడదు.

176 ఆలినమ్మి భువిని నాచారహీనుఁడై, పాలుమాలె నొక్కపరితినకొఱకు
ఆడితప్పకుండఁ గాఁడుగాచినవాఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏక స్సత్యపరిజ్ఞాయై వేమ! విక్రీయ చాంగనామ్ ।
హీనాచారః శ్మశానోర్వీ పాలక స్స న్నవర్తత ॥

తా॥ సత్యప్రతిజ్ఞకొఱకు హరిశ్చంద్రుఁడు భార్యను విక్రయించి ఆచారము విడిచి చండాలదాసుఁడై కాఁడు కాచెను. అందువలననే సత్యహరిశ్చంద్రుఁడని నేటివరకు యశఃకాయముచే నిలిచియుండెను.

177 వేడుచున్నయట్లె వినయంబుఁజూపును, గోతిదీపుసుమ్ము కొండెగాఁడు
చేర్పరాదువాని జెఱచును దుదిసెట్లో, విశ్వదాభిరామ వినురవేమ॥

వినయం దర్శయన్ నేమ! స్నేహాభ్యర్థీవ సూచకః ।
గర్తే క్షిపతి చాతవ్యో నాశ్రయ స్తస్య దుర్మతేః॥

తా॥ కొండెగాఁడు వినయము చూపించుచునే వేడుచునే గోతిలో పడఁద్రోయును. అట్టివానిని దరిఁజేరనీయకూడదు. చేరనిచ్చిన తుదకెట్టులైన యా చేరనిచ్చినవానిని పాడుచేయును.

178 ~~చిక్కినట్లునిక్కుఁదాగి కడుపెద్దవారిలోఁ~~, జీరవిడిచి తిరుగు చెడినరుండు
~~పనులుతీరువెనుక పాతలుఁగట్టును~~, విశ్వదాభిరామ వినురవేమ॥

మద్యం పీత్వా సజ్జనేషు త్యక్తవస్త్ర శ్చరే న్నరః ।
సర్వనాశే జీర్ణవస్త్రధారీ స్యా ద్వేమ! నిర్ధనః ॥

తా॥ కల్లు త్రాగి కట్టు బట్టనై నఁగాసక పెద్దపెద్దవారిలో సిగ్గువిడిచి తాగినోతు తిరుగును. తుదకు కట్టుబట్టయైన లేక చినిగిన పాతలుకట్టి వైన్యముగ జీవించును.

179 ఓపఁగల్గుదునని యొక్కింతమినికిన, నున్నవాసికూడ నున్నజుట్టి
మూలయుంపులాగి గేలిసేయుదురయ్యా, విశ్వదాభిరామ వినురవేమ॥

శక్తోఽహమితి వేమేహ యది మన్యేత తత్ప్రథా ।
శూన్యా భవతి ప్రాగ్దుష్కరోత్తిష్ఠాట్యా హసంతి హి ॥

తా॥ నేనే సమర్థుఁడనని కొంచెము మిడిసిపడిన నున్న యాకొంచెము గౌరవముకూడ నొక మూలకుఁద్రోసిచ్చి మారుమూలనున్న అంకు లాగి లోకులు గేలిసేయుటకే చూతురు.

180 వానకురియకున్న వచ్చును క్షామంబు, వానకురిసెనేని వరదపాలు
వరదకాపువెండు వసుధలో నెఱుఁగుండీ, విశ్వదాభిరామ వినురవేమ॥

వర్షాభావా దనే క్షామో వర్షాధిక్యేన సస్యహా ।
క్షామం చ నంప్రవం వేమ! క్రమా జ్ఞానీవి చర్యతా ॥

తా॥ అనావృష్టి వలన కరువు, అతివృష్టివలన వరదసచ్చును. కాన వానినిధముగ నుర్వీపతి పెచ్చుపెరుగకుండ కాక జాగ్రత్తగ వీనియాత్ర గడుపుము.

ఆర్థిక విభాగము

181 కలిమినాఁడునడుఁడు కానఁడు సుదమున, లేనినాఁడు మెఱపలే లేదుపెట్ట
కలిమిలేమిలేని కాలంబుఁగన్నచా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న సంపద్ధ్రువదాదాత్రీ చాగ్రతో దాను మన్వ స ।
సంపద్ధ్రువతాతాపాత్రీ కాలో ఽనిలి వేమ! కిమ్? ॥

తా॥ మానవుఁడు కలిమికలుగునాఁడు సుదమునఁ బెట్టలేఁడు. లేమి నాఁడు లేక యీలేఁడు. ఇక కలిమి లేమి లేని కాలముండఁగలదా? వి॥ దానం పరం ధర్మ సుఖాయేతి దానమే ॥ శం॥మణి॥

182 అరయుఁ డజుచుక్కల్లలాడెడు వారిండ్లన, వెడలకేల లక్ష్మివిశ్రమించు?
భిన్నఘటమునీరు చన్నచందంబున, విశ్వదాభిరామ వినురవేమ॥

అనిర్గమ్య కథం వేమ! ప్రాయశోఽనృతభాషిణామ్ ।
గృహేషు విశ్రమేల్లక్ష్మీ? భిన్నకుంభే జలం యథా ॥

తా॥ పగిలిన కుండలోని నీరు క్రమమున కారిపోయినట్లు తజుచు కల్లలాడి చెడుపనులఁ జేయు వారింట లక్ష్మి జారిపోక యెట్లు విశ్రమించి యుండఁగలదు ?

183 ధనముఁగూడఁబెట్టి ధర్మంబుసేయుక, తానుదినకి లెస్సదాముఁగాక
తేనె నీఁగగూర్చి తెరువరికిచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న్యాయం స భుక్తాన్ని చాదత్తాన్ని సంచినో ర్వ్యకృతీ ధనమ్ ।
మగు సంచిన్న సరభూ న దస్తే పథికాయ కిమ్? ॥

తా॥ తేనెను నీఁగలు చాలకాలము ప్రోగుచేసి పాటపారికి సమర్పణముఁ జేసినట్లు లోభి తాను దినక ధర్మముసేయక ధనము కూడఁబెట్టి తుదకెవరికో సమర్పించును.

184 కనులులేని వాఁడు గాళ్ళుపోయిన వాఁడు, ఉభయులకయుఁగూడి యుండునట్లు
వేదవేదఁగూడి వెనగొనియుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

అతిసీఘ్రశ్చ పంగుశ్చ ద్వౌ యథోద్దిశ్య సుహృచ్చారితౌ ।
తథా దరిద్రాద్వ్యాధ్యోర్యోగం వేద! తిష్ఠంతి సంగతాః ॥

తా॥ గ్రుడ్డివాఁడు కుంటివాఁడు కలిసి ప్రయాణము సాగించునట్లు వేదవేదకలసి జీవనయాత్రఁ సాగింపవలెను.

185 పాగపచ్చడంబు పైనకూసంబును, పోగు లుంగరములు బొజ్జకడుపు
కలిగినట్టివాని గనుగొనుమట్టాలు, విశ్వదాభిరామ వినురవేమ॥

కాటుర్ణీషం కంచుకం చ తాటంకే చాంగుళీయకమ్ ।
యస్య లంబోదరం తం హి వేద! కాంక్షంతి బాంధవాః ॥

తా॥ ఉంగరములు, మురుగులు మొనలగు నాభరణములు, తలపాగ మొదలగు మంచి మంచి వస్త్రములు బొజ్జకడుపు మొదలగు కాయస్ఫుష్టి

కలిగిన యాడంబర వ్యక్తినే బంధువు లాదరింతురు. వి॥ సర్వేగుణాః కాంచన మాశ్రియంతి॥ (భర్తృ)

186 కలిగినమనుజుండు కాముండు సోముండు,మిగులతేజమునను మెఱయుచుండు
విత్తహీనుడైన రిత్తయైపోవును, విశ్వదాభిరామ వినురవేమ॥

కామస్సోమో ధనీ మర్త్యః భృశం రాజతి తేజసా ।
విత్తహీనో నరో నూనం రిక్తో వేమ! ప్రవర్తతే ॥

తా॥ ధనముకలవాడే కాముడు సోముడు ఇంద్రుడుగనెన్నబడి పొగడబడును. ధనములేనివాడెంతటివాడైనను వ్యర్థుడే.

187 విడువముడువలేక కుడువబెట్టగలేక, వెరవులేక విద్య నేరయులేక
వెడలలేనివాని నడుపీనుగందురు, విశ్వదాభిరామ వినురవేమ॥

దాతుం గోపయితుం వేమ! భోక్తుం ధర్తు మశక్నువన్ ।
అవిద్వో నిరుపాయ శ్చ గచ్ఛచ్ఛవ ఇతీర్యతే ॥

తా॥ విడువలేక ముడువలేక కూడులేక గుడ్డలేక సంపాదించు విద్యలేక విధానములేక నలుగురిలో తిరుగలేక వ్యర్థుడై తిరుగువానిని నడిచే పీనుగందురు.

188 లేనికాలమునకు లేకిమనమునొందు, నీనినపులిరీతి నెఱుగకుండు
కఠినబుద్ధులకు గలిమెట్లుకలుగురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

దారిద్ర్యే లఘుచిత్తస్యాత్ సూతా వ్యాఘ్రివ పర్వతే ।
వేమ! కర్కశచిత్తస్య కథం సంపద్యవే దిహా? ॥

తా॥ లేమి కలుగునపుడు లేకిభావము కలుగును. ఈనిన పులిపలె మంచి చెడ్డలు గుర్తించలేకుండును. ఇట్టివేళ నిట్టి చెడుబుద్ధి కలుగ కలిమెట్లు వచ్చును ? ఎట్లు నిలుచును ?

189 పిసరుములేనివిందు పిండివంటలచేటు, భక్తిలేనిపూజ పత్రిచేటు
పాతరి మెఱుగనీవి బంగారుచేటురా, విశ్వదాభిరామ వినురవేమ॥

భోజనా దప్రియా ద్వేమ! భత్యనష్టి రభక్తితః ।
పూజనాత్పత్రనష్టి శ్చాపాతర్దానా ద్ధనవ్యయః ॥

తా॥ ఆదరణలేని విందు పిండివంటలనష్టమే. భక్తిలేనిపూజ పత్రములు పుష్పములు నష్టమే. అపాత్రులకిచ్చు దానము ధననష్టమే. వి॥ నైక గ్రామీణ మతిథిం, సంగృహ్ణీత కదాచన, అనిత్యమాగతో యస్మా త్తస్మా దతిథి రుచ్యతే, బ్రాహ్మణోహ్యనధీయాన స్తృణాగ్నిరివనశ్యతి, తస్మై హవ్యం న దాతవ్యం న హి భస్మని హూయతే॥

190 పూసపోగులైన పుట్టంబు విడియంబుఁ, గాయపుష్టి మిగులఁగల్గియున్న
హీనజాతినైన నిందురమ్మండురు, విశ్వదాభిరామ వినురవేమ॥

డొమాంబరాణి తాటంకే కాయపుష్టి శ్చ వీటికా ।
యస్య సంతీహ తం హీనమపి వేమాహ్వాయంతి హి ॥

తా॥ ఎంత హీనుఁడైనను కాయపుష్టి, మంచి మంచి దుస్తులు ఆభరణములు ధరించి హంగుగా నున్నవానిని దరికి రమ్మని యాదరింతురు.

191 మానినతలతోడ మలినవస్త్రములతోడ, నొడలజిడ్డుతోడ నుండెనేని
అగ్నిజన్ములైన నట్లెపొమ్మండురు, విశ్వదాభిరామ వినురవేమ॥

శిరో వస్త్రం శరీరం చ మాలిన్యకలితం యది ।
వేమాగ్రజన్మాసమపి వదం త్యపసరే త్యుత ॥

తా॥ మానినతలతో మలినవస్త్రములతో మురికిశరీరముతో నున్నవాని నెంత మంచివానినైన దూరముగా పొమ్మని తిరస్కరింతురు.

192 అప్పుఁతీయరోత హరిహరాదులకైన, మొప్పెతోడనైతి మొడలెరోత
తప్పబలుకరోత తాకట్టిడుటరోత, విశ్వదాభిరామ వినురవేమ॥

ఋణాదానం మూర్ఖమైత్రీ మసాధ్యోక్తి ర్నాన్యసేవ చ ।
పహ్యా హరిహరాదీనాం వేమ! నైవాత్రసంశయః ॥

తా॥ ఋణముచేయుట, మూర్ఖునిరో చెలిమిచేయుట, అబద్ధమాడుట, తాకట్టు ఎట్టుట హరిహరాదులకైన రోఁపుట్టించునవియే.

193 తనదుభార్యతల్లి దానంబుఁజేయుంగఁ, దనకుఁగలదటంచు మనఁగరాదు
తనదుకాలుఁగోయఁ దనతిమ్మఁడేడ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

చక్షే స్వభ్రాతృభి ర్వేమ! మమేత్యేవం న చింతయేత్ ।
కస్యే స్వియం దే కిం దుఃఖం దాత్మభ్రాతా ప్రరోదితి? ॥

తా॥ తన కాలుకోసిన తానేయేడ్చును కాని సోదరుడేడ్చడు. అన్నదే సోదరుడిచ్చు దానఫలితమును తనదిగా భావించుట పొరపాటు.

194 దాతకానివాని దయుమగాపేదిన, వాడు దాతయౌనె వసుధలోన?
అవుర దర్భయౌనె? యుద్ధిలోముంచిన, విశ్వదాభిరామ వినురవేమ॥

యది యాపే పదార్థాకారం దాతా గ్రహతి కం పురుషం? ।
నిగ్రహీతం వేమ! వాక్ పర్వస్వాన్ని చ్ఛిన్న చీరణము? ॥

తా॥ ఆపదనుద్ధరియించునపుడే సొమ్ము మంచిదగు దర్భ కానేరదు. అన్నదే యర్థి పిలుపార్థి పిలుపు లోది దాత కానేరడు.

195 కొడ్డివారమనుమ మోహపడకొంకులుక్కి, అడ్డమైనజనుల నంటుకొట్టి
కోమలాన్న పట్టగోమెటుమాయవు?, విశ్వదాభిరామ వినురవేమ॥

అర్థకోటి ప్రహరణం వా మన్యం మన్యుర్ని హరతీ యదా ।
నాశయన్ని హరత్యర్థ ప్రహర్తా సాధ్యో వేమ॥

చా॥ గొప్పవారలనని పొంచియు బారి పడుగొప్పవారి మంచి కోందుము. ఎటగొప్పవారైన నీడ చేసినను వారిని గ్రహియింపలేయక వెంబడించెదరొకో?

196 ఎంతసేవజేసి యేమాటుబడినను, కాదనుమాట వచ్చుకాదనకన్న!
పామరోక్తిపొంగు పాపాత్మకత్వము, విశ్వదాభిరామ వినురవేమ॥

యేవాక్యమ్ప్రియం బ్రూయాత్ తత్ర కిం దుర్వచం భవేత్ ।
వ్యాహరేత్ ప్రియమేవ! సత్యమప్రియం వ్యాహరేన్నరః ॥

తా॥ ఎంత మహా [illegible] కాదనుమాట [illegible] అల్ప కారిని వేవరుదు నిమ్మెట్ల ప్రియాప్రియములు పరుష్కారమున చేయవలయు నంటిమనిన॥

197 వెన్నపెద్దకేల వేదశాస్త్రములు?, ముద్దరాలి ముసలితనమదేల?
చలిదిమిగులనింట సంపదలేలా?, విశ్వదాభిరామ వినురవేమ॥

జడుడు శాస్త్రజ్ఞు డెట్లు? వృద్ధకాంత యందము లేలా?
యర్థహీన వాక్య మర్థవంతమ్ము లక్ష్యసాధు వేమ! యెట్లు? ।

తా॥ వేదశాస్త్రములు వెట్టిమొద్దుల కెట్లు సంతృప్తిని కలిగించలేవో, ముద్దరాలికి ముసలిమగడెట్లు సంతృప్తిని కలిగించలేడో అట్లే చలిది యన్నము మిగులని లేమి సంసారమును సంసారికి తృప్తిని కలిగించలేదు; కాని సంతృప్తిని భాగ్యముగా తలపోయువానికతె భాగ్యముతో సంతృప్తినిపొందఁదలచినవాఁడు సుఖపడలేఁడు.

198 మొదటనాసఁబెట్టి తుదలేమిపొమ్మను, పరమయోధులైన పాపులిలను
వారియుసురుఁబాకి వగఁజెడిపోదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

కృతాఘ్యాశాలిలా నాదావంతే నాస్తి వాదినః ।
లుబ్ధాన్ దుష్కృతినో వేమ! తేషాం నాశయతి వ్యథా ॥

తా॥ మొదటనాసఁబెట్టి తుదలేమిపొమ్మను పరాక్రమశాలురగు లోభులు, అట్టి యర్థుల యుసురుదాకి సమూలముగ నాశనముకారా?

199 బహుగునెఱుఁగలేని పాఠిభవంబదియేల?, పోరిసెఱుపనిబంధుభూతియేల?
వ్యాధదెలియలేని వైద్యుఁడు గతియేల?, విశ్వదాభిరామ వినురవేమ॥

దీనానభిజ్ఞస్యాస్య కిం? కిమనార్యస్యబంధునా? ।
వేమ! వ్యాధస్యనభిజ్ఞస్య వైద్యస్యాపి చ కిం ఫలమ్? ॥

తా॥ వ్యాధి నెరుఁగని వైద్యుఁడెందుకు? కానలినవాని కష్టము గుర్తింపని బంధువులతనికి దెందుకు? అట్లే వీనుని యవస్థ గుర్తించనేరని గొప్పవఁడనమెందుకు?

200 తనదుదానమునకునిఁ దనకూతునకుంబు, తండ్రిదానమెల్లఁ దనకుఁగోడు
అన్యులిచ్చుదాన మదితల్లివంటిది, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వస్యదానం సుతాయుల్యం పితుర్దానమనీనసమ్ ।
అన్యేషాం వేమ! యద్దానం తత్పాత్రస్యుద్ధరం ఫలేత్ ॥

తా॥ తానుచేయుదానము తనకూఁతురుకొఱకు, తండ్రిచేయుదానము తనతోబుట్టినవానికొఱకు, ఇతరులిచ్చుదానము పుణ్యపాత్రులకొఱకు సమానము.

201 ఒడ్డుపొడుగుగల్గి గడ్డంబుబొమ్మైన, దానగుణములేక దాతకుగునె?
ఎనుము గొప్పదైన నేనుఁగుఁబోలునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వైశ్యమిశ్రస్థాల్య యుతాంగోఽపి వేమో వైశ్యోశ్వక్షత్రువానపి।
న దాతా దాతృతాహీనః నేభోఽపి ఘనకానరః ॥

తా॥ ఒడ్డు, పొడుగు, గడ్డము, మీసము కలిగి యాడంబరముగ నున్నంతమాత్రమున చానగుణములేక దాత కాజేరడు. దున్నపోతు ఎంత గొప్పదైనను ఏనుగుతో సమానము కాగలదా ?

202 కులముగలుగువాడు గోత్రంబుగలవాడు, విద్యచేత విఖ్యాతుడగువాడు
పసిడికిలుగువాని బానిసకొడుకులు, విశ్వదాభిరామ వినురవేమ॥

కులవంతో గోత్రవంతో విద్యావంతశ్చ నిర్ధనః।
వేమాస్తే కాంచనం యస్మాత్తస్య దాసుతాఃఖలు ॥

తా॥ మంచి కులము కలిగిన, మంచి గోత్రము కలిగిన మంచి విద్య కలిగిన విఖ్యాతిగలుగుటచేత యేమిటను ధనముగలవాని దాసీపుత్రులే.

203 కులములేనివాడు కలిమిచే వెలయును, కలిమిలేనివాని కులమునిగును
కులమున్నమిగుల కలిమిపరిధానంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ధనేన రహితోభాతి నిర్ధనశ్చ మలీయసా కులాత్।
వేమాస్తే ఉత్తమం కించిద్ధనాఢ్యం నిందితేవ సహాస్థితం ॥

తా॥ మంచి కులము కలిగినను కలిమి లేనియెడల కులము మీసము తగ్గును. మంచి కులము కాకున్నను కలిమి కలిగిన రాణించును. అట్లే చింపి కులముకన్నను కలిమియే ప్రధానమునగా గనిష్ఠించుచున్నది.

204 సెయ్యిలేనికూడు నీయాన కసుగని, కూరలేనితిండి కుక్కతిండి
పిల్లకుములేనికూడు పిండంపుగూకురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వ్యంజనాన్నాదిభుక్తేనాన్నం శాకహీనం కథంభవేత్।
ప్రేతాన్న పిండహీనం చాన్నం పిండాన్నం వేమ! కథ్యతే॥

తా॥ సెయ్యిలేని భోజనము గడ్డితోసమానము. కూరలేనితిండి కుక్కతిండితో సమానము. అట్లే ప్రేతులలేని కూడు పిండప్రదానరహితో సమానము.

205 అల్పుడైనవాని కధికారమిచ్చినా, కొడ్డుకొండెమనక కూలబల్కు
చెప్పగాచొచ్చుకుపుక్క చొఱతీపెరుగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్యాచ్చే దల్పస్యాధికారః సాధ్వసాధ్వపి నిందతి ।
కిమివ్యోర్మ్యాధుతేం వేత్తి ? నేమ ! శ్వా చర్మ్మధుకః ॥

తా॥ చెప్పును కొలుచుచుండు కుర్మ చెప్పుతీపి చెప్పుగానట్లు అల్పుని కధికార మబ్బి గొప్ప కొలది యసర యంపఱిని తూలఁబల్కును.

206 దానపుడుగువాఁడు ధరఁగోన నధముండు, దానపడుగఁడేని ధైవసముఁడు
దానమీనివాఁడు ధన్యుండు కాఁడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

యాచమానోఽధమో భూమౌ ధైవతుల్యోహ్యయాచకః।
యో న దత్తే యాచితోఽపి నేమాఽధన్యస్య పవ హి॥

తా॥ దానపడుగు దరిద్రుఁడధముఁడు. దానపడుగనివాఁడు ధైవముతో సమానుఁడు. దానమడిగినను నీఁగలిగి యుండియు నీఁజాలనివాఁడు సరపు దరిద్రుఁడు. వి॥ మనసిన సరిగుఁ బట్టి కోర్థవాన్ కోదరిద్రః?

207 పెక్కుజనులఁజంపి పేదలపథ్వినించి, గొక్కుకొఱకు నూళ్ళు దోంగిలించి
ఎక్కడికిరిగినను నెట్లోగి యముఁడుఁజంపు, విశ్వదాభిరామ వినురవేమ॥

హత్వా బహూన్ జనాన్ దీనాన్ చోరయిత్వా పురాణ్యపి।
యత్ర తత్ర సుఖం జ్ఞాత్వా నేమ ! హంత్యంతకో ధ్రువమ్॥

తా॥ పేదల హింసించిన, వొక్కకొంప కూళ్ళు దొంగిలించిన నట్టివాఁ డెక్కడకరిగినను యముఁడు పట్టి హింసించకుండునా ?

208 ధనములేకయున్న ధైర్యంబు నిలువదు, ధైర్యమొదవడేని ధనములేదు
ధనము ధైర్యసహితుఁడగు భూమిపతులకు, విశ్వదాభిరామ వినురవేమ॥

యది నాస్తి ధనం నేమ! ధైర్యం కించి న్న తిష్ఠతి।
యత్పున్స్తి ధైర్యం న ధనం ధనహై ర్యే స్సుచిత్తే॥

తా॥ ధనము లేకయున్న ధైర్యము నిలువదు. ధైర్యము లేనియెడల ధనముండదు. పరిపుపునకు ధనమును, ధైర్యమును కూడ నవసరములే.

209 కనిమిగల్గనేమి? కరుణలేకుండెనా?, కలిమియేలనిల్చు కర్ములకును?
లేనిసూర్చి యీఁగ తెరువునఁబోవదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

సంపదా కిం నిష్కృపస్య? కథం శ్రీ ర్భాతి కర్మిణామ్?।
మధు సంచిత్య సరఘూ నేమ! యాతి స్వవర్త్మనా॥

తా॥ కలిమి కలిగినను కరుణలేని కఠినాత్ములకు కలిమెట్లు నిలువఁగలదు? చేనెటిగ తేనెనుగూర్చి తనదారిని తాను పోయినట్లే కాగలదు.

210/ కుక్కగోవు కాదు కుందేలుపులి కాదు, గోపగజముకాదు దొడ్డదైన
లోభిదాత కాఁడు లోకంబులోపల, విశ్వదాభిరామ వినురవేమ॥

మహోసుపసగౌశ్వాస్యాత్ నవ్యాఘ్రోశకస్థథా।
నగణోమఁకోవేమ! నదాతాలుబ్ధపవచ॥

తా॥ దొడ్డదైనమాత్రమున కుక్కగోపుకాదు, దోపు లేకుఁగుకాదు. అట్లే లోభియు దాత కానేరఁడు.

211 తన్నుఁజూచియెరులు తగమెచ్చవలెనని, సొమ్ములెలమిఁబెట్టు నెమ్మిలోఁ
ఒరులకొఱకె తాను నుబ్బుమనుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

దృష్టాఽత్మానం పరే వేమ! శ్లాఘేర న్నితి చింతయన్।
భూషణాని స్వయం ధత్తే పరేభ్యో హి విజృంభతే॥

తా॥ లోభి తన్నుఁజూచి యెరులు మెచ్చుకొనవలెనని యీసొమ్ములు ధరించి యితరుల కొఱకే తా నుబ్బుచుండును.

212 అన్నమురుగనని కన్నంబుఁబెట్టిన, బాఱనేయు దానఫలితమేమి?
ధనికునకు నొసంగు దానము లక్షుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

అదీర్ణకుడి ర్దత్తాన్నం వర్షాసు వ్యేసు! కిం ఫలమ్?
ధనికాయ ప్రదత్తాని దానా న్యేతాన్యశాశ్వతాని హి॥

తా॥ అన్న మురుగనని కన్నంబు పెట్టినఁ బాఱనేయును. దానిఫలన ఫలితమేమి? అట్లే ధనికునకుఁజేసినదానమును నిష్ప్రయోజనమైనదే.

213 ఆకలన్నవాని కన్నంబుఁబెట్టిన, హరునికర్పితముగ నాగణింపు
ధనహీనునకు నిడు దానము వీఱ్ఱుండు,విశ్వదాభిరామ వినురవేమ॥

దుర్గతాన్నం దుదాత్రో సా భుక్త్వా ధైవార్పణం యథా।
పిత్తహీనాయ దత్తాని వేమ! దానాన్యగ్రహో తథా॥

తా॥ ఆకలన్నవాని కన్నంబు పెట్టిన పరమేశ్వరార్పణమగును, అని సంతృప్తిగ భుజించును. దరిద్రున కీయ్యదాన మిట్లు ప్రయోజనకరము.

214 కలిగియెట్టలేని కర్మజీవులకెల్ల, తిరిపెమును దొరకదు దీనులార!
తెలియఁజూచుకొనుఁడు దృష్టాంతమిది మీకు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! స్వయ ందాతౄణాం ధనినాం కర్మజీవినామ్।
భిక్షాపి న భవే నాఽ! దృష్టాంతం సాధు పశ్యత॥

తా॥ కలిగియుఁబెట్టలేని కఠినాత్ముల కొకవేళ దారిద్ర్యము వచ్చిన బిచ్చమెత్తుకొన్నను బిచ్చముకూడ దొరుకదు. దృష్టాంతముఁజూడుఁడు.

215 తిరిపెగాఁడయినను తిరిపెమెత్తి నయట్టి, తిరిపెకుండుఁ దాను దిరిపెమిడినఁ
దిరిపెము దిరిపెమున దిగబడిపోవురా, విశ్వదాభిరామ వినురవేమ॥

భిక్షు ర్భిక్షాం సమాహృత్య తస్యాం భిక్షాం దదాతిచేత్।
భిక్షాదోషం హరేద్వేషు! భిక్షాదానం సమంతతఃఽ॥

తా॥ బిచ్చమెత్తుకొనువాఁడైనను తనకు దొరికిన బిచ్చమునఁ గొంత బిచ్చమిడిన తాను బిచ్చమెత్తుకొను దోషము తజిగిపోఁగలదు

216 తాముబలిమిఁబెట్టఁ దరుకుఁదామేకట్టు, నడుగనిడినఁ దాము నడుగఁగట్టు
ఇందునీనివాని కెందునుగర్ధదు, విశ్వదాభిరామవినురవేమ॥

నేను! విత్తైబలాద్బత్తే స్వయమేతి తదార్థినే।
దత్తే ఽర్థినే భవేత్సంపై్ర నేపాదాతు కథంచిత్॥

తా॥ తామితరులకు బలాత్కారముగఁబెట్టినఁ దమకు వద్దనుకొన్నను లభ్యముకాఁగలదు. అడిగినఁ బెట్టినఁ దా మడిగిననే లభ్యనుగును. ఇఁక నిందీనివాని కెందును లభ్యనుకామ.

217 తాముగడనఁజేయు ధనము తరుదియుండు,నమ్మియుండ్రు వెఱ్ఱినరులు భువిని
తా మొకరికిని మ్చు దానంబె తరుదియా, విశ్వదాభిరామ వినురవేమ॥

నేనుహా స్వార్జితం విత్తం అన్మీయమితి బాలిశాఃఽ।
మన్యంతే సూన మన్యేభ్యో దత్తం విత్తం స్వకం భవేత్॥

తా॥ తాము సంపాదించుకొనిన ధనము తమదియని మూఢులు నమ్మి యుందురు. కాని వాస్తవమునకు తా మొకరికిచ్చు దానమే తమది.

218 అర్థవంతుసొమ్ము నాసింతు రర్థుల, య్యర్థికీనిసొమ్ము వ్యర్థమె సుమి
వ్యర్థమైనసొమ్ము వ్యర్థులఁజేరురా, విశ్వదాభిరామ వినురవేమ॥

అర్థాఢ్యస్య ధనం వేమ! కాంక్షంతే భృశ మర్థినః।
అ దత్త మర్థినే వ్యర్థం వ్యర్థానేతి వృథా ధనమ్॥

తా॥ ధనము గలవాని ధనము నర్థులాశించుట సహజము. అట్టి యర్థులకీని ధనము వ్యర్థము. అట్టి వ్యర్థమైన ధనమెవరినోవ్యర్థులఁజేరును.

219 కలిగి ధర్మమొయఁగానివారును, కలిగితినకచాలఁగాగువారు
నలిమినెనటఁజూడఁ గానక చెడుదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

న దాస్యంతి న భుంజంతి పైశున్యా ద్ధనినో యది।
అపశ్యం త శ్శ్రియం వేమ! సస్య స్యో త్తరజన్మసు॥

తా॥ కలిగియు ధర్మము చేయనివారును, తాముసుఖింపనివారును తుదకుఁ గలిమి నెచటను గాంచలేక నశింతురు.

220 ధనములేమియు నెడు చావానలంబిల, దన్నుఁజెఱుచును దరిద్రపుఁజెఱుపు
ధనములేమిఁ జూడఁ దలఁచనే పాపంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! దారిద్ర్యదావాగ్ని శ్శాశ్వత్ప్రాణీయనాశకః।
నిర్ధనత్వే సకృద్దృష్టే స్మృతే చా పగ్రహుకారణమ్॥

తా॥ దరిద్రమను చావానలము తన్నును గన దరిద్రాను గూడ పాడుచేయును. అట్టి దరిద్రమును దలఁచుకొనినసే పాపమునుసంభవించును.

221 మాటలాడనేర్చి మనసుఁగరుఁగఁజేసి, పరఁగఁ బ్రియముఁబుట్టఁ బలుకకున్న
నొకరిచేతిసొమ్ము లూరకపచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆలాపచతురో వేమ! ద్రవీకృత్య హృదం మనః।
యది ప్రీతిం సజనయేత్ పరద్రవ్యం లభేతకిమ్?॥

తా॥ మాటలాడుటనేర్చి మనస్సుకరుగులాగునఁజేసి ప్రీతిపుట్టులాగున బలుకకున్న నొకరిచేతిలోనిసొమ్ములు మఱియొకరి కెట్లురాఁగలవు?

222 అరుదుగానడిగిన నతఁడొక్కఁడేఁబోఁడు, తఱుచుగానొసఁగఁ దాతకాఁడు
గాతఱక్కిఁకింత తారతమ్యముఁగల్గు, విశ్వదాభిరాము వినురవేమ॥

సకృదర్థీ భవేన్నార్థీ న దాతా స్యా దనేకదః।
వేమార్థిసశ్చ దాతు శ్చ తారతామ్యమిదీదృశమ్॥

తా॥ ఏదోయొకసారి తప్పనిసరిగా ప్రమాదావస్థలో నడిగినంత మాత్రమున నతఁడర్థియుఁగాఁబోఁడు. అట్లే యేదోయొకసారి యిచ్చినంత మాత్రమున దాతయుఁగాఁబోఁడు పి॥ లఘుత్వమూలం చ కిమర్థితై॒వ 2 గురుత్వమూలం య దయాచనం చ॥ శం॥ మణి॥

223 పరఁగఁ దా నొసఁగక పరులుచెప్పినదైన, నీఱుఁజాలక భళిమియించు నెపుడు
పొట్టుదిన్నెడిలోభి బువ్వలుపెట్టునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న దదాతి స్వయం చాన్యైర్యుక్తంచాపి న యచ్ఛతి।
వేమ! మూఢ స్తుషాభోజీ బుద్ధి స్వప్నం దదాతి కిమ్?॥

తా॥ ఱొక మేయు లోభి యితరునకు బువ్వలుపెట్టునా ? అట్టివాఁడు తనంతటతానుకాని యితరులుచెప్పినకాని యీఁజాలక యేవేవియో భ్రమలలో మునిగియుండును.

224 ధనములేమి సుతులుపస్థలనిడుదురు, ధనములేమి పత్ని తాకనీదు
ధనములే మెవరికిఁ బాళిభయుఁడదు, విశ్వదాభిరామ వినురవేమ॥

నిందంతి సిద్ధనం పుత్రాఃన స్పర్శం సహతేఽంగనా।
వేమాహో! ధనరాహిత్యం సర్వస్యాపి సుదుస్సహమ్॥

తా॥ ధనములేకపోయిన సుతులుసైతము నేవేవియో నేరములారోపింతురు. భార్యముట్టుకొననీదు. కాన దారిద్ర్యము స్థాయికుదురనీదు.

225 పద్యఁజూచువారు బద్యమెచ్చెదువారు, పద్యమోద వాంఛ పడెదువారు
పద్యవిదువానిఁ బ్రభువుఁగాఁజూతురు, విశ్వదాభిరామ వినురవేమ॥

కాంచనం భేమ! పిశ్యంతఃక పిశాచసంత శ్చ సర్వదా।
వాంఛంత శ్చేన్మ పిశ్యంతి ప్రభుం సంత్యక్తకాంచనమ్॥

తా॥ ధనములేమిచేఁజూడకొనుపూరు (హీరణ్యాదులు) ధనమునే మెచ్చుకొనువాఁడు, ధనముఁబుచ్చుకొనఁగలవారు ధనమిచ్చువానినే వేనునిగ భావింతురు.

226 మొలతనడవినుంచి స్వప్నమువెంటనుబోవు, రామచంద్రుకిచ్చ రనికుఁడేడి
నీటుకలుగనకుఁ బెడుబుద్ధిపుట్టును, విశ్వదాభిరామ వినువేమ॥

కాంతా మరణ్యే విన్యస్య చానుసృప్య మృగం గతః ।
శ్రీరామః కిం నరసికః? నాశకాలే హ్యాసన్మతిః ॥

తా॥ చక్కనైన తనభార్యను బంగారపు లేడికొఱకు భ్రమించి యడవిలో నొంటరిగావిడిచివెళ్ళిన రామచంద్రునకంటె తెలివైనవాడు కలడా? వి॥ వినాశకాలే విపరీతబుద్ధిః చి బుద్ధికర్మానుసారిణీ॥

227 లంకాపోవు నాడు లంకాధిపతిరాజ్య, మంత కీశసేన లాక్రమించె
చేటుకాలమైన జెఱుప నల్వురిచాలు, విశ్వదాభిరామ వినురవేమ॥

లంకావినాశనముఁ బో రాజ్యం లంకాపతేర్వినాశమ్ ।
ప్లవంగసేనాచక్రామ నాశాయాల్పో-ల మాపది ॥

తా॥ లంకాధిపతిరాజ్యము నాశనముకాఁగల కాలమొచ్చినపుడు పిల్ల కోతులాక్రమించుట యరుదుగదా. చెడుకాలమునందు నల్పుఁడే చాలును.

228 రావణుఁడుపుట్టి కపులచే బలించె, నరుఁడుపుట్టి కులము నెల్ల
ఎరిమిచేసె నంచిమాచిరాఁడేలు, విశ్వదాభిరామ వినురవేమ॥

జాతోరావణో మమ! భ్రాతా నిలవ్యస్తు నియోధనః ।
కులాంతం చ ప్రపన్నేమం సాధ్వసాధు విపేదనాత్ ॥

తా॥ రావణుఁడు పుట్టి కపులచేఁ బరాభవమునొందఁ జేసెను. దుర్యోధనుఁడు పుట్టి కౌరవవంశమును నాశనము గావించెను. ఎరుఁగుదువాఁడో మంచి, చెడ్డ, క్రియలఁబట్టి తలియుము.

229 కుప్పవుట్టి పెరిగి కుప్పలుతిట్టివాఁడు. పట్టలేక సుడసు పాఱవిడిచి
కన్ను పోయి తుదకుఁ గాకివలెనయ్యె, విశ్వదాభిరామ వినురవేమ॥

కుప్పవుట్టిం బిదా వేసు! మహరో నుపాధ్యా-ఁ మగ్గసిక ।
మరో పిలుమ్మ చూపట్ట కా ఁ-ఁ-ఁ చాక్కరవ తప్పరా ॥

తా॥ మంచిచెడ్డలఁ బుట్టుగంగవిడువఁడు కూడ బడసునిలుప్పొనలేక చూచివిడిచి కాకివలె నేరాములయ్యెను.

230 వేళవేళలను గాసిలితిరుగంగ, నాళ్ళిచుండు ధ్యాన మంటుకొనునె?
కాసులపసుదిరుగఁ గలుగునా మోక్షంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

ద్రాగ్దేశాటన మాత్రేణ ధ్యానమాత్మని కింభవేత్? ।
యో ద్రవ్యార్థ మటే ద్దేశం! తస్య ముక్తిర్భవే త్కథమ్? ॥

తా॥ దేశదేశాలు కష్టములకులోనము కాములలో అకేలిగిన నాత్మ యందు పరమాత్మధ్యాన మంటుకొనునా? మోడు సుబ్బునా?

231 కన్నెమోదనాశకనకంబుపైనాశ, లేనివాడు పుడమిలేనివాడు
కలిగినేనిసతడు గానంగరాడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

కాంతాకాంచనకే యస్మా న్మృణ్మా ఘటి నా స్తి సం ।
యద్ధ్యా త్వా మే ! త్తత్ప్రజ్ఞ స్య కదాపి న దృశ్యతే ॥

తా॥ కాంతాకనకములపై నాశలేనివాడే లోకములో లేనివాడు. ఒకవేళనున్నను వానిచేతోకముతోచనియేయు? అందుపలసగనుపించడు.

232 ఖగము మేనినిండ నంధంబుబూసిన, బూదిలోనబడుమం బొర్లుచురల
మోటువారిసొగసుబోలు నియ్యవిసుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

లిప్తాలిం గ చందనేనాపి ఘరో గ్రసని లుంతలి ।
అనాగరికపుర్వాగ్ధా మిప్పతే నేమ! వై ఘర ॥

తా॥ గాడిద పరీమునిండ పరిమళ మద్దినయుడు దానును నది మురల బూడిదలోనే బొర్లును. ఇట్లు నీచుడు కెంతగా హితుల బోధించినను పూర్వ మార్గమును మానడని విదుషకుడు.

238 గాసమింతలేక కాసుస్నపుచున్న, విద్యకొలనిల్లు వెడలుకాని?
పచ్చికుండ నీళ్ళు పట్టినిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఎటదీపం గాను ట్టగన ట్టిందే మేమి ! పండితా ।
ఎట్టిపదార్థ మనం గి ? దా మనుగ్రహలం యథా ॥,

తా॥ మనిషియు మనీషా సలుపకపోయిన గాయమునకంటే నిష్ప్రయోజనము చున్న దిష్టదేవత నిలుపదు. ఇది వాడుక.

234 గానమునసివేయు జాలర్గాడంతి, పరిభూషణములు బంగరమోలకు
చందనతరువందు సర్పముండినటేతి, విశ్వదాభిరామ వినురవేమ॥

మేము ! సంచింతర్ల పూర్వాత్మం చాతున్నవిధి యూహితం।
దిగ్వచ కురుతే మూర్ఖో యథాహి శ్వపచమర్మిమే ॥

తా॥ మంచిగంధపు చట్టుకు పాము చుట్టుకొన్నట్టు దానముచేయు దాతదగ్గరకుండి మూర్ఖుడు పంకరమాటలాడి చెడుపుచునే యుండును.

235 పైరునిడినవాని ఫలమడిగినఫలుము, పైరునిడనివాడు ఫలముగనునె?
పైరునిడినవాడె బహుపొగ్యుడుంతుడో, విశ్వదాభిరామ వినురవేమ॥

పుట్టిగుణ్ణాడు లేదు పుట్టి చచ్చిన వాడు
నిండి చాపమీద నిదురపోయినాడు
నిండి చాపమీద నిదురపోయినవాడు
మరలి పుట్టడేమో వేమా॥

తా॥ పైరుపెంచుకొన్న ఫలము లభించును కాని పైరుపెంచుకొనక పున్న ఫలము లభించునా? మరల్చలేని నాణ్యము మిగిలినది॥

236 కనకమృగము ధరణి కలగులేపనకును, తుదకెడిచిపోవు నాశనమును
దైవమైన ధనముదలమమంచునుండునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పాప! పోలుచున్నదో పుణ్యపాపంబులు
పుట్టి పిమ్మటనుండి పోవుటొండు
పుట్టి పిమ్మటనుండి పోవుటొండైనచో
పుణ్యమిచ్చి పాపమును గొనుము॥

తా॥ పెంగాడు లేమి లేకుండునా., అసు నాశనమైపోవును లేక పోయినప్పుడు సాసించి శ్రీరామచంద్ర మూర్తి. పాపము పుణ్యము పంచుకొనిన గాని యూహ కాదుసుమా!

237 కనకమున్నవాడు ఘనుడని యెంచుచు, మిగులజేరుచునుండు మూఢజనులు
బ్రతికియున్నవేళ పలుకరింపరుగదా, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ ధనము లున్నవాడు [illegible] పండితుడని [illegible] చుట్టుకొని [illegible] లేకపోయినచో [illegible]

238 కనకపర్వతమున గాపురంబుండిన, దనియుపిశ్వేరుడె నాడిపోగు
కనకకుండలములు కర్ణవిభూషణంబే?, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ బంగారపు పర్వతమగు మేరుపర్వతమునఁ గాపురముండినను దేవేంద్రునకు బంగారముపై నాశపోలేదుకాబోలు! బంగారముపై నాశ పోయిన కర్ణుని కనకకుండలముల నెంపును యాచించును?

239 కర్ణుఁడొకఁడె కాని ఘనుఁడెవ్వఁడునుఁ జేఁడె?, దానశీలుఁడను మఁ దలఁపఁబడఁగఁ
దలప ధనము కర్ణ దాతఁగాఁజేసెను, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏకవహా కర్ణస్యాత్ ఘనఃకిం వేమ! నేతరః।
దానశీలకథా భ్యాతో దాతారం పురుతే ధనమ్ ॥

తా॥ దానకర్ణుఁడనుఁగాక కర్ణుఁడొకఁడనుటకు మాత్రమే యెందులకు నచ్చెను? అట్టి ఘనులు మఱి లేరా? ఎవరిసొమ్ముయిరాఁజేమి? ధనముచేతికి కావలసినంత చిక్కుటఁబే కర్ణుఁడు దాతయగుటకుఁ గారణము.

240 కలిమికలుగ సకలసుఖములనొక్కఁడ, కలిమి భోగభాగ్యములకు నెలవు
కలిమిలేనివాని కులమేమికులమయ్యా, విశ్వదాభిరామ వినురవేమ॥

కులీన ధనవానేవ ధనం సర్వార్థసాధనమ్।
యస్మా న్నాస్తి ధనం లోకే! కులం తస్య ను నిష్ఫలమ్ ॥

తా॥ కలిమి కలుగుటఁబే సకలసుఖములనొక్కఁడ, కలిమిగలుగు సకల సౌభాగ్యములకుఁ గలిమి, కలిమిలేనివాని కులమునకు విలువలేదు.

241 తనకుబంధుఁడనుమఁ దానెతోడ్కొనివచ్చి, కలిమిగలుగుఁజూచి కాంక్షఁబడుచు
దక్షిణంబొసంగి తనకు నీయుఁడయ్యా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆగ్నేయం ధనినం స్నేహాత్ యాచేయ ధనినం స్వయమ్।
నిర్ధనాం దదాత్యన్నై కనాథం వేమ! స్వలంకృతామ్ ॥

తా॥ ధనముఁ గలవాఁడు నాకు ముఖ్యబంధువని కలిమి కానించుచు సమాధానము చెప్పి దక్షిణలు సొంగి వాఁడెవ్వఁడైనను సంతోషముతో కన్యాదానముఁ గావింపును.

242 తల్లిదండ్రులకును బగవున్నుఁబుట్టఁగ, ఘనముగుణముఁగూన్నవని చరిత్రు
కాని గడనలేక గడుమటియట్లురా, విశ్వదాభిరామ వినురవేమ॥

సుఖాపి దిధనం సంసా రేమాతాపిత్రోర్ధికృత్।
తథాసత్యవతో! కర్ణ! వేమ! జీవనం చార్థసం వినా॥

తా॥ పిల్లికొడుకులనుధ్య తగుపును బుట్టించు ధనము కూడబెట్టుట మహాపాతకమందురు. కాని ధనమును దానిగుణయుతేక కాల మెట్లు గడుపగలము? ని॥ ధన పూర్ణయ కాపుత్ర! ధనమూల మిదం జగత్, అంతరం నాభిజానామి నిర్ధనస్య మృతస్య చ ॥

248 తిరుణి సుతులు ధనము ధాన్యముల్ సంపద, లెంతచుట్టుకొనిన నంతచేటు
పసికికాయపుగుపడ్డతి కానంగ, విశ్వదాభిరామ వినుర వేమ॥

దారాపత్యార్థధాన్యాది సంపద్వ్యాప్నోతి యావతీ ।
కార్పాసకీటకస్యేవ సన్నద్ధా వేమాపద్ధా తావతీ ॥

తా॥ పసికికాయ పరుగు పడ్డలిగా భార్య, పిల్లలు, ధనము, ధాన్యములు, సంపదలు వీనియందలి మమకారము, ప్రాపు, యెంతగా చుట్టుకొనిన నంతగా చెఱుపు కలుగగలదు. సంపద,నిపేక్షి మహాపర్వతమేయగు. మూఢుని భుజములపై పెక్కి స్వారీచేయును.

244 పాలపాగరమున బవ్వళించిన చాక కొల్లపట్లం బాలుగోరవగునె?
ఎదుటివారికిన్న మెల్లవారికిదీసి, విశ్వదాభిరామ వినుర వేమ॥

అపుత్రస్యగతిర్నాస్తి స్వర్గశ్చైవ నచైవ హి ।
తస్మాత్ పుత్రముఖం దృష్ట్వా స్వయం స్వర్గం గమిష్యతి ॥

తా॥ పాలమునురము నిపుణుడు త్రిపురాంతకుడో పాలమునుగోరి యుపహరింపవచ్చునా? దేనికిదే? ఎంతయొరనికైనా? ఎదుటివారి ప్రవ్య మెల్లవారికి దీపింకా రాదు!

245 పుత్రుడీకలవాని పుండుబాధయుంగూడ, వసుధలోనజాల వాస్తిక్కెక్కి
పేదవానియింట బెండ్లెన సొంగగ, విశ్వదాభిరామ వినుర వేమ॥

ధనం పశ్యతి వాధాం బహుబాధా మేవ ! మర్త్యలోకే ।
పరిణయ మప్యేకాన్తే విపాకకాలే మహద్ వేదనాయై ॥

తా॥ పేదవానికి [illegible] పుత్రుడు [illegible] వలదని చెలియుబడు జాలదు. ధనవంతుని [illegible] పుత్రుని పెక్కు స్వల్పబాధయైనను వార్తా పత్రికలకెక్కి యందఱిని చలింపచేసి చలియుబడుగలదు.

246 గండికోటలోనఁ గత్తిపట్టినయంత, రాజుగారి దొడ్డరౌతుకాఁడు
ఎంతవారినైన నెత్తినఁగొట్టునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

గండికోటే నరో చేమ! ఖడ్గధారణమాత్రయా ।
న స్యాద్రాజభటస్యాపి కిం హం త్వభిముఖాగ్రయుధి ? ॥

తా॥ గండికోటలో గత్తిపట్టుకొన్న మాత్రమున రాజు ప్రాపకము గలుగుటచే దొడ్డయోధుఁడు కాఁగలఁడా? ఎంతవారినైన ననెత్తినిగొట్టునా?

247 పెట్టెడుపతివెంట పెట్టనిగోధున్న, దిట్టితిట్టి తిరుఁగొట్టుచుండు
పండ్లచెట్టుక్రింద ముండ్లకంపలుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

దాతుఃసత్యం క్వచిత్ ! పార్శ్వే స్థాయ దర్థదాతా వసే త్ఖలఃకచిత్ ।
నివర్తతే గ్రహీతుఃయిత్వా ఫలదోషం కంటకా ఇవ ॥

తా॥ పండ్లచెట్టుక్రింద ముండ్లకంపలున్నట్లు పెట్టెడు ప్రభుని దగ్గఱ పెట్టని లోధియున్న దిట్టి దిట్టి తిరుగఁ గొట్టించుచునే యుండును.

248 లక్ష్మీయేనిట్టి లంకాధిపతిపురి, పిల్లలోతిపొజు కొల్లఁగొట్టె
కాసినవచ్చునేళ్ళ ఘనుఁడాదు కల్వులు, విశ్వదాభిరామ వినురవేమ॥

లంకాపురం శ్రీయోధామ విధ్వస్తం స్వల్పవానరైఃకచిత్ ।
అనుకూలాయ వేమ ! కారే ఘనాస్యస్య రథమా అసి ॥

తా॥ లక్ష్మీ నివాసమగు లంకాధిపతి పట్టణము పిల్లకోతిపొజు చుట్టు ముట్టి కొల్లఁగొట్టెను. కలిసివచ్చుకాలముం దల్వులును ఘనులేయగుదురు.

249 పతకమందునొప్పు బలురత్నములసొంపు, బంగరమందుఁగూర్చు బహువుగనును
కాని యితరలోహమైన హీనమెకదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పతకస్థమణిశ్రేష్ఠం స్థగితా హేమ్నిశోభతే ।
న రత్నపరలోహేషు వేమ ! నష్టద్యుతి ర్భవేత్ ॥

తా॥ పతకమందు రత్నములు బంగారమున నమరిచినచో శోభిల్లును కాని యితర లోహములు పొదుగఁబడిన రత్నములు శోభింపవు. మంచిచాని పరిచయమునకు మంచివాఁడైనచో శోభింపఁగలఁడు.

250 దళముకొనియొకఁడు గారిచ్చి మేర్పడ, హీనకార్యములు సహించిచేయఁ
బరువుమాయునంతె ఫలమింతచిక్కదు, విశ్వదాభిరామ వినురవేమ॥

పార్థివే ప్రగాఢదారిద్ర్యే యది కుర్యా దసత్క్రియాః ।
తతో నశ్యేత్ స్వప్రతిష్ఠా ఫలం వేమ! న లభ్యతే ॥

తా॥ చట్టమగు దారిద్ర్యావస్థ కలిగినప్పుడు సహించి చెడుకార్యములఁ జేయ గౌరవము పోవునేకాని ఫలితము మాత్రము లభింపఁజాలదు.

251 ఋణముఁజెంచి సుతునిహీనుఁగానొనరించి, విడుచుతండ్రి నైరిపీయుఁడరయ
నలవికానియట్టి యాలునుఁబట్టులే, విశ్వదాభిరామ వినురవేమ॥

ఋణాధిక్యకరః పుత్రం హీనం యః కురుతే పితా ।
స వైరీ వేమ! భార్యాం న చక్రైవ హ్యవశంగతా ॥

తా॥ ఋణముఁజెంచి సుతుని హీనుఁజేయు తండ్రి శత్రువుగాని, అలవికాని భార్యయు నట్టులే శత్రువు. వి॥ పితా సుతాయ ఋణవాన్ భవతి.

252 ఈన తేనెరుచికి నింపుగాఁజచ్చును, ఓగుకాయరుచికి నోగిఁజచ్చు
త్యాగికానివాని ధర్మపుడుఁగఁజచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

పుణ్యం స్యాద్దక్షిణాదేరుచే ధామ్నో కాయస్యరుచే స్తవాః ।
త్యాగినోఽన్యే మహాదోషాః! త్రయో వేతాళభీ రివ ॥

తా॥ తేనెరుచికి నింపఁజచ్చును కాయరుచికి నల్పుఁడుఁజచ్చును. అట్లే త్యాగికానివాని ధర్మపుడుఁగఁజచ్చును.

253 స్నానసంధ్యాజపముఁ జరియించు భూజియించు, నిస్పృహన్నిత్యమైన నెరపుఁగాని
ఒకనికీయఁడెపుడు సుకృతంబు నెఱిఁగియు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్నానసంధ్యాజపాహోర నిత్యో బహ్వ్యో న్యమాచరన్ ।
వర్తతే వేమ! పుణ్యాత్మా స దుష్ట కర్మనిర్ధనమ్ ॥

తా॥ స్నానము, సుధ్యా, జపము, భట్టి చెప్పినఁజేయుచుకాని, పుణ్య పాపములఁ దెలిసియు నొకనికిమాత్ర మున్నాని చేమియు నీయఁజాలఁడు. వి॥ చత్వారో ధనదాయాదాః ధర్మాగ్నిర్నృపతస్కరాః, తేషాం శ్రేష్ఠాయ మానేన త్రయః కుర్వంతి నోదరాః ॥

254 స్నానమొనరఁజేసి సద్ధర్మమొయక, నీళ్లమునుఁగఁగునె? నేర్పులేక
నీరుతోడి నీళ్ళ నెలవుగా మునుఁగదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్నాతాపి న దత్తే చేద్ధర్మం వృథా కిం జలమజ్జనైః? ।
న పుజ్జ త్యప్సరిం పేమ ?! తత్రతో్య జలకుక్కుటః ॥

తా॥ స్నానముల మాత్రముఁ జేయుచు ధర్మముఁజేయనేరని చాంద సుఁడు నీటిలో మునుఁగు నీరుకోడి వంటివాఁడే యగును.

255 సత్యపరులతోడ సరసమాడఁగరాదు, పేదవారితోడఁ బెనఁగరాదు
కలిమికలుగువారిఁ గలియనే రాదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

న పేక్షయే త్సత్పర్వసంధాన్ దరిద్రై ర్న వివాదయేత్ ।
కదాచిదపి సంపన్నైః వేమ! కుర్యా న్న సంగతిమ్ ॥

తా॥ సత్పర్వవాదులతో సరసము, పేదవారితో పెనుగులాట, పనికి రాదు. ఇఁక ధనవంతులతో దరిద్రుఁడు కలియుటఁ కూడదు.

256 వట్టిపైపులేక వాద్దత్తములఁజేసి, యదిగో యిదిగో యనుచు నాసఁబెట్టి
గడువుఁబెట్టి కేపుఁగడువఁగాఁబోమ్మను, విశ్వదాభిరామ వినురవేమ॥

వాద్దత్తం రసాల్ కృత్వా చాపర్వస్థ ఇతి మోహయన్ ।
వంచయీత వేమ! గచ్ఛేతి నిష్కాసయతి నిర్ఘృణః ॥

తా॥ ఒకొక్కఁడు వెలుసాలు లేకుండ వాగ్దానములఁజేసి "అదిగో ఇదుగో" అని యాసఁబెట్టి గడువుఁబెట్టి, లేని మాపని తిప్పి తిప్పి చివరకు లేదు పొమ్మనును.

257 పట్టకుండి యధికభాగ్యంబుబొందినా, కొడ్డవారిదిట్టి త్రుళ్ళిపడును
అల్పజాతికుక్క యధికులనె కఱచునా? విశ్వదాభిరామ వినురవేమ॥

కథంచి ద్యది భాగ్యం స్యాత్ సాధుం హన్యెన్నదాన్వితః ।
వేమాధికా స్వల్పజాతిః కిం విజానాతి కుక్కురః ? ॥

తా॥ అల్పజాతికుక్క యధికులఁ గొలియఁగలదా? అట్లే పట్టకుండి యధిక భాగ్యము సిద్ధిం చిల్పుఁడు దొడ్డవారిని దిట్టి త్రుళ్ళిపడుచుండును.

258 అతిశయాకాఁక్షాచి యడిలించి పడపైచి, కతినచిత్తులగుచుఁ గానలేరు
కర్మమునకుమిందు ధర్మంబుఁ గానరు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాతిథ్యాగతిం దృష్ట్వా భక్తస్సయంత్నః ఖిలాశయాః ।
అత్యగధర్మం న పశ్యంతి ధనమ్మీద్రగ్ ఖలు కర్మణాః ॥

తా॥ అతిథియొక్క రాకయుంచి యుపేక్షతనుండై యుపలించి పిదవై చును. అంటియకాని సర్వకర్మకు ప్రధానము ధర్మమని గ్రహించుసేరండు.
వి॥ అతిథో తిమ్మలి చ్యారి ఆపోగ్యష్ణంది యో సరం, ఆపోసినం గురాపాన మన్నం గోమాంసభుణము॥

259 కైపువస్తువులను గాంక్షించి సేవింప, కానిపనులొనర్చు మేనొయిరి
అట్టిపూనువారి నధము లటంచును, విశ్వదాభిరామ వినురవేమ॥

మత్తాకుర్వం ప్రకారాణి మాపదభ్యిర్ధనయా ।
అకార్యకారిణోమర్త్యాన్ భ్రిశదం ధ్రువమాప్నుతి ॥

తా॥ కైపువస్తువులు సేవించువాడు పదలెచుటక కానిపనులొనర్చు ధర్మము లను లోకులచే నధముడనిపించుకొనును.

260 అండజేసినమనుజుడు డతధార్మికుడయిన్నచోవలయుడు, బ్రతుకుచేసుపతిడు
ఆపిశీమణుడొకొ గూడాయవిభువాల, విశ్వదాభిరామ వినురవేమ॥

అన్నాదాయో నరశ్రేష్ఠ! ప్రాప్తో భ్రాత్రాసమన్వితః ।
సరక్షతి స్వరా రాజా పితా పుత్రమివాత్మజం ॥

తా॥ అండజేసివాడు శ్రేష్ఠుడుడు భ్రాతలతో [illegible] పుట్టి నట్లు మిగుల ధార్మికుడైనచాన యుపాధియము [illegible]. అట్లు సతడు సరక్షితముగ పోషించుచుండు.

261 కోమటికి దురాశ కొండలు నాములు, బడసంపుసాహుకారు లాత్మశత్రులు
ఆశకుమితులే కాక్షుడగతిలేదు, విశ్వదాభిరామ వినురవేమ॥

సిరయో రాజయ భ్రష్టశ్రీకం [illegible]
దురాశా పేమ! ప్రభూ [illegible]

తా॥ ధన మూర్ఖనుడకు సర్వవిషయములకు నమిత్రుడు ధర్మార్థ కామ మోక్షములకు ప్రతిబంధకుడు. అట్టి ధన సంబంధమగు ప్రధానముగా [illegible] సరుడురాశ కొండలు నామములు [illegible] సంపదకలిగి అన్నిట్లకొక్కవగనుండును. దీనిలోపమున సాధువు దుర్జనుడు గును. ఇట్టి కములు గలియుండును.

262 దళగలారిచెల్ల తినుబంధువులటంచు, దళముచేసుకొంచు దక్కువగను
దళయునంగను ధనదళయొక్కచేసుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ దళగలవారిచెల్లలు దమ బంధువులే యని దుడుకు దుడుకేనివారలు దక్కువగా దలంతురు. దళయుటగా ధనదళ యొక్కచేయని లోకుల యభిప్రాయము.

263 తల్లిబిడ్డలకును దగవుబుట్టించుచు, ధనము సుఖముంగూర్చునని గడింత్రు
కాని యెల్లవేళల ఘనసుఖకరుడు, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ తల్లిబిడ్డలకుగూడ దగవుబుట్టించెడు ధనము సుఖము గూర్చునని గడింతురుకాని యెల్లయెడల ధనము సుఖమును కల్గింపలేదు. వి॥ అర్థానామార్జనే దుఃఖ మార్జితానాం [illegible], దుఃఖమ్, ధర్మిణాంగతే దుఃఖం ధిగర్థం దుఃఖధామ [illegible] మాతా మిత్రమిథోధాను [illegible] మోనమః॥

264 పగిసుకిచ్చినట్టి పాపంపుచేలకును, జేశ్యకిచ్చినట్టి చేటుదీను
సుకవినిచ్చినట్టి సుఖమునీ మూర్ఖు, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ ప్రసూతిచేసినట్టి పాపపుచేలకును, వేశ్యకిచ్చినట్టి చేటుదీను, కవికిచ్చినట్టి సుఖమును మూర్ఖుడు కర్మసాక్షిచ్చును స్వీకరించుటయునైనచో నిచ్చినవాడును.

265 చెట్టుపోసినవాడు కాయలమ్మ [illegible] పుత్రుడు
కట్టుపోసినవాడు కాణాంపు [illegible]
[illegible]
[illegible]

తా॥ చెట్టుపోసియువాడే కాయలమ్మ [illegible] పుత్రుడు. (ఎగిరెగిరిపడునట)గాలి(రొట్టె)పోసి [illegible] మనుష్యునిపోషించువాడు

266 దాతయైనవాఁడు తాను మున్నిచ్చెడుఁ, గానివాఁడొసఁగునె? కాకుసైన
జలముదప్పిఁడీర్చు మలమెట్లుఁడీర్చును?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాప్తిదాతి స్వయం దాతా నాదాతా కాకణీమపి ।
భక్షణాహారం జలం వేమ! న రథా కుత్రచిన్మలమ్ ॥

తా॥ జలముదప్పిఁడీర్చును కాని మలము తీర్చలేదు. అట్లే దాతయైన వాఁడే యర్థికోరిక నెరవేర్చగలఁడు కాని దాతకానివాఁడు కాసైనసు నీయఁగలఁడా?

267 కిలిమిగలయతనికిఁగన్యకనిచ్చియు, మరియుమందుర్కాదె? మూఢజనులు
పూజఫలముకాని పూనికిల్ నిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కన్యాం ధనవతే దత్వా మోహంతే బాలిశాజనాః ।
పూజాఫలం భ్రమం వేమ!యత్నా వీ న రక్షకదా ॥

తా॥ ధనవంతునకు బల్లనువివాహముచేసిమిసి యజ్ఞానులు మురియుచుందురు కాని వారల (సంపదల) పూజాఫలముఁగలించుదు గాని మన పరియత్నములు పనికిపచ్చునా ?

268 కోమటి పడఁగోయు బ్రాహ్మణుమేయుమ్మడ, వైద్యుఁ గోయలకెప్పుడు వ్యాధిఁగోయు
నూకిపేద ధనికుఁడేఁగాఁ గోయును, విశ్వదాభిరామ వినురవేమ॥

వైద్యం బాంధ్రం దుర్బలం బహం దుర్బలాం ధిమిక్ ।
లోకం సర్వం వ్యాధిరం వేమూర్ధ్వం ధన్వంతి ॥

తా॥ మన్నుపడఁగొట్టుదుము బ్రాహ్మణుఁగొనుదుము. వైద్యుఁడెప్పుడును వ్యాధిఁగోరుదుము. ధనికుఁడెపుడు ధనమంచుని యూశ్రయమే చేరుచుండుదుము.

269 ముణ మున్నుకూరఁ దిరుఁడుపగుఁగొలుచుచున్న, నట్టి యలనడుఁ యముఁడుగనఁగు
అన్నపోషిస్తున్న వరకునిలాను, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible] యమ॥
[illegible] పనిచ్చతాఁడు॥

తా॥ [illegible] పోషించుచున్నంతకాలము [illegible] చేయుదురు. అప్పుఁజేసి వీర్చలేనివాని కాలమందుఁబడి మరల నిన్ను నంగతి యడుగనప్పుడెల్ల యమఁడుఁడుఁ దరుచుదురు.

270 చమురుగల్గుదివ్వె చక్కగా వెల్గును, ధనముగలుగువాని తలఁపులెల్లఁ
ధనములేనివాని తలఁపులుఁదీరునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్నేహయుక్తో వేపు! దీపః సమ్యగ్జ్వలతి నిత్యశః ।
నీర్ధనాంతి ధనినో వాంఛా నిర్ధనస్యన వై తథా ॥

తా॥ చమురుగల్గినదీపము చక్కగా వెలుఁగును. ధనముఁగలవాని తలఁపులును నీడేరును. ఇఁక ధనములేనివాని తలంపులణఁగిపోవలసినవే కాని యెట్లు నెరవేరఁగలవు?

271 అడుగఁ కర్ణమిచ్చు నరఁడుబ్రహ్మజ్ఞాని, అడుగనరమిచ్చు నతఁడుత్యాగి
అడుగనీయలేని యధముఁడు పెనులోభి, విశ్వదాభిరామ వినురవేమ॥

అయాచితో ఽపి యో దద్యా ద్బ్రహ్మజ్ఞానీ స కథ్యతే ।
యాచితార్థప్రదస్త్యాగీ వేపుదాతాహి లోభవాన్ ॥

తా॥ అడుగకుండ కోరిక నెరవేర్చువాఁడు బ్రహ్మజ్ఞాని. అడిగినఁగోరిక నెరవేర్చువాఁడు త్యాగి. అడిగినను కోరిక నెరవేర్చనివాఁడు లుబ్ధుఁడు.

272 తోటకూరనైన గోగునైనను, తవిటికుడుమునైన దవుడునైన
కావ్యములనుచెప్పు కవులెల్లధనపతుల్, విశ్వదాభిరామ వినురవేమ॥

కంబుకవనస్థదాతేక్షుర్ వాకాయ లవణాయ వా ।
కుర్యాగే వేమ! కావ్యాని రసే నే విష్టపిరాః ఖలు ॥

తా॥ తోటకూరయఁగాని యుంగరంచెనుహీనమగు దొగ్గలికూరకుఁగాని గవిటికుడుమునకుఁగాని దవుడుయఁగాని కావ్యములను చెప్పు చొక్కపారు కవులు ధనాఢ్యులు లుబ్ధులు దరిద్రులుసుమా.

273 తవిటికిరయఁబోవఁ దండులంబులగంపఁ, ద్వానమాకర్ణింపఁ సామ్యముగను
వైశ్యవరునిసామ్య వసుధ నీచులపాలు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేపు! కవిబూకలాఢ్యాయ దత్తే మూనవే రదా ।
శ్వాన్తి తండులకాంక్షాలం వైశ్యనిస్వం రధా ఖలాః ॥

తా॥ తవుడుకొఱకుఁ బోయిన వియ్యఁగుఁడు చిక్కపాలాయెనన్నట్లు లుబ్ధత్వమున సంపాదించిన వర్తకునిధనము నుచుకు నీచులపాలగును.

274 నీతి మార్గములేక నిర్మలంబగునేనె, యెట్లు మనుపరు చెంతినైన
ధనము గల్గియున్న వాంఛింతురా, విశ్వదాభిరామ వినురవేమ॥
నీతి మార్గమందు నిలువ లేడవు వాడు! పనిర్మలుండు ।
రాతి పరగ నదిని వేసిన వానిని మనుజు లెంచ రెట్లు ॥

తా॥ నీతియను మార్గమునందు నిలువలేని నిర్మలమనుమానుషుని పెట్టుబడిగా మనుజులు ధనమాకలిగియున్న వాని మనుజులు గనారా?

275 చచ్చిపడిన పశువు చర్మంబుఁగండల్చబో వెచ్చికితిరును పశు కర్ణ
ప్రాయవంటివాఁడు రాజపరిచారకుఁడో, విశ్వదాభిరామ వినురవేమ॥
చర్మ మురాంతం మిన్నుసు రాగ్రహోన్మత్తులైన బలాఢ్యుల్ ।
వేమ! ధన్యులగు రంతకాకృతి మాత్రులో గజమశకాదుల్ ॥

తా॥ చచ్చినటువంటి పశువుయొక్క చర్మము నందలమువల్ల ప్రాణము పోవకితిరును. పుర్వాశ్రయము, నిశంయుప్రభుత్వాగారు గలుగు (అస్పష్టపదాలు) ప్రాణుల పీడించినటువంటి వాడవంటివాడు దుర్మార్గుడు.

276 వైశ్యులపని వెట్టి వాన్నమాత్రమెకాని, కొంచెమింతయున్న కొదుకకొందు
నేలవిూద నీకనేర్పు వేమంరు?, విశ్వదాభిరామ వినురవేమ॥
వైశ్యుడన్నవాడు వాణిజ్యకర్మమందు నిలువకున్న ।
వైశ్యుడన్నవాడు వైశ్యుండు ప్రజలకు మోసగాడు? ॥

తా॥ వర్తకులమనుకొనే వైశ్యులు వ్యాపారమన్న నిలువకున్న కొంచెము ధనమునకొరకు మోసముచేయువారుకారు. వీరిమాట వినుటకు వీలుకాదా? వి॥ వాణిజ్యమందు నిలువకున్నను వైశ్యుడు మోసము చేసిన వైశ్యుడు మోసగాడు కించిత్,కించిచ్చ రించిన మోసగించుట మోసగించుటయే ప్రశస్తమగుగదా॥

277// కొండకిచ్చ కర్ణ కుండలంబులనేకు, పొందికిచ్చ వట్టి గురువుగీకు
పాలకుండ కిచ్చ పాలాభిషేకము, విశ్వదాభిరామ వినురవేమ॥
పాడు పాడు పాడు పాడుగా పోవుగాయ ।
పాడు పాడు పాడు పాడుస్త్రీలమై యథా ॥

తా॥ కర్ణకుండలములు పర్వతమునకు, పొందికి వట్టి గురువునకును, పాలకుండకు పాలాభిషేకమును, పాడు స్త్రీల పాడుపనులకు పుట్టినిల్లు పాడుగా పోవుగాక.

278 పెంటిమేళమునకుఁ బెద్దగానిత్తురు, పోతుమేళమునకుఁ బోకనీరు
పుండుమునుపునీఁగ పుప్పుపైవ్రాలునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రేష్ఠాయ దానార్థం పుంమేళాయ న కించన।
వర్ణిష్ఠా పుడికా వేము! నష్టే కిం జాతు వర్తతే? ॥

తా॥ పెంటిమేళమున కెంతయైన నిత్తురుకాని పోతుమేళమునకు బిక్కనైన నీయరు. పుండుమునుపటివలె వ్రాలునీఁగ పుప్పుపైవ్రాలునా?

279 శ్రీకరపరతత్త్వశీలుఁడో నేపున, పల్కినట్టి వేలపద్యములను
లోకమందుఁ గలిమి లోపెట్టిభాయుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

పరతత్త్వవిదాఽవేద్యం ప్రోక్తం పద్యసహస్రకమ్।
లోకే పరార్థదర్శనవేమాంతశ్చ బహిస్తమః ॥

తా॥ మోక్షలక్ష్మీస్థానమగు పరతత్త్వమం దాసక్తికల యీ వేమన పలికిన యీవేయి పద్యములనై నజగదిని దోపల చెలుపలనున్న కల్మషములఁ బోఁద్రోలుఁడు. వి॥ మోక్షదాఽ చాసక్తాలా స్పత్వారః పరికీర్తితాఃశమో విచార స్సంతోష శ్చతుర్థ స్సాధుసంగమః॥

280 వేయిపద్యములు వినికిపై భక్తితోఁ, బఠనఁజేయునట్టి భక్తునకును
భాయకుండ మోక్షపద మబ్బఁజేతువై, విశ్వదాభిరామ వినురవేమ॥

భక్త్యాఽ సహస్రం పద్యానాం వివేకీ యః సదే స్మరేత్।
నగ్నర్ వేమ! సమాప్నోతి ముక్తిం కరతలస్థితాం ॥

తా॥ వివేకముగల్గి యీ వేయిపద్యములనైన భక్తిశ్రద్ధలతోఁ బఠించు భక్తునకు మోడపడ వంచేతిలోనిదై విడువకుండును.

సామాజిక విభాగము

281 సత్య మనుచియుండు జ్ఞాన మనుచియుండు, జ్ఞానమనుచియుండ సత్యనుండు
జ్ఞానసత్యములను సరసనెనగ్నిజుఁడగు, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యేస్థితో జ్ఞానలక్ష్మీ ర్ధ్రువాఽ జ్ఞానే ధ్రువస్థితిః।
'ద్విజ, ఇత్యుచ్యతే వేమ! జ్ఞానసత్యసమన్వితః ॥

తా॥ సత్యము (ఋజుత్వము) ననేజ్ఞానము. జ్ఞానముననే సత్యముఁ గలుగును. ఎటిఁగి ఋజుత్వమార్గమున సంచరించిననే ద్విజుఁడు.
వి॥ న యోని ర్నాపి సంస్కారో న శ్రుతం న చ సంతతిః, కారణాని ద్విజత్వస్య వృత్తమేవ చ కారణమ్ (భాగవతము)

282 హృదయమందునున్న యీశునిదెలియక, శిలలకెల్లమ్రొక్కు జీవులార!
శిలలేమియుండు? జీవులందేకాక, విశ్వదాభిరామ వినురవేమ॥

హృత్పద్మమీశ్వర మజ్ఞాత్వా శిలా సమధజీవినః!।
జీవే స్వేవేశ్వరో భాతి కిం వేమాస్తి శిలాదిషు? ॥

తా॥ హృదయమందలి పరమేశ్వరుఁ దెలియఁజాలక శిలలఁబూజించు వెఱ్ఱిజీవులారా! జీవులందున్న చైతన్యపదార్థము శిలలందుఁగలదా?

283 శిష్యవర్గమునకు శివుఁజూపనేరక, కానిమొత్తములోనఁ గలుపుపట్టి
గురునియెఱుక యరయ గ్రుడ్డెద్దుజొన్నరా, విశ్వదాభిరామ వినురవేమ॥

యోఽశక్తః శిష్యబృందాయ శివం దర్శయితుం గురుః।
అంధోఽన్ధాన్నయేత్తులం హి జ్ఞానం స్యాత్ తద్గురోః ॥

తా॥ పరమేశ్వరు నెఱుకపరుపఁజాలక యేవేవియో మతకర్మముల ముంచు నసద్గురుబోధ గ్రుడ్డెద్దు చేలోపడినట్లుండును.

284 గురువులేకవిద్య గుఱుతుగాదొరకదు, నృపతిలేక భూమి తృప్తికాదు
గురువు విద్యలేక గురుతరద్విజుఁడౌనె?, విశ్వదాభిరామ వినురవేమ॥

గురుం వినా నాగ్నివిద్యా న గుణవృద్ధి ర్వినా నృపమ్।
గురుం విద్యాం వినా సభ్యో వేమ! కిం భవతి ద్విజః? ॥

తా॥ ప్రభువున్ననుకాని భూలోకము సంతసము నొందఁజాలదు. అట్లే గురువులేక సమస్తముఁ దెలియఁబడు విద్యలభించనేరదు. అట్టి గురుపు సద్విద్యలేనిది ద్విజుఁడు కానేరఁడు.

285 శూద్రుతనముఁబోయె శూద్రుఁడఁగానని ద్విజుఁడనుకొనుచెల్లఁ దెలివిలేమి
ఇత్త డెవఁగు పసిడి కీడనవచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న శూద్రతా న శూద్రోహం ద్విజోహ మితి భావనా।
అజ్ఞాన మారకూటం కిం? వేమ! హేమసమం భవేత్? ॥

తా॥ ఎట్టి యిత్తడియైన బంగారమునకు దీటుకాదు. అట్లే "నాకు శూద్రత్వము పోయినది, నేను ద్విజుఁడను" అని సామాన్య మానవుఁడసు కొనుట తెలివి తక్కువయేకాని మఱియొకటికాదు.

286 వచ్చువిల్తుచేతఁ గ్రిచ్చుజీవనులెల్లఁ, దగ్రిచ్చునాడఁబడిరి ధరణిలోనఁ
గులజుఁ డెవ్వఁడిందుఁ గులహీనుఁ డెవ్వాఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమేశుధన్వనా సర్వేజనా శ్చ మథితా భువి ।
కోఽత్రశూరాణాం కులీన స్సాన్యత్ కులహీనో జన శ్చ కః ॥

తా॥ మన్మథునిచేఁ దబిచఁబడుటవలనసే జనులందఱుఁబుట్టుచున్నారు. ఱక కులభేదమెక్కడిది? సంస్కారమునసే విశిష్టుఁడుకావలెను.

287 జాతులందు మిగులజాతియేదెక్కనో, యెఱుకలేక తిరుగ నేమిఫలము?
ఎఱుకగలుగువాఁడె హెచ్చైనకులజుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

కులేనవ్యగ్ర్యం కులం వేమ! న జానన్ కిం ఫలం త్రైమైఃక్? ।
యస్యాస్తి నిర్మలం జ్ఞానం స ఏవాగ్రకులోద్భవః ॥

తా॥ ఏ జాతి యెక్కువయినదో తెలియక యెందులకుఁ దిరిగెదరు? ఎఱుక కలిగినవాఁడే హెచ్చైన కులముగలవాఁడు.

288 మూలమూలకాఁడు మహిమీఁదనేపార్శ్వ, మాటఁదియుగువాఁడె మూలగాక
వానిమూలయన్న వాఁడెపో పెనుమూల, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలో నహ చండాలఃచండాలో వేమ! నష్టవాక్ ।
చం చండాల ఇతి బ్రూతే య శ్చండాల స్స ఏవ హి ॥

తా॥ మాట నిలుపఁజాలని యసమర్థుఁడు మూలకాని సాధారణముగ 'మూల, యని యనుపగలుఁవాఁడు మూలకాము. అట్టి వానిని మూలయన్న వాఁడే బద్దమూల.

289 ఎన్ని మాత్రమైన నేమంత్రమైనను, సత్యమింతలేక జాడవిడఁడు
సత్యముస్ గలిగిన జగతిలోఁ ద్విజుఁడగు, విశ్వదాభిరామ వినురవేమ॥

సంత్రాధిక్యే మతాధిక్యే వేమ! సత్యపి దుర్లభః ।
యుతాద్యల్పే న సిద్ధిస్సాన్యత్ సత్యవాక్ పరతో ద్విజః ॥

తా॥ ఎన్ని మతములు కాని యేమంత్రములు కాని ఋజుత్వను, సత్ప్ర వర్తనలేనిదే తరింపఁజేయఁజాలవు. అట్టి ఋజుత్వము కలవాఁడే ద్విజుఁడు.

290 రామ నామపఠనచే మహి వాల్మీకి, పరఁగ బోయఁడయ్యు భాపఁడయ్యె
కులముఘనముకాదు గుణమె ఘనంబురా, విశ్వదాభిరామ వినురవేమ॥

రామనామజపేనైవ కిరాతోఽపి ద్విజో ఽభవత్ ।
వాల్మీకి ర్వేమ! న కులం ఘనం కిం తు గుణో ఘనః ॥

తా॥ రామనామ జపముచేఁగలుష మడఁగి బోయఁడయ్యు వాల్మీకి బ్రాహ్మణులలో నగ్రగణ్యుఁడైన మహర్షి యయ్యెను. అక్కడ కులమా ఘనతఁదెచ్చినది ? గుణమా ?

291 కలియుగమునన్న కాపుకులమునను, నేఁటి తనకీర్తి వికృతియించె
ఉన్నధర్మమెల్ల నుర్విపై వెరఁపల్లె, విశ్వదాభిరామ వినురవేమ॥

కాపువంశే కరం వేమ! యశ స్వీస్వయం ప్రపూరయన్ ।
చిఱేప సకలాన్ ధర్మాన్ లోకేఽస్మిన్ వేమధీమణిః ॥

తా॥ కర్షకవృత్తికలిగి ప్రజావేవితమున కాధారమగు సామాన్యోత్పత్తిఁ గలిగించి మోసములేక ఋజుత్వము ననుసరించు పాలక వర్గము (కాపు) కర్షకుల లెగకే వేమన తన కీర్తిని విస్తరియించెను. సమస్త ధర్మముల మానవులకొఁబుకు పెదఁజల్లెను.

292 పరధనములకుఁ జెయిపట్టను మిక్కిలి, సత్యమింతలేక జారుఁడగును
ద్విజుఁడనుకొనుఁ దాను దేజమింతయులేక, విశ్వదాభిరామ వినురవేమ॥

పరద్రవ్యాభిహర్తా చ జారశ్చాస్మృతవాదపి ।
వేమ! నిష్పృహ మాత్మానం మన్యతే ద్విజ మల్పధీః ॥

తా॥ పరధనమునకుఁ జేతులు సాచును. జారుఁడు, సబద్ధములాడు వాఁడుగ నుండును. నేను ద్విజుఁడననుకొనును. కాకామీనుఁడై తిరుగును. వి॥ శమో దమ స్తప శ్శౌచం క్షాంతి రార్జవమేవ చ, జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రహ్మకర్మ స్వభావజమ్॥ (జన్మాంతరకృతసంస్కారః ప్రాణి నాంవర్తమానజన్మని స్వకార్యాభిముఖ్యేనాభివ్యక్తస్స్వభావః॥)

298 విప్రోత్తములమనుచు వేదంబుఁజదువుచుఁ, బ్రాహ్మణులనుఁజూచి పరిహసించు భరణిసురులకన్న దాసరిమతమెచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

విప్రోత్తమా వయమితి వేదాధ్యయనతత్పరాః ।
హసంతి ప్రాకృతా స్వేమ! తేభ్యో దాసమతం వరమ్ ॥

తా॥ "మేము విప్రవరులము" అని వేదపారాయణము మాత్రము చేయుచు సామాన్యమానవుల వెక్కిరించుచుండు జనులకంటె నేమియు జదువుకొనకున్నను నిత్యము భగవంతునిభజించి కీర్తించుదాసత్వమధికులు. వి॥ సత్యం దానం క్షమా శీల మానృశంస్యం తపో ఘృణా, దృశ్యంతే యత్ర నాగేంద్ర! సబ్రాహ్మణ ఇతి స్మృతః. శూద్రేతు యద్భవేల్లక్ష్యం ద్విజేతచ్చ న విద్యతే, నైవశూద్రో భవేచ్ఛూద్రో బ్రాహ్మణో న చ బ్రాహ్మణః, యత్రైతల్లక్ష్యతే సర్వ!వృత్తం సబ్రాహ్మణస్స్మృతః,(భారతం)

294 సోమయాజివనుచు సొంపుతో వేమంబుఁ, గట్టిమాంసమెల్లఁ గాల్చితినును ద్విజుఁడ నేనఁగ నధికమేమితవఁ బల్లి?, విశ్వదాభిరామ వినురవేమ॥

యజ్వా ద్విజోఽహమితి దోగా వేషధారీ యస్మాద్యయా ।
దగ్ధ్వా తు మాంసం పలలాని మురాధిపస్తం తమహం నమామి ॥

తా॥ నేను యజ్ఞము యాగము [illegible] ద్విజుడను అని వేషమువేసుకొని వేషముతో తిరుగును. యజ్ఞమునందు, అందు వేసిన పశువుల మాంసమును (సోమము) తాగెదను. మాంసము కాల్చుకొని తినును. అందువలన నతనికి వచ్చిన యాధిక్యమేమిటి ? [illegible] పనిలో సారా తీయువారు. దానిని [illegible] దానినంటిపెట్టుకొని [illegible])

295 కల్లటికిఁబుట్టి గట్టిగాఁబెరిగిన, నండుఁగోని కంపు లడఁగనట్లు మెడను ద్రాడువేసు కెంతమంచి వాఁడైన, విశ్వదాభిరామ వినురవేమ॥

పూతిలిప్తం మూత్రభాండం దగ్ధ్వాపి క్షాలితం చేత్ ।
ఉపవీతే ధృతేకుంభే దుర్జనాత్మా కిం భవేత్? ॥

తా॥ కల్లుకుండకు పైన విభూతి పట్టముగఁ బట్టించిన లోని కంపు పోవునా ? అట్లే మెడను ద్రాడువేసుకొన్నంత మాత్రమున దుర్జుఁడెట్లు కాఁగలఁడు ? ఎట్లు బోధకవర్గమునఁబోరి ప్రజలఁ దరింపఁజేయఁగలఁడు ?

296 బిందురక్తములను బెరసినదేహంబు, చందమెఱుగక ద్విజశబ్దమిడుక
నడచినను విడుచునో నరకంబు మృత్యువు, విశ్వదాభిరామ వినురవేమ॥

బిందురక్తభవం దేహ మజాన న్ద్విజశబ్దభాక్ ।
యది స్యాద్వేమ! నిరయం నిధనం చ కథం త్యజేత్ ॥

తా॥ శుక్ల శోణితములఁ గూడిన దేహముతోఁ బుట్టి యాత్మసంస్కార రహితుఁడై నేను ద్విజుఁడనని యనుకొన్నంత మాత్రమున మృత్యువు, నరకము వీనిని విడువఁగలవా ?

297 శివుఁడుగలఁడటంచు శిలలకు మ్రొక్కెడు, వెఱ్ఱిజీవులార! వెతలపడుఁడి
జీవులఁదెలిసిన శిలలనేమున్నది? విశ్వదాభిరామ వినురవేమ॥

శివోఽస్తీతి శిలా వేమ నమస్యంతో జడాజనాః !।
శివో జీవేషుచైవాస్తి న శిలాసు కదాచన ॥

తా॥ నిమ్మునీవు తెలిసికొనలేక రాతిలో మాత్రమే దేవుఁడున్నాఁడని యెందులకు ప్రమపడెదవు? సచ్చైతన్య పదార్థమున్నను జీవులందేకదా యున్నది? ఏ॥ అగ్నిర్దేవో ద్విజాతినాం మునీనాం హృది దైవతమ్, ప్రతిమాస్వల్పబుద్ధినాం సర్వత్ర సమదర్శినాము, లీష్టానితోయ రూపాణి దేవాః పాషాణమృణ్మయాః, యోగినో న ప్రపద్యంత అత్మ ధ్యానపరాయణాః (ఉ॥ గీత)

298 ఎంచెరుమతమందు నెసఁగిమాంసముదిని, మాంచిపేర్గడ్డిమనుపు(బ్రాహ్మి
వాపివసుసదప్పి వనితపొత్తు చెడు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఎంచేర్వాభ్యం మరమితి మధుమత్యాన్యనామధిః ।
మాంసం భుక్త్వా ప్రమంత్యాన్తా ప్రవ్రజే వేమ! నశ్యతి ॥

తా॥ ఒక్కొక్కఁడు ఎంచెరుమతమని మాలుపేర్లతో మద్యముత్రాగి మాంసము తిని చాపిపరులు పిడుచు (బ్రహ్మలుఁడై యధోగతి పాలగును.

299 జాతిమతములుడించి చనియోగిగామేలు, జాతితోనెయున్న నీతులేల?
మతముఁబట్టి జాతిమానకుంటరొఅంత, విశ్వదాభిరామ వినురవేమ॥

త్యక్త్వాప్య జాతిమతే గతాశ్చ యది యోగీ భవే న్మృథమ్ ।
స్వజాతిమతబద్ధస్య వేమ! నీతి ర్విలుప్యతి ॥

తా॥ జాతిమతముల కతీతుఁడై యోగి యగుటమేలు. లేకున్న జాతి మతముల నియమములకు బద్ధుఁడై నీతులఁజెప్పిన లాభమేమి ?

300 జననమరణములను సంధ్యతార్చిదుఁలేదు, సంధ్యతార్చిదులేదు జనని కెపుడు
తల్లిశూద్రురాలు తా నెట్లుద్విజుఁడగు?, విశ్వదాభిరామ వినురవేమ॥

యజ్ఞోపవీతం నాస్త్యేవ జననే మరణేఽపి చ ।
మాతు స్తన్నాస్తి సా శూద్రా స్వయం వేమ! కథం ద్విజః? ॥

తా॥ పుట్టినపుడు జందెపుత్రాడులేదు. చనిపోయినపుడును ఆ తార్చిదుంచరు. తల్లికెపుడును జందెపుత్రాడులేదు. తల్లి శూద్రురాలా ? తాను ద్విజుఁడా? దేనిచేతనా ద్విజత్వము?

301 పెత్తరయున్నచునుచుఁ బ్రీతితోఁబిలిపించి, కాకులకునుబెట్టు కర్మములాగ!
కాకులందునేమి? ఘనులకుఁబెట్టుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

పితృన్నమితి సంప్రీత్యా కాకానాహూయ కర్మణాః ।
దద్యే కిమస్తి కాకేషు? మహాద్భ్య వేమ! దీయతామ్ ॥

తా॥ శ్రద్ధతోఁబెట్టునదికాన శ్రాద్ధము. అట్టి పితృదేవతలకుఁ బెట్టు భోజనము ఘనులకా ? కాకులకా ? వి॥ అక్రోధనైశ్చపరైఃసతతం బ్రహ్మవాదిభిఃభవితవ్యం భవద్భిశ్చ మయా చ శ్రాద్ధకర్మణి ॥

302 పిండములనుజేసి పితరులఁదలపోసి, కాకులకునుబెట్టు కర్మములార!
పెంటఁదినెడికాకి పెతరయెట్లాయెరా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పిండాన్ కృత్వా పితౄన్ మత్వా కాకేభ్యో దదతఃఖలాఃఖలాఃఖలా

తా॥ పిల్లలు బొమ్మరిండ్లు కట్టుకొన్నట్లు రాతిపలకలఁదెచ్చి గుడులఁగట్టి యందొక రాతినునిచి, సేవించి ధన్యులైనాఁదుచుందురు.

304 ఉపవసములనున్న నూరపంచెపుట్టుఁ, దపసిసై దరిదర్శితను వహించు
శిలకుమొక్కినఁగాను? జీవముగలదొన్మే?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉపవాసీ గ్రామకిమే ర్జన్మాపో న్న త్యక్తుతే యతిః ।
దరిద్రతాం వేమ! శిలాం ప్రాణినార్హతి పండితుమ్ ॥

తా॥ ఉపవాసములుండి లోపలమాత్రమూకలిచే నెప్పుడుప్రతమగునా? ఎప్పుడు తిందుమా? అని తలఁచుచుండువా రూరపందు లగుదురు.తపస్సుఁ జేయుచు మనము భోగము లనుభవించుట కెప్పుడు తపస్సిద్ధియగునో యని తలంచువా రెప్పుడును పరమ దరిద్రులేయై యుందురు. జీవము కలిగినతాను నిర్జీవప్రతిమనే తలఁచుచుండిన శిలవలె మొద్దువారిపోఁగలఁడు. వి॥ కామాన్ యఃకామయతే మన్యమానఃస కామైర్జాయతే తత్ర తత్ర॥ (ముండకోపనిషత్) 3-2-20. యద్భావం తద్భవతి॥

305 పరఁగబొమ్మగుర్తిడ్డుఁ బరికించి చూచిన, గులములన్ని యందుఁగూడిపుట్టె
అందలోఁకె కలియు నన్నదమ్ములెఱుఁగ?, విశ్వదాభిరామ వినురవేమ॥

బ్రహ్మాండే వేమ! జాతాని సకలాని కులాన్యపి ।
సర్వేపి సోదరా ఏవ భవంత్యేకత్వ మాస్థితాః ॥

తా॥ ఆలోచించి చూచిన సమస్త జీవులును నీ బమ్మగుర్తిడ్డు(బ్రహ్మాండము)లోనుండియే యుద్భవించెను. కాన జీవులందఱుసోదరులే.

306 కూడఁజేమిచేసెఁ గులమేమిచేసెను?, భూమి యేమిచేసె? బొండె కిట్లు
నరుఁడుపడెడుపాట్లు నగుబాట్లుచూడఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం చక్రేఽన్నం? కులంచాపి? తత్థైవ వసుధా తనోః? ।
తదర్థం యతతేజీవః! సుఖేష్టై త్యవహాస్యతామ్ ॥

తా॥ కూడేమిచేసినది? కులమేమి చేసినది? ప్రదేశమేమిచేసినది? ఈ పాడు బొండెకు నరుఁడుపడు పాట్లు గమనించిన నగుబాటుగదోచును.

307 భూతకన్న నెంచ బుద్ధినిగానంబు, మాటకన్న నెంచ మనసుప్రధము
కులముకన్న మిగుల గుణము ప్రధానంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

బుద్ధిఃపశ్యస్తా పూజాభ్యో వచనేభ్యో మనోదృఢమ్ ।
కులాదపి చ వేమేహ ప్రధానో విమలోగుణః ॥

తా॥ పూజకన్నను బుద్ధిముఖ్యము. మాటకన్నను మనస్సుముఖ్యము. కులముకన్నను గుణము ముఖ్యము.

308 **కులము హెచ్చుతగ్గు గొడవలఁబనిలేదు, సానుజాతమయ్యె సకలకులము**
హెచ్చుతగ్గుమాట లెల్లెఱుంగఁగనగు?, విశ్వదాభిరామ వినురవేమ॥

శృణు వేమ! కులస్యాత్ర కిం న్యూనాధికగాథయా? ।
సానుజాతం కులం సర్వం కథం జ్ఞేయోచ్చనీచతా ॥

తా॥ కులముల హెచ్చుతగ్గుల గొడవ లటుండనిండు. అన్ని కులములు నొకమాదిరిగనే పుట్టుచున్నవి. హెచ్చుతగ్గు లెల్లెఱుఁగుటకు సాధ్యపడును?

309 **మాలవానిసేల మహిమీఁదనిండింప?, నొడలిరక్తమాంస మొకటికాదె?**
వానిలోనమెలఁగు వానికులంబేది?, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలనిందయా కిం వా? రక్తమాంసం సమం తనౌ ।
కులం కిం? వేమ! తత్త్వేన చాంతర్దేహానువర్తినః ॥

తా॥ రక్తమాంసములతోఁగూడిన శరీరమందబీది యొకటే. శరీర మందలి యాత్మపదార్థమును నొకటే. సంస్కృతి ననుసరించియే యంత రము లేర్పడఁగలవు.

310 **మాలవానినంటి మతిమున్నదుయనీట, మనుజకర్మచేత మాలఁడయ్యె**
ఏలఁదెలియఁజాలకీ నరపశువులు?, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలం వేమ! సంస్పృశ్య జలే మజ్జంతి పామరాః ।
స్వకర్మణైవ చండాలో న విదంతి కథం త్విదమ్ ॥

తా॥ మాల తానుచేసిన దుష్కర్మచేతనేకదా (అస్పృశ్యుఁడు) లంట రానివాఁడాయెను ? తానంతకన్నను చెడుకర్మఁ జేయుచు మాలయై యస్పృశ్యుఁడై స్పృశ్య నేలస్పృశించి నీళ్ళమునుఁగును ?

311 **మాదిగ, యనన్ద్ర మతిగుణమొనరిన, మాదిగనువసిష్ఠమౌనితేఁడె?**
మాదిగ గుణమున్న మతిద్విజుఁడగునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

"గుణీస్యాద్యది మాతంగ ఇతి వేమ! న తం వదేత్ ।
మేనే వసిష్ఠో మాతంగీం మాతంగోఽపి గుణీ ద్విజః ॥

తా॥ మతంగమహర్షి మాదిగయందురు. వాని కుమార్తె యరుంధతి మహాపతివ్రత. వసిష్ఠమహర్షి భార్య. (కులమింటికోతిని పెండ్లాడుటకంటె స్త్రీరత్నం దుష్కులాదపి అని ఏ కులమందలి స్త్రీయైనను గుణవతియగు కన్యను పెండ్లాడుట మంచిదందురు) మహర్షిని మాదిగయనవద్దు.

812 శిలనుప్రతిమఁజేసి చీకటింటనుబెట్టి, మ్రొక్కవలదు వెట్టిమూఢులార!
ఉల్లమందు బ్రహ్మముండుటెరియఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

శిలాం తు ప్రతిమాం కృత్వా సంస్థాప్య చ తమోగృహే ।
న భజధ్వం జడోస్మత్తాః! బ్రహ్మ జానీత హృత్స్థితమ్ ॥

తా॥ నీ హృదయ మందలి పరమేశ్వరుని నంతర్వీక్షణమునఁ గాంచి ధ్యానించి తరించుము. అంతియకాని రాతిని ప్రతిమఁజేసి చీకటింటిలోఁ బెట్టి మ్రొక్కినంత మాత్రమున ముక్తిఁబడయనేరవు.

813 మాలవాఁడయినను మతిపూతాత్ముఁడైనను, మనసునిచ్చెనేని మాలకాఁడు
మనసునిల్పకున్న మహిమీఁదమాలఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

చండాలోఽపి న చండాలో యదాత్మస్థమనస్థితమ్ ।
యస్యాత్మసంస్థం న మనశ్ చండాలశ్ ఖలు వేమ! సః ॥

తా॥ పరిశుద్ధ మనస్సు కలవాఁడు మాలకాడు. అపరిశుద్ధ మనస్సు కలవాఁడే మాల.

814 తాతఁగన్నతల్లి తన తండ్రిఁగనుతల్లి, తన్నుఁగన్నతల్లి తల్లితల్లి
తల్లిమూలధారాలు తానెట్లుబాపఁడు?, విశ్వదాభిరామ వినురవేమ॥

పితామహస్య మాతా చ వేమ! మాతాపితు స్తథా ।
స్వమాతా మాతృమాతా స్యుశ్ శూద్రా విప్రశ్ కథం స్వయమ్?॥

తా॥ తన్నుఁగన్నతల్లి,ఆ తల్లి తల్లి, తండ్రినిగన్నతల్లి,తాతనుగన్నతల్లి, తల్లులందఱును శూద్రులేనా? (జందెపుతాడులేనివారే) తానేద్విజుఁడు? (సంస్కారమన యజ్ఞోపవీతధారణకాదు. అంతశ్శుద్ధి మానవత్వముల నుండి దానవత్వమునకు దిగజారక దేవత్వమునకు నర్హుఁడగుట)

315 తనయుతల్లివేళ్య తనయాలుమాదిగ, శ్రీపతికిగురువు వసిష్ఠుఁడరయఁ
దపము చేత ద్విజుఁడు తర్కింపఁగులమెట్లు?, విశ్వదాభిరామ వినురవేమ॥

జననీగణికా వేమ! మాతంగీ చాత్మనస్సతీ ।
గురుర్వసిష్ఠ శ్శ్రీజానేః ద్విజశ్శక్త్యా కులేన కిమ్?॥

తా॥ తల్లివేళ్య (ఊర్వశి) భార్య మాదిగ (అరుంధతి) బట్టి వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్ర ప్రభువునకు కులగురువు, జ్ఞానగురువు. ఎంత తర్కించినను దపోమహిమచే ద్విజత్వముకాని కులముచేమాత్రముకాదు.

316 జాతివేఱులేక జన్మక్రమంబున, నెమ్మదిని నభవుని నెల్వనేని
నఖిలజనులకెల్ల నాతండెఘనుఁడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

జన్మక్రమేణ హృదయే వినా జాతివ్యవస్థయా ।
యది స్థాపయతే దేవం వేమ! సర్వేషు సోఽధికః ॥

తా॥ జాతి, మతము, గొడవకాక పుట్టినది మొదలు సత్కర్మలచే మనఃపారిశుద్ధ్యమునకుఁ బ్రయత్నించుచు నట్టి పరిశుద్ధ మనమునఁ బరమేశ్వరుని ధ్యానించుచు విజ్ఞానమునఁ దత్త్వము గుర్తెఱింగినవాఁడే జనులందఱిలోను ఘనుఁడుసుమా.

317 ఊర్వివారికెల్ల నొక్క కంచముఁబెట్టి, పాత్తుఁగుడిపి కులముఁబోలియఁజేసి
తలనుజేయిపెట్టి తగనమ్మఁజెప్పగా, విశ్వదాభిరామ వినురవేమ॥

కులభేద మధఃకృత్య చైకపాత్రాన్నభోజినః ।
కృతాఞ్జ న్యస్య కరం శీర్షే వేమ! విస్రంభయ ప్రజాః ॥

తా॥ ప్రజలనందఱి సమైక్యపఱచి యొకే యొక కంచమునఁ దినుసోదరభావము కల్పించి కులములయంతరములు సమూలనాశనముఁగావించి శిరస్సునఁ జేయియుంచి ప్రమాణముఁగావించి తత్త్వజ్ఞానమున సమ్మకము పుదురులాగునఁ జేయుము.

318 గట్టురాళ్ళఁదెచ్చి కాళ్ళక్రేళ్ళనుద్రొక్కి, కాసెయులుచేత గాసిఁజేసి
మొఱపురాళ్ళకెఱఁగు మొప్పెలనేయుందు?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆనీయ పర్వతశిలాః పాదై రాక్రమ్య సర్వశః ।
టుంకై స్సంతడ్య యే వేమ! భజంతే తే జడాః ఖలు ॥

[illegible]

819 రాతిబసవనిని రంకుగాఁ మ్రొక్కి, మాన్పిబసవనిని ప్రేమ్మి మెచ్చు
బసవుళక్తులట్టిపాపులు! తలపోయ, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏలోహాణాఁ ప్రేష్ఠ మమ! నమస్కుర్వంతి నస్తకః!
సర్వోపాణాం ఘ్నంతి దండైఃతద్వత్తాఃఖలు పూజినఃఁ॥

తా॥ మేము బసవుళక్తులమని కొంద అజ్ఞానులు నజీవమగు వృషభ
మును గాళ్ళను దన్ని, చేతులఁగ్రుమ్మి బాధ లొనర్చి రాతినందికి పూజలు
చేయుదురు. ఇట్టి భక్తి రెట్టి పాపులో యోచించుము. మానుషని చేనసామ్య
మంపలి యసూయయే యిట్లు గావించుచున్నది కాబోలు!

320 మన్ను మెత్తికరిగి మతికూపుఁగావించి, గుంటనింటఁబూజ్చి గుంతునిలిపి
మనుజులెల్లఁగూడి మతిదేవుఁడందురు, విశ్వదాభిరామ వినురవేమ॥

మృదా లోహాదినా వేమ! కృత్వా చ ప్రతిమాం నరైఃఁ।
గర్తే గృహే చ సంస్థాప్య దేవోయమితి కథ్యతే॥

తా॥ త్రొక్కిన మన్నునతో రంగిన లోహమునతో యొక రూప
మేర్పఱచి ఆలయమున గుంటలోఁబాతి యొక గుంతుఁబెట్టి దేవుఁడని
పూజింపఁగడంగుదురు. ఖదంత యవివేక మో యోచించుఁడు.

321 తిరుమలకుబోవఁ దురక దాసరికాఁడు, కాశికేఁగ లండె గతితకాడు
తుక్కసింగమాత్ర గోదావరికిఁబోవ? విశ్వదాభిరామ వినురవేమ॥

గత స్తిరుపతిం ప్లుచ్యో న దాసఃకాశికాం గతా।
రండా న సాధ్వీ వేమ! శ్వా న సింహో గౌతమీంగతఃఁ॥

తా॥ కాశికిఁ బోయినంత మాత్రమునఁ గులట పతివ్రత కానేరదు.
గోదావరికిఁ బోయినంత మాత్రమునఁ గుక్క సింహమగునా? అట్లే
మతనియమముల బద్ధుఁడగువాఁడును నెక్కడకుఁబోయినను మఱి యొక
మతస్థుఁడు కానేరఁడు. తిరుపతి వెళ్ళినంతమాత్రమున తురక వైష్ణవ
మతస్థుఁడును మక్కా వెళ్ళినంతమాత్రమున దాసరి తురకయుఁగానేరఁడు.

322 కాశీకాళియమునుఁ గడుపేక్కుఁగొనుఁగు, అందుఁగలుగుదేవుఁ డిందులేఁడె?
ఇందునందుఁగలఁడు హృదయంబులఁదైన, విశ్వదాభిరామ వినురవేమ॥

కాశీదాభిధ కాళింది మహాతీర్థ మేవ స్తు తత్రగఃl
కిం సాధ్యైర్ధ్రువ హృదయస్థ దేవ! సర్వత్ర వర్తతే ॥

తా॥ కాశీ, కాళీ, యని పిలవఁబడుచున్న నక్కడకు పోడుకతోఁబోవుదురు. అంతున్న దేవుఁ డుండుమాత్రము లేఁడా? మనహృదయము బాగుపడిన నిందును సంపూర్ణుఁడుగాఁడఁగలఁడు. వి॥ అనంతకర్మ శౌచం చ, జపయజ్ఞస్తై పచ, తీర్థయాత్రాసుగమనం యావత్తత్ప్రాప్తి నవింపతి (ఉ॥ గీత)

323 నీళ్ళమునుఁగనేల? నిధులమెట్టఁగనేల?, మొనసి చేల్వులను మొక్కఁగనేల?
కపటకల్మషములు కడుపులోనుండఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

కుడుస్థితే పాపపంకే గంగాస్నానైర్నిష్ప్రయోజనైఃX.
దేవతాపందనే శ్రైష్ఠ్య కింఫలం వేమ! చింతయ ॥

తా॥ కపటము మొదలగు కల్మషములు లోనఁబెట్టుకొని నీటిలో మునిఁగిననేమి? నిధులఁద్రొక్కిననేమి? ఎంతటి దేవతలకు మ్రొక్కిన నేమి? కపటమునకుఁ దగిన ఫలితమును మాత్రమే యనుభవించును. వి॥ స దేవో విద్యతే కాష్ఠే స పాషాణే సమున్మయేయే, భావేహి విద్యతే దేవో తస్మాత్ భావోహి కారణమ్ ॥

324 పరఁగజలకమాడి పట్టెనామముఁదీర్చి, నీరుకావిపంచె నెరయఁగట్టి
వారకాంతఁజూచి వ్రతభ్రష్టులమరరా, విశ్వదాభిరామ వినురవేమ॥

స్నాత్వోర్ధ్వపుండ్రం నిడిప్య ధృత్వా కాషాయ మంబరమ్।
వేశ్యాం వేమ! నరోఽన్వీక్ష్య భస్మరుద్రాక్షిలంవ్రతమ్ ॥

తా॥ ఒక్కొక్కఁడు స్నానముఁజేయ యూర్ధ్వపుండ్రములు ధరించి నీరు కావి పంచెలఁ గట్టి తుదకు భోగస్త్రీనిఁ జూచి వ్రతనియమము మఱచి నీచాతినీచుఁడగును. వి॥ తావద్భవైకవిభవ స్తాపస్యన్మార్గవర్తనమ్ పుంసామ్, నిపతంతి దృష్టినిశితా యావన్నైవంవరాంగనాస్॥

325 సకలతీర్థములను సకలపుణ్యంబులఁ, దలలునొఱుగకున్న ఫలముకలదె?
మంత్రిజలముకంటె మంగలిజలమెచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వతీర్థేషు యజ్ఞేషు శిరస్స్నానవపనాదృతే ।
న ఫలం తన్మంత్రజలాత్ వేమాంబష్ఠజలం ఘనమ్ ॥

తా॥ అన్ని తీర్థయాత్రాస్థలములందును అన్ని యజ్ఞపరిదేశము లందును మంగలిచే తలలు గొరిగించుకొన్నఁ గాని ఫలితము లేదందురు. మంత్రిజలముకంటె మంగలి జలమునకే పవిత్రత కలదా యేమి ?

326 పట్టుబట్టఁగట్టి పట్టనామములఁబెట్టి, వట్టి భ్రాంతిఁజెంది వైష్ణవుఁడయి
లోఁబెట్టెతాఁగియతఁడు లోకులఁజెఱచురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! డాంబరం ధృత్వా చోర్ధ్వపుండ్రం నిధాయ చ।
వైష్ణవోహమితిభ్రాంతో జనాన్వంచతి మద్యపః ॥

తా॥ పట్టుబట్టలఁగట్టి పట్టనామములఁబెట్టి లోఁబెట్టెతాఁగి నేను వైష్ణవుఁడనను భ్రాంతిఁజెంది లోకులను పాడుచేయుచున్నాఁడు.

327 బాపలన్నమాత్రఁ బరువునఁజూడరు, కానిపనులఁజేయఁ గడలుకొనరు
కులము లెక్కయేమి? గుణమె పరిధానంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

న సహాంతే తుచ్ఛకార్యం నాద్రియంతే ద్విజాతితి ।
గణనా కా? కులస్థాపో! వేమ! ముఖ్యో గుణాః ఖలు ॥

తా॥ కానిపనులఁ జేయుచు మేము బ్రాహ్మణుల మన్నంత మాత్రి మున నెవరును గౌరవించరు. గుణము ప్రధానముకాని కులముగొప్ప యెవరికాపలను ?

328 బ్రాహ్మణులను సకలభాగ్యంబులీవచ్చు, గౌరవించవచ్చుఁ గలియవచ్చు
జ్ఞానమొసఁగి జనులఁగడతేర్చునటులైన, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానం దత్వా యది జనాం స్తారయిష్యంతి బాడబాః ।
తేషాం పాదం సుతీర్థాగ్రం సిక్త్వా వేమాలి గౌరవమ్ ॥

తా॥ జ్ఞానమొసఁగి జనులఁదరింపఁ జేయువారైన బ్రాహ్మణులకే బోధకవర్గమనియెంచి సకల భాగ్యములు నీయవచ్చు. గౌరవించవచ్చు, కలియవచ్చు. లేకున్న వారిపలనఁ బ్రయోజనమేమి ?

329 ఒరులకొఱకు భూమి నొదిగించువారును, అవనిపతికి వశ్యులైనవారు
పాలవంటికులమువారు కాపులెఱుంగ, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! భూమిపతే ర్భక్షాయా అన్యేభ్యో భూమికర్షకాః ।
క్షీరోపమకులోత్పన్నా ధన్యా గోపాలకా భువి ॥

తా॥ కృషిచేయువారు, భూమినుండి యాహార పదార్థములనుత్పత్తిఁ గావించి ప్రజలఁగాపాడువారు, ప్రభువునకుఁ బ్రభుశ్వమునకు నండగా వశ్యులై నుండువారునగు కర్షకవర్గమే పాలవంటి పవిత్రము స్వచ్ఛమునగు తెగసుమా.

330 కసవు నేరితినెడు పసరముఁదినువాని, మూలయుండుక్షికాదె? మహిని నరుఁ
బట్టికోడిఁదిన్న బాపలటందురా, విశ్వదాభిరామ వినురవేమ॥

తృణాశి పశుఖాదీ యస్సంచండాల' ఇతీర్యతే ।
వేమ! కుక్కుటభోక్తారఃకిం కథ్యంతే 'ద్విజా', ఇతి? ॥

తా॥ గడ్డితిను పశువును దినుటచే మూలయని బహిష్కరింతురు. కోడిని దినిన బ్రాహ్మణునిగా గౌరవింతురు కాబోలు!

331 పాలపిట్ట శకునఫలమిచ్చునందురు, పాలపిట్టకేమి ఫలముఁదెలియుఁ?
దనదు మేలుకీళ్ళు తనతోడనుండంగ, విశ్వదాభిరామ వినురవేమ॥

శాకునం తు ఫలం దత్తే క్షీరపక్షీతి కథ్యతే ।
కిం పక్షీ వేత్తి? వేమాహో! ఆత్మన్యేవ శుభాశుభే ॥

తా॥ తన మేలుకీడులు తనతోనుండునుండ పాలపిట్ట శకునమిచ్చెనందురు. పాలపిట్ట కెటుల ఫలము తెలియఁగలదు?

332 పాడికాదుజగతి పంచాంగములుచెప్పి, కొంచెమైన బుద్ధికొంచలేక
బ్రహ్మమెఱుఁగకిట్లు పొగోహితముఁజేయు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాజితాత్మాఽనాత్మజ్ఞః వృథా పంచాంగజల్పనైః ।
పౌరోహిత్య కరశ్చిత్తత్ ధవే దనుచితం భువి ॥

తా॥ కొంచెమైనను బుద్ధిని సరుసునఁ బెట్టలేక బ్రహ్మపదార్థముఁ దెలియఁజాలక యేవేవో పంచాగములఁ జెప్పుచు నిట్లు పౌరోహిత్యముఁ జేయుచుండుట తగనిపని.

333 ద్విజకులంబునందుఁ దేజరిల్లుచుఁబుట్టి, తాఁదరించి యొరుల బాటఁజేయ
లేనియాతఁడున్న లేకున్ననొక్కటే, విశ్వదాభిరామ వినురవేమ॥

భూత్వా ద్విజకులే తీర్ణ: స్వయం నాన్యాం శ్చ తారయేత్।
య స్తేన వేమ! కో లాభో జీవితేన? మృతేన వా? ॥

తా॥ ద్విజకులమునఁ బుట్టి బ్రాహ్మణుఁడనని చెప్పికొనుచుఁ దాను దరించలేక యొరులఁ దరింపఁజేయలేక యుండువాఁడున్నను లేకున్నను నొక్కటే. వి॥ వేదవేదాంగతత్త్వజ్ఞో విపర్తిస్సర్వతా పూజ్యతే, అసధీత శ్రుతి ర్విప్రః సభామధ్యే న శోభతే ॥

334 **బదునేళ్ళబలిమి హస్తంబుపనిచేయు, నందొకటియువిడఁ బొందికెడు**
స్వీయుఁడొకఁడువిడినఁ జెడుఁగదా తనబల్మి?, విశ్వదాభిరామ వినురవేమ॥

పంచాంగుళిబలా ద్వేను! కర్మాణి కురుతే కరః ।
నైకోనోపి తథైకేన వినాసైతి స్వరం బలమ్ ॥

తా॥ అయిదువ్రేళ్ళ బలిమిచేతనే హస్తము పనిఁజేయుచుఁగాని యందొకటి విడిపోయిన పూర్ణత్వ మొందిక చుదురదు. అట్లే కావలసినవారిలో నొకఁడు విడిపోయిన సాంఘికబలము చెడుచుకదా ?

335 **సోమలతలరసము సోలలకొలదిని, వాగివి మిగులఁ దాఁ జేవటంబు?**
క్రతుఫలంబు కంఠగతముఁగాఁగాబోలు?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! ప్రస్థమితం భూరి సోమలతారసమ్ ।
ధస్ర్బంమన్యా శ్వరంత్యాహో! కంఠస్థం కిము తృప్తిమ్? ॥

తా॥ సోమలతల రసము (విప్పచీరెల సారా) సోలలకొలది వ్రాగి నేనుసోమయాజిని నేనే ఘనుఁడనగుదును. యజ్ఞఫలితము సుద్యపానమునసే కంఠగతమయినది కాఁబోలు ? వి॥ లోకే వ్యవాయామిషమద్యసేవా నిత్యాస్తు జంతో ర్నహి తత్ర చోదనా, వ్యవస్థితి స్తాసు వివాహయజ్ఞ సురాగ్రహై రాసునివృత్తి రిష్టా (భాగవతము) ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా, అష్టాదశోక్త మపరం యేషు కర్మ (ముండకోపనిషత్)

336 **సముదయంబునందు సర్వమొక్కటియైన, పైరమొనపదెట్టివారలైన**
హెచ్చుతగ్గులందు నేర్పమురా హాని, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వస్మిన్ ప్రాపితే సైక్యం సంఘాతే నాస్తి శాత్రవమ్ ।
సూచ్యాధికక్రమే వేమ! వైరం హాని శ్చ జాయతే ॥

తా॥ అందలు నొకచేయను సాముదాయిక భావమున విరోధమంత రించును. ఇక హెచ్చు తగ్గుల యంతరమునసే హాని యేర్పడును.
వి॥ యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవాభూ ద్విజానతః, కో మోహ స్తత్ర క శోక ఏకత్వ మనుపశ్యతః (ఈశావాస్యోపనిషత్తు)

387 వేషధారినెపుడు విశ్వసింపఁగరాదు, వేష దోషములొకవిధమె యగును
రట్టుకాదె మున్న రావణువేషంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

న విశ్వసే ద్వేషధరం వేషదోషా సమౌ ఖలు ।
పురా వేషో రావణస్య వేమ! హానిప్రదోనను ॥

తా॥ వేషధారిని నమ్మకూడదు. వేషము, దోషము, రెండును సమానమైనవే. పూర్వము రావణాసురుని వేషమునసమ్మటచే సీతామహాసాధ్వి కెట్టి కష్టములు సంభవించినవి ?

388 ఊపిరున్నయపుడె యుపదేశమందుము, రూపుమాయు నెపుడొ రూఢిగాను
బాపడైన నేమి? బడబాగ్ని మ్రింగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాపే స్థితే హ్యపదేశో భవ ప్రాణాః కదానన ।
సశ్యే ద్వేమ! బ్రాహ్మణోఽసి కిం గ్రసేత్ బడబానలమ్? ॥

తా॥ ఊపిరియున్నయపుడే తరుణోపాయ మాలోచించుము. లేకున్న నెపుడో యీ దసుస రూపుమాయఁగలదు. ఎవడైనసేమి ? బ్రాహ్మణుఁడైనంత మాత్రమున బడబాగ్ని మ్రింగఁగలఁడా ?

389 శూద్రయువతికొడుకు శుద్ధాంతరంగుఁడై, వేదవేద్యమైన పాదుఁదెలిసి
బ్రహ్మపదవిఁగన్న బ్రాహ్మణుఁడేకదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! శుద్ధాంతరంగస్సన్ శూద్రాపుత్రోఽపి మర్మవిత్ ।
యది బ్రహ్మపదం వేత్తి స బ్రాహ్మణ ఇతీర్యతే ॥

తా॥ శూద్రస్త్రీకి జనించి పరిశుద్ధాంతరంగుఁడై వేదవేద్యమగు పరబ్రహ్మము గుర్తెఱింగి బ్రహ్మపదవిఁగన్న బ్రాహ్మణుఁడే సుమా:

340 బ్రాహ్మణునకు మొక్కఁ బలుదీవెనలొసంగు, నాత్మశుద్ధికలుగు నాతఁడైనఁ
గలుగునన్ని కామి కంతశోమయెసుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

నమస్కృతో వేమ! విప్రో దదాతి భృశ మాశిషః ।
యద్యాత్మశుద్ధ స్తా స్సర్వాః నోచేత్తాన్యత్ కంతశోషణమ్॥

తా॥ ఆత్మశుద్ధికలుగు బ్రాహ్మణునకు నమస్కరింప నతడొసంగిన యాశీస్సులను వృథాకావు. లేకున్న కంతరోపకాని మఱొండు కాదు.

341 బాపఁడైననేమి? భక్తుఁడైనను నేమి?, యతియునైన నన్యుఁడైన నేమి?
ఇన్నియైన వెనుక నినజుండుపనిచేర్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

భవతు బ్రాహ్మణో భక్తో యోగీ వా చేతరోపివా।
సర్వోఽప్యేతే తతో వేమ! హన్యంతే సమవర్తినా॥

తా॥ పురుషునిభాగ్యమునఁ బుణ్యాత్మురాలగు భార్యయు స్త్రీ భాగ్యమునఁబుణ్యాత్ముఁడగుభర్తయు నిరువురిభాగ్యమునఁబుణ్యాత్ములగు పుత్రులును లభింతురు.

488 పుత్రసంతులేఁ పురుషుఁడు గతిలోఁ, బుణ్యలోకమెట్లు పొందఁగలఁడు?
పుత్రహీనునకును బుణ్యంబు కలదెట్లు?, విశ్వదాభిరామ వినురవేమ॥

పుమాన్ పుత్రవిహీనస్తు పుణ్యలోకం కథం వ్రజేత్॥
వేమ ! పుత్రవిహీనస్య కథం పుణ్యం ప్రపర్తతే ?॥

తా॥ పితృదేవతల ఋణముండి విముక్తుఁడగుటఁ బుత్రసంతతిలేని వాఁడు పుణ్యాత్ముఁడుకానేరఁడు. అట్టివానికిఁ బుణ్యలోకములును లభింపవు.

484 పుడమిలోన నరులు పుత్రులఁగనఁగోరి, యడలుమందు రనుపమాశచేతఁ
గొడుకుఁగలిగినంతఁ గుల ముద్ధరించునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నరాఃపుత్రార్థినో వేమ ! చింతంతి పరమాశయా।
పుత్రే సంజాతమాత్రే కిం? కులముద్ధరతే స్వయమ్॥

తా॥ పుత్రులఁగనుటకు నరులు ప్రయత్నపెందుదురు. కొడుకు గలిగినంత మాత్రమునఁ గులము నుద్ధరించునా ? ॥ అజాతమృతమూర్ఖాణాం వరమాద్యౌ న చాంతిమః। సకృద్దుఃఖకరావాద్యౌ యావజ్జీవమసౌ పదేపదే॥

485 పిన్నవాండ్రిస్వేచ్ఛ పన్నఁజెఱచును, ఆడువారిస్వేచ్ఛ గోడొనర్చు
పురుషవరునిస్వేచ్ఛ భూతినిఁగూర్చును, విశ్వదాభిరామ వినురవేమ॥

నిహంతి బాలకస్వేచ్ఛా గౌరవం వేమ ! సర్వశః।
స్త్రీస్వేచ్ఛా తనుతే దుఃఖం పుంసస్స్వేచ్ఛా విభూతిదా॥

తా॥ పిన్నవాండ్రిస్వేచ్ఛ గౌరవమును పాడుచేయును. స్త్రీలస్వేచ్ఛ కష్టముఁగల్గించును ఉత్తమపురుషునిస్వేచ్ఛ సౌఖ్యమును సంతోషమును గూర్చును. వి॥ లాలనాత్ బహవో దోషాః తాడనాత్ బహవో గుణాః, తస్మాత్ పుత్రం చ శిష్యం చ తాడయేత్ న తు లాలయేత్॥

486 దొడ్డివాఁడు పెద్దతోడేలునైనను, మట్టుఁ జూచి దానిమర్మమెఱిఁగి
గొడ్డుగోత్తనైనఁ గొనిచననీయండు, విశ్వదాభిరామ వినురవేమ॥

అజాజీవస్తు మర్మజ్ఞో జానన్నపకగతిం సదా।
వంధ్యాం మేహీం చ నేమాను నీత్వా గంతుం చ నేచ్ఛతి॥

తా॥ గొత్తలకాపరి పెద్దతోడేలునైనను దానిరహస్య మెఱిఁగి చంపఁ జూచునుకాని పనికిమాలిన గొడ్డుగోత్తనునైతము పట్టుకొనిపోనీయఁడు. అట్లే కుటుంబరక్షణకు యజమాని (సంసారి) శ్రద్ధవహించవలెను. కాని యుపేక్షాభావముతోను నుదాసీనభావముతోను నుండుట పనికిరాదు.

487 తల్లి యేడ్వఁబినక తనయాలుబగచిన, జాలిపడెడువాఁడు జడుఁడు సుమ్ము
తారతమ్య మెఱుఁగనేరని పశువగు, విశ్వదాభిరామ వినురవేమ॥

అశ్రుణ్వన్ మాతృరుదితం య స్స్వభార్యా వ్యథాకులః।
దయతే న జడో వేమ ! పశు శ్చాతారతమ్యవిత్॥

తా॥ తల్లి యేడుపుబినక పెండ్లాము యేడ్చునను మాత్రము జాలిపడెడు జడుఁడు తారతమ్యమెఱుఁగనేరని పశువు సుమా.

488 ఎంగిలెంతవట్టు హితవుగానెంచక, యొగ్గియుండు రంత సుర్విజనులు
కన్న నెంగిలెంత? కన్నెంగి లధికమా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉచ్ఛిష్ట మహితం మత్వా విముంచంతి జనా భువి।
వక్త్రోచ్ఛిష్టం కియద్వేమ ? నేత్రోచ్ఛిష్ట మిహాధికమ్॥

తా॥ నోటియెంగిలిని మాత్రమే సర్వులు నిరసింతురు. అంతకన్నను దూష్యమైనది కన్ను యెంగిలిసుమా.

489 చని యడవికి బుషులు చపులఁగోరుటగోత, నరులు కలిగి తినమి నరయుగోత
భార్యలనుచు వారి భరియింపమియు గోత, విశ్వదాభిరామ వినురవేమ॥

బుషీణాం విపినే వేమ ! జుగుప్సా విషయార్థితా।
అభోగో ధనినాం చైవ భార్యాణాం చా ప్యపోషణమ్॥

తా॥ అడవికిఁ బోయియు బుషులు చపులఁగోరుటగోత. కలిగి యుండియు నరులు లోభత్వమున ననుభవింపకుండుటగోత. భార్యలని పెండ్లిచేసి కొనుటతప్ప వారలఁబోషింపకుండుట గోత.

490 ఇందుగిడయ్యుఁ గామి హీనుఁడైపోయెను, మారుఁడయ్యుఁ గామి మండిపోయె
బ్రహ్మయయ్యుఁ గామి బైసిపోనాడెను, విశ్వదాభిరామ వినురవేమ॥

ఇంద్రోఽపి వేమ ! కామీ సన్ హీనత్వ మగమ త్తథా।
మారోఽపి చాశు దగ్ధోఽభూత్ బ్రథాం బ్రహ్మాపి ముక్తవాన్॥

తా॥ కామగుణమునకులోనై యింద్రుఁడు హీనుఁడాయెను. మన్మథుఁడు మండిపోయెను. బ్రహ్మ యగౌరవముపాలాయెను.

491 రాయిమై యహల్య రాముపాదముసోకి, యూడుపడ్యెనందు రవనిజనులు
చేయుసుకృతము లిల శిలలైనఁబొందును, విశ్వదాభిరామ వినుర వేమ॥

వేమాహల్యా శిలా భూత్వా స్పృష్టా రామాంఘ్రిణా సకృత్।
కాంతాభూదితి సంప్రాహుః శిలాప్యేతి కృతం ఫలమ్॥

తా॥ చేసిన పుణ్యఫలితము శిలలైనఁబొందును. శ్రీరామచంద్రుని పాదరజముఁదాకి శిల యహల్యయై పతివ్రతామతల్లికాలేదా ?

492 కొడుకునువరియింపఁగోరి వచ్చినదానిఁ, దండ్రిపెండ్లియాడ ధర్మమగునె?
తప్పనితెలిసియును దాఁజేయుఁ గర్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

సుతం వరయితుం వేమ ! కన్యకా మాగతాం పితా।
యద్యుద్వహేత్ స కో ధర్మః ? దోషజ్ఞోఽప్యఘ మాచరేత్।

తా॥ తప్పని తెలిసియును మానవుఁడు ఇంద్రియములకు వశుఁడై విషయాభిలాషలకులోనై మనము నరికట్టలేక యంతస్సాక్షిప్రతిఘటించుచున్నను దానికి సమాధానమీయలేక చెడుపనులనే చేయుచున్నాఁడు.

కొడుకును వరించివచ్చినదాని నొక పరిబుద్ధుఁడగు రాజరాజేంద్రుఁడు పెండ్లియాడెనందురు. ఇది ధర్మమేనా ?

493 ఇంచుకంతసుఖమె యీరేడుజగములఁ, గంచమునకుఁ బిల్లి కాచినట్లు
పంచబాణుబారిఁబడియుఁ నాసింతురు, విశ్వదాభిరామ వినురవేమ॥

చతుర్దశసు లోకేషు ఈషన్మాత్రసుఖార్థినః।
వర్తంతే వేమ ! కామార్తా ఉచ్ఛిష్టార్థిబిడాలవత్॥

తా॥ పదునాలుగులోకములందలి జీవులును నెంగిలికంచముకొఱకు పిల్లి కనిపెట్టుకొనియున్నట్లు అల్పసుఖమగు స్త్రీసుఖమునకే మన్మథుని పంచ బాణములభూతలకు ఁదట్టుకొనలేక యాసించుచున్నారు. వి॥ వినారామం వినాభీష్మం హసూముతం వినాశుకమ్, కురంగఖురమాత్రేణ చర్మణా మోహితం జగత్ ॥

494 పెరటిఁజెట్టుపెట్టిఁ బరికింపకుండిన, పెలుగుదాటి తీఁక వెడలఁబాఁకు
నాడుదానిగుణము నటువలెనుండురా, విశ్వదాభిరామ వినురవేమ॥

యదినేఁడే తోప్తలతాం వ్యలిక్రమ్యావహేలికామ్।
నిర్గచ్ఛే ద్వేమ ! తచ్ఛాభా తథా సాధ్వీ దోషితో గుణః॥

తా॥ మనదొడ్డియావరణలో మనముపెట్టినపాదై నను మనముచూడక యుపేఁక్షఁజేసినఁ గంచెదాటి యవతలిదొడ్డిలోఁ గాయలుకాసి ప్రక్కదొడ్డి యజమానికి మేలుచేకూర్చఁగలదు. అట్లే యాడుదానివిషయములోఁ గూడ గుర్తించుకొనుము.

495 ఒడలుశిథిలమైన నోరుపుగలసతి, గుణము మేల్మిఁబట్టి కోటిసేయు
పాతయెనుముపాలు రోతనవచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

జీర్ణాంగాప్యతిరూపవత్యాః సత్యా వేమ ! గుణోదయైః।
కోటిలాభః కిం జుగుప్స్యం జీర్ణాంగమహిషీపయః ?॥

తా॥ శుష్కించినశరీరముకలదియైనను భూదేవివలె నోర్పుగలభార్య మంచిగుణముసుబట్టియే కోటివరహాల ఖరీదుఁజేయును. గేదెయొక్క పాలు మనకుఁగావలసినదికాని గేదెయెట్టిదైనను మనకేమి ?

496 కడుపునిండఁ దవుడు గంపలోఁబెట్టక, చన్నుముట్టనీక తన్ను గేదె
వారకాంత లెట్లు కలతుగో యూరక, విశ్వదాభిరామ వినురవేమ॥

కండోలే వేమ! కంబూక మస్థాప్య మహిమీ పయఃI
నదత్తే తాడయే త్పచ్ఛ్యం వేశ్యా కాంక్షతి కిం వృథా?॥

తా॥ గేదెసైతము గంపనిండఁ దవుడుఁబెట్టకుండ పాలకుఁ జన్ను ముట్టుకొనినఁ దన్నునుగదా. వెలయాలు నిన్నూరక ప్రేమించివచ్చునా?

497 చూడిగానిమాట చావిడిలో నిక్కు., వేటపో శునకము వీటనిక్కు
వేశ్యఁజూచునపుడె విటకాఁడు నిక్కురా, విశ్వదాభిరామ వినురవేమ॥

పురి శ్వా మృగయాగామీ సూచికోక్తి ర్గ్రహాంతరేI
ఉజ్జ్వంభతే వేమ! వేశ్యా దర్శనే తు విటస్తథా॥

తా॥ చూడికోరువానిమాట చావిడిలోనేశోభించును. వేటకుదీసికొని పోవుకుక్క యూరిలోనే మిడిసిపడును. అట్లే వేశ్యనుజూచినపుడే విట కాఁడును మిడిసిపడును.

498 కైకపుట్టిచెఱిచెఁ గా రాముపట్టంబు, సీతపుట్టి లంకఁ జెఱిచెఁగదె?
కౌరవులను జెఱిచెఁగద దౌపదీదేవి, విశ్వదాభిరామ వినురవేమ॥

కైకా రామస్యాభిషేకం నాశయామాస వై పురాI
సీతా లంకాపురీం వేమ! కౌరవాన్ ద్రుపదాత్మజా॥

తా॥ కైకపుట్టి శ్రీరామచంద్రుని రాజ్యపట్టాభిషేకముఁబాడుఁ జేసినది. సీతపుట్టి లంకను నాశనముఁ జేసినది. దౌపదీదేవి కౌరవ నాశనముఁగావించినది. (ఏనాశనముకలిగినను స్త్రీలవలననే కలుగఁగలదు)

499 పతికిమారుఁబల్కు పడఁతియే పందిరా,మోతినసతితోడ మెలఁగుపంది
పంది పంది కూడి పడిదొర్లవా రొంపి, విశ్వదాభిరామ వినురవేమ॥

పతిధిక్కారిణీ జాయా సూకరీ కేవలం తయాI
చరిష్ణు స్సూకరో వేమ! లుంఠత స్తా హి కర్దమేII

తా॥ పతికెదురాడుభార్య పంది. అట్టియెదురాడుపందితో ఁగాపురము చేయు భర్త మఱియొక పంది. పందులు బురదలోఁబడి దొర్లినట్లు వారి సంసారమును నుండఁగలదు.

500 ప్రస్తుతంపువేళ బద్యంబుజదివిన, దప్పుగలిగియున్న నొప్పెయుండు
వెలదిసురతవేళ బిత్తరైయుండదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రస్తుతే సమయే వేమ ! యది పద్యం పఠే న్నరః,
సదోషమపి నిర్దోషం న కిం ధృష్టా రతేఽంగనా ?॥

తా॥ సమయోచితముగ జదివినపద్యము తప్పుగలిగియున్నను స్త్రీ సంభోగసమయమున నెంతసిగ్గువిడిచిన సంతగా శోభించునట్లు శోభ కలిగియే యుండుగలదు. వి॥ అనవసరే యత్పఠితం సుభాషితమపి భవతి హాస్యాయ 2 అన్యథా భూషణం పుంసాం ఉమా లజ్జేవ యోషితామ్, పరాక్రమః పరిభవే వైయాత్యం సురతే స్త్రీవ॥

ఆధ్యాత్మిక విభాగము.

501 వేమనన్నయోగి వెలసె లోకములోన, పూజలిడుడు పుణ్యపురుషులార!
పూజలిడినయంత భుక్తిముక్తులనిచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమనాభ్యో మహాయోగీ లోకేఽభూత్ పుణ్యపూరుషాః!॥
పూజాం కురుత వేమాతో భుక్తిముక్తీ దదాతి సః॥

తా॥ 'వేమన, అనుయోగి లోకమిం దవతరించెను. పుణ్యపురుషులారా! వాని నాశ్రయించి పూజింపుడు. ఆతడు భుక్తి ముక్తి లభించు మార్గ ముపదేశింప సమర్థుడు. (వి) చరంతి హ్యవనౌ కామం బ్రాహ్మణా భగవత్ప్రియాః,మాపృథాం గ్రామ్యబుద్ధీనాం బోధాయోన్మత్తలింగినః, కుమారో నారద ఋషుర గరా దేవలోఽసితః, పతే పరేచ సిద్ధేశా శ్చరంతి జ్ఞానహేతవః (భాగ)

502 పలుకుమన్న నేలపలుకకయుండిన?, పలుకనన్నఁగూర్చి పలుకుమయ్య
పలుకుమయ్య నీకుపలుకు నేనెఱిగెద, విశ్వదాభిరామ వినురవేమ॥

బ్రూహీత్యుక్తో న కిం బ్రూషే? బ్రూహి మాం ప్రబలం వచః,
బ్రూహ్యార్యేతి! వేమ ! జ్ఞాస్యామి భవదీయ మహం వచః!

తా॥ ప్రభూ! మాట్లాడుము. ఎందుకుమాట్లాడవు ? నీ గొప్పమాటల నేను తెలిసికొనఁగలను. (భగవచ్ఛక్తి చోదనయే ప్రవక్తసూక్తులు)

503 నిన్నుఁజూచెనేనిఁ దన్నుఁదానుఱచును, తన్నుఁజూచెనేని నిన్ను మఱచు
నేవిధమునమనుజుఁ డెఱుఁగు నిన్ను నుదన్ను, విశ్వదాభిరామ వినురవేమ॥

త్వద్విస్మృతిస్స్యా త్స్వాత్మలోకే త్వదాలోకే స్వవిస్మృతిః।
కథం వేమ ! విజానాతి ? త్వాం చాత్మానం చ మానవ్య॥

తా॥ తన్నే చూచుకొనుచున్న ప్రభూ! నీపుకనఁబడవు. నిన్నేచూచుచుండినఁ దాను కనఁబడఁడు. నిన్నుఁదన్ననొకేసారి యెట్లుచూడఁగలఁడో చెప్పుము? (వి) ఏకమేవ. అద్వితీయం బ్రహ్మ॥

504 జీవి పోకముండె జీవవస్తువులిచ్చి, జీవి నిలుపవలయు జీవనముగ
జీవి తొలఁగువెనుక జీవవస్తువులేల?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాణ్మృతే ర్జీవవస్తూని దత్వా జీవం తు ధారయేత్।
గతే జీవే తతో వేమ ! కిం ఫలం జీవవస్తుభిః ?॥

తా॥ జీవముపోకముండ తగిన జీవాధారవస్తుసులనిచ్చి జీవుని నిలుపవలెను. జీవముపోయిన నిఁక జీవాధారవస్తువులతోఁ బనియుండునా ? తరుణము మించకుండ మోక్షసౌఖ్యము నొందుటకుఁ బ్రయత్నింపుము.

505 కల్లనిజముఁ రెండు కఱుకంపుఁ డెఱుఁగును, నీరు పల్లమెఱుఁగు నిజముగాను
తనయుని జననంబు తల్లి తానెఱుఁగును, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యాసత్యే నీలకంఠో వేత్తి వారి చ నిమ్న తామ్।
పుత్రస్య జననం మాతా వేమ ! జానాతి హి స్వయమ్॥

తా॥ నీరుపల్లమును దనయునిపుట్టుక తల్లియు నెఱుఁగునట్లు సత్యాసత్యము లాభగవంతుఁడే యెఱుఁగును.

506 మాటలెల్లఁగల్ల మనసుదొంగఁజేసి మిన్నకేటిపాపిణి యెంకనేటిబ్రతుకు?
మాటసత్యమైన మటి కృతాయుష్యంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

మృషావచాంసి సర్వాణి వేమ ! చౌర్యం తథా మనః।
కియాన్ పాపిణః ? కియాన్ జీవః ? శతాయు ర్వచనే ఖుతే॥

తా॥ అబద్ధపుమాటలు దొంగమనస్సు నీచపుబ్రతుకు. ఎందుకట్లు జీవించుట? సత్యవాక్కు ఋజుపరివర్తనముఁగలిగి యెన్నాళ్ళుజీవించినను నూఱేండ్లునిండిన పరిపూర్ణజీవితముకదా.

507 చమురుగల్గుదివ్వె సరవితోమండును, చమురులేనిదివ్వె సమసిపోవు
తనువుదీరసేని చదలపుఁదోడనె తీరు, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్వలేత్ స్నేహయుతో దీపః గత స్నేహో వినశ్యతి।
వాసనాక్షయతో వేమ! జన్మనాశో భవే ద్ధ్రువమ్॥

తా॥ చమురున్ననే దీపమువెలుఁగును. లేకున్న దీపమారిపోవును. అట్లే కోరికలులేకున్న జన్మలేదు. జన్మలేకున్నఁ గోరికలులేవు.

508 పాపమనఁగ వేఱె పరదేశమునలేదు, తనయకర్మములను దగిలియుండు
కర్మతంత్రికాక కనుకనియుంటొప్పు, విశ్వదాభిరామ వినురవేమ॥

పాపోనామ పృథగ్భూత్వా స్థితి విదేశే వేమ! కశ్చన।
స్వకర్మతంత్రరూపాతో న స్యాత్ కర్మవశో నరః॥

తా॥ పాప మనునది పరదేశమునుండి రాదు. తానుచేయు దుష్టకర్మలనుండియే వచ్చును, కాన జాగ్రత్తపడుచుండుట మంచిది. (మనము చిందించు బురదకన్న మనకుఁగీడుఁజేయుబురద వేఱొకటియుండదు.) (వి) అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్॥ గీత॥

509 వెళ్ళివచ్చునాఁడు మళ్ళిపోయెడునాఁడు, వెంటరాదు ధనము కొంటుఁబోఁడు
తాను నేడఁబోనొ! ధనమేడఁబోవునో!, విశ్వదాభిరామ వినురవేమ॥

సహ నాయాతి జనసే న నయేత్ మరణే ధనమ్।
కుతశ్చి గచ్ఛే త్స్వాయం వేమ! కుతశ్చి గచ్ఛే దహో! ధనమ్॥

తా॥ మనమీలోకమునకు వచ్చునప్పుడు కూడ ధనముఁ దెచ్చుకొనలేదు. పోవునప్పుడు వెంటఁగొని పోవటయును లేదు. ధనమెక్కడకుఁ బోవునో! తానెక్కడికిఁ బోవునో! (వి) యో మే గర్భగతస్యాపి వృత్తిం కల్పితవాన్ ప్రభుః, శేషవృత్తివిధానాయ సుప్తః కిం ను మృతోఽపివా॥

510 బొంది యెవరిసొమ్ము పోషింపఁ బలుమాఱు, ప్రాణ మెవరిసొమ్ము భక్తిసేయ
ధనమదెవరిసొమ్ము ధర్మమే తనసొమ్ము, విశ్వదాభిరామ వినురవేమ॥

కస్య దేహం పోషయితుం కస్య పార్థివా స్తృణావితుమ్।
కస్య విత్తం గోపయితుం వేమ! ధర్మ స్సృకం ధనమ్॥

తా॥ ఈబొంది నీదని పోషింతువేకాని నిలుపఁగలుగుచున్నావా? అల్లే ప్రాణమును గాపాడుకొనఁగలుగుచున్నావా? ధనమును భద్రముగ వెంటఁ గొనిపోఁగలవా? కాన ధర్మమే యనుసరింపఁదగినది (వి)ధర్మమేవ గచ్ఛంత మనుగచ్ఛతి॥

511 ఊరుగులేనితిత్తి యినుమంత యూదినఁ, బంచలోహములను భస్మమౌను
పెద్ద లుసురుమన్నఁ బెనుమంట లెగయువా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాపార్థివా ధర్మభస్త్రీ శ్వసేచ్ఛేత్ లోహపంచకమ్।
భస్మీభవతి నిశ్వాసైః సోద్యంత్యర్చింషి కిం సతామ్?॥

తా॥ ప్రాణములేని తిత్తి యూదినంతనే పంచలోహములను భస్మమగు చున్నవి. ప్రాణములున్నతిత్తుల నూది యగ్గునిఁగుల్పఁజేసిన (పెద్దల నుసురుఁబెట్టిన) పెనుమంట లెగసి వేనిని భస్మమొనరింపలేవు?

512 చెడ్డవానిమిగులఁ జెఱుచును దైవంబు, అట్టుపడఁడు వానికాపదైనఁ
గాడినచేనుఁజూచి యొడయఁడు మెచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

భ్రష్టాన్ భృశం భ్రంశయతే విధి ర్విపది నోద్ధరేత్।
నష్టం సస్యం కిముద్ధృత్య స్వామీ వేమ! ప్రశంసతే?॥

తా॥ పండెడిచేనునకై రైతు శ్రద్ధచేసినట్లు పండనిచేనునకుఁ జేయఁడు. అల్లే భగవంతుఁడును సంస్కరణకుఁబనికిరాని దుష్టుని యాపదనుంచి రక్షించుటకు శ్రద్ధఁదీసికొనఁడు.

513 ఎక్కడైనయాశ లినుమడియుండఁగాఁ, దిక్కువట్టి నరుఁడు తిరుగుచుండు
కుక్కనుపలెనాశ కూర్చుండనీయదు, విశ్వదాభిరామ వినురవేమ॥

అత్యాశాగ్రస్తహృదయో భ్రమతే విమతి ర్నరః।
ఆశా హినస్తి స్వాస్థ్యం పుంసో వేమ! సయచ్ఛతి॥

తా॥ కుక్కను లోపలజనించుకోరికలు కుదురుగనుండనీక పరుగెత్తించును. అల్లే మూర్ఖుఁడును దురాశకొలది స్థాయిలేక పరుగులిడుచుండును. (వి) నజాతుకామః కామానా ముపభోగేన శామ్యతి॥ గీత॥

514 తత్త్వమెఱుఁగువాఁడు దైవంబు నెఱుఁగును, సర్వకామములను జంపఁజేయుఁ
గదళిమ్రింగువాఁడు గరళంబు మ్రింగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యస్తత్త్వజ్ఞ స్సదైవజ్ఞ: సర్వకామాన్ ధ్రువదస్యతి।
యోఽత్తి రంభాఫలం వేమ! స తు గ్రసతి కిం విషమ్?॥

తా॥ అరటిపండ్లుతినువానికి విషమిష్టమగునా?తత్త్వము తెలిసినవాఁడే దైవమును దెలిసికొనును. అట్టి కదళీఫలభోక్త (దైవజ్ఞుఁడు) 'కోరిక,లను విషమును ననుభవించుటకును నిచ్చగింపఁడు(వి)యే హి సంస్పర్శజాభోగా దుఃఖయోనయ ఏవ తే, ఆద్యంతవంతః కౌంతేయ! న తేషు రమతే బుధః॥

515 నీళ్లమీఁద బుగ్గ నిలిచినయప్పుడు, తళ్కువేఁగవచ్చి తాకుచుండు
విడెముకుండ కింత విభ్రాంతిపడుదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

యావన్నవీచయో ఘ్నంతి తావత్తోయేషు బుద్బుదః।
భిద్యమానే ఘటే మూఢా భ్రమంతే వేమ! సర్వశః॥

తా॥ నీటిమీఁదబుడగలు లేచును. కెరటములు తాకును. బుడగలు చితుకును. మఱల మఱల నట్లే యగుచుండును. అట్లే శరీరములును గాల ప్రవాహమున విడిపోవుచుండును. మానసములిట్టి సహజసంఘటన కేల విభ్రాంతిఁజెందెదరో తెలియకున్నది.

516 హేమకారవిద్య నెఱిఁగినవారెల్ల, వెతలఁబడనియట్లు విద్యచేతఁ
దత్త్వ మెఱుఁగువెన్క తనకుఁజింతేలరా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యో హేమకారవిద్యాం తు వేత్తి న వ్యథతే హి సః।
జానంతి విద్యయా తత్త్వం యే తేషాం వేమ! కా వ్యథా?॥

తా॥ సువర్ణయోగముఁ దెలిసినవా రీలోకమున నార్థికబాధఁ జెంద నట్లు జ్ఞానముచేఁ బరమార్థతత్త్వ మెఱుంగు మహనీయు లెల్లయెడల సౌఖ్యమునే పొందుదురు. చింతనొందరు.

517 జీవభావమెఱుఁగఁ జెడదెన్నటికి మతి, దైవమును నెఱుంగఁ దనరు బుద్ధి
తేజ ముదయమొందఁ దిమిరంబు నిలువదు, విశ్వదాభిరామ వినురవేమ॥

జీవభావే తు విజ్ఞాతే వేమ! న భ్రంశతే మతిః।
జ్ఞాతే దైవే రమేత్ బుద్ధిః తేజస్యుత్థే గతం తమః॥

తా॥ జీవభావము దైవపద్ధతి నెఱిగిన మహనీయులబుద్ధికి విజ్ఞాన ప్రభాసమే కాని తమస్సు నిలువదు. వెలుగుండిన చీకటి నిలచునా? (వి) తమసో మా జ్యోతి ర్గమయ॥

518 పరుస మినుముసోకి బంగారమైనట్లు, కప్పురంబు జ్యోతిఁ గలిసినట్లు
పువ్వమందుఁదావి పొసఁగి నట్లగు ముక్తి, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాయ స్సువర్ణతామేతి స్పర్శేన స్పర్శవేధినఃl
కర్పూరం జ్యోతిషి సుమే గంధో ముక్తి శ్చ తాదృశీ॥

తా॥ పుష్పమందుఁ బరిమళమున్నట్లు,కర్పూరము జ్యోతిలోఁ గలియునట్లు, ఇనుము పరుసవేదినిదాకి బంగారమైనట్లు, ముక్తిస్వరూపమునుమా.

519 జపము బాహ్యపూజఁ జాలఁజేసిపిదప, కపటమునిడలేక కష్టనరులు
ముక్తినొందలేక మునిగిరి తమమున, విశ్వదాభిరామ వినురవేమ॥

జపం చ బాహ్యపూజాం చ కృత్వాత్యంత మనంతరమ్।
న త్యజంత శ్చలం వేమ! మగ్నా స్తమసి బంధితాఃll

తా॥ జపములు బాహ్యపూజలు చేయుదురు. కాని యంతఃకరణము నందలి యసూయాదికల్మషముల విడువలేరు. అందువల్ల ముక్తినొందలేక యజ్ఞానాంధకారమున మునిగి భ్రష్టులై నరకబాధల ననుభవింతురు.

520 ఊర్ధ్వలోకమందు నుచితక్రమంబున, రూప మేమిలేక రూఢితోన
పరమయోగి చూచుఁ బరమాత్ముఁ డితఁడని, విశ్వదాభిరామ వినురవేమ॥

యథోచితం చోర్ధ్వలోకే నిరాకారం నిరంజనమ్।
పరమాత్మాఽయ మిత్యేవం వేమ! యోగీ సమీక్షతేll

తా॥ గ్రద్దకెంతపైకిఁబోయినను గ్రిందఁజూచు నీచపుదృష్టియే. యోగిపుంగవుఁడట్లుఁగాక ఊర్ధ్వదృష్టిచే నూర్ధ్వలోకమునఁ దగినపద్ధతితో నామరూపక్రియాశూన్యమగు పరమాత్మస్వరూపమును గాంచుచు నిత్యానందపరవశుఁడగుచుండును.

521 దానమొసఁగుకన్న దేనంబు పతిలోచ్చు, దేనగొనముకన్నఁ దెలివిలోచ్చు
తెలివికన్న నాసఁదెగవేసినదిలోచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రేయో దానా దిహ ధ్యానం ధ్యానాత్ జ్ఞానం విశిష్యతే।
జ్ఞానా దాశాపరిత్యాగః సర్వథా వేమ! చోత్తమః॥

తా॥ దానముకంటె ధ్యానము, ధ్యానముకంటె జ్ఞానము, జ్ఞానము కంటె నాచరణము నుత్తరోత్తరము బలీయము.

522 గాలిలేనిదీపశిఖచందంబున, నల్లలు సుళ్ళులేని జలధిరీతి
నిశ్చలాత్మ యుండు నిర్వికారంబున, విశ్వదాభిరామ వినురవేమ॥

యథా దీపో నివాతస్థః యథా నిర్వీచి రంబుధిః।
తథై వాత్మాచలో వేమ! నిర్వికారతయా స్థితః॥

తా॥ నిశ్చలమగు పరమాత్మస్వరూపము నిర్వికారముతో గాలిలేని చోటనుండు దీపకళికవిధమునఁ గెరటములు సుళ్ళు లేని గంభీరసముద్రము రీతిని నుండును. (వి) యథాదీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా॥

523 కలుష మెల్లఁదెలియఁ దలవంపులకుమూల, మరయఁ దత్త్వమెల్ల నాత్మఁబుట్టు
తెలిసినందుకు మతి ధీరుండు కావలె, విశ్వదాభిరామ వినుగవేమ॥

జ్ఞాతే సమస్తే కలుషే మూలం వేమ! శిరోనతేఃl
సర్వం తత్త్వం చాత్మజాతం జ్ఞాత్వా ధీరో భవే న్నరఃll

తా॥ మనపుట్టుక, బ్రతుకు,ఇట్టికల్మషములఁ దలచుకొన్న తలపంపులకు మూలము. అవమానము. అగౌరవము. ఆత్మయందే(తనయందే)తత్త్వము (యథార్థస్థితి) తెలియఁబడఁగలదు. అట్టిదానిని దెలిసికొని ధీరత్వముతోఁ బొందుటయే చేయఁదగిన ముఖ్యకార్యము. (వి) యోంత స్సుఖోంతరా రామః తథాంత ర్జ్యోతిరేవ యఃl స యోగీ బ్రహ్మనిర్వాణం, బ్రహ్మ భూతోఽధిగచ్ఛతి॥ గీత॥

524 అడవిఁదిరుగఁ లేదదాకాశమునలేదు, అవనిఁ దీర్థయాత్ర లందులేదు
ఒడలు శుద్ధిఁజేసి యొడయునిఁజూడరా, విశ్వదాభిరామ వినురవేమ॥

నారణ్యే నాంతరిక్షే వా నోర్వ్యాం నో తీర్థభూమిషుl
పశ్య శుద్ధాం తనుం కృత్వా వేమాంతస్థం విభుం శివమ్॥

తా॥ పరమాత్మ (దైవశక్తి) నీలోపలనేకలదు. వేఱే యడవిలోనో,

ఆకాశముననో, యాత్రలలోనో యున్నదని భ్రమఁజెందక నీయుపాధిని (అంతఃకరణమును) బాగుఁజేసికొని యందుఁజూడుము. తెలియఁబడును.

525 కర్పూరంపుమనసుఁ గాంక్షించు యోగికి, జ్ఞానదీపశిఖయుఁ దా నటించుఁ
గానబచ్చు నాత్మ కృిమమాణమై నిచ్చ, విశ్వదాభిరామ వినురవేమ॥

కర్పూరకసదృశం చిత్తం కాంక్షిణో వేమ! యోగినః।
జ్ఞానదీపశిఖా భాతి తయాత్మా పరిదృశ్యతే॥

తా॥ మనశ్శుద్ధిఁగోరు యోగికి జ్ఞానజ్యోతియు వెలుగును. ఆవెలుగునఁ బరమాత్మయు గోచరించును.

526 ఇందిర్రియములచేత నెన్నందుచుఁడెడు, పెట్టిమనుజుఁ డేల పెదకు శివుని?
ఇంద్రియములలోసి యీశునిఁ జూడుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

ఇంద్రియై స్సవ్యథో మత్తః కిమన్వేష్టి సదాశివమ్?।
ఇందిర్రియాణి తిరస్కృత్య పశ్య వేమ! పరాత్పరమ్॥

తా॥ ఇంద్రియచాపల్యమున బాధపడు వెట్టివాఁడు భగవంతుని దెలిసికొనుటకెట్లు ప్రయత్నించఁగలఁడు? తాత్కాలికములగు విషయాభిలాషలఁ ద్యజించి శాశ్వతానందస్వరూపుఁడగు పరమాత్మఁ గాంచుఁడు. (వి) యస్తువిజ్ఞానవాన్ భవతి యుక్తేన మనసా సదా, తస్యేంద్రియాణి వశ్యాని సదశ్వాఇవ సారథేః (కఠోపనిషత్)

527 కడుపునిండ సుధను భ్రమముతోఁదాగినఁ, బాలమీద నేలపాఱుమనసు?
తత్త్వమెఱుఁగువెనుక తదితరమేటికి?, విశ్వదాభిరామ వినురవేమ॥

కుడిపూర్త్వా సుధాం పీత్వా క్షీరం స్మరతి కిం నరః?।
తథా జ్ఞాతే వేమ! తత్త్వే తదన్యేన తతశ్చ కిమ్?॥

తా॥ అమృతముఁ ద్రాగువానికిఁ బాలమీఁదకు మనస్సుపోనియట్లు తత్త్వము(పరమాత్మయథార్థస్వరూపము)గోచరించినవానికిఁ దదితరమగు దేనిమీఁదకు బుద్ధిప్రసరించును? (వి) వైరాగ్యమస్తి కిమితః పరమర్థనీయమ్? (భర్తృ) యథాఽమృతేన తృప్తస్య పయసా కిం ప్రయోజనమ్?॥

528 ఉత్తమోత్తముఁడగు నుచితజ్ఞుఁడిలమీద, మహిమఁజూపువాఁడు మధ్యముండు
వేమధారి యుదరపోషకుఁడధముండు, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వోత్తమ స్త్వాచితీజ్ఞ: మధ్యమ స్సిద్ధిదర్శక:।
కుటింభరి ర్వేషధారీ వేమూధమ ఇతీర్యతే॥

తా॥ యుక్తాయుక్త వివేకముకలవాఁ డుత్తముఁడు. ప్రభావములఁ గల్పించువాఁడు మధ్యముఁడు. వేషధారియై పొట్టకూటికి మాత్ర మేడ్చు వాఁ డధముఁడు.

529 మనసునందు ముక్తిమలయుచునుండంగ, మనసు నెఱుఁగలేక మనుజులెల్ల
మనసు గణచలేక మాయనై పోదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

ముక్తి రస్తి మనస్యేవ మజానంతో మనో నరా:।
అశక్తాశ్చ మనో రోద్ధుం వేమ! నశ్యంతి సర్వశ:॥

తా॥ ముక్తి మనస్సునసే కలదు. కాని యట్టి మనోమర్మ మెఱిఁగి దాని దుష్టత్వ మణచలేక మానవులు సర్వనాశనమగుచున్నారు. (వి) కిమితరం చేతస్సమంసాధనమ్? 2 సర్వం వస్తుభయాన్వితం భువి నృణాం వై రాగ్య మేవాభయమ్ (భర్తృ) కస్యాస్తినాశో మనసో హి మోక్షు:, క్వ సర్వదా నాస్తి భయం? విముక్తా ॥శం॥ మణి॥

530 మనసుముక్తియనుమ ముదినెఱుంగఁగలేరు, మనసుచేతఁ దగిలి మాయనైరి
మనసు శుద్ధమైన మర్మజ్ఞుఁడగు యోగి, విశ్వదాభిరామ వినురవేమ॥

న జానాతి మనోముక్తి రితి తేనైవ మోహితా:।
నశ్యే చ్చిత్తం యస్య శుద్ధం యోగీ వేమ! స మర్మవిత్॥

తా॥ మనస్సే ముక్తికిఁగారణమని గుర్తింపక దానికి వశులై చెడు చున్నారు. మనశ్శుద్ధిలేని యోగి దానిమర్మ మెట్లు గుర్తెఱుంగఁగలండు? (వి) మనో హి ద్వివిధం ప్రోక్తం శుద్ధం చాశుద్ధమేవ చ, అశుద్ధం కామ సంకల్పం శుద్ధం కామవివర్జితమ్॥ మనఏనమనుష్యాణాం కారణం బంధ మోక్షయో:, బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్॥

531 మదినెఱిఁగినవాని మహిఁ గాన మెందును, మదినెఱుంగు నరుఁడు మహిని నరుదు
వెదకి తనువులోన వేడ్కతో నినుఁజూచు, విశ్వదాభిరామ వినురవేమ॥

న పశ్యామో మానసజ్ఞం మనోవేత్తేహ దుర్లభ:।
వేమాన్విష్య తనౌ సమ్యక్ స త్వాం పశ్యతి నిశ్చలం॥

తా॥ మనస్సు సంగతి యెవరికిని బోధపడుట లేదు. అది బోధపడినఁ దన యందే ప్రభూ! నిన్నుఁజూడఁగలఁడు (వి) కిం భూషణాత్ భూషణమస్తి శీలమ్ 2 తీర్థం పరం కిం? స్వపనో విశుద్ధమ్ 3 జితంజగత్కేన? మనోహి యేన॥ శం॥ మణి॥

532 బ్రహ్మమును నెఱుఁగదు భావ మిందుండెనా, తనువు గుడిగఁజేసి తన్ను నిలిపి లోకబుద్ధివిడిచి లోఁజూపుఁ జూడరా, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యత్ర తిష్ఠతి మనో వేమ! బ్రహ్మ న వేత్తి హి।
తన్వాలయే నిధాయ స్వ మంతర్దృష్టి ర్భవేద్ధీరః॥

తా॥ తనభావము ప్రాపంచికవిషయముల నిమగ్నమైనఁ బరమాత్మ స్వరూపము నెట్లుఁగాంచఁగలఁడు? శరీరమే దేవాలయ మనుకొని యందుఁ దన్నే ప్రతిష్ఠించుకొని లోకబుద్ధివిడిచి లోఁజూపుఁజూచిన ప్రభూ! నిన్నుఁ గాంచఁగలఁడు.

533 నిన్నుఁజూచుమండ నిండును దత్త్వంబు, తన్నుఁజూచుమండఁ దగులు మాయ నిన్ను నెఱిఁగినపుడె తన్నుఁ దా నెఱుఁగును, విశ్వదాభిరామ వినురవేమ॥

త్వద్దర్శనే పూర్ణతత్త్వం మాయాబంధ స్స్వదర్శనే।
త్వద్వేత్తై వాత్మవేత్తా స్యాత్ వేమ! నాస్త్యత్ర సంశయః॥

తా॥ ప్రభూ! నిన్నుఁజూచుచున్న "సర్వంఖల్విదంబ్రహ్మ" అన్నట్లు అంతట పరమార్థస్వరూపమే గోచరించును. తన్నుఁజూచుకొనుచున్న మాయాదేవియే యావరించుకొనియుండును. ఇట్టివాఁడు నిన్నెన్నటికిని దలిసికొనలేఁడు.

534 వెదకవెదకి దొరకు వేదాంతవేద్యుండు, వెదకువాని దాను వెదకుచుండు వెదకి వేర్చినట్టి వెరవరుల్ గల రొకో?, విశ్వదాభిరామ వినురవేమ॥

బహుధాన్వేషణేనైవ వేదవేద్యో లభేత హి।
వేమాన్వేష్టార మన్వేష్టి కిం సంత్యన్వేషణే చణాఃక?॥

తా॥ వేదాంతవేద్యుఁడగు మహానీయుఁ డెంతవెదకినను దొరకఁడు. ఆతఁడు తన్నువెదకువానిని వెదకుచునే తిరుగుచుండును. కాని యట్టి వానిని వెదకుటకుఁ బ్రయత్నించువారలే యరుదు.

585 ఊర్విజనులు పరమయోగీశ్వరునిజూచి, తెగడువారికాని తెలియలేరు
అమృతమాదిరుచుల హస్త మేమెఱుఁగును, విశ్వదాభిరామ వినురవేమ॥

జనా యోగీశ్వరం దృష్ట్వా నిందంతే న విదంతి తమ్।
పీయూషాదిరసజ్ఞానం వేమ! పాణేః కథం భవేత్?॥

తా॥ అమృతముపంటి మంచిరుచులు జిహ్వాకుఁ దెలియఁగలవు. కాని జిహ్వా కందించు చేతికిఁ దెలియఁగలవా? అట్లే లోకమందలి సామాన్య జనులు యోగీశ్వరులఁజూచి తిట్టువారలే కాని వారిప్రభావమునుఁ దెలిసి కొనుటకు సమర్థులుకారు.

536 మాటలాడఁగల్గు మర్మ మెఱింగినఁ, జిన్న పెద్దతనము లెన్న నేల?
పిన్న చేతిదివ్వె పెద్దగా వెలుఁగదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యది వక్తృత్వశక్తిరస్తి బాలవృద్ధాంతరేణ కిమ్?।
బాలహస్తస్థితో దీపో వేమాలం కిం న భాసతే?॥

తా॥ చిన్నవాని చేతిలోనున్న దివిటీయైనను పెద్దగనే వెలుఁగును. పిన్నవారలలోనే మేధావులుండవచ్చు. మంచివిషయముల మాట్లాడు వారిని పిన్నవారని నిరసించఁగూడదు. (బి) యుక్తియుక్తవచోగ్రాహ్యం బాలాదపి సుభాషితమ్॥

537 ఆఱురుచులువేఱు సారంబొక్కటి, సత్యనిష్ఠవేఱు సత్యమొకటి
పరమఋషులువేఱు భావ్యుఁడొక్కండగు, విశ్వదాభిరామ వినురవేమ॥

రసాః పృథక్ షడేకోహి సార స్తత్వరతిః పృథక్।
సత్యమేకం తు ఋషయః పృథక్ వేమైక ఈశ్వరః॥

తా॥ ఆఱురుచులు వేఱువేఱుకాని సారమొక్కటే. సత్యనిష్ఠలు వేఱు వేఱు కాని సత్యమొక్కటే. అట్లే భావించు ఋషులు వేఱువేఱుకాని భావ్యుఁడగు పరమాత్మడొక్కఁడే. (బి) గవా మనేకవర్ణానాం క్షీరం స్యాదేకవర్ణకమ్, క్షీరవద్భాతిహి జ్ఞానం దేహినాం చ గవాం యథా॥

538 సజ్జనములచెలిమి చాలంపఁగారాదు, ప్రకృతినెఱుఁగకున్న భక్తిలేదు
పలువ లెట్టికీటి భక్తినిల్పుదురయా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న త్యాజ్యం సాధుసాంగత్యం అజ్ఞాత్వా ప్రకృతిం నృణామ్।
భక్తి ర్నాస్తి కథం మూఢా భజంతే వేమ! తం శివమ్?॥

తా॥ సద్గోష్ఠిమానిన జ్ఞానము తిత్తూదుటమానిన కొలిమివంటిది. కాన సజ్జనులమైత్రి చాలించుకొనఁ గూడదు. దాన ప్రకృతివిఘాన మెఱుంగనగు. దాన భక్తికుదురును. సాధుమైత్రిలేక తత్త్వమెఱుంగక దుష్కర్మలఁ జేయుచు భక్తినలవరచుకొనవలెనన్న నెట్లు సాధ్యము? (వి) సత్సంగతిఃకథయ కిం న కరోతి పుంసామ్? (భర్తృ)

539 ఇట్టికనుల బ్రహ్మ మెట్టుచూడఁగవచ్చు?, చూచుకనులువేఱు చూపువేఱు చూపు లోననుంచి చూడంగవలవదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కథం బ్రహ్మాదృగఙ్మాభ్యాం సంద్రష్టుం వేమ! శక్యతే?।
పృథక్ తదఙ్మదృష్టి స్స్యాత్ అంతర్దృష్ట్యా తదీక్షయేత్॥

తా॥ జ్ఞానచక్షువుల, లోఁజూపుఁజూచినఁగాని పరమాత్మస్వరూపము తెలియఁబడదు. స్థూలప్రపంచమును చూచుకన్నుల నది సాధ్యపడదు. ఆ చూచుకన్నులు, ఆచూ వేఱే. (వి) న హి మాం శక్యసే ద్రష్టుం అనే నైవ స్వచక్షుషా॥ గీత॥ బుద్ధ్యా సబోధ్యం పరిశిష్యతే కిం? శివప్రసాదం సుధబోధరూపమ్2జ్ఞాచక్షు కస్మిన్ విదితం బగత్స్యాత్ సర్వాత్మకే బ్రహ్మణి పూర్ణదృష్టే॥ శం॥ మణి॥

540 మూలములనుబోలు దురవస్థలనుఁజెల్లఁ, గోసి యాశలన్ని కోసివేసి
వాసనలఁదెలిసిన వాఁడెపో బ్రహ్మంబు,విశ్వదాభిరామ వినురవేమ॥

దురవస్థా స్థూణాతుల్యా హిత్వాశాపాశవర్జితః।
వాసనా యో విజానాతి వేమ! బ్రహ్మ స కథ్యతే॥

తా॥ పెద్దపెద్దమూలములవంటి దురవస్థల గడచి యాశలవిడనాడి పూర్వవాసనలఁదెలిసినవాఁడే పరబ్రహ్మస్వరూపుఁడగును. (వి) కే దస్యవ స్సంతి? కువాసనాఖ్యాఃII శం॥ మణి॥

541 మాటలాడవేఱె మనసుకొలదివేఱె, ఒడలిగుణమువేఱె యోజనేఱె
ఎట్లుకలుగుముక్తి? యేలాగు లేనలాగు, విశ్వదాభిరామ వినురవేమ॥

వచోభిన్నం మనోభిన్నం గురోభిన్న స్తథా స్మృతిః।
కథం వా లభ్యతే ముక్తిః ? కథం వేమ ! స్వపద్ధతిః ?॥

తా॥ మనోవాక్కాయకర్మల (త్రి)కరణముల) శుద్ధిలేదు. ఏమిటి ? తన పద్ధతి ? ఎట్లుముక్తిలభించును ?

542 వెలఁదిచక్కఁదనము వెర్రివైనయీడును, విభునికరుణలేక వితకనుండు
నీదుకరుణలేక నేర్పులు కొఱగావు, విశ్వదాభిరామ వినురవేమ॥

అప్రసన్నే విభౌ తన్వ్యాః వృథా రూపం నవం వయః।
నైపుణీ వేమ ! మర్త్యస్య నాభాతి త్వత్కృపాం వినా॥

తా॥ స్త్రీకిఁజక్కఁదనము యౌవనము మొదలగు నాకర్షణవిషయము లెన్నియున్నను భర్తయొక్కకరుణలేకపోయిన నవియన్నియు నిష్ప యోజనములైనట్లు ప్రభూ ! నీకరుణలేక యేవ్యక్తి నేర్పరితనమైనను శోభించదు (వి) దుర్భగాభరణప్రాయం జ్ఞానం భారః క్రియాం వినా॥

548 ఎంతకష్టముండు నంతపాపపుచింత, చింతచేత మిగులఁ జివుకు మనసు
చింతలేకయున్నఁ జెడనిసంపదఁ జూచు, విశ్వదాభిరామ వినురవేమ॥

యావత్కష్టం పాపచింతా తావతీ వేమ ! చింతయా।
మనో జీర్యతి నిశ్చింతః పశ్యేత్ భూతి మనశ్వరామ్॥

తా॥ పాపపుపనులఁ జేయుటచేఁ గష్టము లనుభవించును. కష్టము లనుభవించుచుఁ బూర్వపువాసనచే పాపచింతనయే చేయుచుండును. మనస్సునకుఁ గుదురుపాటుండదు. కాన మనస్సునకట్టి యాలోచనలు లేకున్న శాశ్వతానందసంపదను బొడఁగలఁడు. (వి) అదానదోషేణ భవే ద్దరిద్రో దారిద్ర్యదోషేణ కరోతి పాపమ్, పాపా దవశ్యం నరకం ప్రయాతి పున ర్దరిద్రో పునరేవ పాపీ॥

544 ఎండవేళ చీఁకటేఁమైయున్నట్లు, నిండుకుండ నీరు నిలిచినట్లు
దండిని బరమాత్మతత్త్వంబుఁ దెలియుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

యథాతపే తమోలీనం యదా కుంభే స్థితం జలమ్।
తథా వాభ్రష్టం వేమ ! విద్ధి తత్త్వం తు పరమాత్మనః॥

తా॥ (మిట్టమధ్యాహ్నము నీడనిలబడినట్లు) ఎండనేళ చీకటి నిలచి యున్నట్లు నిండుకొండ నీరుతొణకనట్లు పరమాత్మచ త్వమంతటఁ బూర్ణముగ నిండియున్నది. తెలిసికొనుఁడు.

545 ఇంటిలోనిధనము 'ఇదినాది' యనుచును, మంటిలోన దాచు మంకుజీవి
కొంటుఁబోడు వెంట గుల్లకాకైనను, విశ్వదాభిరామ వినురవేమ॥

'ఇదం మమేతి' యద్దేహే ధనం తత్సర్వ మేవచ।
నిత్యే న్మృది వేమాజ్ఞో నాంతే నయతి కాకణీమ్॥

తా॥ తెలివితక్కువమానస్యుఁడు "నాది" అని దాచును. శరీరము విడిచి పోవునపుడు గ్రుడ్డిగవ్వయైనఁ గొనిపోఁజాలఁడు. (వి) ద్వేషదే బంధ మోక్షాభ్యాం నమమేతి మమేతి చ, మమేతి బద్ధ్యతే జంతు ర్నమమేతి విముచ్యతే॥ ఉ॥ గీత॥

546 దేశవేషములను దేటసేయక దేవుఁ, డాత్మలోననుండు నన్ఁగి వెన్ఁగి
నేన మరసిచూడ గాసంబుకొఱకయా, విశ్వదాభిరామ వినురవేమ॥

దేశవేషై ర్న విజ్ఞేయో హ్యాత్మ స్వంతర్గతో విభుః।
ఆవశ్యకల్పం వేషస్య గ్రాసార్థం వేమ! కేవలమ్॥

తా॥ దేశవేషముల దేవుఁడు తెలియఁబడఁడు. ఆత్మలోనే దేవుఁడు నిండియుండును. ఇఁక వేషభాషలు గాసముకొఱకే.

547 పర్వతవనవాసి పరిణామవర్తన, కూపవాసి కెట్లుగుఱుతుపడును?
బ్రహ్మనిష్ఠు వెంటఁ బాకృతుఁ డరుగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పరిణామదశా శైలవాసినః కూపవాసినా।
జ్ఞాయతే కథ? మజ్ఞః కిల యోగీంద్ర మనుగచ్ఛతి?॥

తా॥ కూపస్థ మండూకమునకు (సూతిలోనుండుకప్పవంటివ్యక్తికి) పర్వతముల, వనముల సంచరించువాని నడపడిక తెలియునా? అట్లే బ్రహ్మనిష్ఠుని విధానము ప్రాకృతునకును తెలియఁబడదు. ప్రకృతి ననుసరించిపోవువాఁడు ప్రాకృతుఁడు ప్రకృతి కతీతుఁడు బ్రహ్మనిష్ఠుఁడు.

548 అల్పసుఖములెల్ల నాశించి మనుజుండు, బహుశోదుఃఖములను బాధపడును
పరసుఖంబునొంది బ్రతుకంగ నేర్చడు, విశ్వదాభిరామ వినురవేమ॥

అభ్యర్థ్యాల్పసుఖా సృజ్యో వ్యథతే బహుదుఃఖభాక్।
పరమం తు సుఖం లబ్ధ్వా జీవితుం వేమ! నార్హతి॥

తా॥ వివేకశూన్యుఁడగు మానవుఁ డల్పసుఖముల కాసపడి యధిక దుఃఖమునొందును. కాని పరమాత్మస్వరూపముఁ దెలిసికొని శాశ్వతా నందమునొందుటకుఁ బ్రయత్నింపఁడు. (వి) బద్ధో హి కో? యో విషయానురాగీ, కా వా విముక్తిః? విషయే విరక్తిః, కోవాస్తి భూరో? నరక స్స్వదేహః॥ శం॥ మణి॥

549 కడఁగి వట్టియూస కడతేరనీయదు, ఇడుములందుఁబెట్టి యీడ్చుఁగాని
పుడమిజనుల భక్తిపొడమఁగనీయదు, విశ్వదాభిరామ వినురవేమ॥

వ్యర్థాశా తరణోపాయవారిణీ కష్టకారిణీ।
వేమాథ భువి మర్త్యానాం స్యా ద్భక్త్యుదయరోధినీ॥

తా॥ అడియాస కష్టముల ననుభవింపఁజేసి యేడ్పించును. కాని ముక్తి మార్గమును జూపదు. భక్తిపుట్టనీయదు. సౌఖ్యమనుభవింపనీయదు. (వి) తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః (భర్తృ)॥

550 ధర్మ మరసిపూని ధర్మరాజాదులు, నిర్మలంపుఁబీఠి నిల్పుకొనిరి
ధర్మమే నృపులకుఁ దారకయోగంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రతిపాం ధర్మ మాశ్రిత్య ధర్మరాజాదయో యయుః।
యోగ స్తారక ఇత్యాహుః ధర్మం వేమ! మనీషిణః॥

తా॥ ధర్మరాజు మొదలగు ప్రభువు లెన్నికష్టములువచ్చినను ధర్మమునే యాశ్రయించి నిర్మలమగుకీర్తినార్జించిరి. ధర్మమే ప్రభువుతరించుమార్గము.

551 దానములనుజేసి ధరఁ జేతులూడక, బహుధనంబుఁ గూర్చి పాతిపెట్టి
తుదకు దండుగనిడి మొదలుచెడు నరుఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

అనిచ్ఛన్ దాతు మర్థిభ్యో సంచిత్య బహుళం ధనమ్।
వేమాంతే నష్టసర్వస్వః పామరో నశ్యతి ధ్రువమ్॥

తా॥ మూర్ఖుఁడు తానుతినక యితరులకుఁబెట్టక సంపాదించుటకే జీవిత మంతయు ధారబోసి చచ్చును. నిరుపయోగజన్మనొంది సర్వభ్రష్టుఁడగును.

552 వీను వివేకమనెడు వింతగొడ్డలిచేత, నల నవిద్యయనెడు నడవి నటికి
తెలివియనెడు గొప్పదీపంబు చేపట్టు, విశ్వదాభిరామ వినురవేమ॥

శృణు వేమ! వివేకాఖ్యకుఠారే ణాద్భుతేన వై।
అవిద్యాఖ్యాటవీం ఛిత్వా గృహాణ జ్ఞానదీపికామ్॥

తా॥ వివేకమను గొడ్డలిచే నవివేకమను ఘోరారణ్యమునకి జ్ఞాన బుద్ధియను దీపసహాయమున నాపరమాత్మను జూడుము.

553 పాలనీరుకపము పరగ హంసయెఱుంగు, నీరుపాలకపము నెరులికేల?
అజ్ఞుడైనమనుజుడలశివునెఱుగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

క్షీరనీరక్రమం హంసో జానాతి న శిఖావళ।
అజ్ఞ కథం విజానాతి? వేమేహ పరమం శివమ్॥

తా॥ పాలను నీటిని వేఱుచేసి పాలనుమాత్రముగ్రహించి నీటినివిడిచి పెట్టువిధానము హంసకుదెలియును. కాని గ్రాహ్యపామరులమేయు నెమలికేమి తెలియగలదు? అట్లే ప్రకృతిపరమేశ్వరులఁ బ్రకృతిని విడఁ ద్రొక్కి పరమేశ్వరుఁబొంది యనుభవించు విధానము పరమహంసలగు యోగిసంగములకుఁ దెలియును గాని పామరునకుఁ దెలియఁబడదు.

554 కన్నులందు మదముగప్పి కానరుకాని, నిరుడుముందటేఁడు నిన్న మొన్న
దగ్ధులైనవారు తమకంటెఁ దక్కువా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పశ్యంతోఽపి న పశ్యంతి మదాంధా వేమ! వై మృతాఃl
హ్యఃపరహ్యో గతేఽబ్దేతత్పూర్వే న్యూనాఃకిమాత్మనఃl?॥

తా॥ కళ్లకు మదముగ్రమ్మి గ్రహించలేరు కాని నిరుడు, ముందటేఁడు, నిన్న, మొన్నచచ్చి తగులఁబెట్టఁబడ్డవారు తమకంటెఁ దక్కువవారా? తామది తప్పించుకొనుటకు మొనగాళ్లా? (వి) సర్వంవస్తు భయాన్వితం భువి నృణాం వైరాగ్య మేవాభయమ్ (భర్తృ)॥ న హి కళ్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత! గచ్ఛతి॥ గీత॥

555 ఏఁబదాటి మెట్టకేగినపురుషుండు, పుట్టి సరకుఁగొనక పోయినట్లు
యోగపురుషుఁడేల నోడలుఁబాటించుగా?, విశ్వదాభిరామ వినురవేమ॥

సదీం తీర్త్వాన్నతం దేశం ప్రాప్తో నాద్రియతే ప్లవమ్।
యోగారూఢః పుమాన్ వేమ ! కిమర్థం గణయే త్తమమ్?॥

తా॥ ఏటి దాటి మెట్టకుఁ జేరినవాఁడు తెప్పను విడుచునట్లు పరమాత్మను దెలిసికొన్న యోగియు దానికిసాధనమగు శరీరమును లెక్కచేయఁడు.(వి) గ్రంథమభ్యస్య మేధావీ జ్ఞానవిజ్ఞానతత్పరః, పలాల మివ ధాన్యార్థీ త్యజే ద్గ్రంథ మశేషతః॥ ఉ॥గీత॥

556 మట్టికుండవంటి మాయశరీరంబు, చచ్చు నెన్నఁడైనఁ జావదాత్మ
ఘటములెన్నియైన గగనంబదేకమే, విశ్వదాభిరామ వినురవేమ॥

మ్రియతే మృద్ఘటసమా తను రాత్మా న కర్హిచిత్।
పృథగ్రూపా వేమ ! ఘటా ఏకరూపో విహాయసః॥

తా॥ మట్టికుండవంటి శరీర మనిత్యముకాని యాత్మస్వరూపము శాశ్వతమైనదే. ఘటములన్నియైన నాకాశమొకటే. శరీరములెన్నియైన నాత్మయొకటే. (వి) యం ప్రవ్రజంత మనుపేత మపేతకృత్యం ద్వైపాయనో విరహకాతర ఆజుహావ, పుత్రేతి తన్మయతయా తరవోఽభినేదు స్తం సర్వభూతహృదయం మునిమానతోఽస్మి॥ భాగ॥ న హాస్యతే హాస్య మానే శరీరే॥ గీత॥

557 మాయచెఱసాల మనసనుగొలుసును, భేదమనెడు బొండ బెఱసియుండు
ఇట్టి బద్ధజీవి కెన్నఁడుమోక్షంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

మాయా కారా మనః పాశః భేదబుద్ధి స్తు శృంఖలా।
పతై ర్బద్ధస్య జీవస్య వేమ ! మోక్షః కదా భవేత్॥

తా॥ జీవి భేదమను బొండకు మనస్సనుగొలుసునఁ గట్టఁబడ మాయ యను చెఱసాలలో బంధింపఁబడియున్నాఁడు. లట్లు బద్ధుఁడగు జీవికి విముక్తి యెప్పుడు కలుగును?

558 ఎఱుకకన్నను సుఖ మేలోకమునలేదు, ఎఱుక నెఱుఁగ నెవని కెఱుక లేదు
ఎఱుకసాటి యెఱుక యెఱుకయే తర్క్యంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానతుల్యం సుఖం నాస్తి జ్ఞానం వేమ ! న వేద్యతే।
జ్ఞానస్య సామ్యం జ్ఞానం హి జ్ఞానం తత్త్వం హి కేవలమ్॥

తా॥ జ్ఞానవికాసమునకన్న సుఖమేలోకమునను లేదు. కాని యది పొందుమార్గము మాత్ర మెవ్వరికిని గోచరించుటలేదు. జ్ఞానమునకు సాటి జ్ఞానమే. జ్ఞానస్వరూపమే పరమాత్మ (వి) వేరే సుఖం కస్తు? సమాధినిష్ఠ, జాగర్తికోవా? సదసద్వివేకి ॥౦॥ ॥మటి॥ యం లబ్ధ్వా చాపరంలాభం. మన్యతే నాధికం తతః ॥౧॥

559 పుత్రకుంటఁదెలియు నుత్తుయోగంబు, మానసంబుకిలిమి మధ్యమంబు
ఆసనాదిపిఱలె యధమయోగంబురా, విశ్వదాభిరామ వినురవేమ॥

పరమం స్థానముత్తమో యోగఃమధ్యమో మానసేస్థితిః।
ఆసనాదివిధాన్తే స్తు వేమ! యోగోధమస్మృతః॥

తా॥ అన్నియుఁదలిచి ఏదేనముపయోగించునపుడు ఉత్తమము, మనస్సును స్థానీకరించుకొనుటయే మధ్యమము. కేవలశారీర సాధనములను ఆసనాదిపిఱలు అధమము.

560 మనసుఁబూనిచ్చి మనుజుఁడో సుఖియించి, కడుమూర్ఖుడయ్యును వాఁడు
చిట్టఁబట్టఫలము చేకూరునండురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

ధ్యాత్వాచిత్తాముదస్థైర్యయస్యనముక్తి మేతిసః।
ఉత్తమంపర స్థిరం వేమ! కిం స్యాద్బహుతర్కలమ్?॥

తా॥ చెట్టునుపరిరమించువాడు ఫలితముఁబొందునట్లు, ఏదోయొక విధమున మనస్సును బంధించి సుఖమునొంది తరింపుఁ గలవాఁ డెన్నటి కైన మోక్షమునొందఁగలఁడు. (వి) అంధులను మనుజాంధులలో! మన దుర్నిగ్రహాచలము, ఆభార్యరవి కాంతియ! పైరాళ్ళిచ గృహస్థుతో॥

561 మాటలాడవమ్మ మనసు నిల్వఁగరాదు, తెలుపవమ్మ కన్నఁ దెలియరాదు
సుకియుఁబట్టవమ్మ చూపుఁడుఁగారాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

యోన్మనంవ్యం మనస్కోమానుషమనుధావతి।
శక్యోనిర్మనస్కత్వంవేమ! సుఖీ స్యాన్న మీ॥

తా॥ ఆయుధమునుబట్టుకొన్న మాత్రమున శూరుఁడనుట, బలియుఁడన్న సంతమాత్రమునఁ బలిసినవాఁడనుట, బాగుగమాట్లాడినంతమాత్రమున నిశ్చలమనస్కులవాఁడనుట గాఁజాలఁడు.

562 గురువు చిల్లగింజ కుంభమీదేహంబు, ఆత్మకలుషపంక మడుగుఁబట్ట
తెలిసివిరి సెవేని దివ్యామృతము తేఱు, విశ్వదాభిరామ వినురవేమ॥

గురుః కతకబీజం స్యాత్ అఘుః పంక స్తను ర్ఘటః।
తత్పంకాధఃపాతిపణాత్ స్యాత్ వేమ! జ్ఞానసుధోదయః॥

తా॥ కుండలోని బురదనీటిని పరిశుభ్రపరచుటకుఁ జిల్లగింజ గంధముఁ గలిపిన బురద కిందకుఁబోయి తేటఁగా నీరుపైకిఁ దేరునట్లు దేహమను కుండలోని ఆత్మ కలుషమను బురదనీటిలో గురుపరిబోధమను చిల్లగింజ గంధమును గలిపినఁ గలుష మడుగంటి యాత్మజ్ఞానామృతము తేరి యను భవయోగ్యము కాఁగలదు.

563 జీవి లోననుండు స్థిరమును గానక, తిరుగు నస్థిరంబు వరుసఁగమ్మి
స్థిరము నస్థిరమును దెలియు జీవికి ముక్తి, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహాంతస్థపురం పవి ర్వీక్ష్య బహి ర్నశ్వరమ్।
విజ్ఞాతాటతి ముక్తి స్స్యాత్ స్థిరాస్థిరవిదో ధ్రువమ్॥

తా॥ దేహ, బిలాశ నిర్మల పవిత్రవివేకములేక యస్థిర మాహ్యసౌఖ్యముల నమ్మి చరలో [illegible] పదార్థమును దెలియక తిరుగుచు ముక్తి నొంద కున్నఁడు. [illegible] వేమ యోగినాయకః గం॥ము॥

564 [illegible] కాలము కలుగఁగన్నంయు, నడుమకాలమేమి నమ్మరాదు
ఋణము గొని బ్రతుకు సంసారి గాంతి, విశ్వదాభిరామ వినురవేమ॥

పరం స్వప్నోపమం వర్తమానం న విశ్వసేత్।
ఋణం హి వివిధం వేమ! భాగిన్యస్తే భవవర్త్మని॥

తా॥ గతకాలము కలలోఁగాంచిన పదార్థమువంటిది. వర్తమాన మెంతకాలము నిలుచునో నమ్మఁదగినదికాదు. ఋణములోని బ్రతుకు, విభ్రాంతికల్పించు సంసారము. ఇక భవిష్యత్ (పరము) ఎట్లుండునో నిర్ణయించుటకు వీలులేనిది. కాన పరిమితఋణము కలవాఁడవై విధినిర్వహణమునకుఁ బూనుకొనుము. (వి) జ్ఞాతే తత్త్వే కస్సంసారః (భజగోవిందమ్)

565 తానెవఁగనెవరు? తనవారనెవరు?, తెలిసితెలియలేరు తిక్కనరులు
అరయఁ బసికాయపుసుపద్ధతిఁ గాఁగ, విశ్వదాభిరామ వినురవేమ॥

కో నామాత్మా కే స్వకీయాః విదిత్వా న విదంతి హి।
కుధియో వేమ! నశ్యంతి కార్యాసక్తమనో యథా॥

తా॥ తాను సుఖించుటకు గూడునల్లుకొని తుదకు గూటిద్వారమును గూడ మూసివేసికొని యందే మరణించు పసిరికాయపురుగువలె నజ్ఞానులు 'తాను తనవారు' అని దానిమూలముఁ దెలిసికొనక స్వనాశనమున కుపక్రమించు చున్నారు.

566 చచ్చె, చచ్చెనను మాఁ జావుకుభగచెడు, దీనవరులవెట్టిఁ దెలుపరాదు
ప్రాణి కరయు నృత్యుబంధంబు లుండునా, విశ్వదాభిరామ వినురవేమ॥

యే మమార మమాఁతి భోచంతే తద్విమూఢతా।
కిం వాచ్యా? ప్రాణినాం వేమ! కుతోబంధుః? కుతో మృతిః॥

తా॥ తీపులగు మానసులు మరణమునకు భీతిల్లి విచారింతురు. ఈవెట్టి పంచము ప్రాప్తిపు. అనిత్యమగు శరీరము నిత్యముకాఁగలదా? నిత్యఁ డగు బ్రహ్మము మరణించునా?

567 జనన మరణములకు స్వతంత్రుండుకాడు, మొదటిఁగర్తకాడు తుదనుగాడు
నడుమ నొకటి నగుబాటుకాకొలో!, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible] వేమ! నశ్యంత్యో మానవాః।
ఆదౌ నకర్తా నాంతే చ మధ్యే కర్తరి దుర్భగమ॥

తా॥ ఎవరెయో మహాగ్రహస్థితి పరతంత్రమున్న లోకమునఁ బాఱవేసినది. మనుజుఁ [illegible] మధ్య మందు. మిథ్యాభిమానమునఁ గాలముతోఁ బాటు పెరుగుచున్నాఁడు. [illegible] నశ్చిఁడు స్వాతంత్ర్యము? (నీడపొలుగుటకుఁ బొగరుబుద్ధిగొనియాడుఁ గాలమునకుఁ గాఁడు తానుకాదు. సూర్యుఁడు) (మ) [illegible] యష్ట [illegible] కోమారు యౌవనం జరా, తథా దేహాంతరప్రాప్తిర్ధీరస్తత్ర (గీత)

568 బ్రహ్మమేవనుడుఁ బలుమాఱు నందుము, వెన్నిమార్గములను విధమెఱుఁగఁ
బ్రహ్మమున్నిటందుఁ బరిపూర్ణమై యుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

క్షేపం బ్రహ్మేతి బహుధా ప్రలపం తుష్ణీమాస్థా బడాఃl
సర్వత్ర పరిపూర్ణం హి బ్రహ్మ వేమ! విరాజతేll

తా॥ దేహములో జీవునివలె సరబ్రహ్మస్వరూపమంతట నిండియున్నది. కాని యజ్ఞానులిది తెలియఁజాలక బ్రహ్మ మెక్కడనుండునని సంశయింతురు.

569 పసులవన్నెచేఁ బాలెల్లనొక్కటే, పుష్పజాతివేఁ బూజయొకటె
దర్శనంబువేఁ దైవంబదొక్కటే, విశ్వదాభిరామ వినురవేమ॥

పశువర్ణాః పృథక్ క్షీర మేకం వేమ! సుమావశే।
జాతి ర్భిన్నాపి పూజైకా దైవ మేకం స్మృతిః పృథక్॥

తా॥ పశుపులరంగు వేఱుకాని పాలరం గొకటే. పుష్పజాతులు వేఱు కాని పూజాస్వభావమొకటే. దర్శనము వేఱుకాని దైవమొకటే. (వి) గవా మనేకవర్ణానాం క్షీరం స్యా దేకవర్ణకమ్, క్షీరవద్భాతి హి జ్ఞానం దేహినాం న గవాం యథా॥ (ఉ॥ గీత)

570 పనితొడవులువేఱు బంగారమొక్కటే, పరగ ఘటములనేఱు ప్రాణమొకటె
అరయఁ దిండ్లు వేఱు దాకలియొక్కటే, విశ్వదాభిరామ వినురవేమ॥

భూషణాని పృథక్ వేమ! హేమైకం స్యాత్ ఘటాః పృథక్।
పశాః ప్రాణో భోజనాని పృథ గేకా ఙ్ఘుతుతా॥

తా॥ నగలువేఱుకాని బంగార మొకటే. శరీరములు వేఱుకాని యాత్మయొకటే. తినుబండారములు వేఱుకాని యాకలిస్వభావమొకటే.

571 కానలేఁడు నుదుయ కన్నుల్ వీపును, నెఱుఁగఁ గానలేఁడు నెత్తిమీఁద
తన్నుఁగానలేఁడు తత్త్వ మేమెఱుఁగును? విశ్వదాభిరామ వినురవేమ॥

నేషతే నిటలం కణ్ణా పృష్ఠం కేశాం శ్చ మూర్ధని।
నాత్మానం వేత్తి కిం వేమ! తత్త్వం జానాతి బాలిశః?॥

తా॥ తనకరీరముందని నుదురు, చెవులు, వీపు, తలపై వెండ్రుకలు మొదలైనవే తాను చూడలేడు. ఇక సంపట నిండియున్న పిగమాత్మ స్వరూపుని నీచపువుల నెట్లుఁగాంచఁగలఁడు?

572 తిరిగితిరిగి నరుఁడు మరులుకొనుటెకాక, అందువలన నేమి గూసలేదు
అంతరాత్మనిలుపు నతఁడెపో బ్రహ్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

మోహజాలే మునూహ్యేమ! నక్తో భవతి నార్జనిః।
పశాః ఫలం న కించి త్స్యాత్ ఆత్మక్షో బ్రహ్మ కేవలమ్॥

తా॥ పరిశుద్ధాంతఃకరణమునఁ బ్రతిబింబించు పరమాత్మ స్వరూపము నిశ్చలముగఁజూచు బ్రహ్మవేత్త కాతేఁ మానవుఁడు వృథా తిరిగి చెడును.

573 చిత్త మనెడు వేరు శిథిలమై నష్టమౌ, ప్రకృతియనెడుచెట్టు పడును బిదపఁ
గోర్కులనెడు పెద్దకొమ్మలెండునుగదా, విశ్వదాభిరామ వినురవేమ॥

శిథిలే చిత్తమూలే స్యాత్ పతితఃప్రకృతిద్రుమఃl
శుష్యంతి హి తతో వాంఛాశాఖా వేమ! నిరాశ్రయాఃll

తా॥ ప్రకృతి మహావృక్షమునకుఁ జిత్తము కూకటివేరు. కోరికలు కొమ్మలు. చిత్తము శిథిలమైనఁ బ్రకృతి మహావృక్షము పడును. ఇఁక కోరికలను కొమ్మ లెట్లెండుగఁ గలవు?

574 తిట్టికొట్టిచేని దిరిగి మాటాడక, ఊరకున్నఁజూడ నుర్వినీఁద
వాఁడగుఁబరమాత్మ వర్ణింప శక్యమా?, విశ్వదాభిరామ వినురవేమ॥

దూషిత స్తాడితో వాపి యత్కించి దపి చా బ్రువన్l
తూష్ణీం భావం గతో వేమ! పరమాత్మేతి వర్ణ్యతే ॥

తా॥ మన మెన్ని తిట్టినను భగవంతుఁ డెదురుతిరుగనట్లు, మానాభిమానముల సరకుఁగొనక నిర్లిప్తతతో సంచరించువాఁడే పరమాత్మ రూపుఁడు.

575 కల్మషంబుపోక కన్పించ దెందును, రూప మెవ్వరికిని రూఢితోడ
తామసం బుడిగినఁ దగఁగన్ను జ్ఞానంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

అనిర్గతే హి కాలుష్యే న రూపం ద్యోతతే ధ్రువమ్l
తమ స్యపావృతే వేమ! జ్ఞానం నూనం ప్రకాశతేll

తా॥ ముఱికితోనున్న యద్దమునఁ బ్రతిబింబరూపము కాన్పించనియట్లు అంతఃకరణమాలిన్యమునఁ బరమాత్మ స్వరూపమును గాన్పించదు. (వి) ధూమేనావ్రియతే వహ్నిఃl, యథా దర్శో మలేన చ, యథోల్బే నావృతో గర్భఃl తథా తేనేద మావృతమ్॥ (గీత)

576 నీటిలోన వ్రాత నిలువకయున్నట్లు, పాటిజగతిలేదు పరములేదు
మాటమాట్రకెల్ల మనసు కోరుచునుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

జలే రేఖా స్థిరా న స్యాద్ తథేహ చ పరే సుఖమ్l
మనో ముహు ర్ముహు ర్వేమ! కామితా న్యభివాంఛతి

తా॥ నీటనుద్రావిన వాహిత నిలువనట్లు కోరికలతో మాలిన్యముఁ జెందిన మనమున నిహపరసౌఖ్యము, న్యాయము నిలువదు. (వి) చంచలం హి మనః కృష్ణ! ప్రమాథి బలవ ద్దృఢమ్॥ (గీత)

577 దొంగతెలివిచేత దొరుకునా మోక్షంబు?, చేతఁగానిపనులఁ జేయురాదు
గురుఁడనంగవలదు గుణహీనుఁడనవలె, విశ్వదాభిరామ వినురవేమ॥

మిథ్యాజ్ఞానేన కిం ముక్తి ర్లభ్యతే? వేమ! దుష్క్రియః।
న వక్తవ్యో గురు రితి గుణహీన ఇతీర్యతే॥

తా॥ పరిశుద్ధజ్ఞానముచే లభించు మోక్షము దొంగతెలివిచేఁ జెడ్డపనులఁ జేయువారికి లభించునా? అట్టి దుష్టుల గుణహీనులనవలెను. కాని గురువు లనవచ్చునా? (వి) సంసారహృత్కఃస్? శ్రుతిజాత్మబోధఃస్ 2 కో మోక్షహేతుఃస్? కథిత స్సవ॥ (శం॥మణి)

578 ఆశలఁదెగఁగోసి యనలంబుఁ జల్లార్చి, గోచి బిగియఁబెట్టి కోప మడచి
గుట్టుమీఱువాఁడు గురువుకు గురువురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కౌపీనవంత శ్ఛిన్నాశాః ప్రశాంతా గతమన్యవః।
వేమాతీతరహస్యా యే గురూణాం గురవో హి తే॥

తా॥ ఆశల నణచి ఆగ్రహముఁ జంపి కామము సరికట్టి, క్రోధము రానీక, పరమార్థతత్త్వరహస్యము గుర్తెఱింగిన వాఁడే గురువులకును గురువు. (వి) కోవా గురు ర్యోహి? హితోపదేష్టా 2 శిష్యస్తు కో? యో గురుభక్త ఏవ॥ బుద్ధ్యా విశుద్ధయా యుక్తో మనోహృది నిరుద్ధ్య చ॥

579 ఆశలనెడుతాళ్ళ నమరఁగోయఁగఁజేసి, పాఱనైవఁగాని పరములేదు
కొక్కుతిండియాశఁ జిక్కి చచ్చినయట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆశాపాశాన్ భృశం ఛిత్వా న విసృజ్య పరం నహి।
ఆహోరాశావశో వేమ! మూఢికో మ్రియతే ఖలు॥

తా॥ పందికొక్కు తిండియాశచే బోనులోఁజిక్కి చచ్చునట్లు ఆశాపాశములచే బద్ధుఁడగువాఁడు సంసారములోఁజిక్కి నశించును. వానికిఁక పరము (భవిష్యత్తులో బాగు) లేదు.

580 సూక్ష్మరూపమెఱిఁగి సుఖమొందఁగాలేక,బహుళీముగను జదువుఁ బడుచునరుఁడు
చావుచేఁతలుఁగని చదువేలఁజదువఁడో!, విశ్వదాభిరామ వినురవేమ॥

సూక్ష్మరూప మభిజ్ఞాయ సుఖ మప్రాప్నువా న్యువా ।
బహ్వాధీతే వేమ ! విద్యా మమృతాం నపతే త్కథమ్? ॥

తా॥ శాశ్వతానందము కలుగు చదువుచదివి యానందముఁ గల్గించు నా సూక్ష్మముఁ దెలిసికొనఁ జాలక పనికిమాలిన చదువు రాత్రింబవళ్లు కష్టించి చదివి యజ్ఞాని భ్రష్టుఁడగుచున్నాఁడు.

581 తను వదెవరిసొమ్ము తనదనిపోషింప, ధన మదెవరిసొమ్ము దాచుకొనఁగ
ప్రాణ మెవరిసొమ్ము పాయకుండఁగనిల్ప, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! భర్తుం స్వీయమితి కస్య స్వం దేహ మీదృశమ్ ।
కస్య స్వం ద్రవిణం గోప్తుం ప్రాణాఃకస్యావితుం సదా ॥

తా॥ శరీరమును బోషించి నిలుసుకొనుటకు, ధనమును దాచి తనదిగా నుంచుకొనుటకు, ప్రాణము నాపుకొనుటకు నేజీవికైన సమర్థత కలదా?

582 జీవఁజంపుఁబెల్ల శివభక్తిఁదప్పుట, జీవ నరసిచూడ శివుఁడుఁగాఁడె?
జీవుఁడె శివుఁడనుచు సిద్ధంబు తెలియుము, విశ్వదాభిరామ వినురవేమ॥

శివాభక్తి ర్జీవవధో జీవోనాను శివఃఖలు ।
అభేదం జీవశివయోఃవేమ ! జానీహి తత్త్వతః ॥

తా॥ ప్రతి జీవియుఁ బరమాత్మ స్వరూపము గనుక జీవిని హింసించిన దైవమును హింసించినట్లే యగును. కాన నేజీవిని హింసింపకుండుటయే ముఖ్యధర్మము. (వి) కా స్వర్గదా ? ప్రాణభృతా మహింసా।। (శం॥మణి)

583 కొంకణంబుఁబోవ ముక్క సింగముకాదు, కాశిబోవఁ బందిగజముఁగాదు
వేఱుగుణమువాఁడు విబుధుండుకాఁడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

న సింహా శ్శ్వా కోంకణగో కాశీగో న గజఃకిటిఃఁ ।
పృథగ్గుణం గతో మర్త్యఃవేమ ! యోగీ నకథ్యతే ॥

తా॥ కొంకణదేశము వెళ్ళినమాత్రమునఁ గుక్క సింహమును, కాశీ వెళ్ళినమాత్రమునఁ బంది యేనుఁగును గానట్లు దుష్టబుద్ధికలవాఁ డెక్కడ తిరిగినను, నేమిచెప్పినను, నేమిచేసినను దెలిసినవాఁడు కాజాలఁడు.

584 ఈతకంటెలోతు సెంచంగఁబనిలేదు, చావుకంటెఁ గీడు జగతిలేదు
గోచిపాతకంటెఁ గొంచెంబు మతిలేదు, విశ్వదాభిరామ వినురవేమ॥

తరణా న్నా స్త్యగాధత్వం మరణా న్నాస్తి దుర్వ్యథా।
కౌపినా న్నాస్తి దీనత్వం వేమ! కించిదపి ధ్రువమ్॥

తా॥ ఈతకుమించిన లోతు, చావుకుమించిన కీడు, గోచికిమించిన దరిద్రము లోకమున నుఱ్ఱెదియులేదు. అట్టి దరిద్రమున నగాధ సంసారముఁ దరించి కీడులేని మోక్ష సామ్రాజ్య మందుము.

585 జాణలైనయట్టి చపలాయతాక్షుల, వలపు లరసి చూచి బ్రమయనేల?
బయలిహపులెల్లఁ బరికింపఁగానేల?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రౌఢానాం చంచలదృశాం విధ్రమాన్వీక్ష్య కిం భ్రమైః?।
వేమ! బాహ్యాని రూపాణి కిం నిరీక్ష్య పృథాభ్రమైః॥

తా॥ వెలుపలిదృశ్యముల కానందము. ప్రౌఢాంగనల క్రీగంటి ప్రసారముల వలపులకు భ్రమ, యేలఁ జెందెదవు? అవి కష్టముతోఁగూడిన డుణిక సౌఖ్యములు. లోఁజూపుఁ బూఁచి చిదానందమునుఁడవై సొక్కుము. (వెలఁదిపై వలపు-త్రాగుడు పై ప్రమాదము 2 అందమైన యింద్రధనుస్సు డుణికము) (వి) త్వజ్జ్ఞాంసాస్థిమయం మమ కర్మ్యగదృశాం మందో జన స్సేవతే॥ (భర్తృ)

586 తఱుమఁజదువఁజదువఁ దర్క్కవాదమెకాని, దివ్యజ్ఞాన మెచటఁ దేటపడదు
పసిరికాయపురుగు పగిదిని బెడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

బహ్వాధీతే స్తర్క్కవాదాః న తత్ర జ్ఞాన ముప్యతామ్।
కోశకారః కృమిరివ వేమ! తాప్య గ్గినశ్యతి॥

తా॥ కలగఁ దొక్కిన నీరు బురదనీరు. మాయచదువులు తర్క్కవాదమునకుఁ గారణములు. అట్టి కుతర్క్కముల దివ్యజ్ఞానము లేకదు. కల్మష జ్ఞానమున జీవి పసిరికాయ పురుగువలెఁ జచ్చును.

587 ఎద్దుకన్నదున్న యేలాగుతక్కువ?, ఎఱుపులేకపోయి తఱిగె విలువ
నేర్చుఁగనివాని నెఱయోగియుండురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కథం న్యూనో బలీవర్దా న్మహిషో వేమ ! కేవలమ్ ।
నైల్యమేవాతర్కి హేతు స్సాన్య దజ్ఞో యోగీ కి ముచ్యతే?॥

తా।। ఎద్దువిలువ మడ్డితనముచేతను,మాలిన్యముచేతను దున్నకు వచ్చుట లేదు. అట్లే ప్రభావ విహీనుఁడగు యోగిని ప్రఖ్యాత యోగియని వాడము.

588 సుతులు సతులు మాయ సుఖదుఃఖములుమాయ,సంసృతియుసుమాయ చావుమాయ మాయబ్రతుకుకింత మాయఁగల్పించితి, విశ్వదాభిరామ వినురవేమ॥

మాయా వేమ ! సుతా జాయా స్సుఖం దుఖఃభవో మృతిః।
కల్పితె తావతీ మాయా మృ షా జీ వి త సం గ తౌ ॥

తా।। సుతులు, సతులు, సుఖదుఃఖములు, సంసారము, చావు, ఇవన్నియు మాయాకల్పితములే. మాయ బ్రతుకునకే యిన్ని మాయలు కల్పింపఁ బడినవి. (వి) వైరాగ్యమస్తి కిమితః పరమర్థనీయమ్ (భర్తృ) ద్వారం కిమేకం నరకస్య నారీ 2 సంమోహాయత్యేవ సురేవ కా? స్త్రీ. 3 కా శృంఖలా ప్రాణభృతాం హి? నారీ 4 త్యాజ్యం సుఖం కిం ? స్త్రియ మవ సమ్యక్॥ (శం॥మణీ)

589 సిగ్గువారలమని సృష్టిలోపలివారు, వెట్టివేమనఁగని వెఱగుపడిరి
తనకుఁగలుగుసిగ్గు దైవమెఱుంగురా, విశ్వదాభిరామ వినురవేమ॥

హ్రీమంతో వయమి త్యేవం వీక్ష్య వేమ మమాయికమ్ ,
విస్మితాస్స్మ్య ర్జనా వేమ ! దైవం వేత్తి నిజవ్రతపామ్ ॥

తా।। లోకులు తామెంతో సిగ్గుగలవారలమని దిగంబరుఁడగుట వేమన్నను సిగ్గులేనివాఁడని నిందింతురు. వేమన్నకుఁగల సిగ్గు దైవమునకుఁ దెలియును. (బట్టకట్టి సిగ్గుమాలిన పనులు చేయువానికంటె దిగంబర యోగియే శ్రేష్ఠుఁడు (వి) అపయశో యద్యస్తి కిం మృత్యునా? (భర్తృ)

590 తన్నుఁ దా నెఱుఁగఁడు తా నెవ్వరికి నేర్పు, ప్రాలుమాలితిరుగు పశువుకొడుకు
కాసుకొఱకుకాదె? కర్మముల్ గట్టును, విశ్వదాభిరామ వినురవేమ॥

న వేత్తి స్వయ మాత్మాన మన్యేభ్యో బోధతే కథమ్? ।
పశుతుల్యోఽలసో వేమ ! బధ్నా త్యర్థాయ కర్మసు ॥

తా॥ తనబాగు తనకుఁదెలియని నరపశువు, పరులకు హితబోధఁ జేయుదునని పైపైకొఱకు బయలుదేరి యేదేదో కర్మకాండ నంటగట్టి యజ్ఞానుల నిహపరంబులకు దూరులఁ జేయును. (వి) పరోపదేశే పాండిత్యం, సర్వేషాం సుకరం నృణామ్ 2 స్వస్యానుష్ఠానసమయే మునయోఽపి న పండితాఃా, పరప్రబోధవేళాయాం సర్వే వ్యాసమహర్షయఃా॥

591 ఎంతొ చదువుఁజదివి యెన్నివిన్ననుగాని, హీనుఁ డవగుణంబు మానలేఁడు
బొగ్గుఁ బాలఁగడుగఁ బోవునా మలినంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

బహ్వధీత్య బహుశ్రుతా్వా నైచ్యం త్యజతి నాధమఃా।
ఖీరేణ ధౌత మంగారం నైల్యం కింవేమ! ముంచతి? ॥

తా॥ నల్లనిబొగ్గును దెల్లనిపాలతోఁగడిగిన మాత్రమున నా నలుపు బొగ్గునకుఁ బోనియట్లు గుణహీనుఁ డెంతఁజదివిన నేమివినిన మంచిగుణము మాత్రముకలుగదు. (వి) అధీత్యశాస్త్రాణ్యపి మూఢపవ యస్తు క్రియావాన్ పురుష స్స విద్వాన్ ॥

592 ఆలుబిడ్డలు ధన మురమునఁదల్లియుఁదండ్రి,నై మనుజుఁడు మిగులఁగష్టపడును
తనకు నెవరులేరు తాను బ్రహ్మమఁగన్న, విశ్వదాభిరామ వినురవేమ॥

పితృభ్యాం దారపుత్రేభ్యో ధనాయ వ్యథతే నరఃా।
వేను! బ్రహ్మణి సందృష్టే నాత్మన స్సంతి కేచన ॥

తా॥ భార్య బిడ్డలు ధనము తల్లి తండ్రి యిట్టి సంసారపోషణకై భ్రాంతి మునింగి మనుజుఁడు చాలఁగష్టపడును. కాని తాను నిర్మలజ్ఞానమునఁ బరమాత్మను దర్శించిన నెవరైన దృష్టిగోచరులుకాఁగలరా? (వి) సంసారే రే మనుష్యా! వదత యది సుఖం స్వల్పమప్యస్తి కించిత్॥ (భర్తృ)

593 ఆస పాపజాతి యన్నింటికిఁ దెను, ఆసచేత యతులు మోసపోరె?
చూచి విడుచువారు శుద్ధాత్ము లెందును, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వేభ్యఃా పాతకి న్యాశా మునయో వంచితా స్తయా
వేమోద్వీక్ష్య విముంచంతి తాం శుద్ధాత్మాన ఏవ హి ॥

తా॥ పాపిష్ఠిదురాశవలన నియమముగల యతులునైతము మోస పోయిరి. కాన దానిసంగతి దెలిసికొని విడిచినవారే పరిశుద్ధాత్ములు. (వి) కా దుస్త్యజా సర్వజనైర్దురాశా॥ (శం॥మణి)

594 నిజముఁలాడువాని నిందించు జగమెల్ల, నిజముఁలాడరాదు నీచులోడ
నిజపుహాత్ముఁగూడి నిజమాడవలయురా, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యవ్రతం జగ న్నిందేత్ సత్యం బూర్యా న్న దుర్జనై ॥
మహాత్మనైవ సంగత్య వేమ! సత్యం వదే న్నరః ॥

తా॥ నిజమాడువానిఁగూడ లోకము నిందించును. కాన యెల్ల యెడల నిజముఁబలుకరాదు. మహాత్ములతో నిజముఁబల్కవలెను. నీచులతోఁ గూడదు.

595 భూమి నాదియన్న భూమి ఫక్కునన వ్వు, దానహీనుఁజూచి ధనమునవ్వు
కదనభీతుఁజూచి కాలుండు నవ్వును, విశ్వదాభిరామ వినురవేమ॥

మమేయం భూమి రిత్యుక్తా వేమాపహసతి క్షితిః ।
ధనం హస త్యదాతారం భీరుం హసతి చాంతకః ॥

తా॥ భూమి నాదియన భూమి ఫక్కున నవ్వును. తా ననుభవింపక దానముఁజేయనట దాచువానిఁజూచి ధనము నవ్వును. యుద్ధమునకు జంకి పాఱిపోయిపచ్చువానిఁజూచి యముఁడు నవ్వును.

596 పంక జ్రీఁగన్న బంగారుఁబొడగన్న, దిమ్మిపట్టు వేగ దెలివికెల్ల
మనుజులకును దత్త్వ మహిమ మెట్టుగలుగురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కాంతాం చ కనకం దృష్ట్వా వివేకో వేమ! నశ్యతి।
నృణాం గతవివేకానాం తత్త్వస్య మహిమా కుతః?॥

తా॥ కాంతను గనకమును జూచినమాత్రమున దెలివికి దిమ్మిపట్టు నజ్ఞానులకుఁ దత్త్వజ్ఞాన మెట్లలవడఁగలదు? (వి) భో స్సాధో! క్షణభంగురే తదితరే భోగే రతిం మాకృథాః (భర్తృ) 1 కిమత్ర హేయం? కనకం చ కాంతా 2 కిం తద్విషం భాతి సుధోపమం స్త్రీ॥ శం॥ మణి॥

597 మొండివానికేల ముంజేతికడియాలు, తొట్టివానికేల కట్టపండ్లు
గాడిదలకునేల గడ్డముల్ మీనములు, విశ్వదాభిరామ వినురవేమ॥

అదతో దారుదంతై ః కిం? అపాణే ర్వలయైశ్చ కిమ్?।
వేమ! గార్దభతుల్యానాం శ్మశ్రుభిః కిం జడాత్మనామ్॥

తా॥ మొండిచేతులవానికి మురుగులెందుకు ? తొట్టిపండ్లవానికిఁ గట్టడపు పండ్లెందుకు? గాడిదలవలె సంచరించు మూర్ఖులకు మహర్షులవలె గెడ్డములు మీసము లెందుకు ?

598 మొదలఁగ్రియనుదప్పి మోహంబుఁజేసియుఁ, బొట్టకొఅకె మనసుఁ బొందు భంగి బీదతుక్కరీతిఁ జెఱుఁగును మనుజుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

విధినోక్తం న కృత్వాదౌ వంచయి త్వోపరంభరిః।
సమాధాయ మనో వేమ! దీనశ్యేవేహ పశ్యతే॥

తా॥ ఒక్కొక్కఁడు మంచిదారి మొదటనే విడిచిపెట్టి, లోకమును మోసగించి, యాలోచనఁ బొట్టకూటికొఅకే వినియోగించి, బీదకుక్కవలె బీదపాట్లతో నోడలుపెంచి సంచరించుచుండును.

599 ఎట్టివానికైనఁ బుట్టును మోహంబు, పుట్టుమోహమెల్లఁ బూడఁ దొక్కిక్కఁట్టిచేసిచూడఁ గనుపించు బ్రహ్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

మహతోఽపి భవే న్మోహః తన్మోహం యతమానసః।
అధఃకృత్య యదీక్షేత వేమ! బ్రహ్మేథ దృశ్యతే॥

తా॥ మోహ మనునది యెట్టివానికైనఁ బుట్టవచ్చు. పుట్టిన మోహమును నణఁగఁద్రొక్కి మనస్సును గట్టిపరచి చూచిన బ్రహ్మ పదార్థము గోచరించును.

600 పట్టుకొమ్మలేఁ పలుపాట్లుఁబడువారు, పెట్టిపోయలేక నెటువారు
నుట్టి శివునిపూజ మొదలెసేయుఁగలేరు, విశ్వదాభిరామ వినురవేమ॥

నిరాశ్రయా స్సంయతతో ఽప్యదాతారో నిరోధకాః।
శివస్య పూజా సూర్యస్య వేన! కాంచి న్న కుర్వతే॥

తా॥ ఎట్టియాధారమునులేక [illegible] త్యాగముమొదలగు సద్గుణము [illegible] కిష్టపడరు. అట్టిబుద్ధియుఁబుట్టదు. పుట్టినట్లు నటించుట మోసమునకే.

601 ఆత్మలోన శివుని ననువుగా శోధించి, నిశ్చలముగ భక్తి నిలిపెనేని
సర్వముక్తుఁడౌను సర్వంబుఁ దా నౌను, విశ్వదాభిరామ వినురవేమ॥

శోధయిత్వాత్మని శివం స్థిరాం భక్తిం కరోతి యః।
స సర్వముక్త స్సర్వాత్మా భవే ద్వేమ! న సంశయః॥

తా॥ అంతఃకరణమునఁ బరమాత్మను వెదకి తెలిసికొని నిశ్చలభక్తితోఁ జూచుచుండినఁ సర్వముక్తుఁడు, సర్వముఁ దానైయైనవాఁడు కాఁగలఁడు.

602 ఎతఁగినశివపూజ యెన్నఁడుఁ జెడిపోదు, మొదలఁబట్టు పట్టు వదలరాదు
మొదలనిడిచి గోడ తుదిఁబెట్టనిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నశ్యేన్నార్హా శివార్చాహి ప్రాగారభ్య న తాం త్యజేత్ ।
విహాయాదౌ నిర్మితాంతే భిత్తిఃకిం వేమ! తిష్ఠతి? ॥

తా॥ జ్ఞానముతోఁగూడిన ధ్యానమెన్నటికిఁ జెడదు. ఆదినుండియు విజ్ఞత, విశ్వాసము, పట్టుదల కలిగి ప్రవర్తించవలెను. మధ్య విడువఁగూడదు. అట్టి ప్రవర్తనము సిద్ధిఁ బొందఁగలదు. పుట్టదిట్టములేని మట్టిగోడ యెన్నటికి నిలువనేరదు.

603 చేటుబచ్చెనేనిఁ జెడనాడు దైవమున్, మేలుబచ్చెనేని మెచ్చుఁ దన్ను
చేటుమేలుఁదలఁపఁ జేసినకర్మమే, విశ్వదాభిరామ వినురవేమ॥

కష్టే స్యా ద్దైవనిందాళుఃఆత్మశ్లాఘాపర స్సుఖే ।
కారణం కష్టసుఖయో ర్వేమ! కర్మ పురాకృతమ్ ॥

తా॥ మంచిచెడ్డలు తన సత్కర్మ దుష్కర్మల ఫలితమని భావింపక మంచికిఁదన్ను మెచ్చుకొనుచుఁ జెడ్డకు దైవమును నిందించుటకూడనిపని. (వి) దైవం నిహత్య కురు పౌరుష మాత్మశక్త్యా యత్నే కృతేయది న సిద్ధ్యతి కోఽత్రదోషఃఁ (భర్తృ)

604 కడుపుచిచ్చుచేతఁ గామానలముచేతఁ, గ్రోధవహ్ని చేతఁ గుటిలపడక
ఒక్కమనసుతోడ నుండినప్పుడె ముక్తి, విశ్వదాభిరామ వినురవేమ॥

కామానలాత్ క్షుధాగ్నే శ్చ క్రోధవహ్నే రబాధితః ।
వేమైకాగ్రేణ మనసా తిష్ఠేచ్చే న్ముక్తిమా న్నరః ॥

తా॥ యజ్ఞము (సంయమనము) దక్షిణాగ్ని (క్షుధాగ్ని) మఱల మఱలఁ గల్గునది. గార్హపత్యము (కామాగ్ని) గృహస్థున కుండునది. ఆహవనీయము (క్రోధాగ్ని) ఆవేశమునవచ్చునది. ఈత్రేతాగ్నులబారికిఁ దట్టుకొని నిశ్చలమనమున సంయమనశక్తి కలిగియున్ననే ముక్తి.

605 పాలు పెరుగు వెన్న పాయసాన్నము నెయ్యి, జున్ను నెన్నియైనఁ జూడఁ బాలె పాలవంటికులము బ్రహ్మంబు గానరు, విశ్వదాభిరామ వినురవేమ॥

దధి తక్రం పాయసాన్నం నవనీతం ఘృతం తథా।
సర్వం క్షీరమయం వేమ! బ్రహ్మ వీక్షస్వ తత్సమమ్॥

తా॥ పాలే, పెరుగు వెన్న నెయ్యి జున్ను మొదలై నవిగఁ బలుకఁ బడును. ఈ యన్నిటికి మూలపదార్థము పాలే యైనట్లు సృష్టికంతకు మూలపదార్థము పరబ్రహ్మమే.

606 చదువులందు రాజ్యపదవులందును బాడి, మొదవులందు స్త్రీల పెదవులందు నాళ లుడుగునట్టి యయ్యలు ముక్తులు, విశ్వదాభిరామ వినురవేమ॥

క్షుద్రవిద్యాసు రాజ్యేషు స్త్రీణా మోష్ఠేషు ధేనుషు।
ఆశాం ముంచంతి యే మర్త్యాః ముక్తా స్తే వేమ! సర్వశ॥

తా॥ ఈమాయచదువులయందు రాజ్యపదవులందు గోసంపదమొదలగు సంపదలయందు స్త్రీలపెదవులయందు, ఆశపోయిన మహనీయులే ముక్తులు. (వి) కిం మండనం? సాక్షరతామాక్షస్య 2 క శ్లోభతే? యస్సదసి పరివిద్యాః 3 మాతేవ కా? యా సుఖదా, సువిద్యా 4 కిమేధతే దాన వశాత్? సువిద్యా॥ (శం॥ మణి)

607 కడుపుకేల మనస! కళవళపడియెదు?, కడుపుకేఁదప్పి కలుగుచుండు? కడుపు రాతిలోని కప్పకుఁగలుగదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం త్వం భ్రమసి కుక్షర్థం కుక్షేః తృప్తి ర్మనః! కుతః? ।
శిలాంతస్థస్యస్య భేకస్య కుక్షి ర్వేమ! న చాస్తి కిమ్? ॥

తా॥ కడుపులోనియాకలి రాతిలోనికప్పకును గలదు. దానికచ్చటనే యాహారము లభించుచున్నదికదా. ఓమనమా! కడుపు (ఆకలి) కోఱ కేలనే యింత కలవరపాటు? (కడుపున కెచ్చటను దృప్తి యుండదు.)

608 శాంతమానసమునఁ జల్లనై శీతాంశు, వగిదినున్న వాఁడు పరమయోగి అట్టివాఁడు ముక్తి నతివేగఁ గైకొను, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రశాంతే మానసే శీత శ్శీతాంశు రివ యోగీ మునిః ।
పర్యేతి వేమ! సోఽత్యాశు గృహ్ణాతి పరమం పదమ్॥

తా॥ మనస్సున కధిదేవతయగు చంద్రునివలె ప్రశాంతమనమునఁ ప్రశాంతతేజస్సున నున్నవాఁడే పరమయోగి. అట్టివాఁడే సద్యోముక్తుఁడు.

609 మధురసంబుఁగోరి మక్షికంబులుచేరి, చొచ్చి వెడలలేక సిక్కినట్లు
మునికి వెడలలేదు మోహాంబురాశిలో, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆకాంక్ష్య మధు వేమాశు, పరిశ్య మధుమక్షికాః ।
యథా నిర్గమనాశక్తా మగ్నా మోహాంబుధౌ తథా ॥

తా॥ ఈఁగలు తీపి విడువలేక దానినే యంటిపెట్టుకొని చచ్చునట్లు, అజ్ఞానులు మోహమును విడువలేక యందే మరణింతురు. (వి) జీవే వారితరంగచంచలతరే సౌఖ్యం కుతః ప్రాణినామ్?॥ (భర్తృ)విషా ద్విషం కిం? విషయా స్సమస్తాఃదుఃఖి సదా కో? విషయానురాగీ ॥శం॥మణి॥

610 బ్రహ్మమున్న చోటు పరగంగఁదెలియఁ,దెందొ వెదుక బ్రహ్మ మేలకలుగు?
అంజనంబులేక యూసామ్ముదొరకువా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అజానఁ బ్రహ్మణస్థానం వేమాన్యత్ర గవేషణాత్ ।
కిం బ్రహ్మ దృశ్యతే? విత్తం లభ్యతే కిం వినాంజనమ్? ॥

తా॥ మసకకుఁ గాటుకపెట్టుకొని కండ్లు బాగుచేసికొన్నఁగాని వస్తువు కనఁబడనియట్లు అజ్ఞానమను మసక తొలఁగించుకొని జ్ఞానదృష్టినిజూచినఁ గాని పరమాత్మస్వరూపమును గోచరింపదు. మఱొకవిధమున నెంత వెదకినను లాభ మేముండును?

611 హీనుఁ డెన్ని విద్య లిలనభ్యసించిన, ఘనుఁడుకాఁడు హీనజనుఁడెకాని
పరిమళముల గర్దభము మోయ ఘనమౌనె?, విశ్వదాభిరామ వినురవేమ॥

అభ్యస్తసర్వవిద్యోఽపి వేమ! స్యా న్నఘనఃఖలఃఁ ।
జడపవ ఘనఃకిం స్యాత్? ఖరో గంధా న్వహన్నపి ॥

తా॥ పరిమళవస్తువుల మోయుచున్నను గాడిదకు వానితోఁబ్రయోజనములేనట్లు గుణహీనుఁడెట్టిచదువుఁ జదివినను వానికి దానితోఁ బ్రయోజనము కన్పట్టదు. ఘనతరాదు.

612 మనసులోననున్న మచ్చలన్నియుఁగోసి, దృఢముఁజేసి మనసుఁ దేటఁబఱచి
ఘటము నిల్పువాఁడు ఘనతరయోగిరా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఛిత్వా హృత్స్థాని సర్వాణి మమత్వాని దృఢం మనః।
కృత్వా శుద్ధం య స్తు దేహం ధత్తే వేమ! స తాపసః॥

తా॥ మమకారములఁగోసి మనమును దృఢపఱచి తేటఁజేసి దేహధారియైనవాఁడే పరమయోగి. (వి) ముముక్షుణా కిం త్వరితం విధేయం? సత్సంగతిః నిర్మమతేళభక్తిః 2 కిం దుఃఖమూలమ్? మమతాభిమానమ్॥

618 కాఁగలపనులెల్లఁ గాకెటుఁబోవును?, కానిపనులు కాని కావు భువిని
మహిమ వేఱెయుండె మనతోడనున్నదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

న భవిష్యం త్యభావ్యాని నాభావో భావికర్మణామ్।
మహిమా పృథగస్త్యేవ వేమాస్మాభి స్తు కిం భవేత్?॥

తా॥ కానివికావు. కావలసినవి కాకపోవు. మహిమ వేఱుగనున్నది. కాని మనతోలేదు. ధైర్యమువహించి విధినిర్వహణకుఁ బూనుకొనుము. (వి) నాభావ్యం భవతీహ భాగ్యవశతో భావ్యస్య నాశః కుతః? (భర్తృ)

614 పాముకన్న లేదు పాపిష్ఠమగుజీవి, అట్టిపాము చెప్పినట్లు వినును
ఇలను మోహిఁదెల్ప నెవ్వరివశమయా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నాపే ర్ష్యస్తి పాపీయాన్ యథోక్తం శ్రుణు తే హి సః।
మోహినం బోధితుం వేమ! శక్నువంతి న కేఽపి చ॥

తా॥ పాపిష్ఠిదగు పాముకూడ చెప్పినట్టు వినును. కాని మోహిని (మోహసముద్రమున మునిఁగినవాని) ఎవ్వరును జెప్పినట్టు వినులాగునఁ జేయలేరు. (వి) యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున! జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా॥ (గీత)

615 గతముచేసినటి కర్మబంధములన్ని, పరిసిపోవు సత్యగురునివలన
కుమ్మరికొకయేఁడు గుదియుకు నొకనాఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

కర్మబంధాని పూర్వాణి ఛిద్యంతే గురుణా సతా।
వేమైకాబ్దం కులాలస్య దండస్యైకం ఋణం ఘటాః॥

తా॥ కుమ్మరి సంవత్సరము పొడుగునఁ జేసిన కుండలదొంతరలు కఱ్ఱతోఁ బగులగొట్టుటకొక ఋణమైనఁబట్టదు. అట్లే మహిమాన్వితుఁడగు

తా॥ పడినప్పుడే గూండ్లు విఱుగును. అందగత్తెను జూచినపుడే కాంత కలుగును. కాన కాంతాకనకముల కెంతదూరముగనున్న నంత మంచిది.

620 ధర్మమున్న వినరు తమునమ్మిభూనరుల్, యమునిభటులువచ్చి యడలునించి
చొచ్చికొట్టఁ దమరు చొఱఁబాఱఁగలరొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

విశ్వస్య మర్త్యా సైన్యవశ్వర్యం ధర్మే కుర్వం త్యనాదృతిమ్।
వేమైత్య యమభృత్యాస్తు తాడయత్స్వహా కా గతిః? ॥

తా॥ అజ్ఞానులు ధర్మమన్నఁ బెడచెవినిబెట్టి తమయందే నమ్మిక కలిగి యుందురు. యమభటులు గొనిపోవునప్పుడు వెళ్ళకుండ నుండఁగలరా?

621 కన్నపుత్రు నాసకనకంబుమోదాస, స్త్రీలమోద నాస చిత్తమెడలి
భర్తమలువిడువకమున్న బర్తృమోద, విశ్వదాభిరామ వినురవేమ॥

పరసే తనయు మంత్రి స్త్రీహ్యాశావిహ్వలాశయః।
న మంచేచ్ఛ్రీ భర్తృనం వేమ! నరో బ్రహ్మ న పశ్యతి ॥

తా॥ పుత్రులపైన, ధనమైన, స్త్రీలపైన నాశఎక్కు భ్రమలు తొలఁగి చిత్తమట్టి విఱుగనున్న వానిమోక్ష స్వరూపము గోచరింపదు.
(వి) కే శత్రవో మిత్రవ దాత్మజాద్యాః॥ (శం॥మణి)

622 చెట్టు చేమఁగొట్టి చుట్టుగోడలఁజెట్టి, యిట్టునట్టు పెద్దయిల్లుగట్టి
మిట్టిపడును నరుఁడు మీఁది వేటొఱఁగక, విశ్వదాభిరామ వినురవేమ॥

కృత్వా తరులతాఃశిలాః కృత్వా నిర్మాయ మందిరమ్।
వేమాహంకురుతే మర్త్యో నవే త్యాగామిదుస్థితిమ్ ॥

తా॥ అజ్ఞాని చెట్టుచేమఁగొట్టి, చుట్టు గోడలఁజెట్టి, యిల్లుకట్టి ఘన కార్యముఁ జేసినట్టు మిట్టిపడును. కాని ముందుపచ్చు నాపదఁ గానఁడు.

623 ఒక్కతోలుఁబెచ్చి యొఱపుబొమ్మనుజేసి, ఆడునట్లుఁజేసి యాట్లెవేయు
తన్నుఁద్రిప్పవానిఁ దానేలగానఁడో!, విశ్వదాభిరామ వినురవేమ॥

చర్మపాంచాలికాం కృత్వా నరో భ్రామయతే భృశమ్।
వేమాత్మానం భ్రామయంతం న పశ్యతి కథం శివమ్? ॥

తా॥ బొమ్మలాటవాఁడు తోలుబొమ్మను నెరవైఁ గొంతసే పాడించి పడవేయును. అట్లే తన్నాడించి పడవేయువాఁడు భగవంతుఁడని యజ్ఞాని

యేల గుర్తింపడో తెలియదు. (వి) ఈశ్వరస్సర్వభూతానాం హృద్దే శేఽర్జున! తిష్ఠతి.భ్రామయన్ సర్వభూతాని,యంత్రారూఢానిమాయయా॥

624 ప్రాణుల బుద్ధిచి సాగించుక్షణమున, కుటికిపాతిపోవుఁ బిటికినరుఁడు
యముఁడు కుపకుఁడైన నర్ధమెన్నఁడు గూ?, విశ్వదాభిరామ వినురవేమ॥

భీరుః పరబల వీక్ష్య ప్రాణగుప్త్యై పలాయతే।
కృతాంతే కుపితే వేమ! నిరోద్ధుం కేన శక్యతే ॥

తా॥ పిటికిపాద యుద్ధమునకుఁబోయి శత్రుసైన్యమునుజూచి ప్రాణ భీతిచే మఱలిపచ్చును. యముఁడడ్డుకొనిన నేమిచేయఁగలఁడు ?
(వి) యమస్య కరుణానాస్తి, ధర్మస్య త్వరితాగతిః॥

625 తల్లి తండ్రిచావఁ దనయుఁడు తానేడ్చు, మగఁడుచావ నాలు మగచుచుండు
కార్యవశమెకాని కలుగదు మోహంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమేహ మృతయోః పిత్రోః పుత్రో రోదితి దుఃఖితః।
మృతే భర్తరి భార్యా చ కార్యార్థం న హృది వ్యథా ॥

తా॥ పెద్దచావులపేర్మి పిన్నలపైఁ జెల్లుపండువలెఁ బడును. కాని పిన్నలభక్తి పెద్దలపైఁ గుదురుట కష్టము. అందుపలనఁ దలితండ్రులు మరణించినఁ గుమారుఁ డేడ్చుట, భర్త మరణమునకు భార్య యేడ్చుట, లోకాచారమునకే. ప్రేమచే గాదు. (వి) యావద్విత్తోపార్జనస క్త స్తావన్నిజపరివారోరక్తః,పశ్యాజ్జీవతిజర్జరదేహే వార్తాంకోఽపి నపృచ్ఛతిగేహే॥

626 మనసులోనిముక్తి మటియొక్కచోటను, వెదకఁబోవువాఁడు వెఱ్ఱివాఁడు
గొల్లెఁజంకఁబెట్టి గొల్లవెదకురీతి, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వచేతసి స్థితాం ముక్తిం యోఽన్యత్రాన్వేష్టు మిచ్ఛతి।
ఉస్మత్త స్య హి కణ్ఠస్థమేషాన్వేషీవ గోపకః ॥

తా॥ గొల్లసు బంకఁబెట్టుకొని యా గొల్లెకొఱకే గొల్లవెదకునట్లుముక్తి తన మనస్సునసే యుండ మఱొకచోట వెదకఁ బూనుట వెఱ్ఱితనమేసుమా

627 ఆశకన్నదుఃఖ మతిశయంబుగలేదు, చూపునిలుపకున్న సుఖములేదు
మనసునిలుపకున్న ముక్తిలేదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

నాత్యంతం దుఃఖమాశాతః నాస్తిరాయాం సుఖందృశి।
చేత స్యనాస్థితే వేమ! ముక్తి ర్నాస్తి కదాచన ॥

తా॥ ఆశకన్న నెక్కువగు దుఃఖము మఱియొకటిలేదు. దృష్టి నిలిచి మనస్సు స్థాయిఁబొందిన నట్టి ప్రశాంత పరిస్థితికంటె సుఖము (ముక్తి) మఱియొకటిలేదు. (వి) దృగ్యుగ్మంలీయతే యత్ర తత్రతత్ర సమాధయః॥

628 తత్త్వహీనులుండ్రు తఱచుగాఁభువిలోనఁ, దత్త్వమెఱుఁగువారు తఱచులేరు
కలిగిరేనివారు కన్పింప రారయ, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! ప్రాయ స్తత్త్వహీనా వసంతి జగతా తథా।
న తత్త్వజ్ఞా న దృశ్యంతే యది సంత్యపి కత్త్వతః॥

తా॥ అజ్ఞాను లెందరైన దొరకుదురు. కాని తత్త్వవేత్తలగు సుజ్ఞానులు లభించుట యరిది. సుజ్ఞానులున్నను మనతోఁబనిలేదు. కానఁబడరు.

629 తాను నిందితములఁ దనర జయించినఁ, దత్త్వ మరసిచూడఁ దానయగును
గా యోగియిల్లు దేజరిల్లుచు నుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

య ఇంద్రియాణి జయతి తత్త్వమాత్మేవ వేమ! సః।
ఏవం నిత్యం రాజయోగీ రాజతే భూరితేజసా॥

తా॥ ఇంద్రియములబెడద తొలఁగిన నంతటను దానే గోచరించును. ఇట్లు రాజయోగి శోభిల్లును (?) కేశ్రమ స్సంతి? నిజేంద్రియాణి, 2 తాన్యేవమిత్రాణి బితాని యాసి॥ (గం॥ణి

630 గురము గూడుఁజేసి గుణము వత్తిగఁజేసి, నగవిఁకర్మమమిత ముఁజేసి
మూలనొక్కజ్యోతి ముట్టించిచూడఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహం చ మల్లకం కృత్వా పశాం కృత్వా గుణానపి।
స్నేహం కృత్వా కర్మచయం జ్యోతి ర్వేమ! ప్రదీపయ॥

తా॥ దేహము ప్రమిదగను గుణము వత్తిగను కర్మఫలితము చమురుగను జేసి జ్ఞానజ్యోతి వెలిగించి చూచిన నీకు దత్త్వము గోచరింపఁగలదు. (వి) అజ్ఞానజంతమఃనాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥(గీత)

631 ఎన్నియెన్ని పూజ లెన్ని చేసిన నేమి?, భక్తి లేనిపూజ ఫలములేదు
భక్తిగలుగుపూజ బహుళకారణమురా, విశ్వదాభిరామ వినురవేమ॥

గణయిత్వా ఘనాఃపూజాఃకృత్వా ప్రాప్నోతి కిం ఫలమ్?
భక్తిం వినా పూజయా కిం? భక్తిర్వేమేహ కారణమ్॥

తా॥ ఎన్ని యెన్నిపూజలనో భక్తికుదురకుండఁజేసిన ఫలితమేమి? భక్తికుదిరిన పూజయే ఫలితమిచ్చును. (వి) కార్యా ర్థియా కా? శివ విష్ణుభక్తిఃకిం జీవనం? దోషవివర్జితం యత్॥ (శం॥మణి)

632 ఆపగాతీరంబెంట నడవులకొంటను, కొండకాళ్లవెంట గొడవదేల?
ఉల్లకుందునె శివుఁ డుండుటఁదెలియుఁగు, విశ్వదాభిరామ వినురవేమ॥

కాంతారేషు నగేషు వా లేము కిము గాథయా?
చేతస్యేవ నివాసం వేమ! నరసంతి సదాశివమ్॥

తా॥ హృదయమునందున్న పరమేశ్వరుఁ దెలియక కొండల నడవుల నదీతీరముల నెందుకు తిరుగెదవు. (వి) నిగృహీతేంద్రియగ్రామో యత్ర యత్ర వసే న్మునిఃతత్రతత్ర నయేత్తస్య నైమిషం పుష్కరాణి చ॥

638 గాడిదేమెయుంగు గంధపుబువాసన?, కుక్కయేమెయుంగు గొప్ప కొద్ది
అల్పుఁడేమెయుఁగు హరునిగొల్చువిధ్మి, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్వా కిం వేత్త్యుచ్చనీచసత్కారం? ఖర శ్చందనసౌరభమ్।
మర్కటస్తో వేత్తి కిం వేద! వై రాగ్యా ద్ధరపూజనమ్॥

తా॥ గాడిదకు గంధపుఁ బరిమళము, కుక్కకుఁ దెద్దపిన్నల తార తమ్యము, అల్పునకుఁ బరమేశ్వరు విరాగమునఁ గొల్చుట. తెలియదు.

634 మూఁడువేళలందు ముప్పుమూర్తి శివునాత్మఁ, బూజసేయువాఁడు పుణ్యమూర్తి
పూజలేక మోక్షభోగంబు గోరకునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కాలత్రయే శివం తుష్టా యోఽర్చయేత్ సుసమాధినా సఃా
పూజాం వినా జాతు కథం మోక్షభోగ మవాప్నుయాత్॥

తా॥ ఎల్లవేళలఁ బరమేశ్వరుఁ బూజించు వాఁడే పుణ్యపురుషుఁడు. సత్కర్మల భక్తియు, భక్తివలన జ్ఞానమును, జ్ఞానమున మోక్షమును లభించును. కర్మ పెంచె,భక్తికాయ, జ్ఞానము పండు, మోక్షమనుభవము.

635 ఒడలఁబడలఁజేయ యోగులమనువారు, మనసుకెల్మవంబు మాన్పలేరు
పుట్టిమోదఁగొట్ట భుజగంబుపచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

క్రాంతాంగా యోగినంమన్యాఃన హృద్యదస్యంతి హృన్మలమ్।
వల్మీకాగ్రే హతే వేపు! మిర్యతే కిం ఫణాధరఃా?॥

తా॥ పామును గొట్టినఁ బాము చచ్చును. కాని పుట్టమీఁదఁ గొట్టఁ బోము చావదు. ఆట్లే మనస్సునందలి కల్మషములు, ఆసన ఉపవాసాది శారీరకక్లేశములఁబోవు. (వి) తాం యోగమితి మన్యంతే స్థిరా మింద్రియ ధారణామ్ (కఠోపనిషత్)

636 కుక్కఁయేకతంబుఁ గొక్కిరధ్యానంబు, ఖరమురాగ మెన్నఁ గప్పమునుక
ఆత్మనెఱుఁగుభావ మడరియేలఁగానరో!, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్వాకాంతత్వం బకధ్యానం రాగం వేమ! ఖరస్య చ।
మండూకమజ్జనం చైవ న కుర్వంత్యాత్మభావనామ్॥

తా॥ కుక్కయేకాంతము, బకధ్యానము, గాడిదరాగము, కప్పమునుక వీనికే యజ్ఞాను లెగఁబడెదరు. కాని పరమాత్మను దెలిసికొనుభావ మలవ రచుకొనరు. (వి) దీర్ఘకాలాదరనైరంతర్యసత్కారాసేవితో దృఢభూమిః॥

637 సకలశాస్త్రములను జదివియు వ్రాసియుఁ, దెలియఁగలరు చావుఁ దెలియులేరు
చావుఁదెలియలేని చదువులవేలరా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అధీత్య సర్వశాస్త్రాణి లిఖిత్వాపి విదంతి హి।
న విదంతి మృతిం వేమ! కిం శాస్త్రైర్మృత్యవేదిభిః?॥

తా॥ సమస్తశాస్త్రములఁ జదుపుచు వ్రాయుచుఁ దెలియుచుందురు. కాని చావు మర్మముఁ దెలిసికొనఁ జాలకున్నారు. అట్టి శాస్త్రాధ్యయన మున లాభమేమి? (వి) విద్యాహి కా? బ్రహ్మగతి ప్రదా యావిబోధోహి కో? యస్తు విముక్తి హేతుఃకా॥ (శం॥మణి)

638 కొండరాళ్లఁదెచ్చి కోరికఁగట్టిన, గుళ్ళలోనఁదిరిగి కుళ్లనేల?
పాయుగానిశిలుఁడు ప్రాణియైయుండంగ, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్లాఘ్యాన్యని రుపాణీతై ర్నిర్మిత్యే ష్వాలయే ష్వహా।
భ్రమంతో యాంతి వేమార్హం శివే ప్రాణి న్యుపస్థితే॥

తా॥ పరమేశ్వరుఁడు తన్ను విడువని ప్రాణిగానుండ భజించి తరించక యజ్ఞాని కొండరాళ్ళ గుళ్ళుకట్టి యందుఁ గ్రుళ్ళి మ్రగ్గు చెందులకో!

639 విశ్వమునునడిపెడు విశ్వేశ్వరుండుండఁ, బ్రభువునేనటంచుఁ బలుక నేల?
వనములోనికోఁతి వసుమతి నడుపునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

జగన్నియామకే దేవే స్థితేఽహం ప్రభురిత్యహో ! ।
వక్తి కిం ? వేమ ! నా శాసే ద్వన్యః కిం మేదినీం కపిః ? ॥

తా॥ సమస్తమును నానర మేశ్వరుఁడు పాలింపుచుండ మానవుఁడు నేను భూపతి ననుట యెంతయవివేకము? అడవిలోని కోతి నేను భూపతి నని యీభూలోక మేలఁగలదా ?

640 బూదిపూతలెన్న భుజములపొంకాలు, వాగ్విలింగములును వరుసమతము
లిక్కడఁదగుఁగాక యక్కడఁదగవెట్లు, విశ్వదాభిరామ వినుతవేమ॥

చకాంకితా భస్మలేపాః లంబలింగాని సర్వతః ।
అత్రైవ మతచిహ్నాని వేమ ! తత్ర న తత్ప్రథా ॥

తా॥ వైష్ణవులభుజములకాల్పులు. శైవులనొదకుప్రేలాడులింగములు ఈమతములు, జాతులు, భూతలు, ఇక్కడ శోభించును. కాని యక్కడ శోభింపవు, అక్కడ శోభించునవి గుణము, మనము, భక్తి జ్ఞానములు.

641 కడఁక నింద్రియములఁ గటివేయఁగలేక, చావుకన్నఁ బుడమి సన్యసించు
ఆత్మజితిములేక యుండునా మోక్షంబు?, విశ్వదాభిరామ వినుతవేమ॥

ఇంద్రియాణి సంయమ్య మోక్షే మనసా ధియమ్ ।
ప్రవ్రజతి దేహం ! ముక్తి ర్హ్యా విద్వాంద్రియజయం వినా ? ॥

తా॥ ఇంద్రియముల సాధీనముఁ జేసికొనఁజేక చచ్చువాఁడు సన్యసించిన నెట్లు మనస్సునకుఁ దాఁగుముఁ ట్టును?అవసరుఁడు మోఁదఁగట్లు దొంపును?

642 అధికసూక్ష్మమైన యానందమెఱుఁగక, మరియుఁజేఁ జనివి మగ్నుఁడగును
అతిరహస్యమద్ది యల్పుఁడెఱుంగునా?, విశ్వదాభిరామ వినుతవేమ॥

సూక్ష్మాతిసూక్ష్మమానంద మిజాన న్నతిపణ్డితః ।
అధీత్య వేమ! మగ్నస్సన్ మూఢో వేత్తల్పబుద్ధి మమప్రభాం?॥

తా॥ సూక్ష్మతమమగు నానందవిధానముఁ దెలియక మతిపోఁకలాగున మాయచదువులఁజదివి మాయలో మునిగి చెడుచున్నారు. అతిరహస్యము, సూక్ష్మమునగు నానందవిధాన మల్పుఁడెట్లెఱుంగఁగలఁడు ? (వి) అధీత్య చతురో వేదాన్ ధర్మశాస్త్రాణి మానవః, న వై బ్రహ్మ విజానాతి దర్వీ పాకరసం యథా॥ ఉ॥ గీత॥

643 దేవపూజఁజేయ దివ్యభోగముఁగల్గుఁ, దత్త్వమెఱిఁగినేని దైవపముఁడె
ఏమిలేనినరున కేగతిలేదురా, విశ్వదాభిరామ వినురవేమ॥

దేవపూజాకృతో వేమ! దివ్యభోగో భవే త్ఖలు।
తత్త్వజ్ఞో దైవసదృశ: తద్దీనస్య న సద్గతి:॥

తా॥ దేవతలభక్తిఁజేఁ బూజించిన దివ్యభోగములు కల్గును. తత్త్వమెఱిఁగిన దైవసముఁడే యగును. భక్తిజ్ఞానములులేని నరుని కేగతియుఁ గలుగదు (వి) కే పోతవో బ్రహ్మగతే స్తు సంతి? సత్సంగతి ర్ధానవిచార తోషా: ॥ (శం॥మణి)

644 చెవినిన్నిల్లుఁగట్టి చెప్పెను వేమన, బట్టబయలనుండు బ్రహ్మమనుచు
బుద్ధికలిగిదానిఁ బొంది సుఖింపుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్మాయ సదనం కర్ణే వేమ! వేమో మహోధియ:!।
చిదాకాశో ముక్తిథామేత్యాహ తత్ప్రాప్య మోదత ॥

తా॥ చిదాకాశమను బట్టబయల పరబ్రహ్మస్వరూపము గోచరించునని వేమన చెవిని నిన్నుఁగట్టి నొక్కి పక్కాదీపుచుండ బుద్ధికలిగి దానిని బొందుట కేలఁబయన్నింపను ?

645 పాంకముగను మనసు పోసిన సర్వేశు, వంకనిల్పువాఁడు వంకరుఁడు
వంకనిల్పకున్న వచ్చునాపదలులు?, విశ్వదాభిరామ వినురవేమ॥

నిరుద్యోత్పగం చిత్తం యస్మిన్వే కురుతే సదా।
స వంకర్కస్తు వే ట్వేమ! నోచేత్ బ్రహ్మాపదం కుత:? ॥

తా॥ మనస్సును మాఁటిట్టి పరమేశ్వరునివంకకు మరల్చువాఁడే చరితార్థుఁడివి. అట్టివాఁడు కాకున్న మోక్షాదిపదవు లెట్లులభ్రముకాఁగలవు? (వి) యతోయతో నిస్సరతి మనశ్చంచల మస్థిరమ్, తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్॥ (గీత)

646 ఉండియుండి జ్ఞాని యుగములుచనిపోవఁ, బ్రాణహానిలేదు పరికయమునను
ప్రాణహానిమైనఁ బరమాత్మఁ గలియును, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానీ యుగేషు యాతేషు తిష్ఠే న్న ప్రాణవిప్లవ:।
ప్రాణహానౌ చ వేమాసౌ లీయతే పరమాత్మని॥

తా॥ జ్ఞాని కనేక యుగములుగడచి ప్రళయకాల మాసన్నమైనను మరణములేదు.ఒకవేళయున్నను నాపరమాత్మలోఁగలిసి శాశ్వతుఁడగును.

647 గురువు తానయినను మారునిదాఁజూపును, బ్రహ్మలోకముదగఁ బాఱఁజూపు
శిష్యునరసిపట్టి చీఁకటిఁబాపురా, విశ్వదాభిరామ వినురవేమ॥

యది స్వయం సద్గురుస్సాక్షాత్ హరం బ్రహ్మాజగత్త్రథా।
దర్శయే ద్వేమ! శిష్యం స్వం నీత్వకృత్య చ హారే త్తమః॥

తా॥ సద్గురువు శిష్యునిఁజేరఁదీసి యజ్ఞానాంధకారముఁ దొలఁగించి బ్రహ్మలోకముఁజూపి పరమేశ్వరు గోచరింపఁజేయును.

648 నీళ్ళుపోసికడిగి నిత్యంబుశోధించి, కూడుఁబెట్టి మీఁదఁ గోకఁగట్టి
ఏమిపాట్లుఁబడుదు రీదేహమున కిల, విశ్వదాభిరామ వినురవేమ॥

స్నపయిత్వా చ సంశోధ్య భిస్సాం దత్వాంబరాన్వితమ్।
కృత్వా చాపై శ్శరీరాయ వేమ! యాంతి కియచ్ఛ్రమమ్?॥

తా॥ ఈ చూడుదేహమునకే నిత్యము నీళ్లుపోసి తోమి కడిగి కూడుపెట్టి గుడ్డచుట్టి యవివేకపు మానవులు పలుపాట్లుపడుచున్నారు.

649 లేఁడులేఁడనినను లేఁడులేనేలేఁడు, కాఁడుకాఁడటన్న గానెకాఁడు
తోడుతోడనినను తోడనేతోడాను, విశ్వదాభిరామ వినురవేమ॥

నాస్తినాస్తీతి యో బూయాత్ తస్య నాస్త్యేవ వేమ! సః।
అస్త్యస్తీతి సవిస్రంభం పదతోఽస్తి సహాయవాన్॥

తా॥ దేవుఁడులేఁడనినవారికి లేఁడు. ఉండెనను వారికే యుండును. అతఁడే నాకుతోడనువారినే చేఁబట్టి రక్షించును.

650 లోభమోహాములకు ప్రాభవంబులు తప్పుఁ, దలఁచినపనులెల్లఁ దప్పిచనును
తా మొకటితలఁచిన దైవమొండుదలంచు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాభవం లోభమోహాభ్యాం నశ్యే త్కర్మఫలం తథా।
వేమాత్మచింతితం కార్యం దైవ మన్యత్ర చింతయేత్॥

తా॥ లోభమోహాముల శక్తిసామర్థ్యములు తగ్గును. తలచినపనులు నెఱవేరవు. తానొకవిధమునఁదలఁచిన దైవము మఱియొకవిధమునఁ దలంచును. (వి) అన్యథా చింతితం కార్యం దైవ మన్యత్ర చింతయేత్।

651 తాముఁదినక యటులె ధర్మంబుఁజేయక, కొడుకులకని ధనముఁ గూడఁబెట్టి
తెలియుఁజెప్పలేక తీరిపోవును దాను, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వయం న భుఙ్క్తే ఽన్యేభ్యశ్చ న దత్తే స్వార్జితం ధనమ్ ।
పుత్రార్థమితి సంచిత్య మ్రియతే వేమ! స బుధివన్ ॥

తా॥ లుబ్ధుఁడు తానుదినక ధర్మముఁజేయక కొడుకులకని ధనముఁగూడఁ బెట్టి పాతిపెట్టి తుదకావిషయమైనను జెప్పలేనిస్థితిలో మరణించును.

652 దాచినధనమునకు దారయుఁ గొడుకును, వాంఛఁబడుచుఁగాని వట్టిభర్తలు
భాగ్యహీనులకును ఫలము లభించునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

గుప్తమర్థం సతీపుత్రా వాంఛంతి భ్రమవత సఃఁ ।
వేమ! భాగ్యవిహీనానాం లభతే కిం ఫలం మనాక్?॥

తా॥ దాచినధనమునకు భార్య, పుత్రులు, నాశపడుటయేకాని యది వట్టిభర్తలు. వారలు దురదృష్టవంతులగునెడల నట్టిఫలిత మెట్లుచేకూరఁగలదు? (వి) హతవిధిపరిపాకఃఁ కేన వా లంఘనీయఃఁ? ॥

653 భాగ్యహీనునకును బరుసనేలయొసఁగక, నదియు నిలువకపుడె వదలుఁగాని
వానతోడఁగుచ్చి వడగండ్లనిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

[illegible]

తా॥ [illegible] నిలువనట్లు భాగ్య
హీనునకును [illegible] పడుచుండి డొరకినను నిలువదు.

654 ధనమేల [illegible] భాగ్యప్రమాణంబుకాకుండు పగఁబుట్టి
బహుశోభనంబగుచుండ్లపులు [illegible], విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! గార్హే నిష్ఫలత్వే సంజాతే భాగ్యవాన్ పుమాన్ ।
[illegible] కరో త్యుగ్రకృతిం సదా ॥

తా॥ దరిద్రునికడుపున నొకఁడు జనించి ధనవంతుఁడై పరోపకార పారీణుఁడును నగును. (వి) సంతఃఁ స్వయం పరహితే విహితాభియోగాఃఁ॥

655 ఇహమునందు బాధలెన్నైనఁబడవచ్చు, యమునిబాధలేక యపరవలెను
పరమున వ్యథలేక బ్రతుకుఁడీ నరులార!, విశ్వదాభిరామ వినురవేమ॥

651 తాముఁదినక యటులె ధర్మంబుఁజేయక, కొడుకులకని ధనముఁ గూడఁబెట్టి
తెలియఁజెప్పలేక తీరిపోవును దాను, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వయం న భుఙ్క్తే ఽన్యేభ్యశ్చ న దత్తే స్వార్జితం ధనమ్।
పుత్రార్థమితి సంచిత్య మ్రియతే వేమ! నబ్రువన్॥

తా॥ లుబ్ధుఁడు తానుదినక ధర్మముఁజేయక కొడుకులకని ధనముఁగూడఁ బెట్టి పాతిపెట్టి తుదకావిషయమైనను జెప్పలేనిస్థితిలో మరణించును.

652 దాచినధనమునకు దారయుఁ గొడుకును, వాంఛఁబడుటకాని వట్టిభ్రమలు
భాగ్యహీనులకును ఫలము లభించునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

గుప్తమర్థం సతీపుత్రా వాంఛంతి భ్రమపవ సఃా
వేమ! భాగ్యవిహీనానాం లభతే కిం ఫలం మనాక్?॥

తా॥ దాచినధనమునకు భార్య, పుత్రులు, నాశపడుటయేకాని యది వట్టిభ్రమ. వారలు దురదృష్టవంతులగునెడల నట్టిఫలిత మెట్లుచేకూరఁగలదు? (వి) హతవిధిపరిపాకఃా కేన వా లంఘనీయఃా?॥

653 భాగ్యహీనునకును బరుసవేదిదొరుక, నదియు నిలువదపుడె వదలుఁగాని
వానతోడవచ్చు వడగండ్లునిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్పర్శవేధీ త్వభాగ్యస్య లభేత యది న స్థిరఃా
[illegible]సహోగతా వేమ! తిష్ఠంతి కరకాశ్చ కిమ్?॥

తా॥ వాఁ[illegible]డు వడగండ్లు తుదమునకుఁబైన నిలువనట్లు భాగ్యహీనునకు సిసుమంత్రమును బంగారముఁజేయు పరుసవేది దొరకినను నిలువదు.

654 ధనవిహీనుఁడైన తండ్రిగర్భ[illegible] భాగ్యపురుషుఁడొకఁడు పరగఁబుట్టి
బహుళధనముఁగల్గి పరుల కుపకరించు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! గర్భే నిర్ధనస్య సంజాతో భాగ్యవాన్ పుమాన్।
బహువిత్తయుతోఽన్యేభ్యఃా కరో త్యుపకృతిం సదా॥

తా॥ దరిద్రునికడుపున నొకఁడు జనించి ధనవంతుఁడై పరోపకార పారీణుఁడును నగును. (వి) సంతఃా స్వయం పరహితే విహితాభియోగాఃా॥

655 ఇహమునందు బాధలెన్నైనఁబడవచ్చు, యమునిబాధలేక యుమరవలెను
పరమున వ్యథలేక బ్రతుకుకుఁడీ నరులార!, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమేహా బాధా వివిధా స్సోఢుం శక్యాఃకథంచన।
యమబాధాతు న తథా జీవతాముత్రతాం వినా॥

తా॥ ఇహమున (వర్తమానమున) బాధ లెన్నైనఁ బడవచ్చును. కాని పరమున (భవిష్యత్తులో) ఇంతకంటెను సహించరాని యమయాతన లవశతలో ననుభవించుట చాలఁ గష్టము. కాన జాగ్రత్త వహింపుఁడు.

656 ధర్మ ంటకుండు ధనముచే గర్వించి, పరులఁ బాపదలను చాలబొరలి
కడకుఁ దానుమేలుఁ గానకచెడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వసంపత్సమన్వితో గర్వితో ధర్మకంటకః।
అపాత్రప్యాంతే స్వయంక్లేయో వేమ! ప్రాప్నోతి నాశనమ్॥

తా॥ అజ్ఞాని ధనమదమున గర్వించి ధర్మమును నిరసించి సంపదల ననుభవింపలేక వానిపై దొర్లి తుద కెందుకును బనికిమాలినవాఁడై నశించును.

657 మత్సరంబు మదము మమకారమనియెడు, వ్యసనములను దవిలి నుసుబోక
పరుల కుపకరించి పరమె నమ్మును యోగి, విశ్వదాభిరామ వినురవేమ॥

మమతా మదమాత్సర్యరూపవ్యసనవర్జితః।
యోగీ పరం విశ్వసితి వేమేహాన్యహితే రతః॥

తా॥ "మాత్సర్యములు మమకారము" అను దుర్వ్యసనముల బాధనొందఁ కుండా యోగి పరుల కుపకరించుచుఁ బరమునే నమ్మి సంచరించును. (వి) కావ్యశాస్త్రవినోదేన కాలోగచ్ఛతి ధీమతాం, వ్యసనేన చ మూర్ఖాణాం నిద్రయా కలహేన వా॥

658 దానగుణములును దయయు సత్యము నీతి, వినయధైర్యశూర్యవితరణములు
రాజులాటి కివి రాజయోగంబులు, విశ్వదాభిరామ వినురవేమ॥

దానం ధర్మో దయా సత్యం నీతి ర్ధైర్యం వదాన్యతా॥
రాజయోగా ఇమే వేమ! భవేయు ర్భూదినీపతేః॥

తా॥ దానము, ధర్మము, దయ, సత్యము, నీతి, వినయము, ధైర్యము, వితరణము పరుల కుండవలసిన రాజయోగములు.

659 పగలు రేయు మఱచి భోజనంబును మఱచి, తానుసేసినియెడి తలఁపుమఱచి
ఉండువానిసెంచు యుత్తమయోగిఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! రాత్రిందివం భావ మాత్మాహా మితి సంస్మృతిమ్।
విస్మృత్య వర్తతే యస్తం త్వం విద్ధ్యుత్తమయోగినమ్ ॥

తా॥ పగలు, రాత్రి, భావము, తాను, నేను, ఇట్టి యాత్మ కాలభేద ములు మఱచి పరమాత్మధ్యానమున నుండువాఁడే యుత్తమయోగి.

660 మంట లోహమందు మ్రాఁకుల శిలలందుఁ,బటము గోడలందుఁ బ్రతిమలందుఁ
దన్నుఁదెలుపుకొఱకుఁ దగులదా పరమాత్మ, విశ్వదాభిరామ వినురవేమ॥

మృది దారుషు లోహేషు శిలాకుడ్యపటేషు చ।
ప్రతిమాసు తథాత్మానం బోధితుం వేమ! న ప్రభుః ॥

తా॥ మన్ను, లోహము, మ్రాను, శిల, గోడపటములు, ప్రతిమ వీనియందే తన్నుఁదెలుపుకొనుట కాపరమాత్మ యుండఁడు.

661 పుట్టినదియు మొదలు పురుషుఁడేకాలంబు, చావమెటిఁగి శుద్ధపశువుఁగాక
ముదిసి యోగికరణి ముదమొప్పఁగావలె, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆరభ్య జన్మనో వేమ! పాపం జ్ఞాత్వా సదా పుమాన్।
అపశు ర్జరయాగ్రస్తో వేమ! యోగీవ సంచరేత్ ॥

తా॥ పుట్టినదిమొదలు మానవుఁడు శుద్ధపశువువలె సంచరింపక పాప పుణ్యములెఱింగి సత్ప్రవర్తనతో మెలఁగుచు వార్ధకమున యోగివలె సంచరింపవలెను. (వి) మృత్యుశ్చ కోఽవాపయశ స్స్వకీయమ్. 2 మూర్ఖోస్తికోఽ? యస్తు వివేకహీనః. 3 విద్యావిహీనః పశురస్తికోఽవా॥

662 జనుఁడు తెలివినొందఁ జంచలింపదు మది, దైవమును దెలిసినఁ దగులుబుద్ధి
తివురుభానుఁజూచి తిమిరంబునిల్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానే ప్రాప్తే స్థిరంచిత్తం జ్ఞాతే దైవే వశా మతిః।
ఉదితం భాస్కరం దృష్ట్వా వేను! తిష్ఠతి కిం తమః? ॥

తా॥ సూర్యోదయమునఁజీకటి తొలంగునట్లు అజ్ఞానము తొలఁగిన మనస్సు చలింపదు. దైవమును దెలిసికొనిన నందుండి బుద్ధియు మఱలదు. (వి) మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే, స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥

663 మనసులోనివాని మానుగాఁజెలిసిన, సర్వజనులు వాని సాధికుఁడ్రు
నీవు నిన్నెఱుంగ నీవెపో శివుఁడన్న, విశ్వదాభిరామ వినురవేమ॥

యస్తు విద్యా చ్చిత్తసంస్థ మూహ స్తం పూజాగినం బుధాఃI
త్వయి జ్ఞాతే త్వయా వేమ ! త్వమేవ భవ ఉచ్యసే ॥

తా॥ అంతఃకరణపారిశుద్ధ్యమునఁ బరమేశ్వరునిఁగాంచిన మహనీయునే ప్రజలు యోగియందురు. ఇంతయేల? నీవు నిన్నుఁ దత్త్వదృష్టితోఁ దెలిసికొనిన నీవే పరమేశ్వరుఁడవుగాఁ జూడఁబడుదువు.

664 ముష్టివేఁపచెట్లు మొదలుగాఁబ్రిజలకుఁ, బరఁగ మూలికలకుఁ బనికివచ్చు
నిర్దయాత్మకుండు నీచుఁ డెందునకగు?, విశ్వదాభిరామ వినురవేమ॥

తపస్వినింబాద్యంఘ్రిపాశ్చ మూలికాకార్యకారిణఃI
ప్రజానాం వేమ ! కిం నీచఃI నిర్దయాత్మోపయుజ్యతే ॥

తా॥ పనికిమాలిన ముష్టి వేప చెట్లులును మూలికలుగా ప్రజల కుపకరించుచున్నవి. కాని దయాశూన్యుఁడు నీచుఁడునగు మానవుఁడు మాత్ర మెందులకును బనికివచ్చుటలేదు.

665 కోపమునను నరకకూపంబుఁజెందును, కోపమునను గుణము కొంచెమగును
కోపమునను బ్రితుకు కొలఁదిపైపోవును, విశ్వదాభిరామ వినురవేమ॥

కృద్ధైతి నారకం కూపం వినశ్యతి గుణఃI కృధా।
కృద్ధైవ వేమ ! సర్వేషాం జీవనం లాఘవం వ్రిజేత్ ॥

తా॥ కోపమున నరకము (కష్టము) నొందును. కోపమున గుణము లాఘవత్వముఁగాంచును. కోపమున జీవితమే పనికిమాలినదగును.

666 చేకొనుచును దనకుఁ జెయిసాగినంతలోఁ, జెడినప్రజల రక్ష సేయలేని
తనదుసాగుచేమి? తనతనువదియేమి?, విశ్వదాభిరామ వినురవేమ॥

యావద్ధస్తఃI పరిసరతి తావద్గ్రహాన్ హతప్రజాఃI
రక్షాం యది న కుర్వీత వేమ ! తస్య జని ర్వృథా ॥

తా॥ తనకుఁ జెయిసాగినంతలో [illegible] నిక తనసాగియున్న దేమి? తనబ్రతుకు పరిస్థితియేమి? [illegible] సమయం సద్ధైవ॥ కిముత్తమం? సహ[illegible] (శం॥ [illegible]

667 మనసునిల్పినట్టి మర్మజ్ఞులగువారు, గరిమ మోక్షపదముఁగన్నవారు
చెట్టుఁబెట్ట ఫలముఁజేకొనఁడా తాను, విశ్వదాభిరామ వినురవేమ॥

యే మనోనిగ్రహాచరణా స్తే హి ముక్తిపథంగతాః।
ఉప్తవంత స్తరుం వేమ! న కిం గృహ్ణంతి తత్ఫలమ్? ॥

తా॥ చెట్టును నాటుకొన్నవాఁడు ఫలిత మనుభవించునట్లు నిశ్చలముగ మనస్సును నిల్పుటకుఁ బ్రయత్నించువాఁడు మోక్షమును బొందును.

668 మంచివారులేరు మహిమీఁదవెదకిన, కష్టులెందరైన గలరు భువిని
పసిడిలేదుకాని పదడెంతలేదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

న సంతి సాధవో భూమౌ బహవ స్సంతి దుర్జనాః।
కాంచనం నాస్తి వేమాత్ర లోపః కిం భస్మనో భవేత్ ॥

తా॥ మట్టి దొరకును. కాని బంగారము దొరకదు. అట్లేమంచివారు దొరకరు. కాని దుర్మార్గుల కేమికొఱత?

669 ఆశ లుడుగఁగాని పాశముక్తుఁడుగాఁడు, ముక్తుఁడైనఁగాని మునియుఁగాఁడు
మునియునైనఁగాని మోహంబు లుడుగవు, విశ్వదాభిరామ వినురవేమ॥

న పాశముక్తో హ్యాశావా నముక్తో న మునిర్భవేత్।
అమునే త్యేమ! మోహా స్తు నాపయాంతి హి సర్వదా ॥

తా॥ ఆశపోయినఁగాని పాశములు వీడవు. పాశములు వీడినఁగాని మునికాఁడు. మునియైనఁగాని మోహజాలము తప్పుకొనదు.

670 దైవమతుల నరులు తమవంటివారని, యరసి గూఢతత్త్వ మరయలేరు
ఇట్లు మాయఁబడిన నెట్లుమర్మమెఱుంగు?, విశ్వదాభిరామ వినురవేమ॥

నరా దైవపరాన్ వేమ! మన్యంతే స్వసమా ఇతి।
గూఢం తత్త్వం న జానంతి మర్మజ్ఞాః కథ మీదృశాః? ॥

తా॥ పామరులు దైవభక్తులనుగూడఁ దమవంటివారేయని వారల యందలి నిగూఢతత్త్వ మరయలేక భావించెదరు. ఇఁక నిట్టి మాయాలంపటులు దైవముయొక్క మర్మము నెట్లుతెలిసికొనఁగలరు?

671 నీవుకలిగియుండు నెలవుఁదెలియువాఁడు,వసుధయందుఁ దోర్పవదలఁడెందు
కాలు కదలనీక గర్భమ్మునందుఁ నినుఁజేరు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! త్వత్స్థానవిన్మర్త్యో మార్గం నోజ్ఝతి సర్వశః ।
అచంచలపదో నూనం స్థానం తవ విశేన్నరః ॥

తా॥ నీతావుఁదెలిసిన జ్ఞాని సన్మార్గము వీడఁజాలఁడు. కాలు కదపకుండ నిశ్చలమనస్కుఁడై నిలిచినచోటుననే నిన్నుఁ జేరఁగలఁడు. (వి)ప్రియోహి జ్ఞానినోఽత్యర్థ మహం న చ మమప్రియః॥ (గీత)

672 నీవునిశ్చయుండ నిఖిలంబు నిలువదు, నిశ్చయుండు నెండనీరువలెను
నీవు నిశ్చయంబు నిఖిలంబు మాయయే, విశ్వదాభిరామ వినురవేమ॥

త్వయి స్థితేఽఖిలం నాస్తి మృగతృష్ణోపమం స్థితౌ ।
త్వమేవ నిశ్చయం వేమ ! నిఖిలం మాయయావృతమ్ ॥

తా॥ నీవు గోచరించిన మిగిలిన దేదియు నుండదు. ఒకవేళనున్నట్లు కనఁబడిన నెండమావులవలె భ్రాంతియే. నీవే నిజము. మిగిలినది మాయ.

673 పికము వనములోన విలసిల్లఁబలికిన, భంగి ప్రాజ్ఞజనులపలుకు గులుకు
కాకికూతఁబోలు కలుషాత్మకచనంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

పరపుష్టో వనే సమ్యక్ సంకూజతి యథా తథా ।
వక్ష్యార్యో వేమ ! ధూర్తస్య వాక్యం కాకరుతోపమమ్ ॥

తా॥ తెలిసినవారిమాటలు ఉద్యానవనములోని కోకిలకూతవలె శ్రావ్యముగనుండుమ. అజ్ఞానులమాటలు కాకుల యఱపునకు సరిపోవును.

674 జ్ఞానులమనియెంచి చపలాత్ములగువారు, తెలివిలేక తమ్ముఁదెలియలేరు
కష్టగహనమందు భ్రష్టులైయుందురు, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానినో వయ మిత్యేవం మత్వా వేమ ! కుబుద్ధయః ।
అనాత్మజ్ఞా భవం త్యజ్ఞాః కష్టే తిష్ఠంతి కాననే ॥

తా॥ చపలులు జ్ఞానశూన్యులై జ్ఞానముకలవారలుగఁదమ్ము భావించి యజ్ఞానకర్మల నొనరించి కష్టము లను ఘోరాటవిలో భ్రష్టులై పడుదురు.

675 పాపపుణ్యములను పసులకాపెఱుఁగునా?, ధరను బరమయోగి యెఱుఁగుఁగాని
లోనిపొందిఱఁగని లోహములు గూర్చునా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేత్తి యోగీ పాపపుణ్యం కిం వేత్తి పశుపాలకః? ।
అంతర్యోగం ప్రాప్య వేమ ! లోహసంగ్రథనం కురు ॥

తా॥ పరమయోగిపుంగవునకుఁ బాపపుణ్యములవిషయము బోధపడును. కాని యజ్ఞానియగు పశువులకాపరి కెట్లావిషయము బోధపడఁగలదు? పరిశుద్ధాంతఃకరణమున వినఁబడు నంతర్వాణీచోదక సంజ్ఞల గ్రహించియైన సామగ్రి సమకూర్చుకొనుము. (వి) సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః॥ (కాళిదాసు)

676 పెద్దలవచనములు పేర్మితోఁదావిని, అటులనడువబోవ ననువుపడదు
పులినిఁజూచి నక్క- పూతపూసినయట్లై, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! శ్రుత్వా మహాద్వాక్యం తథా కర్తుం న శక్యతే।
కుర్యాచ్చే ద్వ్యాఘ్ర మన్వీక్ష్య లిప్తజంబుకవ ద్భవేత్॥

తా॥ పెద్దలవచనములు విని యట్లు తామును నడువఁబూనుకొనుట సాధ్యముకానిపని. పులినిఁ జూచి నక్క- వాతలు పెట్టుకొన్నట్లే.

677 బుద్ధియుతునకేల పాషఁగనిసఖ్యంబు?, కార్యవాదికేల? కడుఁజలంబు
కుత్సితునకునేల గురుదేవతాభక్తి?, విశ్వదాభిరామ వినురవేమ॥

కిమసంబద్ధసఖ్యేన పుంసో వేమేహ ధీమతః।
కార్యార్థినఃకిం హ తేన? దైవభక్త్యా ఖలస్య కిమ్?॥

తా॥ బుద్ధివంతునకు దుష్టునితో సరిపడనిస్నేహమెందులకు? కార్యసాధకునకుఁ బట్టుదలతోఁ బ్రయోజనమేమి? కుత్సితునకు గురుభక్తితోను దైవభక్తితోను సంబంధ ముండునా? (వి) నస్థాతవ్యం నగంతవ్యం దుర్జనేన సమం క్వచిత్॥ (పంచతంత్రం)

678 ఎల్లి నేఁడు మతియు నెల్లుండియైనను, మనసునిల్వువాఁడు మంచివాఁడు
శివుఁడుభర్త కర్తచింతింపఁ దానయా, విశ్వదాభిరామ వినురవేమ॥

అద్య వా శ్వఃపరశ్వో వా శివార్పితమనా స్సుధీః।
శివోభర్తా భవేద్వేమ! స్వయం కర్తా హి మానవః॥

తా॥ ఈనాఁడు రేపు ఎల్లుండి ఎప్పుడైనను మనస్సు నిలుపువాఁడు మంచివాఁడు. కర్మఁకుఁ దానుకర్త. పోషించుటకు భగవంతుఁడుభర్త.

679 ఏమిగొంచువచ్చె నేమిదాఁగొనిపోవు, పుట్టువేళ నరుఁడు గిట్టువేళ
ధనము లెచటికేగుఁ దానేగు నెచటికి?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆజగామ కి మానీయ? కిం గృహ్ణాన్ వేమ! గచ్ఛతి?।
జననే మరణే గచ్ఛేత్ కుతో విత్తం? కుత స్స్వయమ్? ॥

తా॥ మానవుఁడు పుట్టినపుడు తెచ్చినదేమి? చచ్చునపుడు గొనిపోవున దేమి? ధన మెచటికిఁబోవునో! తానెచటికిఁ బోవునో!

680 కడుపులోనిరోత కడునోటియెంగిలిఁ, గడుగవశమె బ్రహ్మకొడుకునకైన?
సత్యమున్నఁ గొంత జగతిపై సిద్ధించు, విశ్వదాభిరామ వినురవేమ॥

వక్త్రోచ్ఛిష్టం కుక్షిమలం న శుద్ధ్యే ద్బ్రహ్మజేన వా।
యద్యస్తి సూన్నృతం కించిత్ వేమ! సిద్ధ్యతి తద్భువి ॥

తా॥ కడుపులోని కళ్మలము నోటియందలి యెంగిలి శుభ్రపరచు కొనుటకు నాబ్రహ్మకొడుకునకైన శక్యమా? సత్యవాక్కు కలిగిన నోరు, కోరికలు మంచివైనఁ గడుపు, శుభ్రపరచుకొన్న ట్లగును.

681 ఆశఁ గోసివేసి యనలంబుఁజల్లార్చి, గోచి బిగియఁగట్టి కోప మణఁచి
ఆశవిడిచెనేని నతఁడు దా యోగిరా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఛిన్నాశో వేమ! శాంతాగ్ని ర్బద్ధకోపిన ఏవ చ।
నిరాశీ రుచ్ఛిత్రక్రోధః పుమాన్ యోగీతి కథ్యతే ॥

తా॥ ఆశాపాశములఁద్రెంచి ఆవేశమడచుకొని కామమునకుఁ జిక్కక కోపమురానీక కోరికల నంతరింపఁజేసిన నతఁడే నిజమగుయోగి. (వి) పాశోహికో? యో మమతాభిమానః 2 సంసారమూలం చ కిమస్తి? చింతా॥ (శం॥మణి) శక్నోతీ హైవ యస్సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్, కామక్రోధోద్భవం వేగం స యుక్త స్సుఖ నరః॥

682 గుణవిహీనజనుని గుణమెంచఁగానేల?,బుద్ధిలేనివాని పూజయేమి?
మనములేనివాని మంత్రింబులేమయా, విశ్వదాభిరామ వినురవేమ॥

జనస్య గుణహీనస్య గుణానాం గణనేన కిమ్?।
నిర్బుద్ధేః పూజయా కిం వా మంత్రైః కిం వేమ! దుర్మతేః ॥

తా॥ గుణవిహీనునిపనుల నెంచుటయెందులకు? బుద్ధిలేనివాని పూజ లేల? నిశ్చలమనస్కుఁడుకానివాని మంత్రముల పటుత్వమేమి?

683 ధర్మసత్యములను దప్పక చేయని, కర్మజీవి మేలుఁగానలేఁడు
నిర్మలహృదయుండు నీరూపమున నుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

ధర్మసత్యపథాలంబీ యో నరో న ప్రవర్తతే।
నాప్నోతి స శుభం వేమ! సాధుచిత్తో భవత్సమః॥

తా॥ ధర్మముగా నడువక సత్యము పలుకక సంచరించు కర్మజీవి మేలును గాంచలేఁడు. హృదయనైర్మల్యము కలవాఁడుమాత్రమే నీ రూపమున సాక్షాత్కరించును.

684 చచ్చువారలెవరో చావనివారేరో, చచ్చిబ్రతికియుండు జనములెవరో
విచ్చలవిడిగాను వివరించి చూడరా, విశ్వదాభిరామ వినురవేమ॥

గతాసవో వేమ! యే స్యుః యే స్యు రమృతాజనాః।
మృతజీవా జనా యే స్యుః తాం స్తాన్ సమ్య గ్విమర్శయ॥

తా॥ మృతులెవరో అమరులెవరో మృతజీవులెవరో జీవన్మృతులెవరో స్వేచ్ఛగా విమర్శించి యాలోచించు. నీకేబోధపడును. (బి)జాతోహి కో? యస్య పున ర్న జన్మ, కోవాఽమృతో? యస్య పున ర్న మృత్యుః॥

685 చిత్తశుద్ధిగలయోగి శివునివలెనెయుండు, మిక్కిలియోగియుండు మిడుతవలెను
నిత్యుఁడైనయోగి నీవలెనుండురా, విశ్వదాభిరామ వినురవేమ॥

శివోపమ స్సాధుచిత్తో మశకో పమ।
నిశ్చయాత్మా మహాయోగీ వేమ! సూనం భవత్సమః॥

తా॥ నిశ్చలచిత్తుఁడు సాక్షాత్తు పరమేశ్వరుఁడే. టక్కరియోగి మాత్రము తుచ్ఛుఁడగు. (మిడుత) శాశ్వతుఁడగుయోగి పరమాత్మ స్వరూపుఁడే. (వి)ఆత్మోపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున!, సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః॥ గీత॥

686 ఓగుబాగెఱుఁగని యుత్తమూఢజనంబు, లిల సుధీజనముల నెంచుచెల్లి
కుక్కసింగముఁ గనుఁగొని మెత్తిగిన రీతి , విశ్వదాభిరామ వినురవేమ॥

యుక్తాయుక్తానభిజ్ఞో హి వేమ! మూఢజన స్తథా।
సాధునిందాం కరోతి శ్వా మృగేంద్రం భషతే యథా॥

తా॥ మంచియుఁజెడ్డయు నెఱుఁగని పరమమూర్ఖులు పెద్దలనిందించుట సింహమునుజూచి కుక్కలు మొఱిగినట్లే.

687 నేరనిజనులకును నేర్పి నేరము లెల్లఁ, జక్కఁజేతు రరయ సాధుజనులు
ఒప్పె దుర్జనములు తప్పుగ నెంతురు, విశ్వదాభిరామ వినురవేమ॥

కుశలా న్కుర్వతే వేమ ! సాధవోఽకుశలాఽ జనాన్।
న తథా దుర్జనా దోషా నారోపంతి గుణేష్వపి ॥

తా॥ సత్పురుషులు తెలియనివారితప్పులఁ దెలియఁజెప్పి సరిజేసి సరిపుచ్చుకొందురు. దుష్టులు ఒప్పులనే తప్పులుగనెంచి హేళనఁజేయుదురు.

688 పలుగువానికేల పరసమృద్ధిదలంప?, పలుగువానికేల భక్తిపథము?
పలుగువానికేల పరమార్థతత్త్వంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం ? ధూర్తస్య పరర్ద్ధ్యా స్యా ద్భక్తి మార్గేణ వా పి కిమ్?
వేమ ! కిం పరమార్థస్య తత్త్వేనేహ మనాగపి ॥

తా॥ దుర్మార్గునకుఁ బరసమృద్ధితోను భక్తిమార్గముతోను పరమార్థతత్త్వముతోను సంబంధముండునా? (వి) పరోపకారఃస్వార్థాయ పాపాయ పరపీడనమ్. (భర్తృ)

689 ఉచితవంతుఁడైన నుద్యోగపరుఁడౌచు, సాగిపాటియున్న సమయమున
పరుల కుపకరించి పరఁగరక్షించును, విశ్వదాభిరామ వినురవేమ॥

ఔచిత్యవా న్సరో నిత్య ముద్యోగినస్ సమర్థతఃl
వేమాన్యేభ్య శ్శక్తి కాలే చోపకృత్యేహ రక్షతి ॥

తా॥ యుక్తాయుక్తవివేచనకల మహనీయుఁడు తగిసపద్ధతి కలవాఁడై సాగిపాటియున్నసమయమున దీసుల రక్షించుచుఁ బరోపకారియగును.

690 బంగరుఁబొడఁగన్న భూములఁబొడఁగన్నఁ, జిత్తమునను జింతఁ జేయఁడేని
వాఁడె పరమయోగి వర్ణింప జగమందు, విశ్వదాభిరామ వినురవేమ॥

కాంతాం చ కనకం వేమ ! సంవీక్ష్య హృదియో నరఃl
మోహం నాప్నోతి లోకేఽస్మిన్ స యోగీ పరమో మతఃll

తా॥ బంగారముఁజూచిన భూములనుజూచిన మనస్సున నెవఁడు భ్రాంతిఁ జెందఁడో వాఁడే నిజమగు పరమయోగిపుంగవుఁడు.(వి) విశ్వాసపాత్రం న

కిమస్తి? నారీ।। నారీస్తనభరనాభీదేశం దృష్ట్వా మాగా మోహావేశమ్, అర్థ మనర్థం భావయ నిత్యం నాస్తితత స్సుఖలేశ స్సత్యమ్॥(భజగోవిందమ్)

691 కండకావరమునఁ గానఁడుమరణంబుఁ, దనుమదమునఁ గనఁడు తత్త్వమిట్లు
భోగవాంఛచేతఁ బుణ్యంబుఁగానఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉద్ధత్యా నేకతే మృత్యుం తత్త్వం తనుమదేన చ।
భోగవాంఛాసమాక్షిప్తః పుణ్యం వేమ! న పశ్యతి॥

తా॥ కండకావరమున మరణమును, శారీరికమదమునఁ బరమార్థతత్త్వ మును,భోగవాంఛలచేఁ బుణ్యమును, మానవుఁడు గాంచలేకున్నాఁడు.

692 పెట్టినంతఫలము పెక్కండ్ర కపకృతిఁ, జేయకున్నఁ దాను జెఱుపకున్నఁ
బెండ్లిఁజేయునట్టి పెద్దఫలంబురా, విశ్వదాభిరామ వినురవేమ॥

న బాధతే యది బహూం స్తస్య దానఫలం భవేత్।
న భవేద్యది తన్నాశీ వేమై త్యుద్వాహకృత్ఫలమ్॥

తా॥ ఇతరుల కపకారముచేయకున్నఁ బెక్కండ్రకుఁబెట్టినంతఫలము. తానెవరినిఁబాడుచేయకున్నఁ బేదవానికిఁ బెండ్లిచేసినంత పెద్దఫలము.

693 మేకఁజంకఁబెట్టి మెలఁగుచుమందలో, బ్రబమసివెదకు గొల్లపగిది హృదిని
దైవమొఱుఁగక పరదైవతములఁదల్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

మేషం స్వకక్షే నిక్షిప్య గోపోఽన్విష్యాత్ యథా వ్రజే।
తథా హృత్స్థం వేమ! దైవం త్యక్త్వాన్యత్ర భజే జ్జడః॥

తా॥ హృదయమందున్న పరమాత్మ నెఱుఁగక కల్పితేతరదైవముల కొఱకు గాలించువాఁడు మేకను జంకఁబెట్టుకొని మందయంతయు నా మేక కొఱకే మతిపోయి వెదకిన గొల్లమాదిరి సుమా.

694 వెట్టిపట్టువాని వినయంబు లధికముల్, చెడ్డముండ మునుఁగుచెలఁగిపెట్టు
చెడిపెకొడుకు మిగులఁజేయు నాచారంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉన్మత్త స్యాతివినయాఃసావలుంఠా చ పుంశ్చలీ।
కాలశ్చేయో వేమ। సమ్య గాచారం కురుతే సదా॥

తా॥ వెట్టివాఁడుఁ ద్రాగినవాఁడును నధికమగువినయముఁ జూపింతురు. (అతివినయం ధూర్తలక్షణమ్) చెడిపోయిన రండ ఘోషా (ముసుగు)

ధరించును. చెడిపోయినదాని కొడుకు (పాతఅంకు బయల్పడకుండ) ఎక్కువయాచారములఁ గనబరచును.

695 నొసలుబత్తుఁడొచు నోరు తోడేలొచు, మనసు భూతమువలె మలయుఁగాను
శివునిఁగంటినన్న సిగ్గెట్లుకాదొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

భక్తఃఫాలేవృకో వక్త్రే భూతం చిత్తే చ యోభవేత్।
దృష్టం బ్రహ్మేతి తస్యోక్తిఃవేమ! లజ్జాకరా నకిమ్?॥

తా॥ నొసలు భక్తుఁడా? నోరు తోడేలా? మనస్సు లొంగుబాటులేని పెనుభూతమా? ఇట్టివాఁడు నేను భగవంతునిఁ జూచితినని చెప్పుటకేల సిగ్గుపడఁడో! చెప్పినను వినువార లెట్లు నమ్ముదురో తెలియకున్నది.

696 భూతిదేహమందుఁ బూసిననాయెనా?, నిష్ఠ శివునియందు నిలుపవలయుఁ
గాక భస్మమందు గాడిద దొర్లదా, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం దేహలిప్తయా భూత్యా? కుర్యాన్నిష్ఠాం సదాశివే।
అనారతం ఖరో వేమ! కిం భస్మని న లుంఠతి?॥

తా॥ శివభక్తునిలక్షణము శరీరమున బూడిదఁ బులుముకొనుట కాదు. శివునియందు నిష్ఠఁగలిగి యుండవలెను. శివభక్తి లేని బూడిదపూతవలనఁ బ్రయోజనమేమి? గాడిద బూడిదలో దొర్లదా?

697 ఆకులెల్లఁదిన్న మేఁకపోతులక్కుఁ, గాకపోయెనయ్య కాయసిద్ధి
లోకులెల్ల వెట్టిపోకిర్లఁ బోదురు, విశ్వదాభిరామ వినురవేమ॥

మేషాఃపర్ణాశిన స్తేషాం కాయసిద్ధి ర్న సిద్ధ్యతి।
లోకా స్సర్వే తథా వేమ! కుర్వం త్యున్మత్తచేష్టితమ్॥

తా॥ లోకులు పెక్కు వెట్టిపోకిర్లఁ బోవుదురు. కాయసిద్ధికి నాకలలములఁ దిందురు. అంతమాత్రముచేఁ గాయసిద్ధికలుగునా? ఆకులు నలములు తిను మేకపోతులకుఁ గాయసిద్ధికలుగుచున్నదా?

698 బోడితలల జడల బూడిదపూతల, భాషణాసనముల వేషములను
యోగికాడు లోక భాగుఁగాకుండిన, విశ్వదాభిరామ వినురవేమ॥

జటాభి ర్వేషై! ముండైశ్చ భస్మలేపై శ్చ సర్వశఃా
భాషణాసనవేషై శ్చ న యోగీ హ్యజితేంద్రియఃా॥

తా॥ లోన నంతఃకరణశుద్ధిలేకున్న బోడితలలలు జడలు బూడిదపూతలు వేదాంతపారిభాషికపదములు ఆసనములు ఇట్టివేషముల యోగి కానేరడు. లోనబాగుపడిననే యోగి. (వి) స్థైర్యం యోగమహోత్సవేఽపిచ యది స్త్రైలోక్యరాజ్యేన కిమ్? (భర్తృ)

699 వేషభాషలెఱిగి కాషాయవస్త్రముల్, బోడిసెత్తికలిగి పాఱుచుండు
తలలు బోడులైనఁ దలఁపులు బోడులా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమేహ ముండితం శీర్షం వేషభాషా దధ త్యహో!।
యది ముండాని శీర్షాణి సంకల్పాచ్చాపి కిం తథా ?॥

తా॥ వేషము భాష కాషాయవస్త్రములు బోడిసెత్తి కలిగియున్నంత మాత్రమునఁ గోరికలు చావవు. తలలు బోడులైనంత మాత్రమునఁ దలఁపులు బోడులుకావు.

700 కాలుసేయివంచి గాలినిండుగఁజేర్చి, నేలవాలి మతియు నిలిచిచేయు
నాసనములఖవిద్య లభ్యాసవిద్యలు, విశ్వదాభిరామ వినురవేమ॥

నమయిత్వా పాణిపాదం వాయుపూర్ణ ఃపతన్ స్థితఃి।
వేమాసనాద్యా స్సున్య ర్విద్యా అభ్యాసేన కృతా భువి॥

తా॥ కాళ్లువంచి చేతులువంచి గాలిపూరించి నేలమీదపండుకొని కొన్ని, నిలిచికొన్ని, చేయు ఆసనములు వేయుట మొదలగు పను లభ్యాసవిద్యలుకాని యంతమాత్రమున హృదయపారిశుద్ధ్య మేర్పడదు.

701 కావిపంచెఁగట్టి కడుయోగివలెనుండి, వెలికిఁగోర్కెలెల్ల విడిచిపెట్టి
తొడరి తిరుగువాఁడు దొంగసన్యాసయా, విశ్వదాభిరామ వినురవేమ॥

కాషాయధారీ యోగీవ స్థితఃి కామాన్ ముహు ర్బహిఃి।
విక్షిప్య వర్తతే వేమ! య స్స మాయీ ముని ర్ధ్రువమ్॥

తా॥ మహాయోగివలె కాషాయవస్త్రములు ధరించి బాహ్యప్రపంచము పైకిఁ గోరికల విజృంభింపఁజేసి యాడంబరముగ సంచరించువాఁడు దొంగ సన్యాసికాని మంచి సన్యాసికాఁడు.

702 కలియుగమునఁబుట్టి కడతేరఁగాలేక, ఒడలు బడలఁజేసి యుగ్రతపము
దామఁజేసి యేమి తత్త్వంబుఁ గందురో!, విశ్వదాభిరామ వినురవేమ॥

జాతాః కలా వనుత్తీర్ణా శ్శాంతదేహాః ఘనం తపః ।
కుర్వంతి కిం ఫలం తేన? కిం తత్త్వం వేమ! వేద్యతే? ॥

తా॥ "కలౌ సంకీర్తనాన్ముక్తిః" అన్నట్లు కలియుగమున జనించి సూక్ష్మముగ మోక్షమును బొందలేక శరీరమును శుష్కింపఁజేసి సృష్టి తత్త్వముఁ దెలియలేక ఘోరతపస్సుఁజేయుటయు నిష్ఫలమే.

708 ఇల్లు నాలు విడిచి యినుపకచ్చలుఁగట్టి, వంటకంబు నీరు వాంఛ లుడిగి
ఒంటినున్నయంత నొరుగునా తత్త్వంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

గృహాన్ దారాన్ పరిత్యజ్య విహాయాన్నాదికే స్పృహామ్।
ఏకాకీ బద్ధకౌపీనస్తత్త్వం వేమ! లభేత కిమ్? ॥

తా॥ ఇల్లును ఇల్లాలిని విడిచి లోపలికామమును జంపలేక పైకి మాత్రము ఇనుప లంగోటీలు బిగించి యేకాంతమున నున్నంత మాత్రమునఁ బరమార్థతత్త్వము బోధపడదు (వి) సకర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే,స చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి।

704 జీవలింగపూజఁ జేసినవారికి, శిలలరూపమందుఁ జింతయున్నె?
చెలఁగి మధువుఁగ్రోలఁ జేదు రుచించునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కురూపాణస్య ప్రాణిపూజాం చింతా స్యాల్కిం శిలాదిషు? ।
ఆస్వాదితే మధురసే తిక్తః కిం వేమ! రోచతే? ॥

తా॥ తీయనితేనెతాగిననోటికి చేదురుచించునా? అట్లే జీవలింగపూజ (మహనీయులపూజ) చేసెడివారికి శిలారూపముల బుద్ధి పుట్టునా?

705 రాతిపరితిమఁదెచ్చి రాజసంబుననుంచి, పూజఁజేయు నరుఁడు బుద్ధిమాని
భావమందుఁ బరము భావింప నేరఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

బుద్ధిహీనో రణే పృత్వ్యా చానీయోపలవిగ్రహమ్ ।
పూజతే వేమ! భావే స్థే పరం జ్ఞాతుం న పారయేత్ ॥

తా॥అజ్ఞాని తెలివితక్కువచే రాతిబొమ్మను దెచ్చి రాజసముతోడానిఁ బూజించును. అంతియ కాని హృదయమునసున్న పరమాత్మను దెలియఁడు.

706 వేదవిద్యలెల్ల వేశ్యలవంటిని, బ్రమలఁబెట్టి తేటపడఁగనీవు
గుప్తవిద్యయొకటె కులకాంతవంటిది, విశ్వదాభిరామ వినురవేమ॥

వేశ్యాతుల్యా వేదవిద్యాఃకుర్వంతి భ్రాంతి మస్ఫుటాఃl
ఏకైవ గుప్తవిద్యా స్యాత్ వేమ! తుల్యా కులస్త్రియాll

తా॥ వేదవిద్యలు భ్రమలఁబెట్టి వేశ్యలవలె యదార్థము బోధపడనీయవు. రహస్యమగు బ్రహ్మవిద్యయే కులకాంతవలెఁ దన్నుఁదరింపజేయును.

707 వ్రతములెన్నియైన వట్టిచిక్కులెకాని, ఆత్మచిక్కుఁ గాన నలవికావు
ఆత్మచిక్కుఁబాపు నతఁడెపో ఘనయోగి, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వవ్రతాని వేమేహ కాయక్లేశకరాణ్యహో!l
న దర్శయం త్యాత్మతత్త్వం మహోద్యోగ్యాత్మతత్త్వవిత్ll

తా॥ ఎన్నివ్రతములైనను జీవికి మఱింత చిక్కులు కల్పించునవే కాని పరమాత్మను దెలిసికొనునీయని చిక్కును దొలఁగింపనేరవు. అట్టి యాత్మచిక్కు తొలఁగినవాఁడే పరమయోగి.

708 నల్లబూడితలలుఁ దెల్లనిగొంగళ్ళు, ఒడలబూదిభూత లొంటినున్న
ఇట్టివేషములిఁక బొట్టపోసమెసుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

సమ్యగ్భండితవస్త్రాణి కంబళాని సితాని చ।
భస్మలేపా స్తనౌ వేమ! తాదృగ్వేషాశ్చ కుత్రయేll

తా॥ నున్ననిబూడితలలు తెల్లనిగొంగళ్లు శరీరమున బూడిదపూతలు ఇట్టి శరీరవేషధారణ బొట్టపోసమేకాని ఆత్మజ్ఞానమునకుఁగాదు.

709 పుస్తకములు జడలుఁ బులితోలు చెప్పంబుఁ గక్షపాలములుఁ బదిలక్షలైన
మోతచేలెకాని మోక్షంబులేదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

గ్రంథా బటూకకటిపట్టలా వేత్రం చ వ్యాఘ్రచర్మ చ।
భారాయ కేవలం వేమ! మోక్షో నాస్తి తతఃkhలుll

తా॥ పుస్తకములు జడలు పులితోళ్లు చెప్పములు కక్షపాలలు బట్టివి పదిలపఱులు ధరించినను మోతచేలెకాని మోక్షము కలుగనేరదు.

710 ఆసనములఁబన్ని యంగంబు బిగియించి, ఒడలువిఱుచుకొనెడు యోగమెల్ల
జెట్టిసాముకన్నఁ బెంతాకు తప్పువ, విశ్వదాభిరామ వినురవేమ॥

కృతాసనఃపీడతాంగఃయోగాభ్యాసీ సమత్తనుఃl
కించిద్వ్యాయామకృన్మల్లాత్ వేమ! న్యూనత్వ మాప్నుయాత్ll

715 తాను విమలుఁడైనఁ దనగుణమంతయు, శివునికీనిగురువు చెడ్డగురువు
గుర్రిడిగుఱ్ఱమెక్కి గుడితిరిగినటులౌ, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్మలోఽప్యాత్మనో వేమ! గుణం దేవాయ యో గురుః।
న దదాతి స దుర్మేధా అంధాశ్వారూఢవ ద్భవేత్ ॥

తా॥ విమలుఁడగు సద్గురువు తనసద్గుణము భగవదర్పిత మొనరించును. అసద్గురువట్లు గావింపనేరఁడు. అట్టివాఁడు గ్రుడ్డిగుఱ్ఱమునెక్కి గానుగెద్దువలె నక్కడనే గుడి తిరిగి నట్లౌను. గమ్యస్థానముఁ జేరలేఁడు.

716 జారపురుషమీఁద సద్భక్తి సలుపుచుఁ, బతికి నిచ్చలంబు ఐనపురుషంగి
పరముకొఱకు యోగి పాటించు దేహంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

పుంశ్చలీ వేమ! కుర్వంతీ జారే రక్తిం స్వభర్తరి।
ముఖప్రీతిం యథా కుర్యాత్ ముక్త్యై దేహే తథా యతిః॥

తా॥ జారిణి జారపురుషునిపై లక్ష్యముంచి భర్తను దాత్కాలికపు టిచ్చకములఁదృప్తిపరచుచుండును. అట్లే యోగిపుంగవుఁడు పరమాత్మపై లక్ష్యముంచి తాత్కాలికమైనదిగా దేహమును బాటించుచుండును.

717 తనువులోని జీవతత్త్వమెఱుంగక, చేలు కలదటంచు చెప్పఁనేల?
భానుఁడుండ దివ్వెఁ బట్టిచూచినట్లౌ, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆత్మతత్త్వం పరిజ్ఞాతుం యోఽన్యత్ర మృగయేత్ ప్రభుమ్ ।
అస్తి సూర్యస్యమండలే కిం ఖద్యోతస్య దీపనే ॥

తా॥ సూర్యుఁడుండ దీపముచే పరమాత్మ యుండియుఁ దెలియఁజాలని శరీరమందలి జీవతత్త్వమును దెలిసికొనఁ బాలు పేరు పెదకుటయు నంతయవివేకమే.

718 చచ్చువారినిఁగని చావు నిశ్చయమని, తత్త్వమెల్ల నాత్మఁదలఁచి తెలివి
నదురుబెదురులేక యడరిన భక్తుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

మ్రియమాణాన్ నరాన్ దృష్ట్వా ధ్రువో మృత్యు రితి స్మరన్।
జ్ఞాత్వా వేమాత్మనస్తత్త్వం భక్తోస్యా దకుతోభయః ॥

తా॥ చచ్చువారినిఁజూచి తనకుఁగూడ చావు నిశ్చయమని తనయందే తత్త్వము (యథార్థస్థితి) తెలిసికొని యట్టి యాత్మజ్ఞానముచే నదురుబెదురు లేక ధీరుఁడై సంచరించెడివాఁడే భక్తుఁడుసుమా.

15 తాను విమలుఁడైనఁ దనగుణమంతయు, శివునికీనిగురువు చెడ్డగురువు
గుడ్డిగుఱ్ఱమెక్కి గుడితిరిగినటులౌ, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్మలోఽప్యాత్మనో వేమ! గుణం దేవాయ యో గురుః।
న దదాతి స దుర్మేధా అంధాశ్వారూఢవ ద్భవేత్ ॥

తా॥ విమలుఁడగు సద్గురువు తనసద్గుణము భగవదర్పిత మొసరించును. అసద్గురువట్లు గావింపనేరఁడు. అట్టివాఁడు గ్రుడ్డిగుఱ్ఱమునెక్కి గానుగెద్దువలె నక్కడనే గుడి తిరిగి నట్లౌను. గమ్యస్థానముఁ జేరలేఁడు.

16 జారపురుషుమీఁద సద్భక్తి సలుపుచుఁ, బతికి నిచ్చకంబుఁ బఱపుభంగి
పరముకొఱకు యోగి పాటించు దేహంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

పుంశ్చలీ వేమ! కుర్వంతీ జారే రక్తిం స్వభర్తరి।
ముఖప్రీతిం యథా కుర్యాత్ ముక్త్యై దేహే తథా యతిః॥

తా॥ జారిణి జారపురుషునిపై లక్ష్యముంచి భర్తను దాత్కాలికపు టిచ్చకములఁబఱ్ఱి పరచుచుండునుగ. అట్లే యోగి సంగపుఁడు పరమాత్మపై లక్ష్యముంచి తాత్కాలికమైనటిగా దేహమును పాటించుచుండును.

17 తనువులోని జీవత్వమెంతుంకక, పరమాత్మ కాదనేల?
భానుఁడుండఁ గాక్షి బ్రతికెడి కాన్పించి భ్రాంతి బిగువవేమ॥

[illegible]

తా॥ సూర్యుఁడుండఁ బోవఁబడు [illegible] జీవత్వమును పొలసిపోనఁ జాలఁ [illegible] యనుటయు నంటి యవివేకమే.

18 చచ్చువానినిఁగని చావు నిశ్చయమన్న, చచ్చి మ్రొక్కి వాఁడలఁచి తెలివి
నదురుబెదురులేక యడరిన భక్తుఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

మ్రియమాణానే నరాన్ వీక్ష్య ధ్రువో మృత్యు రితి స్మరన్।
జ్ఞాత్వా వేమాత్మనస్తత్త్వం భక్తోఽస్యా దకుతోభయః ॥

తా॥ చచ్చువారినిఁజూచి తనకుఁగూడ చావు నిశ్చయమని తనయందే తత్త్వము (యథార్థస్థితి) తెలిసికొని యట్టి యాత్మజ్ఞానముచే నదురుబెదురు లేక ధీరుఁడై సంచరించెడివాఁడే భక్తుఁడనుమా.

719 బొమ్మలాటవాఁడు బొమ్మలనాడించు, భువిని జనులుచూడఁ బొలుపుమీఱ
తానుమెఱుగియుండి దైవమాడించురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! పాంచాలికాజీవీ క్రీడాం పాంచాలికాగతైః।
కారయిష్యతి దైవం చ కుర్యా త్ప్రచ్ఛన్నత స్తథా॥

తా॥ బొమ్మలాటవాఁడు తాను బొమ్మవెనుకనుండి బొమ్మను దెరపై నాడించునట్లు మనవెనుక భగవంతుఁడుండి మనల నాడించును.

720 వాక్కుశుద్ధిలేనివాఁడు చండాలుండు, పేర్మిమశుద్ధిలేక పెట్టుపెట్లు?
నోసలు భక్తుఁడైన నోరు తోడేలయా, విశ్వదాభిరామ వినురవేమ॥

యస్య నాస్తి వచశ్శుద్ధి శ్చండాలఃఖలు వేమ! సఃఁ।
దానేన కిం ఫినా ప్రేష్ణూ? ఫాలే భక్తో ముఖే వృకఃఁ॥

తా॥ నొసలు భక్తుఁడుగ నోరు తోడేలుగ నుండువాఁడు భక్తుఁడుకాఁడు పరిశుద్ధప్రేమలేనివాఁడు పెట్టువాఁడునుగాఁడు. అట్లే వాక్కుశుద్ధిలేని వాఁడు జ్ఞానియునుగాఁడు. (చండాలుఁడు)

721 తోలుకడుపులోన దొడ్డవాఁడుండంగ, రాతిగుళ్లలోన రాశిఁబోయ
రాయిదేవుఁడైన రాసులు మ్రింగఁడా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పరమే చర్మకుటిస్థే రాశిం దృషది కుర్వతే।
యది దేవ శ్శిలై వస్యాత్ రాశిం నాశ్నాతి వేమ! కిమ్?॥

తా॥ తోలుకడుపులో దొడ్డవాఁడగు పరమేశ్వరుఁడుండ రాతిగుడిలో నన్నపురాశిఁ బోయుదురు. అచ్చటి శిల దానిని మ్రింగునా?

722 నేరనన్నవాఁడు నెరజాణ మహిలోన, నేర్తునన్నవాఁడు నేరఁడెపుడు
చూడనన్నవాఁడె యుత్తమోత్తముఁడెందు, విశ్వదాభిరామ వినురవేమ॥

యో వేమాశక్త మాత్మానం బ్రూతే కోవిద ఏవ సఃఁ।
న తథాన్య ఉదాసీనో భవే త్సర్వోత్తమోత్తమఃఁ॥

తా॥ తెలిసియుఁ దెలియదనువాఁడే నేర్పరి. కాని యన్నియు నాకే తెలియునను వాఁడుమాత్రము తెలిసినవాఁడు కానేరఁడు. తెలిసియు నూరకుండువాఁడే యుత్తమోత్తముఁడు.

723 మానినీనునోజమందిరానందైక, లోలుఁ డొల్లఁ డూర్ధ్వలోకసుఖము
మూలవాడకుక్క మజ్జ యన్న మెఱుఁగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నేచ్ఛే ద్వేమాంగనానంగగేహానందైకలంపటః ।
ఊర్ధ్వలోకం కథం శ్వాఽన్నం వేత్తి ? చండాలవాటగః ॥

తా॥ మాలపల్లెలో మాంసము మరిగినకుక్క యన్న మెఱుఁగనట్లు స్త్రీ మర్మావయవసుఖము మరిగిన పామరుఁడు బ్రహ్మలోకసుఖ మెఱుంగఁ జాలఁడు. (వి) కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు॥

724 ఎంతభూమిఁదిరిగి యేపాటుఁబడుచున్న, నంటనీకి పాప్తి వెంటఁదిరుగు
భూమిక్రొత్తదైన భుక్తులుక్రొత్తలా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాటిత్వా సర్వభూమిం యతతోఽపి నరస్య చ ।
ఫలం ప్రాప్త్యనుసారం భూఃనవాప్యేవం న భుక్త్యయః ॥

తా॥ ఎక్కడెక్కడతిరిగి యే పాట్లుపడినను దనకెంతప్రాప్తియో యంతయే లభించును. ప్రదేశము పని వేఱయినమాత్రమునఁ బ్రాప్తికి మార్పురాదు (వి) కూపే పశ్య పయోనిధావపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్॥ (భర్తృ)అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్, జ్ఞానోదయాత్ పురారబ్ధం కర్మ జ్ఞానా న్న నశ్యతి. అదత్త్వా స్వఫలం లక్ష్య ముద్దిశ్యోత్సృష్టబాణవత్. వ్యాఘ్రబుద్ధ్యా వినిర్ముక్తో బాణః పశ్చాత్తు గోమతౌ, న తిష్ఠతి ఛినత్త్యేవ లక్ష్యం వేగేన నిర్భరమ్.

725 మనసు నిల్పలేని మాయవిరక్తులు, మనసుపడుదు రొక్కమగువమీఁద
ఇట్టివ్యర్థజన్మ మిబ్రితుకేటికి?, విశ్వదాభిరామ వినురవేమ॥

ధృత్వా కపటవైరాగ్య మసంయతమనా నరః ।
వేమ ! కాంక్షతి తన్వంగీం వృథేదృగ్జన్మ జీవితమ్ ॥

తా॥ మనసు నిల్పలేని మాయవిరాగులు మగువనుజూచినంతన మక్కువఁ గనపరతురు. అట్టి వ్యర్థజన్ముల బ్రతుకులేటికి? (వి) కోవా మహోంధో? మదనాతురో యః. 2 శూరాన్మహాశూరతమోస్తి కోవా? మనోజబాణైః వ్యథితో న యస్తు. 3ప్రాజ్ఞోథ ధీరశ్చ సమస్తు కోవా? ప్రాప్తో న మోహం లలనాకటాక్షైః॥

726 కాశినీళ్ళుమోసి కాళ్ళుమొగమువాచి, యెందుసుఖములేక యెండియెండి
చచ్చివెనుక ముక్తి సాధింపఁగలరొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాతిక్లాంతదేహేన ధృత్వా కాశీజలం నర ।
అసుఖ శుష్కసర్వాంగో మృతో ముక్తిం లభేత కిమ్?॥

తా॥ కాశీగంగ మోసిమోసి కాళ్లుమొగము వాచివాచి యెందునను సుఖముఁగాంచక యెండియెండి చచ్చినపిమ్మట మోక్షముసాధించునా?

727 చదువుఁజదువనేల? సన్యాసికానేల?, షణ్మతములఁజిక్కి చావనేల?
వారుని భజనఁజేసి యాత్మలోఁదెలియుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం వేదాధ్యయనేన స్యాత్ ? కిం పరివ్రజనేన చ ? ।
కిం వేమ । షణ్మతగ్లాన్యా ? జానీ తాత్మని తం శివమ్ ॥

తా॥ చదువుఁజదువుట సన్న్యాసియగుట షణ్మతములఁజిక్కి చచ్చుట యెందులకు? ఆత్మయందలి పరమేశ్వరుఁదెలిసికొని భజించి తరింపుఁడు. (వి) కోలాభ? ఆత్మావగమోహి యో వై ॥ (శంఁమణి)

728 మనసులోనఁబుట్టు మతి కోర్కులన్నియుఁ, గోర్కులందు మూక్తి కుదుటఁబడదు
మనము బ్రహ్మమనుచు మది నెఱుంగఁగలేరు, విశ్వదాభిరామ వినురవేమ॥

వాంఛా మనసి జాయంతేఁన ముక్తి స్తాసు విద్యతే ।
మనో బ్రహ్మే త్యజానంతో వేమ! ముహ్యంతి మానవాఃఁ ॥

తా॥ అపరిశుద్ధమనస్సునందే కోరికలు పుట్టును. కోరికల ముక్తిరాదు. పరిశుద్ధమనస్సే బ్రహ్మస్వరూపమని తెలియఁజాలకున్నారు.

729 చదువులన్నిచదివి చాలవివేకింపఁ, గపటికన్న నేల కలుగు ముక్తి?
దాలిగుంటకుక్క తలఁచినచందంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

అధీత్యాఖిలశాస్త్రోఽపి ముక్తిం న లభతే ఖలఃఁ ।
యథా హాసంత్యాం శయితఃఁ స్మరే చ్ఛ్వ వేమ! తత్తథా॥

తా॥ దాయిలగుంటఁ గుక్కయాలోచనవలెఁ గపటాత్ముఁ డెంతచదివి వివేకియైనను ముక్తిఁగాంచలేఁడు.

730 తల్లిశవపుకుండి తాఁబుట్టినప్పుడు, మొగటబట్టలేదు తుదినిలేదు
నడుమ బట్టఁగట్ట నగుబాటుకాదొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

మాతృగర్భచ్యుతస్యాస్తి నాదావంతేపి చాంబరమ్।
మధ్యకాలే ధృతే వస్త్రే వేమ! హాస్యాస్పదం హి తత్॥

తా॥ తల్లికడుపునుండి పుట్టునపుడుకాని చచ్చునపుడుకాని బట్ట యుండదు. మొదటఁ జివర లేనిబట్ట మధ్యను నగుబాటుకాదా?

731 సొమ్ముఁ గనెడిదన్క జ్యోతి కావలెఁగాని, సొమ్ముఁగన్న వెన్క జ్యోతియేల?
దేవుఁడైనవెన్క దేహంబుచిక్కిల?, విశ్వదాభిరామ వినురవేమ॥

యావత్స్వం వేమ! నేక్షేత తావజ్జ్యోతిఃప్రయోజనమ్।
దృష్టే ద్రవ్యే జ్యోతిషా కిం? వపుషా కి మధీశ్వరే?॥

తా॥ వెదకుసొమ్ము కనఁబడువరకే దీపపుటవసరముకాని పిమ్మట దాని యవసరమేమి? అట్లే తానె దైవస్వరూపమని తెలిసినపిమ్మట దేహపు తగులాటముతోను బనియుండదు.(వి)ఉల్కాహస్తో యథా కశ్చి ద్గ్రివ్యమా లోక్య తాం త్యజేత్,జ్ఞానేన జ్ఞేయ మాలోక్య జ్ఞానం పశ్చా త్పరిత్యజేత్।।

732 బయలు బ్రహ్మమనుచు భాషింపుచుందురు, బయలదేల తాను బ్రహ్మమగును?
బ్రహ్మమైనబయలు భావమందుండఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఖం బ్రహ్మేతి వదం త్యేకే కథం బ్రహ్మ భవే న్నభః?
నిత్యశో వేమ! భావే తు ఖాకారే బ్రహ్మణి స్థితే॥

తా॥ హృదయకుహరమందలి శబ్దగుణకముకాని చిదాకాశమగు బట్ట బయలు బ్రహ్మస్వరూపముకాని కొంద అజ్ఞానులు పలికిన ట్లీశబ్దగుణకమగు బట్టబయ లెట్లు పరబ్రహ్మము కాఁగలదు?

733 ఎండ నీడ చంద మెఱుఁగనేర్చినవాఁడు, ఉండు నెల్లకాల మొక్కచోట
తిండిపోతుయోగి తిరుగుచునుండురా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆతపచ్ఛాయయో ర్భీతిం జ్ఞాతుం శక్నోతి యో భువి।
తిష్ఠే దేకత్ర వేమేహ భ్రమే త్కుఙింభరి ర్యతిః॥

తా॥ ఎండకు నీడకుఁ గష్టసుఖములకుఁ దట్టుకొను ద్వంద్వసహిష్ణుఁడగు యోగి యెప్పుడు నొకే చోట నుండును. తిండిపోతు యోగియే సుఖము కొలఁది తిరుగుచుండును.

784 కర్మగుణములన్ని కడఁబెట్టినడువమిఁ, దత్త్వమెట్లు తన్నుఁ దగులుకొనును
నూనెలేక దివ్వె నూవులవెల్గునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యది కర్మగుణాతీతో న చరే త్తత్త్వవి త్కథమ్ ?।
భవే ల్లైలం వినా వేమ! దీపో జ్వలతి కిం తి లైఃి?॥

తా॥ నూనెవలన దీపము వెలుఁగును. కాని నువ్వులవలనవెలుఁగదు. అట్లే కర్మ గుణము వీని కతీతుఁడై చరించినఁగాని తత్త్వవేత్తకాఁజాలఁడు, (వి) కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయఃి॥

735 గుర్తిడ్డువచ్చి పిల్లఁ గోరడాలాడిన, విధముగా నెఱుఁగక వెఱ్ఱిజనులు
జ్ఞానులైనవారి గర్వింతు రూరక, విశ్వదాభిరామ వినురవేమ॥

శాబాపహాసకార్యండ మివ మూర్ఖజనా వృథా ।
అజానంత స్సతాం శక్తిం వేమ! గర్హ్యాతి కేవలమ్ ॥

తా॥ గ్రుడ్డుపచ్చి పిల్లనువెక్కిరించినట్లు మూఢులు జ్ఞానుల నిందింతురు.

786 ఒడల బూడిఁబూసి జడలు ధరించిన, నొడయుఁడగును ముక్తిఁ బడయఁలేఁడు
తడకబిఱ్ఱువెట్టఁ దలుపుతో సరియౌనె?, విశ్వదాభిరామ వినురవేమ॥

భూతిం లిప్త్వా జటా ధృత్వా వేమ! వేషధరో భవేత్ ।
నాప్నోతి ముక్తిం సంబద్ధఃి కటోపైతి కవాటతామ్ ॥

తా॥ తడక కెంత బిఱ్ఱుఁబెట్టినను దలుపుతో సరికానట్లు శరీరమునకు బూడిదఁబూసి జడలు ధరించినమాత్రమున యోగిగాఁ జెల్లుబడి యగును. కాని ముక్తినిఁబొందలేఁడు. (వి) కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్.ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే॥

737 రమ్యమైనమనసు రాజనియెంచుచు గమ్యముగను దానిగట్టుపెఱిగి
మఱుగి పూర్ణపదవి మహిలోనఁగానరా, విశ్వదాభిరామ వినురవేమ॥

నిగృహీతం మనో వేమ! ప్రధానమితి భావయన్ ।
తన్నిగ్రహవిధిజ్ఞ స్త్వం పూర్ణం పద మవాప్నుహి ॥

తా॥ మనస్సే ముక్తికి మంచి సాధనమని దానిని లోఁబరచుకొను విధాన మెఱిఁగి యిందే బ్రహ్మపదవినిఁ బొంది యానందించుము.

738 ఆత్మలోనిసొమ్ము నంజనమునఁజూచి, యంటితిరుఁగునట్టి యతఁడు యోగి.
పుంజు గూటనుండి ప్రొద్దెటింగియుఁ గూయు, విశ్వదాభిరామ వినురవేమ॥

అంజనే నాత్మని ద్రవ్యం దృష్ట్వా యో వేమ! వర్తతే।
స యోగీ కాలవి న్నీడే కుక్కుటఃఖలు కూజతి॥

తా॥ కోడిపుంజు గూటియందుండే కాలమునుగుర్తించి కూయునట్లు తనయందలి బ్రహ్మపదార్థమును జ్ఞాననేత్రమునఁగాంచి యందైక్య భావము యోగి పొందుచున్నాఁడు.

739 ఋషు లెఱుంగనట్టి విషయంబు భువిలేదు, వారుచెప్పినంత వరుసనగును
తెలియ కనెడివారు దేబెలు నిజమయా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఋషిభి శ్చానభిజ్ఞాతో విశేషో నాస్తి భూతలే।
అర్థోఽనువర్తతే తేషాం వాచం వేమేతరే జడాఃll

తా॥ ఆధ్యాత్మికదృష్టిగల మహర్షులకుఁ దెలియని దేదియు నుండదు. వారుచెప్పిన దంతయుఁ గ్రమమున నగును. అజ్ఞానులమాటలేమియు జరుగునవి కావు. (వి) ఋషీణాం పునరాద్యానాం వాచ మర్థోనువర్తతే, లౌకికానాం హి సాధూనాం అర్థం వాగనువర్తతే॥

740 టిప్పణములఁజేసి చప్పనిమాటలఁ జెప్పుచుందు రన్నిస్మృతుల శ్రుతుల
విప్పిచెప్పరేల వేదాంతసారంబు?, విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రుతిస్మృతీతిహాసానాం టీకాం కుర్వంతి నీరసామ్।
వేదాంతసారం విస్మృత్య వేమేహా న వదంతి కిమ్?॥

తా॥ శ్రుతిస్మృతీతిహాసముల విమర్శించి యందలి చప్పనిమాటల మాత్రము చెప్పుదురు. కాని యందలి వేదాంతసార మేల విప్పిచెప్పరో!

741 కుండ కుంభమన్నఁ గొండ పర్వతమన్న, ఉప్పు లవణమన్న నొకటికాదె?
భావ మిట్లె వేఱు పరతత్త్వమొక్కటే, విశ్వదాభిరామ వినురవేమ॥

కుంభఃకుండేతి వేమాద్రిఃకొండేతి లవణం తథా।
ఉప్పివ్యత్యక్తి స్సమా తత్త్వ మేకం భాషా స్తు భిన్నధా॥

తా॥ కుండను కుంభమన్నను, కొండను పర్వతమన్నను, ఉప్పును లవణమన్నను నొకటే. ఇట్లే భాషలు వేఱు కాని పదార్థమొక్కటియే.

742 చెఱుకుతోటలోనఁ జెత్తకుప్పండినఁ, గొంచెమైన దాని గుణముచెడదు
ఎఱుక కిలుగుచోట నెడ్డెవాఁడున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్య స్త్వవకరశ్చేక్షు వనే నశ్యే న్న తద్రసః।
అజ్ఞే వేమ! స్థితే ప్రాంతే యథా జ్ఞానం వివేకిన॥

తా॥ చెత్తకుప్పవలనఁ జెఱుకు తీపికి భంగము కలుగనట్లు జడుని సామీప్యమున జ్ఞాని జ్ఞానమున కేమియు భంగము వాటిల్లనేరదు.

743 చదువరిమతికన్న సాధకుమతి మేలు, వేదములను లేదు వాదములను
ఒడలు శుద్ధిఁజేసి యొడయనిఁజూడ నౌ, విశ్వదాభిరామ వినురవేమ॥

పాఠకస్య మతే ర్వేమ! సాధకస్య మతి ర్వరమ్।
వేదై ర్వాదై శ్చ కిం? దేహశుద్ధ్యా పశ్యే త్పరం ప్రభుమ్॥

తా॥ వేదములను జదివినఁ దర్క-వాదముల ఘనుఁడైన నట్టి చదువరి మతికన్న సాధకుని మతి మేలు. అనుభవజ్ఞానము దొడ్డది. కాన ఉపాధి పరిశుద్ధపఱచి యందలి ప్రభువును గాంచుము.

744 జీవభేదమెఱిఁగి చెడిపోనివారలు, బ్రహ్మభావమొంది పరగుచుండ్రు
నీరు ముత్యమైన నీరుగా మాఱునా? విశ్వదాభిరామ వినువేమ॥

వేమ! జ్ఞాత్వా జీవభేద మనష్టా బ్రహ్మతాం గతాః।
రాజం తే స్యాత్క్వ మంబ్వద్ధా మౌక్తికీభూతవాఃపునః॥

తా॥ నీరు ముత్యముగా మారును. కాని ముత్యము నీరుగామారదు. అట్లే బ్రహ్మభావముఁబొందిన జీవి మఱల జీవభావము నొందదు.

745 ఆఱుదూలములకు నాధారమైనట్టి, యొంటికంబమింటి నొనరనిల్పి
యింటికొకఁడు కర్త యేపారుచుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

షట్స్థూణసుదృఢాధారం స్థాపై ర్యకస్తంభమందిరమ్।
మందిరస్య స్వయంకర్తా వేమైకో భువి రాజతే॥

తా॥ పరమాత్మ ఆధారాది షట్చక్రములనెడు నాఱు దూలములకు నాధారమైన వెన్నెముకయను నొంటిస్తంభముకల ప్రతి యింటిలోను నింటికొక యజమానిగా వ్యవహరింపఁ బడుచుండెను.

746 ఆదిఁజూచుచుండ నన్నిటఁదానుండు, నాదిఁజూడ నెవరికలవికాదు
ఆదిముక్తి తెరువ దాత్మనేయుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆదౌ దృష్టేపి స్వయం వేమ! సర్వత్రాస్తే తదాది చ।
ద్రష్టుం కోపి న శక్నోతి స్యాన్ముక్తిపథ ఆత్మని ॥

తా॥ ఆదిఁజూడ నన్నిటఁ దానె యుండును. కాని యా యాదిఁజూడ నెవరికిని నలవి కాకున్నది. అట్టి యాదిముక్తిమార్గ మాత్మయందే కలదు.

747 ఇహమున సుఖియింప హేమకారకవిద్య, పరమున సుఖియింప బ్రహ్మవిద్య
కడమ విద్యలెల్లఁ గన నిష్ఫలంబులే, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వర్ణవిద్యేహ సుఖితుం బ్రహ్మవిద్యా పరత్రచ।
తదన్యవిద్యా స్సకలా నిష్ఫలా వేమ! చింతయ ॥

తా॥ ఇహమున సుఖించుటకు ధనసంపాదనవిద్య, పరమున సుఖించుటకు బ్రహ్మవిద్య. మిగిలిన విద్యలన్నియు నిష్ఫలములైనవే.

748 పిల్లి యెలుకఁబట్టి ప్రియమున నుండఁ, దుదియ కోడఁబట్ట నెనుగమించు
మమత విడువకున్న మతి మోక్షమబ్బునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాఖుగ్రహపట్టవ మూర్ఖాలో ని ప్ర ర్యవ్యగ్రతి।
కుక్కుటగ్రహణాపేమీ కుశలో ముష్టి స్స్వప్నహోపతణ? ॥

తా॥ పిల్లి యెలుకను బట్టుకొని తృప్తిపొందు వరకే యుండి మిముకును. ఇల్లే యొకదానివెంబడి మిటిలెయుక [illegible] నిఁక మోక్షు మెట్లబ్బును?

749 తరుణి సుతులు ధనము ధాన్యముగ సంపద, లెంతమట్టుకొనిన నంతచేటు
పసిరికాయపురుగువద్దతి కానంగ, విశ్వదాభిరామ వినురవేమ॥

దారాపత్యార్థధాన్యాది సంపదాభివృద్ధ్యేతి యావతీ।
కార్పాసకీటకస్యేవ వ్యర్థా వేమాస్య తావతీ ॥

తా॥ భార్య, పిల్లలు, ధనము, ధాన్యము ఇట్టి సంపద లెంతచుట్టుకొనిన నజ్ఞాని పసిరికాయ పురుగువలె నంత కష్ట మనుభవించును.

750 తెవులుపడ్డవాఁడు దేవతాభక్తుండు, ఈఁకలేనివాఁడు పోటుబంటు
కాసులేనివాఁడు కడుబ్రహ్మచారియా, విశ్వదాభిరామ వినురవేమ॥

రోగార్తో దేవతాభక్తశ్చారస్యా చ్చరవర్జితః ।
బ్రహ్మచారీ భవే ద్వేమ ! విత్తహీనో జనో భువి ॥

తా॥ చేత నాయుధము లేనప్పుడు యుద్ధభటుఁడుగ, రోగముతోఁదీసి కొనునప్పుడు దేవతాభక్తుఁడుగ, దరిద్రముచే నెవరును బిల్లనీయనపుడు బ్రహ్మచారిగ మాట్లాడవచ్చును.

751 ఆదికారణమును నల్వఁడెట్లు లెఱుంగుఁ?, జెప్పలేఁడుకాని తప్పఁబట్టు
తోఁకయనేర్చుకుక్క దొంతులఁ బేర్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కథం నిదానం వేత్త్యల్పో వక్తుం నార్హతి దోషదృక్ ।
శ్వా పాతయతి కుంభౌఘం వేను ! నాలం తథా కృతౌ ॥

తా॥ ఆదికారణమును నల్వఁ డెట్లెఱుంగఁగలఁడు ? తాను జెప్పలేక పోయినను దప్పులమాత్రము పట్టుకొనుటకుఁ బ్రయత్నించును. కుక్క కుండలదొంతరలను బగులఁగొట్టఁగలదు. కాని పేర్చఁగలదా? (వి) విద్యా వివాదాయ ధనం మదాయ బలినం పరపీడనాయ, ఖలస్య సాధో ర్విపరీతమేతత్ జ్ఞానాయ దానాయ చ రక్షణాయ॥

752 అంతరంగమందు నఁగాధములఁజేసి, మంచివానిపలెనె మసలుఁడుండు
ఇతరు లెఱుఁగనప్పు డీశ్వరుఁ డెఱుఁగఁడా?, విశ్వదాభిరామ వినురవేమ॥

నర్తో ఽన్యాన్ వంచయిత్వా వంచకో వ్రజతే సాధుమధ్యం చరేత్ ।
య ద్యజ్ఞో ఽన్యం జానంతి వేమ ! కు వేత్తి నేశ్వరః? ॥

తా॥ చాటున నపరాధములఁజేసి మంచివానివలె మసలుచుండు వాఁడు పైకిఁ గన బడును. వాని దోషములు నరు లెఱుంగుచున్న నాలాయఁడెఱుఁగడా?

753 నిజమువసుసతోఁగి నిర్గుణస్వంబంసి, పలుపుగోని యర్థ మలరఁదెలిసి
పలుకువాఁడువాఁడె పరమాత్మయగునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

క్రమం తత్త్వస్యా విజ్ఞాయ వేను ! సైర్గుణ్యా మాస్థితః ।
శబ్దార్థజ్ఞో ఽపి యోగీ పరాత్మేతి స కథ్యతే ॥

తా॥ నిత్యానిత్యము లెఱింగి సత్యాసత్యములఁ దెలిసికొని సుగుణ దుర్గుణ పద్ధతుల గమనించి భాషాభావముల గుర్తించి ఋజుత్వమున మూరకుండువాఁడె పరమాత్మ స్వరూపుఁడగును.

754 నిజముదెలిసియున్న సుజనుఁడానిజమునె, పలుఁపలుకుఁగాని పరులకొఱకు
దాపఁగూడ దింక నోప దన్యముఁబల్కఁ, బ్రేక్షకాధికారము వినురవేమ॥

సత్పురుష స్సుజనో మేరు ! రాద్ధ స్సద్ధృతం వదేత్ ।
న గోపయే త్కించిదపి నాపరం చ వదే ద్వచః ॥

తా॥ సత్పురుషుఁడు తనకుఁదెలిసిన నిజమును బలుకవలయును. కాని పరులకొఱకు దాపఁగూడదు. మఱియొక విధమునఁ బలుకఁగూడదు.

755 తల్లి పార్వతియగుఁ దండ్రియే శంభుండు, ప్రమథగణము లఖిలబంధువితతి
తనకుఁబుట్టినిల్లు తనరఁ గైలాసంబె, విశ్వదాభిరామ వినురవేమ॥

జననీ పార్వతీదేవీ జనకః పరమేశ్వరః ।
బాంధవా స్తద్గణా వేమ ! కైలాసో జన్మభూ ర్ధ్రువమ్ ॥

తా॥ ప్రకృతి, పురుషు లగు పార్వతీ పరమేశ్వరులే తల్లిదండ్రులు. ప్రమథగణములే బంధుపులు. తన జన్మస్థలమే కైలాసము. (విశ్వము) (వి) ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి। వికారాం శ్చ గుణాం శ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ (గీత).

756 తనువు నస్థిరమని ధనము నస్థిరమని, తెలుపనేర్చి తాను దెలియనేర్చి
పాత్రుఁడైనయోగి పరమాత్మయేసుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

అస్థిరం తనువిత్తాదిసర్వం చేతి స్వయం విదన్ ।
పరాన్ బోధతి యో వేమ! పరమాత్మా స సంయమీ ॥

తా॥ తనువు ధనము అస్థిరములని తాను దెలిసికొని యితరులకుఁ దెలుపనేర్చిన పాత్రుఁడగు యోగియే పరమాత్మస్వరూపుఁడు. (వి)జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ, అద్యవాఽబ్ధశతాంతే వా మృత్యుర్వై వ ప్రాణినాం ధ్రువః ॥

757 బ్రహ్మనుదలనొట్టి పాఱవైచినయప్పు, డడ్డుపడఁగ నోపరైరి సురలు
శివునికరుణలేమిఁ జెడిపోఁపోమరా, విశ్వదాభిరామ వినురవేమ॥

మూర్ధని బ్రహ్మణ శ్ఛిత్వా విదధ్వే వేమ ! చేపతాః ।
రోద్ధుం న శేకు ర్నాశం హి యాంతీనస్య కృపాం వినా ॥

తా॥ శివుడు బ్రహ్మకపాలముఁగొట్టి పాఱవైచునపుడు దేవతలెవరును గాపాడలేకపోయిరి. శివుని దయలేనప్పుడెవరైననేమి ? చెడిపోకపోదురా?

758 బిడియు మింతలేక పెద్దనునేనంచుఁ, బొంకములను బల్కు-సంకరునకు
హెచ్చు కిలుగ దిచట చచ్చినశాదట, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆధ్యోహమితి యో వక్తి నిర్లజ్జం దుర్వికత్థనమ్ ।
తం యాతి నేహాభ్యుదయః పరత్ర చ మృతిం గతమ్ ॥

తా॥ సిగ్గులేక చెడుపనులఁ జేయుచు నలువురిలోఁ బొంకముగా మాట్లాడు సంకరునకు నిచ్చటనేమియు గౌరవము హెచ్చుకలుగదు. చచ్చిన నచ్చటనేమియు సుఖమురాదు.

759 నీవు పలుకుచున్న నిత్యపూజితుఁడౌను, నీవు పలుకకున్న నిదపోవు
నీవు పలుకుపలుకు నిర్మలుండెఱుఁగురా, విశ్వదాభిరామ వినురవేమ॥

త్వయి బ్రువతి వేమేహ మానవో నిత్యపూజితః ।
త్వ య్యబ్రువతి నిద్రాళుః త్వదుక్తిం వేత్తి నిర్మలః ॥

తా॥ నీవు లోనఁబలుకుచున్న వ్యక్తి నిత్యపూజితుఁడగును. లేకున్న నొకచో నిద్రఁబోవుచుండును. నీవు పలుకుఁ బలుకు నిర్మలునకుఁగాని తెలియఁబడదు. (వి) ఓమ్ తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్, (గాయత్రి) యః నః ధియః ప్రచోదయాత్ తత్సవితుః దేవస్య వరేణ్యం భర్గః ధీమహి (భాష్యం)

760 కొంపలోనమఱుఁగు కోకలోనమఱుఁగు, కన్నతల్లిమఱుఁగు కడుపుమఱుఁగు
ఇన్నిమఱుఁగులందు నీశుండు మఱుఁగయా, విశ్వదాభిరామ వినురవేమ॥

యథా మర్మ గృహే వేమ! వస్త్రే కుడ్యే చ మాతరి ।
వేత్తుం శక్త స్తథా మర్త్యో న స్యా దీశ్వరమర్మవిత్ ॥

తా॥ కొంప (దేహము) లోని మఱుఁగు, కోకలోని మఱుఁగు, కన్న తల్లి మఱుఁగులందు భగవంతుని మఱుఁగుఁ దెలిసికొనుట కష్టతరమైనది,

761 కానిబట్టఁ గట్టి ఘనయోగికలెనుండి, వెలయ రాత్రిగాఁగ విడిచిపెట్టి
తొడరి తిరుగువాఁడు దొంగసన్యాసయా, విశ్వదాభిరామ వినురవేమ॥

ధృత్వా కాషాయవసనం స్థిత్వా యోగీవ యఃపుమాన్।
రాత్రౌ త్యక్త్వా చరేద్వేమ! ఛద్మయోగీ స కథ్యతే॥

తా॥ పగలు కాషాయవస్త్రములు రాత్రులు తుంటరివేషములు వేసి తిరుగువాడు దొంగసన్యాసి.

762 విద్యకలిగియుండి వినయంబులేకున్న, నైదువలకు మేలిమైన మణులు
సొమ్ములుండి కంఠసూత్రము లేనట్లె, విశ్వదాభిరామ వినురవేమ॥

రత్నభూషాన్వితా వేమ! కంఠసూత్రం వినా సతీ।
నాభాతి హి తథా దుష్టో విద్యాఢ్యోఽపి న శోభతే॥

తా॥ పుణ్యస్త్రీలకు నన్నియాభరణములుండియు మంగళసూత్రము లేకున్న నెట్లో యట్లే యెన్నిచదువులు చదివినను వినయములేకున్న నిష్ప్రయోజనము.

763 దానములను నన్నదానమే దొడ్డది, గానములను సామగాన మెచ్చ
ధ్యానములను శివునిధ్యానమే శ్రేష్ఠంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! దానేషు సర్వేషు చాన్నదానం మహాధికమ్।
గానేషు సామగానం చ ధ్యానం ధ్యానేషు శూలినః॥

తా॥ దానములలో నన్నదానము, గానములలో సామగానము, ధ్యానములలో బరమేశ్వరధ్యానము ముఖ్యమైనవి.

764 ఊకయందుఁ బుట్టియున్నది యన్నంబు, మ్రాఁకునందు ఫలము మానితమగు
సోనుగాలిఁబట్టి శోధింప మతి ముక్తి, విశ్వదాభిరామ వినురవేమ॥

తుషాయా మస్తి వేమాన్నం ద్రుమే చ మధురం ఫలమ్।
శోధితే మారుతే సమ్యక్ ముక్తిశ్చ పరిలభ్యతే॥

తా॥ ఊకలో నన్నమును మ్రానులో ఫలమును శ్వాసవాయు సాధకములో ముక్తియుఁ గలదు. (వి) పాణాంతే పవతి ర్మనఃఁ॥

765 పరులవిత్తమందు భ్రాంతిమానినయట్టి, పురుషుఁడవనిలోనఁ బుణ్యమొక్కి
పరులవిత్త మరయఁ బాపసంచితమగు, విశ్వదాభిరామ వినురవేమ॥

పరద్రవ్యేషు యస్తృష్ణాం జహాతి స హి పుణ్యవాన్।
విత్తం పరేషాం వేమోర్వ్యాం బహుధా పాపసంచితమ్॥

తా॥ ఇతరుల సొత్తునందు భ్రాంతిలేనివాఁడే పుణ్యాత్ముఁడు. పరుల సొత్తు నపహరించుట పాపసంచితమే.

766 పత్తనంబులఁగల పౌఢాంగనలుమతి, పల్లెలందు నిల్చి బ్రతుకఁగలరె?
సుఖులు పరముదారి శోభింపఁజాలరు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రౌఢాంగనా నాగరికాః పల్ల్యాం శక్తా న జీవితుమ్।
తథా వేమాత్మమార్గే చ న శోభంతే హి భోగినః॥

తా॥ పట్టణవాసస్త్రీలు పల్లెల నిల్వలేరు. అట్లే సుఖులు పరమాత్మ మార్గముఁ బట్టలేరు.

767 తల్లిదండ్రులందు దారిద్ర్యయుతులందు, నమ్మిన నియమేవనరులయందుఁ
బ్రభులయందుఁ జాల భయభక్తి లుంచుము, విశ్వదాభిరామ వినురవేమ॥

మాతాపిత్రోర్దరిద్రేషు భిక్షుష్టేషు తథా నృషు।
వేమ! పశ్యేషు చాత్యంతం భయభక్తియుతో భవ॥

తా॥ తల్లిదండ్రులందు దీనులయందు నిన్నే నమ్ముకొనియున్న నిరు వేదలయందుఁ బ్రభువులయందు భయభక్తులు కలిగి మెలఁగుము.

768 యంత్రమంత్రమహిమ జూతమేఁదుఁ జెప్పుఁగు, మంత్రవాదియెప్పుఁగుఁదంత్రమహిమ
తింతిరిణీశమహిమఁ దినువాఁడెఱుంగును, విశ్వదాభిరామ వినురవేమ॥

యంత్రమంత్రీప్రభావాం వేత్తి వక్ష్యే స్తంత్రప్రభావాం తథా।
మంత్రవాదీ చ వేమైవం భోక్తా లింత్రిణికాప్రభావామ్॥

తా॥ యంత్రముల మంత్రముల మహిమ యగ్నిహోత్రునకును తంత్రములమహిమ మంత్రవాదికిని, జింతపండు బుస్సు తినువానికిఁ దెలి యునట్లు బ్రహ్మానంద మనుభవించువానికే తెలియును.

769 అయినవారలంచు నాప్తులటంచును, బందుగులను నమ్మఁ బాడిగాదు
తనకునైనవాఁడు తానొకఁడేయగు, విశ్వదాభిరామ వినురవేమ॥

నాప్తా స్సన్నిహితశ్చేతి బంధుర్విస్రంభభాజనమ్।
బంధు రాత్మాత్మనశ్చైవ వేమాత్యంతం సమాహితః॥

తా॥ "నాకుఁ గావలసినవారు, ముఖ్యులు" అని బంధువుల నమ్మకు. మనకుఁగావలసినవాఁ డాధగవంతుఁ డొక్కఁడే

770 సిగ్గు విడువకున్న శివసౌఖ్యమే లేదు, తగ్గి మొగ్గకున్న సిగ్గువిడదు
సిగ్గువిడచువాఁడె చిరకాలజీవిరా, విశ్వదాభిరామ వినురవేమ॥

నిర్వ్రీడో న శివానంది ర్దుర్వినీతో న నిస్పృహః।
లజ్జాం త్యజతి యో వేమ! చిరకాలం స జీవతి॥

తా॥ అభిమానము చావకున్న పైపక్తిసుఖములేదు, అణఁకువ లేకున్న నభిమానము చావదు, అట్టి దురభిమానము పోయినవాఁడే చిరంజీవి.

771 సిగ్గుదాగునెచటఁ జీకటి యెటదాగు, నాకలేడదాగు నాత్మలోన
బాగియున్ననిదె బాగుటఁదెలియుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

లజ్జా తమశ్ఛటా తుచ్ఛ గుప్తనిద్రాపి చాత్మని।
వేమ! కుతశ్చి ద్విలీయంతే సమ్య గ్జ్ఞానీత తద్రహాః॥

తా॥ సిగ్గు (అభిమానము) చీకటి (అజ్ఞానము) ఆకలి నిద్ర యెక్కడ దాగి బహిర్గతమగుచున్నవో కనిపెట్టుఁడు.

772 వెతలఁదీర్చువాఁడు వేదాంతవేద్యుండు, రతులనేలువాఁడు రమణుఁడగును
సతినిఁబెనఁగువాఁడు సంసారయోగిరా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేదాంతవేద్యస్సన్యస్యేము! బహుధా నాశితవ్యథాః।
రతిజ్ఞో రమణాః కాంతాసక్తస్సంసారవాన్ యతిః॥

తా॥ కామబంధనముల నారికేరినవాఁడు రసికుఁడు. స్త్రీతోఁగూడి యుండువాఁడు సంసారి. బాధలఁ బోఁగొట్టువాఁడు వేదాంతి.

773 భార్య తనదుపాలి భారపుసంకెల, చిన్న చిన్న శిశువు లెన్న చీల
లరయుఁగఁ జెఱసాల యగును సంసారంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

సుప్తాపి పృంఖలా భార్యా శిశవో వేమ! కీలకాః।
కారాగారం చ సంసారమేవ మూర్ఖని చింతయ॥

తా॥ భార్యయే బహువసుసంకెల. చిన్న చిన్న శిశువులే సంకెలకుఁదగిలించు చీలలు. సంసారమే చెఱసాల.

774 నాతిపైనపేర్మి నానాటికినిరోత, జ్యోతిపైనఁబేర్మి జూడఁగాను
మాత్సపేర్మియొకటె మర్యాదఁదాల్చును, విశ్వదాభిరామ వినురవేమ॥

జుగుప్సాకారి కామిన్యాం ప్రేమ వేము! దినేదినే ।
మాతరి జ్యోతిషి ప్రేమ సమం గౌరవదాయకమ్ ॥

తా॥ ఆత్మజ్యోతిపై పేర్మికుదిరిన నానాటికి స్త్రీపై ప్రేమ రోత యనిపించును. ఎల్లప్పుడు గౌరవముఁ గల్గియుండునది మాతృప్రేమయే.

775 జ్ఞాతమైనవాని నేతగాభావించి, నీతు లెఱుఁగవలయు నియతికలిగి
జ్ఞానులున్న లాభ మూనునే? తెలియుమి, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞాతారం వేమ ! నేతారం మత్వా వినియతో నరః ।
నీతిం విద్యాత్ జ్ఞానిలాభే కిం ఫలం త్వ స్త్యవేదినః ॥

తా॥ తెలిసినవానికలన నియమముతో నీతుల గ్రహింపవలెను. అట్లు కాకున్న జ్ఞానులవలని లాభముఁ బోగొట్టుకున్నవారల మగుదుము. (వి)అపూజ్యా యత్ర పూజ్యంతే పూజ్యా శ్చై వావమానితాఃఁ, అయశో మహ దా ప్నోతి ధనాద్ధర్మాచ్చ హీయతే॥

776 సిద్ధులైనవారి చిత్తంబు రంజిల్లు, నొడలిమెఱుఁగు లెక్కకిడరు గాన
పనసపండుఘనత పైసేమికలదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహద్యుతౌ న గణనా సిద్ధానాం మానసం తతః ।
రాజతే వేమోపరిష్టాత్ పనసస్యాస్తి కా ప్రథా ? ॥

తా॥ పనసపండు గొప్పతనమంతయు లోపలనే యుండునట్లు సిద్ధులు శరీరము పై మెఱుగులు లెక్కసేయరు కాన వారి యంతఃకరణము పరిశుద్ధమై లోలోన శోభిల్లుచుండును.

777 సాధుజనులచెలిమి చాలింపఁగారాదు, పరికృతివిడకయున్న ఫలములేదు
పిండెఁగోసిచూడ బీజంబుఁ గన్పునా ? విశ్వదాభిరామ వినురవేమ॥

న త్యాజ్యం సాధుసాంగత్యం వినా ప్రకృతివర్జనాత్ ।
న ఫలం వేమ ! కిం బీజం ? స్యా చ్ఛలాటునికృంతనాత్॥

తా॥ పండనీక పిండెను గోసిచూచిన బీజము కనఁబడనట్లు సద్గోష్ఠివిడిచి ప్రాకృతులఁ (పామరుల) గూడియుండిన ఫలితమును గనఁబడదు. (వి) యద్య దాచరతే శ్రేష్ఠ స్తత్తదే వేతరోజనః, సయత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే॥ గీత, భాగ.

778 వెన్న జేతఁబట్టి వివరంబుఁ దెలియుక, ఘృతముఁగోరినట్టి యతనిభంగిఁ,
దానుదైవమయ్యు దైవమున్ దలఁచును, విశ్వదాభిరామ వినురవేమ॥

సవనీతం కరే ధృత్వా ఘృతకాంక్షీ సుమానిన।
అన్యత్ర దైవం స్మరతి వేమ! దైవమపి స్వయమ్॥

తా॥ వెన్న జేతఁ బెట్టుకొని దానివివరముఁ దెలియక నేతికై వెదకు మానివలె నజ్ఞాని తానే దైవమయ్యు దైవమును వెదకఁ దలఁచును.

779 విశ్వసింపఁదగిన వేమంబు మతిలేదు, కుడువఁగూడుఁ గట్టఁగోక లేదు.
విశ్వమయుఁడునైనవిభునేలఁదెలియుఁడో। విశ్వదాభిరామ వినురవేమ॥

నచాస్తి వేషో విప్రభ్యో నాత్తు మన్నం న చాంబరమ్।
తథాపి కిం నవేత్త్యజ్ఞో వేమ! విశ్వమయం విభుమ్॥

తా॥ తనకొకనమ్మికైన వేఁగములేదు. తినుటకుఁ దిండి, కట్టుటకు బట్టయు లేదు. ఇట్టి పరమదరిద్రుఁడును సంతట నిండి కాపాడు పరిభువగు భగవంతు నేల దలంపఁడో తెలియకున్నది.

780 విన్న వానికన్న కన్నవాఁ డధికుండు, కన్న వానికన్నఁ గలియువాఁడు
సున్నతోన్నతుఁడయి యుర్వీతలంబుండు. విశ్వదాభిరామ వినురవేమ॥

శ్రోతు ర్దర్శిష్టాదధికో వేమ! ద్రష్టుశ్చాపి సుసంగతః।
ఉన్నతా దున్నతో భూమా వేమం మర్త్యాః ప్రవర్తతే॥

తా॥ విన్న వానికన్నఁజూచినవాఁడు, వానికన్నఁ గలిసినవాఁడు శ్రేష్ఠుఁడు.

781 రూపువంక వేయు రూఢిగా నిల్చును, వేయునామక్రియలు వెనగుచుండు
నామమూను దుదకు నామరూపక్రియల్, విశ్వదాభిరామ వినురవేమ॥

రూపపూర్వో నామ రూఢం నామపూర్వాశ్చ క్రియాః।
నామరూపక్రియాణాం తు నాశోఽంతే వేమ! సంభవేత్॥

తా॥ రూపమువలన నామమును నామమువలనఁ గ్రియలునునేర్పడును. తుదకు నామరూపక్రియలునశించి మూలపదార్థమే మిగులును.

782 రాజసంబుఁగోరి రాజ్యభారమువందు, సోర్వలేని యాతఁ డుభయభ్రష్టుఁడు
నీటిపైన గుండు నిలుచునా? మునుఁగక, విశ్వదాభిరామ వినురవేమ॥

రజోవృతో రాజ్యభారే నశ్యే దుభయతోఽమీ ।
జలస్యోపరి తిష్ఠే త్కిం? వేమాఽయోగోళకో మనాక్॥

తా॥ నీటిపై గుండు మునుఁగునట్లు రాజ్యపాలనమున రాజసముచే నోర్పులేనివాఁడు ప్రజగాఁ బ్రభువుగాఁ గూడఁ జెడును.

788 భవము సాగరంబు భార్యయా మకరంబు, చేప జలగలగును శిశువులెల్ల
భవహారం దలుపఁ బారమందఁగలేఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

భవోఽబ్ధి ర్మకరీ భార్యా స్యు ర్జలూకాదయోఽర్భకాః ।
అస్మరంతో భవహరం వేమ! కేఽపి నపారగాః ॥

తా॥ సంసారము సముద్రము. భార్య మొసలి. శిశువులు చేపలు, జలగలు. ఇట్టిసముద్రముఁ దరించుటకు సాధనము భవహరుఁడగు శివుని ధ్యానమే. (వి)అపారసంసార సముద్రమధ్యే సంమజ్జతో మే శరణంకిమస్తి? గురో! కృపాళో! కృపయా వదైతత్ విశ్వేశపాదాంబుజదీర్ఘనౌకా॥

784 పాశబంధములను బంధువర్గంబెల్లఁ, జిక్కఁజూతు రరయ జీవముచన
నొక్కఁడైన నేఁడు దుసురుమాత్రమెకాని, విశ్వదాభిరామ వినురవేమ॥

జీవే గతే పాశబంధై స్తనుం బధ్నంతి బాంధవాః ।
దర్శయంతో వేమ! దుఃఖం తేన నైకోపి గచ్ఛతి ॥

తా॥ ప్రాణముపోయినదన్న తత్క్షణము బంధువులు కటువుపైఁ గట్టుటకే చూతురు కాని యొక్కఁడైనఁగూడ చనఁడు.

785 పత్తనంబులందుఁ బతులకు సతులకు, మోహమెచ్చు దాని మూఁటెచ్చు
ముక్తిమార్గమునకు యుక్తియే తెలియదు, విశ్వదాభిరామ వినురవేమ॥

సతీపతీనాం నగరే మోహోహాఃక్రమశోఽధికాః ।
ముక్తే ర్మార్గం వేమ! లబ్ధుం న యుక్తిం చ విదంతి తే॥

తా॥ పట్టణమందలి స్త్రీపురుషులకు మోహమెక్కువ. దానివలన మూఁటలును నెక్కువే. ముక్తిమార్గమనుమాటయే వారి చెవికెక్కదు.

786 పంచమనిగమంబు భారతంబగునని, పొగడికేలజనులు బుద్ధిమాలి?
హింస నెంచిచూడ నిష్టమెట్లయ్యెనో, విశ్వదాభిరామ వినురవేమ॥

భారతః పంచమో వేదఇతి నిర్బుద్ధయో జవాః ।
స్తువంతి కిం? వేమ! హింసాం ద్రష్టు మిష్ట మభూత్కథమ్?॥

తా॥ హింసతోఁగూడిన భారతమును నేల పంచమవేదమనిరో!. బుద్ధి తక్కువపెద్దమనుష్యులకు హింస యిష్టమైనదికాబోలు! (వి) అహింసా పరమో ధర్మః.

787 నీరుపైనఁబడిన నిప్పులుబొగ్గులౌ, నిప్పుమీద కుండనీరుఁజెట్టుఁ
బళపెళనుచుఁగాసుఁ గడుచోద్య మిదికదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

జలస్పృష్టాగ్ని రంగారో ఘటస్థజల మగ్నినా ।
సంతప్యతే పశ్య వేమ! మహాచ్చిత్ర మిదం ఖలు ॥

తా నీరుపడిన నిప్పులుబొగ్గులగును. నీరుకుండలోఁబోసికాచినఁ గళపెళమని కాగును. ఉపాధి యెంత చోద్యమైనదియో తెలియుఁడు.

788 దేహమనెడియిల్లు దినదినంబును, నూడ్చి యలికిపూసిమెత్తి యనువుఁబరచి
కాపువిడిచిపోవుఁ గడపట నీజీవి, విశ్వదాభిరామ వినురవేమ॥

సమ్మార్జయిత్వాఽలంకృత్య గేహం దేహాఖ్య మన్వహమ్ ।
సిద్ధం కృత్వా విసృజ్యాంఽతే వేమ! జీవో వ్రజే త్తతః ॥

తా॥ దేహమనునిల్లు ప్రతిదినము తుడిచి యలికి పూసి మెత్తి అనుకూలమైనదిగఁ జేసికొని యెవరికిని నప్పగింతయైనఁ బెట్టకుండఁ దుదకు జీవి విడిచిపెట్టిపోవును.

789 విశ్వనాథునందు విపుర్విలయందును, విభునియందు వేదవిభులయందు
భక్తిలేనివాఁడు పాపాత్ముఁ డిలలోన, విశ్వదాభిరామ వినురవేమ॥

విశ్వనాథే చ విప్రేషు వేదోక్తేషు విభావపి ।
యస్య నాస్తి ధ్రువాభక్తిః పాపాత్మా ఖలు వేమ! సః ॥

తా॥ విశ్వేశ్వరునియందు, భక్తులందుఁ, బ్రభువునందు,జ్ఞానమార్గములందు భక్తిలేనివాఁడు పాపాత్ముఁడు.

790 ఖగమ్ములందముఁ గవఁగాముచ్చటగనుండుఁ,దెగలఁగాంచినంతఁజేటపడఁజూ
డేవుఁడీనిసాగను దేవె! నీకేలరా, విశ్వదాభిరామ వినురవేమ॥

రమ్యం హి ఖగసౌందర్యం స్ఫుటమ్ దృష్టాసు పంక్తిషు।
కిం వేమ! దైవాదత్తేన సౌందర్యేణ? విమూఢ! తే॥

తా॥ పక్షులయందము చూచుటకు ముచ్చటగనుండును. పక్షులగుంపులఁ జూచిన నది విశదమగును. వెఱ్ఱివానవుఁడా! అందముకోఁఱకుఁ బ్రాకు లాడెదవు. దేవుఁడీయనియందము నీ కెట్లురాఁగలదు?

791 కడుపులోన మలము కడుపువి యెముకలు. కలదు మాంస మింతకప్పతోలు
మలపుఁదిత్తిమీద మనసెట్లుబాఱురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కుడ్యే మల మథాస్థిని మాంసం చర్మపరిచ్ఛదమ్।
మలభస్త్రీ్యం కథం వేమ! మానసం పరిషజ్జతే?॥

తా॥ కడుపులోపల మలము, ఎముకలగూడు, మాంసము, పైనఁ గప్పినది తోలు. ఇట్టి మలపుతిత్తిమీఁద మన స్సెట్లుపడుచున్నదిరా!.

792 ఆసలనెడిలతలఁ గోసివేయఁగలేక, మోహజలధిలోన మునుఁగువారు
కాశివాసులైనఁ గనఁబోరు మోక్షంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

అచ్ఛిత్వాశాలతా వేమ! మగ్నా మోహార్ణవే జడాఃl
వారాణస్యాం వసంతోఽపి తే ముక్తిం నాప్నువంతి హి॥

తా॥ ఆశలనుతీగెలఁ గోయలేక మోహజలధిలో మునుఁగువారు కాశీ వాసులైననేమి? మోక్ష మెట్లు పొందఁగలరు?

798 ఈఁకలంటఁజేసి తోఁకలంటఁగఁజేసి, కోకలంటఁజేసి లోకమునకు
మానరక్షణంబె మర్యాదయని తెల్పె, విశ్వదాభిరామ వినురవేమ॥

పక్షైఃl పుచ్ఛైశ్చ వస్త్రైశ్చ లోకస్యాచ్ఛాదనం విధిఃl
కృతైవాతాం వేమ! మర్యాదాం మానగుప్త్యై న్యవేదయత్॥

తా॥ పక్షుల కీఁకెలు, పశువులకుఁ దోఁకలు మానవులకుఁ గోకలు భగవంతుఁడు కల్పించినది మానభంగముకాకుండ మర్యాదఁ గాపాడు కొనుఁడని చెల్పుటకే కదా.

794 వక్షమందుగురుని పర్ణించిచూడరా, రక్షకత్వమునకు రాచబాట
అక్షమాలజపమె యవనిదొంగలరీతి, విశ్వదాభిరామ వినురవేమ॥

హృది పశ్య శివం సమ్యక్ గుప్తై ర్య ఘంటాపథం హి తత్,
అతుమాలాజపో వేమ! భువి పాటచ్చరీగతిః ॥

తా॥ హృదయమందున్న పరమగురువును జూడు. రతుణంబొందుట కదియే రాజమార్గము. దొంగల జపమాలపద్ధతులఁ గాంక్షింపకు.

795 లజ్జలజ్జయనుచు లలనలమీదికి, లజ్జవిడిచి తిరుగు లావరియయి
లజ్జఁదెలిసెనేని లలనలఁదాకునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

లజ్జా లజ్జేతి యోషిద్భిః నిర్లజ్జ స్సజ్జతే బలీ।
యదిలజ్జాం విజానాతి వేమ! స్పృశతి కిం స్త్రియమ్? ॥

తా॥ సిగ్గు, సిగ్గు, అనుచు సిగ్గువిడిచి పొగరెక్కి స్త్రీలపైకి దుముకును. సిగ్గున్న స్త్రీలను దాకునా?

796 రాజసంబుఁజెంది రమణులపొం దాస, పడెడువాఁడు గురునిప్రాపెఱుఁగునె?
విటులమఱుగుయువతి విభుభక్తియెఱుఁగునా, విశ్వదాభిరామ వినురవేమ॥

రాజసస్ స్త్రీపరో భూత్వా కథం విద్యా ద్గురోః ప్రథామ్?।
విటలగ్నాంగనా వేమ! విద్యా త్కిం పతిగౌరవమ్? ॥

తా॥ విటులమఱిగిన జవ్వనికిఁ బతిభక్తి తెలియనట్లు రజోగుణమునఁ గాంతాసక్తుఁడైన వానికి సద్గురుసూక్తులును దెలియవు.

797 మదికలిగినపూజ మదనారిమెచ్చును. మనసునిల్పినంత మహితుఁడగును
మనసులేనిపూజ మట్టిసమానమా, విశ్వదాభిరామ వినురవేమ॥

స్తోతీశో హార్దికాం పూజాం యతచిత్తో మహాన్ భువి।
మనోవిరహితా పూజా మృత్సమా వేమ! సంశృణు ॥

తా॥ నిశ్చలమనమునఁ జేసినపూజను బరమేశ్వరుఁడు మెచ్చుకొనును. మనస్సునిల్చిన మహిమాన్వితుఁ డగును. మనస్సులేని పూజ మట్టివంటిది.

798 భక్తియున్నచోటఁ బరమేశ్వరుఁడునుండు, భక్తిలేనిచోటఁ బాపముండు
భక్తికలుగువాఁడు పరమాత్ముఁడగునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

యత్ర భక్తి శ్శివ స్తత్ర భక్తిహీనస్థలే త్వఘమ్।
భక్తియుక్తో నరో వేమ। పరమాత్మేతి కథ్యతే ॥

తా॥ భక్తికలిగినచోట: బరమేశ్వరుఁడును భక్తిలేనిచోటఁ బాపమును నుండును. భక్తికలవాఁడే పరమాత్మస్వరూపుఁడు. (వి) మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే, శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాఃి గీత.

799 మన్ను పారబెట్ట మనకేమిలాభంబు, ధాన్యమట్లుజేయుఁ దగునుకాని
ఘనులలోప మెన్నఁగారాదు విడువుము, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం మృత్తికోత్ క్షేపణేన ? ధాన్యోత్ క్షేపణతఃి ఫలమ్.
సతాం కిం వేమ! లోపై స్స్యాత్? పరిగ్రాహ్యో హి తద్గుణాఃి॥

తా॥ ధాన్య మెగురఁబోసిన లాభముకాని మట్టి నెగురఁ బోయ మన కేమిలాభము? అట్లే పెద్దలమాటల వినవలెనుగాని వారిలోపముల నెన్ను చుండిన మన కేమిలాభించును ?

800 కల్య మూరగించి కన్ను లుముకులించి, బిట్టబిగిసియుండు బీకయోగి
మేఁకపోతువలెను మెరమెచ్చులకెయగు, విశ్వదాభిరామ వినురవేమ॥

కల్యం భుక్త్వా మీలితాక్షో రుద్ధకాయోఽల్పసంయమీ।
ఆశిత్య మేషగాంభీర్యం ప్రశంసాం వేమ! వాంఛతి ॥

తా॥ సన్న బియ్యపు టన్నము మేసి కన్నులు మూసి బీదపొట్టతో బిట్టబిగిసి మేకపోతుగాంభీర్యముననుండు యోగి మెఱమెచ్చులకే యగును.

801 కలిగినట్టలుండుఁ గలుగకయుండును, మతియులేకయుండు మతియుఁగల్గి
నాళికొలఁదిని శివుఁడందించుచుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! ప్రాప్తమివాభాతి న లభ్యేత యథాతథమ్.
పునర్లబ్ధిఃి పునర్నాశఃి యథాప్రాప్తం దిశే చ్ఛివఃి ॥

తా॥ వచ్చినట్లే యుండును, రాదు. రానియట్లేయుండును. వచ్చును. పరమేశ్వరుఁడు మనకర్మఫలప్రాప్తికొలఁది నందించుచుండును.

802 తనదుకర్మచేతఁ దానులోకములోనఁ, దనదుతల్లిగర్భమునను బుట్టి
తన్ను మఱచి తాను దనువనిచెడునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

స్వకర్మణా స్వయం లోకే మాతృగర్భోదితో నరఃి
ఆత్మానం వేమ! విస్మృత్య దేహాత్మత్వేన నశ్యతి ॥

తా॥ తనకర్మచే నీలోకమునఁ దల్లిగర్భమునఁబుట్టి తన్నుమఱచి తనువే తాననుకొని నరుఁడు చెడుచున్నాఁడు.

803 జన్మవదలి వేఱుజన్మంబులెత్తఁగఁ, గర్మధర్మములకు గణనకలదె?
కర్మధర్మములను గడతేరవచ్చునా ?, విశ్వదాభిరామ వినురవేమ॥

త్యక్త్వా జన్మాऽన్యజన్మాని దదతోఃకర్మధర్మయోఃఁ।
కిం స్యాద్గణనయా? వేమ! తాభ్యాం ముక్తిఃకథం భవేత్॥

తా॥ ఈజన్మకాక మఱొకజన్మ. ఇట్లే కలిగిన ధర్మకర్మములకు లెక్క కలదా? కర్మల ధర్మముల జన్మముల ముక్తిమార్గము లభించునా? (వి) పునరపి జననం పునరపి మరణం పునరపి జననీ జఠరే శయనమ్, ఇహ సంసారే బహుదుస్తారే కృపయాऽపారే పాహి మురారే!॥

804 నిజములాడునతఁడు నిర్మలుఁడైయుండు, నిజములాడువాఁడు నీతిపరుఁడు
నిజముఁబల్కకున్న నీచచండాలుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యవాదీ నిర్మలస్స్యాత్ సత్యవాదీ హి నీతిమాన్ ।
అసత్యవాదీ యో వేమ! నీచచండాలపవ సఃఁ॥

తా॥ నిజముఁబల్కునతఁడుఁ నిర్మలుఁడు నీతిపరుఁడు. నిజముఁబలుకని వాఁడు నీచుఁడు చండాలుఁడు.

805 పాలఁగలియునీరు పాలెయ్యైరాజిల్లు, గొప్పగురునివలనఁ గోవిదుఁడగు
సాధుసజ్జనముల సంగతు లిట్లుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

సమ్మిశ్రమంబు క్షీరేణ క్షీరరూపేణ రాజతే ।
సద్గురోశ్చ తథా విద్వాన్ వేమైవం సాధుసంగతిఃఁ॥

తా॥ పాలఁగలిసిననీరు పాలేయగునట్లు సద్గురునివలన శిష్యుఁడును దెలిసినవాఁడగును. సాధుసజ్జనగోష్ఠు లిట్లుండును. (వి)సతాం సద్భి స్సంగఃఁ కథమపి హి పుణ్యేన భవతి.

806 పరఁగ నింతదనుఁ బడినపాటెఱుఁగఁడో, ఘనతనొప్పు మనుజుఁడనఁగఁబుట్టి
కీడుమేలెఱుఁగక క్రిందగుఁజితికిం బు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉత్కృష్టం మానుషం జన్మ ప్రాప్తఃఁ పూర్వజనుర్వ్యథాఃఁ।
అజానన్ వేమ ! పతతి వాహినిం వృద్ధిం న పశ్యతి॥

తా॥ దుర్లభమగు మానవజన్మఁబొంది యింతవరకుఁబడినపాట్లు చాలక కీడుమేలుల గుర్తింపక యధోగతిపాలగుచున్నాఁడు. ఇదేమిచిత్రమో!

(వి) దుర్లభం మానవం జన్మ। 2 మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే, యతతామపి సిద్ధానాం కశ్చి న్మాం వేత్తి తత్త్వతః ॥గీత॥

807 పడుచుమాటలాడి పరితపింపఁగనేల?, వెడఁగుచర్య లణఁచి వేడి గురుని
అడుగులంటి మొక్కి యాసను విడదొక్కి, విశ్వదాభిరామ వినురవేమ॥

యువోక్తిభిः కిం తపసి? విసృజ్య ఖలచేష్టితమ్।
గురుం ప్రణమ్య పదయోः వేమాశా మాశు సంత్యజ ॥

తా॥ పడచుదనపుబింకములఁబల్కి బాధలనొందక చెడుపనులనుమాని సద్గురుపదములకుమ్రొక్కి విషయమెఱిఁగి యాశలవీడి ముక్తిఁగాంచుము.

808 దేహ మాత్మరూపు దేటతెల్లముఁజేసి, అవనిఁ జూపుఁజూపు నతఁడె గురువు
భ్రమరము తనరూపు గ్రిమ్ములకిచ్చెడిరీతి, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆత్మానాత్మగతిం వేమ! బోధయిత్వా తతో గురుః।
స్వస్వరూపం దర్శయతే భ్రమర స్తు కృమే రివ ॥

తా॥ తుమ్మెద పురుగునకుఁదనరూపమునిచ్చునట్లు దేహముపద్ధతి ఆత్మ పద్ధతి విశదముఁజేసి యట్టిచూపునుజూపి తనంతవానినిగ శిష్యునిఁజేసికొను వాఁడే సద్గురువు.

809 తల్లిదండ్రి లెన్నఁదగుతొలిగురువులు, పార్వతీశ్వరులిలఁ బరమగురులు
కూలివాండ్రి జగతి గురులనదొగ్గిరంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆద్యౌ గురూస్తः పితరౌ సద్గురూ పార్వతీశ్వరౌ।
ద్రోహో భృత్యార్థినం వేమ! గురురి త్యభిభాషణమ్ ॥

తా॥ తల్లిదండ్రులు తొలిగురువులు. పార్వతీపరమేశ్వరులు పరమ గురువులు (గురువులకుగురువులు) అంతియకాని ధనముగుంజు కూలివాండ్రి గురువులనుట ద్రోహము.

810 తనదురక్తియు నెడి దాసిచేతనుజిక్కి, మిగిలి వెడలలేక మిణుకుమన్న
నరుని కేడ ముక్తి పరలెడుఁజెప్పుఁడీ?, విశ్వదాభిరామ వినురవేమ॥

దాస్యా రక్త్యాఖ్యయా బద్ధ స్తతో నిష్క్రమణాతురమ: ।
నర: ప్రవర్తతే వేమ! తస్య ముక్తి: కుతో వద ? ॥

తా॥ అనుపక్తియను తొత్తుపొందునకు లొంగి విడువలేక యందే మునిగి తేలుచున్న జడునకు నెట్లు విరక్తి పొడచూపగలదు? (వి) అనేక చిత్తవిభ్రాంతా మోహజాలసమావృతా:, ప్రసక్తా: కామభోగేషు పతంతి నరకేఽశుచౌ॥ గీత॥

811 తనయదృష్ట మెంతో దైవమెఱుంగఁడా, మెంతచేసె ననుము నెంచిచూచుఁ
దనయదృష్ట మెంతో దైవమెఱుంగఁడా, విశ్వదాభిరామ వినురవేమ॥

వితర్క్య మనసా మర్త్య స్సర్వం జ్యోతిషకల్పితమ్ ।
ఇతి మన్యేత భాగ్యం స్వం కియ ద్దైవం న వేత్తి కిమ్ ? ॥

తా॥ తనయదృష్ట మెట్టిదో దైవమునకుఁ దెలియకపోదు. ఇఁక దాను 'జ్యోతిష మెంతపని జేసినది' అని శాస్త్రమును నిందించుట తెలివితక్కువ కాదా? (వి) పదవీ పూర్వపుణ్యానాం లభ్యతే జన్మపత్రికా॥

812 జ్ఞానియైనవాఁడు ఘన తేజమందును, బూనిసుఖముఁజెందుఁ బుట్టఁబోడు
తానె తానటయ్యుఁ దనలోన వెల్గును, విశ్వదాభిరామ వినురవేమ॥

తేజో యాతి ఘనం జ్ఞాని సుఖమేతి న జాయతే ।
ఆత్మైవాత్మా స్థితా పశ్యతీ! వేమాత్మని విరాజతే ॥

తా॥ జ్ఞాని తేజశ్శాలి. సుఖి. జన్మరహితుఁడు. తానె పరమాత్మయై తనలోఁ బ్రకాశించును. (వి) బహూనాం జన్మనా మంతే, జ్ఞానవా న్మాం ప్రపద్యతే, వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభ:। గీత।

813 జ్ఞానవంతునిఁ గడుకర్మసంబద్ధులు, వెట్టియుండ్రు ప్రకృతి విడువలేక
వెట్టికాననిపరికృతి వెదకినఁగల్గునా, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞానినం కర్మణా వేమ ! ప్రకృతిం త్యక్తు మర్హతి ।
ప్రాగ్జన్మ రున్మాదినం తేన సదృష్టా ప్రకృతి: కుత: ? ॥

తా॥ కర్మిష్ఠులు జ్ఞానిని బామరులై వెట్టివాఁడందురు. అట్టి జ్ఞానికిఁ దెలియని ప్రకృతి యుండదు. ప్రకృతికి సంబంధించినవారు ప్రాకృతులు. (సామాన్యులు) ప్రకృతి కతీతుఁడు జ్ఞాని.

814 జననమరణములును స్వప్నసుషుప్తులు, జగములుండు నెండజలములవలె
నరుఁడు జగమునంట నగుబాటుకాదొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

జని ర్మృతి స్స్వప్నసుప్తి జగంతి చ భవంతి హి ।
మృగతృష్ణేవ తత్సంగః వేమ! హాస్యాయ నుర్భవేత్ ॥

తా॥ జననమరణములు స్వప్నసుషుప్తులు జగములు నెండమావుల వంటివి. అట్టివాని నంటియుండుట నగుబాటు. (ని) అంతవంత ఇమే దేహా నిత్య స్యోక్తా శ్శరీరిణః, అనాశినోఽప్రమేయస్య। గీత।

815 ఛాయనొసఁగుచెట్టు సాధువుబోధట్టు, లడఁగి దరినిజేరి పడయవచ్చు
నట్టునిట్టుదాట నదిపోవు నిదిరాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఛాయామివ తరు ర్బోధం సాధు ర్దత్తే తదంతికమ్ ।
గత్వా లభ్యో వేమ! నోచేత్ తద్గతం నాగతం త్విదమ్ ॥

తా॥ చెట్టునీడనువలె సాధుసుబోధ దరిఁజేరి పొందవచ్చును. కాని యటు నిటుపోయినఁ జెట్టునీడపోవునట్లే సాధుబోధయుఁ బట్టువడదు.

816 ఛాత్రధర్మమెఱిఁగి చక్కనిభక్తితో, గురునిసేవఁజేయుఁ గుదిరినపుడె
సర్వమర్మములును చక్కఁగా విడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞాత్వా భక్త్యా ఛాత్రధర్మం గురుసేవారతో యదా ।
తదైవ సర్వమర్మాణి జ్ఞాయంతే వేమ! నిత్యశః ॥

తా॥ శిష్యుఁడు తనధర్మమెఱిఁగి భక్తితో సద్గురునును సేవించుట కుదిరినప్పుడే సర్వపరమాత్మరహస్యములును విడిపోవును. (వి) శ్రావ్యం సదాకిమ్ ? గురుపేదవాక్యమ్। (శం। మణి)

817 చెడుగుణంబులెల్లఁ జేపట్టి శిక్షించి, పరమపదవి సిద్ధపఱఁ జూపు
నట్టిగురునివేడి యపరోక్షమందుము, విశ్వదాభిరామ వినురవేమ॥

నియమ్య దుర్గుణాన్ సర్వాన్ యో వేమ! పరమంపదమ్।
సమ్యగ్దర్శయతే పాప్య తం గురుం ముక్తి మాప్నుహి ॥

తా॥ చెడుగుణముల నణంపఁజేసి తగిన శిక్షణగఱపి పరమపదవిని ప్రత్యక్షముఁజేయుసద్గురువు నాశ్రయించి యపరోక్షానుభూతి నొందుము.

818 గురునిశిక్షలేక గుఱుతెట్లుకలుగునో, యజునికైన వానియబ్బకైన
తాళపుచెవిలేక తలుపెట్టులూడును, విశ్వదాభిరామ వినురవేమ॥

గురుం వినా కథం మర్మ వేత్తృజ స్తృప్తాపి వా।
వినా కుంచికయా వేమ! కవాటవిమృతిః కథమ్? ॥

తా॥ తాళపుచెవిలేక తలుపూడనట్లు గురునిశిడలేక బ్రహ్మకైనను వానిబాబుకైనను బరమాత్మకీలకము తెలియనేరదు.

819 వేదములో సదివియు విఱ్ఱవీగుటెకాని, యధమగతిని బడిరి యయ్యలెల్ల
బ్రహ్మమహిమఁదెలిసి బ్రతికిన బ్రతుకయూ, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆర్యా వేదా నధీత్యాపి దర్పితా అధమాం గతిమ్।
ప్రాపుర్వేమ! మహద్బ్రహ్మ వేత్తు ర్జీవన ముత్తమమ్॥

తా॥ చాలమందిపెద్దలు వేదములఁజదివి విఱ్ఱవీగిరి. కాని యధోగతినే పొందిరి. బ్రహ్మవిద్యవలనఁ బరమాత్మనెఱిఁగి యూర్ధ్వగతినిఁబొంది బ్రతికినబ్రతుకే సరియైనబ్రతుకు.

820 విమలదృష్టిఁబూని విజ్ఞానమందమిఁ దమముఁబాయనగునె? తథ్యముగను
దమముమోతీనంతఁ దత్త్వజ్ఞుఁడగునయూ, విశ్వదాభిరామ వినురవేమ॥

విమలాం దృష్టి మాలంబ్య యది న జ్ఞాన మాప్నుయాత్।
తమో నా పైతి తత్త్వజ్ఞో వేమాపాస్తతమా భువి ॥

తా॥ విమలదృష్టిచే విజ్ఞానతేజస్సుఁబడసినఁగాని యజ్ఞానాంధకారము తొలఁగదు. అట్టి యజ్ఞానాంధకారము తొలఁగిననే తత్త్వజ్ఞానియగును.

821 ముగురిలోన వెన్క ముందుఁ గానఁగలేక, నరకమునకుఁబోవు నరులుకలరు
ముగురు కందనట్టి మూలమూర్తియొకండె, విశ్వదాభిరాను వినురవేమ॥

త్రిషు పూర్వోత్తరగతిం చానభిజ్ఞా నరా స్తతః।
నరకం యాంతి వేమైభ్యః త్రిభ్యస్త్వేకః పరః పుమాన్ ॥

తా॥ బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ముమ్మూర్తుల కందనట్టి మూల మూర్తి యొకటున్నదని తెలియక నరులు ముమ్మూర్తులలోనే ముందు వెన్కల నరయుచు నరకము పాలగుచున్నారు.

822 భార్యమీఁదనాస భర్తకు భర్తమీఁద నాస భార్యకుండునట్లు పరమేశ్వరుపై నాస సిద్ధపురుషున కుండును. విశ్వదాభిరామ వినురవేమ॥

పత్న్యా మాశా భవేత్పత్యుః పత్యాపత్న్యా శ్చ సా తథా।
సదాశివే భవే దాశా వేమ! సిద్ధస్య సర్వధా ॥

తా॥ భార్యమీఁదనాస భర్తకు భర్తమీఁద నాస భార్యకుండునట్లు పరమేశ్వరుపై నాస సిద్ధపురుషున కుండును.

823 నేయి వెన్నఁగాఁగాచి నీడనేయుంచిన, పేరి గట్టిపడును పెరుగురీతి పోరిపోరి మదిని బోసీకపట్టుము, విశ్వదాభిరామ వినురవేమ॥

నవనీతం ఘృతం తప్తా యది న్యస్య త్యనాతపే।
దధీవ ఘనతా మేతి వేమైవం స్థాపయే న్మనః ॥

తా॥ వెన్నను నేయిగాఁగాచి నీడనుబెట్టినఁ బెరుగువలె మఱల గట్టిపడి పోవును. అట్లే మనస్సును సదోషినుండి మఱల్చిన లోకవాసనలచేఁ జలించిన దగుచుండును.

824 ధాత్రిజనులక్కల్లఁ దగసెతీఁగించెద, నొనర హరుని నెఱుఁగు నుపమయొకటి మనసుఁజెదరనీక మహిమతోఁజూచుచే, విశ్వదాభిరామ వినురవేమ॥

ఏకోపాయం శివం వేత్తుం భూజనానాం వదా మ్యహమ్।
అచంచలం మనః కృత్వా మహిమ్నా వేమ! పశ్యత ॥

తా॥ ఆపరమాత్మను దెలిసికొను సూక్ష్మమార్గమొకమనస్సును జెదరనీక నిలుపుపద్ధతియే. (వి) అసంయతాత్మనో యోగో దుష్ప్రాపఇతి మే మతిః, వశ్యాత్మనా తు యతతా,శక్యోఽవాప్తు ముపాయతః। గీత।

825 భ్రాంతుఁబాపటంచుఁ దాఁజూచిభయపడుఁ దెలిసితాఁడటన్నఁ దీరుభయము భయముఁదీరునపుడె బ్రహ్మంబుదానగు, విశ్వదాభిరామ వినురవేమ॥

రజ్జౌ సర్పమతిం కృత్వా భయమేతి తతో నరః।
రజ్జుం జ్ఞాత్వా త్యజే ద్భీతిం వేమాత్మా బ్రహ్మ నిర్భయః॥

తా॥ భ్రాంతునుజూచి పామనుకొనిన భయముకల్గును. నిజముతెలిసిన భయముతీరును. యథార్థముఁదెలిసి భయముతీరినఁదానే బ్రహ్మపదార్థము.

826 జననమరణమేళ స్వాతంత్ర్యమున్నదే? లేనులేదు మున్ను పోనులేదు
నడుమఁగర్తననుట నగుబాటుకాదొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

జననే మరణే వేమ! న స్వాతంత్ర్యం పురా నృణా।
నానీతం న తతో నీతం మధ్యే హాస్యాయ కర్తృతా॥

తా॥ జననమరణముల స్వాతంత్ర్యము తెచ్చుటయుఁ గొనిపోవుటయు లేదు. నడుమ స్వతంత్రుఁడ ననుకొనుట పొరపాటు నగుబాటు కాదా?(వి)

ప్రకృతైర్యవ హి కర్మాణి క్రియమాణాని సర్వశః, యఃపశ్యతి తథాత్మాన మకర్తారం స పశ్యతి॥ ।గీత।

827 బాట తెలియకున్న బహుదూరమైతోఁచుఁ, జోటు తెలియకున్నఁజూపానరదు
కోటకొమ్మిమీఁదఁ గుదురుగాఁజూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

అజానతో మహద్దూరం మార్గం స్యాద్ధి తథా స్థలమ్।
న దృశ్యతే వేమ! దుర్గశిఖరే నిశ్చిపే ద్దృశమ్॥

తా॥ దారితెలియనప్పుడు గమ్యస్థానము చాలదూరముగఁదోచును. చోటుఁ దెలియనప్పుడు చూపునిలుపుటకును వీలుపడదు. కాన దారితెలిసి చూడవలసిన చోటుఁదెలిసికొని యున్నతస్థాన మధిష్ఠించి చూచినఁ బరమాత్మస్వరూపము గోచరింపఁ గలదు.

828 బాలపాఠ్యమందె భ్రమలనడంపక, మేలుపొందరెపుడు మేదినందుఁ
గీలుఁదెలిసి మదిని గీడ్వడకుండుము, విశ్వదాభిరామ వినురవేమ॥

బాల్యఏవ భ్రమాన్ సర్వాన్ యది వేమ! న ముంచతి।
శుభం నాప్నోతి మర్మజ్ఞో మా వ్యధిష్ఠా భృశం హృది॥

తా॥ చిన్నప్పటినుండియు భ్రమలువీడి సత్ప్రవర్తనమునన్నఁగాని మేలు చేకూరనేరదు. జీవితరహస్య మెఱిఁగి నిర్విచారమున నుండుము.

829 బాల్యమందు స్వామిభక్తిలేకుండును, యౌవనమున హరునిశేవఁగనరు
వార్ధకంబునందు కర్ణింపలేనుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

బాల్యేనాస్తి ప్రభోర్భక్తిః శివదృష్టి ర్న యౌవనే।
వార్ధకేఽపి నరా వేమ! న తం వర్ణయితుం క్షమాః॥

తా॥ బాల్యమందు భక్తిలేక యౌవనమున భగవద్విచారణలేక సంచరించిన వార్ధకమున నాప్రమేయమే మనస్సునకుఁ దట్టదు. (వి) బాలస్తావ త్క్రీడాసక్తః తరుణస్తావ త్తరుణీసక్తః, వృద్ధస్తావ చ్చింతాసక్తః పరమే బ్రహ్మణి కోఽపి నసక్తః॥ (భజగోవిందం)

880 బ్రహ్మవేత్తలనుని పల్కెలాడుచునుండ్రు, బ్రహ్మమేమొ దాని భావమేమొ తెలుపా! నలుపా! యెఱుపా! తెలిసినఁబల్కుఁడీ, విశ్వదాభిరామ వినురవేమ॥

బ్రహ్మజ్ఞా వయ మిత్యాహుః వేమ! ప్రజ్ఞాశ్చ భూరిశః।
కిం బ్రహ్మ? కశ్చ తద్భావః కో వర్ణో బ్రూహి వేత్సిచేత్ ॥

తా॥ మేముబ్రహ్మవేత్తలమని సగర్వములు పలుకుదురు. మీరుబ్రహ్మవేత్తలేయైన బ్రహ్మభావమెట్టిదో తెలుపో! నలుపో! ఎఱుపో! చెప్పుఁడు.

881 బ్రహ్మపదువుఁజెడును బ్రాహ్మణులాకొడ్డ, బ్రహ్మకలనఁబుట్టి పరగిరనఁగ బ్రహ్మవేత్తయగును బ్రాహ్మణుఁడేమైన, విశ్వదాభిరాము వినురవేమ॥

బ్రాహ్మణా బ్రహ్మసంజాతా ఇతి వేమాభిభాషణాత్।
ప్రతిష్ఠా బ్రహ్మణోనష్టా బ్రహ్మవిద్బ్రాహ్మణాః ఖలు ॥

తా॥ బ్రహ్మవేత్తకాని బ్రాహ్మణుఁడు బ్రహ్మవలనఁ బుట్టితి నన నా బ్రహ్మగౌరవముకూడఁ బెడును.

882 ఆకసంబు శూన్య మందుశబ్దముపుట్టె, శబ్దవధ్యమును పరఁగఁజూడ శబ్దరహితమగుచుఁ జెలగును, బ్రహ్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

వ్యోమ శూన్యం వేమ! తస్మి న్నభ్రోఽజని తదంతరే।
తద్బ్రహ్మ శబ్దరహితం రాజతే సమ్యగీడితమ్ ॥

తా॥ "ఆకాశం గగనం శూన్యం" అన్నట్లు శూన్యమగు నాకాశమునుండియే శబ్దము పుట్టును. ఆశబ్దమధ్యమునుండియే శబ్దరహితమగు పరబ్రహ్మము శోభిల్లును.

883 అలుమగఁడుసుతుఁడు నందఱిలో నాత్మ, మేలుగాసెయుండి మెలయుచుండు వేఱువేఱుగాను వెలయుచూపంబులై, విశ్వదాభిరామ వినురవేమ॥

దారేషు పత్యా పుత్రే చ సర్వేష్వాత్మా విరాజతే।
సమ్యగ్వేమ! పరివర్తేత నానారూపైః పృథక్ పృథక్॥

తా॥ భార్య భర్త కొడుకు. ఇట్టి వేర్వేఱు రూపములు కాని యందరిలో నుండు నాత్మపదార్థమును నొక్కటియే సుమా.

884 కనులఁజూడఁబడని కలువవిదూరుని, మనమునందుఁజేర్చి మరుళుఁగొనక
తనకుమిక్కిలేదు తలఁపులుమెండైన, విశ్వదాభిరామ వినురవేమ॥

అగోచరం దృశాం పాప దూరం తం వేమ! చేతసి ।
న్యస్య యో న భజే న్ముక్తి శ్చింతాళోస్తస్య నాస్తి హి॥

తా॥ ఈకన్నులఁజూడఁబడని నిష్కల్మషు మనమునఁ జేర్చి భ్రమలఁ జెందక నిశ్చింతగనుండినఁ గాని ముక్తికలుగదు. (వి) విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినఃు, రసవర్జం రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తతే। గీత।

835 పాశములనుగూడఁ బరగదేహమునకు, హానివచ్చుఁ గాన నదియుఁదెలిసి
జ్ఞానదీపికళిక గడకొత్తవలెనని, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహినఃు పాశయోగేన హాని స్సంజాయతే ఖలు ।
జ్ఞానదీపోత్కళికయా తం జ్ఞాత్వా వేమ! వారయేత్॥

తా॥ బంధనములదేహికి హానికలుగును. కాన జ్ఞానదీపమునఁబాశములు చుట్టుకొను నజ్ఞానతమస్సుఁ దొలగించుకొనవలెను.

836 దూరదోచనులకు దూరమో దైవముక్, దనువుమాత్రమైనఁ దగులునపుడె
జీవి దవ్వుఁజేయు దేవుఁడైనిలుచును, విశ్వదాభిరామ వినురవేమ॥

దూరే స్యాత్ దూరచింతానాం తనౌ దూరే విషజ్జతే।
దైవం దూరీకృతే జీవే వేమ! దేవో విరాజతే॥

తా॥ దూరాలోచనలకు దైవమును దూరస్థుఁడగును. కాన యట్టి యాలోచనలకుఁ దావగు దేహభ్రాంతిఁ దొలఁగించిన దగ్గరగును. జీవత్వము దూరముఁజేసిన దైవమే యగును.

837 జ్ఞాననిష్ఠబూని మేను మఱచువాఁడు, కామికాఁడు మోక్షకామికాని
నియమనిష్ఠలుడిగి నిర్గుణమందుము, విశ్వదాభిరామ వినురవేమ॥

జ్ఞాననిష్ఠాపరో వేమ! తనుం విస్మరతీహా యఃు ।
న కామీ స తు మోక్షార్థీ భజాజ్ఞానిష్ఠశ్చ నిర్గుణమ్॥

తా॥ జ్ఞాననిష్ఠచే శరీరమును మఱచువాఁడు మోక్షకామియగును. కామికాఁడు. నియమనిష్ఠలకుఁగూడ నతీతుఁడవై నిర్గుణబ్రహ్మావగుఁము.

838 జగమునందులేదు జలములందును లేదు, నిగమవేద్యమైన నిజపదంబు
సగుణనిర్గుణముల సాధించిచూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

లోకే నాస్తి జలేనాస్తి వేదవేద్య మృతం పదమ్ ।
సగుణం నిర్గుణం వేమ ! సాధయిత్వా విలోకయ ॥

తా॥ వేదములవలనఁదెలియఁబడు పరమపదము జగమునందు జలములందు లేదు. కాన సగుణ నిర్గుణముల సాధించిచూడుము.

839 చదువులన్ని చదివి చాలవివేకియై, మగిడి తన్నె ఱుఁగక మందజనుఁడు
వినుగుచదువటంచు వెట్టియై చెడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

అధీత్య సర్వవిద్యా శ్చ స్వానభిజ్ఞో వివేక్యపి ।
మూఢో విద్యాసు నిర్విణ్ణో వేమోస్మర్తో వినశ్యతి ॥

తా॥ జడుఁడు చదివిచదివి వివేకవంతుఁడుసై తనసంగతితెలిసికొనలేక చదువునకు విసివి వెట్టియై చెడిపోవుచున్నాఁడు.

840 కాంతిసైన ప్రేమ స్వాంతము రంజింపఁ, జింతతీరుఁ దరుణి చిక్కనపుడె
శివునియందుభక్తి చింతయుమరఁబోదు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్త్రియాం ప్రేమ్ణా మనో యస్య భక్తిత్ తస్యాస్తి నిస్సంశయం వ్యథా।
చింతాం సదాశివే భక్తిః న కుర్యా ద్వేమ! జాత్వపి ॥

తా॥ స్త్రీప్రేమ స్త్రీ చేఁజిక్కునపుడె మనస్సును రంజింపఁజేయును. వియోగమునఁ జాలబాధఁ గల్గించును. పరమేశ్వరుపై ప్రేమ(భక్తి) సర్వదా నిశ్చింతగ సంతసముఁ గల్గించును.

841 పూజఁ జేతుఁజేయఁ బూజారితానాను, పూజ్యవస్తువెన్న భువిని తాను
ఏడఁబూజఁజేయు నెల్లదిక్కులుఁదానె, విశ్వదాభిరామ వినురవేమ॥

కృత్వా కృత్వా సదా పూజాం భవే ద్వేమార్చక స్స్వయమ్।
పూజ్యవస్తు స్వయం సర్వం స్వయం క్వ కురుతేఽర్చనామ్॥

కా॥ పూజఁ జేయఁజేయఁ బూజ్యవస్తువుఁ బూజారియుఁగూడ తానే యగును. ఎల్లదిక్కులఁ దానెయైయుండఁ బూజఁజేయుట యెక్కడ?

ధేనికి? (వి) బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్, బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా॥ (గీత).

842 పురహరునకు నేతఁ బురువు తానేసిన, స్థిరముఁగల్గు జ్ఞానజీవకుయ్యె
నేతకేమివచ్చె నిజభక్తి హేతువు, విశ్వదాభిరామ వినురవేమ॥

పురారే ర్వయనా న్ముక్తి రూర్ణనాభే ర్బభూవ హి ।
వయనేన కియాం ల్లాభః స్వభక్తి ర్వేమ! కారణమ్ ॥

తా॥ సాలెపురుగు కాళహస్తీశ్వరునకు నేతనేసి యీశ్వరకృపకుఁ బాత్రమయ్యె నందురు. అచ్చట ప్రాధాన్యము దానిభక్తికా? నేతబట్టకా?

843 పంచభూతములను బరఁగ నిందిరియములు, సంచరించినపుడె జగముఁగలుగు
సంచరింపకున్న జగమెట్లుకలుగురా?, విశ్వదాభిరామ వినురవేమ॥

యదా చరం తీంద్రియాణి పంచభూతేషు సర్వధా।
తదా జగ ద్భవే ద్వేమ! నోచే ద్భాతి జగ త్కృతమ్? ॥

తా॥ పంచేంద్రియములు పంచభూతముల సంచరించినప్పుడే ప్రాపంచిక సృష్టి కలుగుచున్నది. లేకున్నఁ గలుగునా?(వి) శ్రోత్రం చక్షు స్స్పర్శనంచ రసనం ఘ్రాణమేవ చ, మనశ్చాయ మధిష్ఠాయ విషయా నుప సేవతే। గీత।

844 నియతవృత్తిమీతి నిటలదుర్గముఁజేరి, భయములేక యుండు బ్రహ్మవేత్త
జయముఁగలుగ ముక్తిఁ జవిఁజూచుచుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

అతీత్య నియమం వేమ! ఘాలదుర్గం ప్రవిశ్య చ ।
నిర్భయో బ్రహ్మవి త్తిష్ఠేత్ జయీ ముక్తి మవాప్నుయాత్ ॥

తా॥ బ్రహ్మవేత్త నియతిమీతి నిటలదుర్గముఁజేరి నిర్భీకుఁడై జయముఁగాంచి ముక్తినొంది బ్రహ్మసంచమాఘర్షముఁ జవిఁజూచుచుండును. (వి)॥భువోర్మధ్యే ప్రాణ మావేశ్య సమ్యక్ సతం పరం పురుష ముపైతి దివ్యమ్॥ గీత॥

845 దాన మమరఁజేయు దరిఁజెప్పనయ్యది, చనము నమ్మినేని మాయముంచు
జ్ఞానళికనమ్మఁ జంపును వైరుల,విశ్వదాభిరామ వినురవేమ॥

తారయేద్ధి కృతం దానం విస్రబ్ధం వంచయే న్మనః ।
విస్రబ్ధా జ్ఞానకళికా వేమ! హంతి విరోధినః ॥

తా॥ మనస్సును నమ్మి యేమఱుపాటువహించిన మాయలోముంచును. త్యాగబుద్ధినిఁ గాపాడుకొనుచుండిన నొడ్డునకుఁజేర్చును. జ్ఞానజ్యోతిని వ్యాపింపఁజేసినఁ గామక్రోధాదిశత్రువుల రూపుమాపును. (వి) పత్రై ర్విముక్తఃకౌంతేయ! తమోద్వారైస్త్రిభిర్నరఃఆచరత్యాత్మనశ్శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్। గీత।

848 తథ్యమైన పూర్ణతత్త్వము నీలోన, మిథ్య నరయఁగానె మిత్రమగును
సత్యనిత్యకర్మసాక్షిబ్రహ్మంబయా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! తథ్యం పూర్ణతత్త్వం మిత్రం మిథ్యావిమర్శినఃl
సత్యం నిత్యం చ యత్కర్మ తత్సాక్షి బ్రహ్మ కేవలమ్॥

తా॥ నీలోనఁగలుగు మిథ్యను (మాయను) గుర్తించినఁ దథ్యమగు పూర్ణతత్త్వము మిత్రునివలెఁ దోడ్పడును. సత్యనిత్యకర్మలకు సాక్షి స్వరూపుఁడే పరమాత్మ. (వి) కో టీర్థరోగో? భవపవ సాధో! 2 కి మౌషధం తస్య?విచార ఏవ॥ శం। ము। యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి, తస్యాహం న ప్రణశ్యామి స చమే న ప్రణశ్యతి। గీత।

847 కెక్కెత్తిచెప్పు మొక్కఁడే దేవుఁడు, నిక్కమునను లోన నిశ్చయండుఁ
జక్కఁజూచునతని సంతోషమున ముంచు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రతిష్ఠాప్య ధ్వజం బ్రూహి వేమైకో దేవ ఏవ సఃl
తత్త్వతోంతర్గత స్తిష్ఠేత్ పశ్యంతం తోషయే త్సదా॥

తా॥ కెండాయెత్తి "దేవుఁ డొక్కఁడే ఆతఁడంతటను నీలోపలను నున్నాఁడు. స్థిరుఁడు. వానిఁగాంచువాని శాశ్వతానందజలధి నోల లాడించును". అని నిస్సందేహముగ నెలుగెత్తిచాటుము. (వి) కౌంతేయ! ప్రతి జానీహి న మే భక్తఃప్రణశ్యతి। గీత।

848 జీవుఁడశఁగమాయ చిక్కులుపడఁనీలో?, కాయ కాకపంబు కహ్నిఁగూడి
దేహియవఁగనొచ్చె దేహంబులందొప్పి, విశ్వదాభిరామ వినురవేమ॥

జీవఃకోవేత్తి? కిం నేమ! విమృశంతి నభోఽనిలమ్।
వహ్నిం సంగత్య దేహీతి కథ్యతే దేహయోగి॥

తా॥ జీవుఁడనఁ జిక్కుఁనఁ బడుచున్నారు. ఆకాశము గాలి అగ్ని కలిసి దేహమున దేహి యగును. వాని దుమారము అజ్ఞానముఁ దొలఁగిన జీవుఁడే దేవుఁడగును. (వి) మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనఃమన ష్షష్ఠా నీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి। గీత।

849 జీవగుణముఁగల్గు జీవంబు బ్రహ్మంబు, సాటివచ్చు మెట్లు సరవిఁదెలియ
నూరికుక్క సింగ మొక్కటి యగునొక్కో!, విశ్వదాభిరామ వినురవేమ॥

జీవో జీవగుణోపేతో బ్రహ్మసామ్యం లభేత కిమ్? ।
గ్రామసింహశ్చ సింహశ్చ కథం వేమ! సమౌ భువి ॥

తా॥ జీవలక్షణములుకల జీవుఁడు దేవుఁడు కాఁడు. గ్రామసింహము (కుక్క) సింహము నొకటి యగునా? (వి) పరమఃపురుషఃపార్థ! భక్త్యా లభ్య స్త్వనన్యయా। గీత।

850 పరముఁగోరవట్టి పామరజనులకు, స్థిరము కాదు బుద్ధి చిక్కఁబోదు
తరముఁగాని పరముఁ దలపోఁతయగును రోఁత, విశ్వదాభిరామ వినురవేమ॥

న వాంఛంతి పరం మూఢా యే తేషాం న స్థిరా మతిః ।
తదశక్యపరాపేక్షా జుగుప్సా వేమ! కేవలమ్ ॥

తా॥ పరముఁగోరని పామరులకు బుద్ధి స్థిరముగనుండదు. స్థిరబుద్ధికిఁగాని పరము గోచరింపదు. అస్థిరబుద్ధులు పరముఁగోరుటయే రోఁత(వి) కో వా జ్వరఃప్రాణభృతాం హి చింతా। (శం। మణి)

851 పదునుగలుగ బ్రూను పచ్చనైయుండును, తీపిగలుగ లంజె యింటనుండు
తలఁపుగలుగ హరియుఁ దనయొద్దనేయుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

యద్యార్ద్రితా వేమ! మూలే హరిత స్యాత్స్యదా తరుః ।
దానా ర్ద్రతాం వసే జ్జారా స్మృతా స్యా ద్ధరి రంతికే ॥

తా॥ పదునుకలిగియున్నఁ జెట్టు పచ్చగ నుండును. ఇచ్చుచుండిన నుంచుకొన్నది యింటఁబడియుండును. భక్తికలిగియున్న భగవంతుఁడును బ్రక్కనేయుండును.

852 జీవులెల్ల ముందు జీవాత్మపరమాత్మ, జతనెఱుంగఁబాపజలధిఁబడరు
సాక నతుపువాఁడు నట్టేటముంగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అగ్రే జీవాగతిం జ్ఞాత్వా జీవాత్మపరమాత్మనోః ।
వేమాఘూర్ణా న మజ్జంతి కిమజ్ఞే న్నావికోఽంబుధౌ ॥

తా॥ జీవాత్మపరమాత్మలసంబంధ మెఱిఁగినఁ బాపసముద్రమున మునుఁగఁడు. నావను నడుప నేర్చినవాఁడు నట్టేట మునుఁగునా? (వి) యథా జలం జలే క్షిప్తం క్షీరం క్షీరే ఘృతే ఘృతమ్, అవిశేషో భవేత్తద్వ జ్జీవాత్మ పరమాత్మనోః। ఉ। గీత।

858 కాలధర్మమెఱిఁగి కపటవృత్తులుమాని, యాలుపిల్లలందు నాశవదలి మేలుగాను శివుని మేల్కొని చూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! జ్ఞాత్వా కాలధర్మ ముత్సృజన్ కూటచేష్టితమ్ ।
త్యక్త్వా దారసుతాద్యాశాః పశ్య జాగృత్య తం శివమ్ ॥

తా॥ కాలపరిస్థితిఁదెలిసి కపటవృత్తులు వీడి సతీసుతాదిమమకారములఁ ద్యజించి అజ్ఞానతమస్సునుండి నిద్రమేల్కొని పరమేశ్వరుఁగాంచిన మేలు చేకూరఁగలదు.(వి)అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహామ్, విముచ్య నిర్మను శ్శాంతో బ్రహ్మభూయాయ కల్పతే॥ గీత॥

859 ఆకుపక్కసున్న మవిమూఁడుపన్నెలు, నేఁపైనచోటఁ దాకు నెఱుపు సోకి త్రిగుణ మట్లు శోభించుఁ బరమాత్మ, విశ్వదాభిరామ వినురవేమ॥

పత్రపూగసుధాద్రవ్య త్రివర్ణైక్యేన రక్తిమా ।
భవే ద్వేమ! తథై వాత్మా శోభేత త్రిగుణైర్యుతః ॥

తా॥ తెల్లనిసున్నము ఎఱ్ఱనివక్క పచ్చనియాకుఁ గలిసి యెట్టని తాంబూల మగును. అట్లే సత్త్వరజస్తమో గుణముల సంపుటియే పరమాత్మ. (వి) ఉదాసీనవ దాసీనో గుణై ర్యో న విచాల్యతే, గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేంగతే॥ గీత॥

860 బ్రహ్మాండము మేను ప్రాణంబు దగ గాలి, మిత్రచంద్రాగ్నులు నేత్రద్వయము మతియు బ్రహ్మమనఁగ మహిమీఁదలేదయా?, విశ్వదాభిరామ వినురవేమ॥

బ్రహ్మాండం స్యా ద్వేమ! దేహం ప్రాణస్తు పవన స్తథా ।
అగ్న్యర్కేందులోచనో బ్రహ్మైతా దితరం కుతః?॥

తా॥ శరీరము బ్రహ్మాండము, ప్రాణము గాలి, నేత్రములు సూర్యచంద్రాగ్నులు.జీవుడు పరమాత్మ. ఇదంతయు నిచటనే యున్నది. (వి) తత్త్వం కిమేకం? శివ మద్వితీయం 2 ఇదం శరీరం కౌంతేయ! క్షేత్రమిత్యభిధీయతే, ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః। గీత।

856 పుడమి యుప్పరంబుఁ బుక్కొనె జగముల, రక్ష సేయఁగల్గు రాజు లెవరు?
మహిపతియనుపేరు మనుజున కెట్లగు?, విశ్వదాభిరామ వినురవేమ॥

పృథివ్యా నభసా వేమ! జగద్వ్యాప్తం సమంతతః।
అవితుం కే తు రాజానః మహీపాఖ్యా నరస్య కా ॥

తా॥ భూమ్యాకాశముల మధ్యప్రదేశమంతయుఁ బాలించుప్రభువునకు భూపతియనుపేరు సార్థకముకాని మానవమాత్రున కదెట్లు సార్థకము?

857 పతనమొందునట్టి పక్వఫలంబును, బట్టితినఁగలాఁడు పచ్చికాయ
కాన పడనిరీతి నైహికముండును, విశ్వదాభిరామ వినురవేమ॥

సుపక్వఫలభోక్తా య శ్శలాటో ర్వేమ! భూదనే।
నేహాం స కురుతే తద్వత్ నైహికే వర్తతే యతిః ॥

తా॥ పరిపక్వఫలము భుజింపఁదలంచునతఁడు పచ్చికాయ కాశపడనట్లు పరిపూర్ణబ్రహ్మానంద మనుభవింపఁదలంచునతఁ డైహికముల కిచ్చగింపఁడు

858 పతగ మితరజంతు వితతికంతకుమేటి, యగును? నొక్కలుండి యెగురకున్న
పట్టియోగి యిట్టిదైనఖిలాఁడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

అంతరిక్షే స గచ్ఛే చ్ఛేత్ ఘనతా కాస్తి పక్షిణాః?।
యో వ్యర్థాడంబరో యోగీ స వేమైతాదృశాః ఖలు ॥

తా॥ నొక్కలుండి యెగురలేనిపక్షిని జంతువులకన్న మిన్నగ భావించనియట్లు ప్రభావసంపన్నుఁడు కాని యోగిని మానవులకన్న మిన్న యనము. (వి) యోగినామపి సర్వేషాం మద్గతే నాంతరాత్మనా, శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః॥ గీత॥

859 నివురుగప్పినట్లు నిశ్చలభక్తితో, దగిలియుండ ముక్తి తా నెవచ్చు
జగతినొప్పఁజెప్పు జాణయుమతిలేఁడు, విశ్వదాభిరామ వినురవేమ॥

భస్మచ్ఛన్నాగ్నిసంకాశో వేమ! య స్థిరభక్తిమాన్ ।
తస్యాయాతి స్వయం ముక్తిః న లోకామోదకృజ్జనః॥

తా॥ నివురుగప్పు నిప్పువోలె నిశ్చలభక్తితో నుండ ముక్తి తనంత టదే పొందును. ఈపాడులోకమునకు నచ్చఁజెప్పవలెనను నభిలాషఁ బెట్టు కొనకుము. దీనికి నచ్చఁజెప్పు నెఱజాణ యెవ్వఁడును లేఁడు. (వి) తుల్య నిందా స్తుతి ర్మౌనీ. సంతుష్టో యేన కేనచిత్,అనికేతస్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః। గీత।

860 నరుఁడైనైన లేక నారాయణుండైనఁ, దత్త్వబద్ధుఁడైన ధరణినరయు
మరణమున్న దనుచు మదిని నమ్మఁగవలె, విశ్వదాభిరామ వినురవేమ॥

నరో నారాయణోవాపి తత్త్వబద్ధోపి వా భువి ।
వేమాస్తి మరణం నూన మితి చేతసి విశ్వసేత్ ॥

తా॥ నరుఁడుకాని నారాయణుఁడుకాని జ్ఞానికాని యజ్ఞానికాని పుట్టిన దేహికి మరణము నిశ్చయము. (వి) జాతస్య మరణం ధ్రువమ్.

861 తరుణియుంగ మెల్లఁ బురుషుఁడెఱుంగును,బురుషునంగ మెల్లఁ బొలఁతి యెఱుఁగుఁ
జీరకట్టకున్న సిగ్గనొ యొగ్గనొ, విశ్వదాభిరామ వినురవేమ॥

తరుణ్యంగం పుమాన్వేత్తి పురుషాంగం తథాంగనా ।
వస్త్రాధారణమాత్రేణ కా లజ్జా? వేమ! కా వ్యథా?॥

తా॥ మానరక్షణకే వస్త్రధారణకాని పురుషమర్మము స్త్రీకి స్త్రీ మర్మము పురుషునకుఁ దెలియనిదికాదు. మానావమానముల కతీతుఁడగు యోగికి దానిసంబంధము కనఁబడదు. (వి) సమశ్చాత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః, శీతోష్ణసుఖదుఃఖేషు సమ స్సంగవివర్జితః।

862 డాగుపడినపండు భాగులేదందురు, అట్టిడాగు తమది యురయులేరు
తమ్ము నెంచువారు తమడాగుకానరు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఫలం కలుషితం వేమ! న సాధ్వితి వదంతి హి ।
స్వకల్మషం న మన్యంతే నాత్మశ్లాఘీ స్వదోషవిత్ ॥

తా॥ తమ్ము గొప్పగఁదలంచువారు తమయపకీర్తియను మచ్చను గుర్తింపలేరు. డాగుపడిన పండును వాడుదుమా?

863 టక్కుడయోగియెంత టాటోటుఁజేపిన, వివర మరసినంత వెగటుగల్గు
పరముగన్న నరకబాధయు సిద్ధంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

యది కుర్యా ద్వృథార్భాటం హేయం స్యా ద్భూటయోగినః।
పరం శూన్యం తస్య వేమ! భవే చ్చ నరకవ్యథా ॥

తా॥ టక్కరియోగి యెంత తమాషాచేసినను వానిపద్ధతి తెలిసినమీదట వెగటుఁ గల్గించును. వానికి నిహపరసుఖములుండవు. నరకబాధ తప్పదు.

864 చనఁగఁజనఁగఁదాఁకుఁ జనుతోఁగివలోఁగాశి, వినఁగవినఁగఁ బ్రణవవిధవరవి
కనఁగఁగనఁగఁ బుట్టుకారణ మగపడు, విశ్వదాభిరామ వినురవేమ॥

యాతేయాతే ప్రవిశేత్కాశీం ప్రణవం చ శ్రుతేఃశ్రుతే ।
దృష్టేదృష్టే వేమ! సృష్టేః కారణం దృశ్యతే స్వయమ్ ॥

తా॥ పోఁగాపోఁగాఁ గాశి (భ్రూమధ్యస్థానము) త్రోవలోఁదగులును. వినఁగావినఁగాఁ బ్రణవనాదము వినఁబడును. చూడఁగాచూడఁగా సృష్టికి నాదికారణమును గోచరించును. (వి) యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః, క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత!

865 ఘటములజలములందు గగనంబుఁగాన్పించు, ఘటపుజలములేమి గగనమేదీ?
ఘటములోనిజ్యోతి కృతమునఁజూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రతిబింబో ఘటజలే బింబోనాస్తి జలాస్థితౌ ।
జ్యోతి ర్వేమ! ఘటాంతస్థం క్రమశః పశ్య నిశ్చలమ్ ॥

తా॥ నీటికుండయున్న నాకాశము ప్రతిబింబించును. కాని లేకున్నఁ బ్రతిబింబించదు.అట్లే యీఘటము(శరీరము)నందలిజ్యోతిస్స్వరూపమును క్రమమునఁ గాంచుము. (వి) యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే, శరీరస్థోఽపి కౌంతేయ! తథాత్మా నోపలిప్యతే। గీత।

866 నూఁటొలుపదివేలు కూఁటయుండినచోటఁ, దల్లిసెఱిగివచ్చు దానికొఱవ
పరమయోగిసెఱిగి భక్తుఁడున్నచ్చును, విశ్వదాభిరామ వినురవేమ॥

పశూనామేషిసంఘానాం వేత్తైకత్రస్థితేఽపి చ ।
జ్ఞాతాత్మాంబామేతి లచ్ఛాబో భక్త స్సద్యోగినం తథా ॥

తా॥ పదివేలగొఱ్ఱెల మందయందును గొఱ్ఱెపిల్ల తల్లిని గుర్తించి చేరునట్లు భక్తుఁడును బరమయోగిని గుర్తించి చేరఁగలఁడు.

867 గుహలలోనఁజొచ్చి గురువునువెదకఁగఁ, క్రూరమృగమొకండు తారసిలిన
ముక్తిదారియదియె ముందుగాఁజూపును, విశ్వదాభిరామ వినురవేమ॥

గుహాఃప్రవిశ్య వేమేనా గుర్వన్వేషణకాండిణఃఁ।
యది క్రూరమృగాప్తిస్యాత్ మార్గం ముక్తే స్స దర్శయేత్ ॥

తా॥ గుహలఁజేరి గురువునువెదకు నజ్ఞానికి నక్కడక్రూరమృగమేదైనఁ దారసిల్లిన నది ముక్తిమార్గము మొదటనే చూపును.

868 కస్తురివలపేల గజరాజమునకెన్నఁ?, దనదుమదపుధార తానికాక
యోగికేల రంభ యోగహర్షంబుండ?,విశ్వదాభిరామ వినురవేమ॥

కిం కస్తూరీసుగంధేన? వినా స్వమదసౌరభమ్।
గజస్య యోగహృష్టస్య రంభయా వేమ! కిం మునేఃఁ? ॥

తా॥ మదపుచేనుగునకుఁ దన మదధారాపరిమళంబుండ వేఱే కస్తూరీ మమకారముతో దానికిఁ బనిలేనట్లు యోగికి సమాధివలనఁగలుగు బ్రహ్మానందంబుండ వేఱే రంభాసంభోగసుఖకాంక్ష యెందుల కుండును?

869 కలుపుఁదీసి నరులు కాపాడిపైరులఁ, బెంచుపెద్దమవలెను బెనిచిమదిని
దృశ్యములనుద్రుంచి తెంపుగానుండుము, విశ్వదాభిరామ వినురవేమ॥

సస్యం రక్షేన్నరో వేమ! యథోత్థాత్య తృణాదికమ్।
తథా చిత్తాత్ దృశ్యజాలం మనో వర్ధయ నిస్పృహఃఁ ॥

తా॥ రైతులు కలుపుఁదీసి చక్కఁగాఁ బైరులఁబెంచి ఫలిత మనుభవించునట్లు బాహ్యదృశ్యములఁ ద్రుంచి నిస్పృహుండవై బ్రహ్మానంద సుఖ మనుభవింపుము.

870 కలుగుసుఖములెల్లఁ గల్లగారోయుము, మెలగుచుండవలయు మిహపరములఁ
దిరుగుసేర్పుఁజూడ ధీరుఁడె యగునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాప్తాని సర్వసౌఖ్యాని మిథ్యారూపాణి భావయన్।
చరేద్భాస్కరవద్వేమ! ధీర స్సంచారకోవిదఃఁ ॥

తా॥ కలుగుసుఖములన్నియుఁ గల్లలుగాఁ భావించి విడుచుచు, ధీరుఁడై సూర్యునివలె విధ్యుక్తధర్మమున సంచరించుచునే యుండవలెను.

871 ఈనినట్టిపులినిఁ బూనిచంపఁగవచ్చు. మనమునమర్మ మరసి కనఁగవచ్చు
తారకంబుమఱగి తగులుటసాధ్యమా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! వ్యాఘ్రిం ప్రసూతాపి హంతుం శక్యా ప్రయత్నతః।
వేత్తుం శక్యం మనోమర్మ న తారకగతి స్తథా ॥

తా॥ ఈనినపులినిఁ జంపవచ్చు. అసాధ్యమగు మనస్సు మర్మముఁ దెలిసికొనవచ్చు. కాని తరించుమార్గము విడువక యాసక్తితో బ్రహ్మ పదార్థమును గాంచి సుఖించుట సులభసాధ్యముకాదు.

872 తోలుఘటములోనఁ దొలఁగకయున్నప్పు, డాలుమగలు ప్రీతి నలరుచుండు
జీవి ఘటమువిడువఁ జిక్కుఁడిపోవురా, విశ్వదాభిరామ వినురవేమ॥

యావచ్చర్మఘటస్థా స్తుః తావత్సక్తౌ సతీపతీ।
విముంచతి ఘటం జీవే సంబంధో వేమ ! నశ్యతి॥

తా॥తోలుకుండ (శరీరము) లోనుండి తొలఁగకయున్నప్పుడే యాలు మగలసంబంధము.జీవి ఘటమువిడిచిన నాసంబంధము తనంతఁదానేపోవును

873 చమురురాచుకొన్నఁ జర్మంబు మెఱుఁగెక్కు, సాముఁజేయ మేను సత్తువెక్కు
జ్ఞానమార్గమెఱుఁగఁ గడతేరు జన్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

త్వగ్భాతి స్నేహసంలిప్తా వ్యాయామేన బలం తనోః।
జ్ఞానమార్గే పరిజ్ఞాతే స్యా ద్వేమ ! సఫలం జనుః ॥

తా॥ చమురురాచుకొన్నఁ జర్మము నునుపెక్కుఁమ. సాముఁజేసిన శరీరమునకు సత్తువెక్కును. అట్లే జ్ఞానమార్గమెఱిఁగిన జన్మము కడతేరును. (వి) సర్వం జ్ఞానప్లవేనై వ వృజినం సంతరిష్యసి। గీత।

874 ఖచరవరులు భువినిఁగనపడరందురు, కానవచ్చినంత గారవింతురా?
తల్లిదండ్రిగురులుఁ దత్సములా ?ఁరొకో! విశ్వదాభిరామ వినురవేమ॥

ఖేచరాస్తు న దృశ్యంత ఇతి వేమ ! బ్రువంతి హి ।
కిమాద్రియంతే? తాన్ దృష్ట్వా పిత్రాద్యాః కిం న తత్సమాఃా?॥

తా॥ దేవతలు మానవుల కీలోకమునఁ గనఁబడరందురు. కనఁబడిన గారవింతురు కాఁబోలు. తల్లి దండ్రి గురువు దేవతలతో సమానులుకారా?

875 కాయ మున్నయపుడె కామాదులను రోసి, జ్ఞానమార్గమునకుఁ గడఁగవలయుఁ
జాగుఁజేయుఁ గాయజేగిన నేమగు? విశ్వదాభిరామ వినురవేమ॥

దేహే స్థితే హి కామాదీన్ ఛిత్వా జ్ఞానపథాయ చ ।
యతేత వేమాలస్యేన కాయాపాయే తు కిం ఫలమ్? ॥

తా॥ శరీరమున్నపుడే కామక్రోధాదుల రోసి జ్ఞానమార్గమునకుఁ బ్రయత్నింపవలెను. జాగుఁజేసిన శరీరమూడిన మఱల నిట్టి సదవకాశము లభ్యమగునా? (వి) శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్।

876 ఎట్టియోగియైన నిల మన్మథావస్థ, తెలియవచ్చెనేనిఁ డేటుగాను
యోగమెల్లమండి జోగియైపాడగు, విశ్వదాభిరామ వినురవేమ॥

యోగినోఽపి స్మరావస్థా విస్పష్టా దృశ్యతే యది ।
నష్టయోగో భవే ద్వేమ ! భ్రష్టత్వం ప్రాప్నుయా త్తదా॥

తా॥ ఎట్టియోగియైన మన్మథావస్థకలిగిన యోగము మండి పనికిమాలిన జోగియై చెడును. (వి) జ్ఞాతుం న శక్యం చ కిమస్తి స్త్రైణమ్? యోషిన్మనో యచ్చరితం తదీయమ్. 2 విజ్ఞాత్ మహోవిజ్ఞతమోస్తి కోవా? నార్యా పిశాచ్యా న చ వంచితో యః। (శం। మణి)

877 ఈషణత్రయంబు నెడపంగ నేరక, మోహరాశిలోన మునిఁగియుండు
జనుల కెట్లు మోక్షసౌఖ్యంబు గల్గును?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమేషణత్రయం త్యక్తుమశక్తానాం సమంతతః ।
నృణాం మోహోబ్ధిమగ్నానాం కథం మోక్షసుఖం భవేత్? ॥

తా॥ దారేషణ ధనేషణ పుత్రేషణములనెడు నీషణత్రయమునఁ జిక్కి మోహసముద్రమున మునిఁగియున్న జనుల కెట్లు మోక్షసౌఖ్య మబ్బును?

878 ఈశుమీఁదభక్తి యిసుమంతలేకను, బాశములనుజిక్కి ఫలముఁగనక
కాశియాత్రిఁబోవఁ గాలుఁడెయుంగఁడా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాత్యల్పాం శివేభక్తి మకుర్వన్ మోహపాశగః ।
ఫల మప్రాప్య యః కాశీం యాతి వేత్తి న కిం యమః? ॥

తా॥ పరమేశ్వరభక్తిలేక మోహపాశములఁజిక్కి యిచ్చట ఫలితముఁ గాంచక కాశియాత్రికుఁబోయినమాత్రమునఁ గాలస్వరూపియగు భగవంతుఁడతని నెఱుంగకుండునా?

879 ఈతరాని మనుజుఁ డెగరోజి దిగరోజి, యేఱుదాటుఁగలఁడె? యాదఁబోయి పరిజ్ఞలేనివాఁడు పరలోకమందునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అలబ్ధతరణోపాయో వ్యర్థాయాసో నదీజలమ్ ।
కథం తరతి? వేమైవ మజ్ఞాన్యాప్నోతి కిం పరమ్?॥

తా॥ ఈతరానివాఁడు ఎగరోజి దిగరోజి యేటిలో మునుఁగును. కాని దాటలేఁడు. అట్లే ప్రజ్ఞలేని పామరుఁడును బరలోకసౌఖ్యముఁ బొందఁజాలఁడు. (వి) శల్యం పరం కిం? నిజమూర్ఖత్వ। (శం॥మణి)

880 ఇహమునందు సుఖము లీడేరఁగాలేదు, పరము నమ్మెనేని భ్రమకుఁగలదె? మొదటలేనిసుఖము తుది నెట్లు కలుగును?, విశ్వదాభిరామ వినురవేమ॥

సుఖం న ప్రాప వేమేహ విసృజ్య చ పరం తతః ।
కిం జీవనేన నాదౌ య త్సుఖ మంతే కథం భవేత్?॥

తా॥ ఇహమునం దేవిధమగు సుఖమును బొంద లేఁడు. అట్టివాఁడు పరము నమ్ముకొనిన నాసుఖమునుమాత్రముఁ బొందఁగలఁడా? మొదట లేని సుఖము తరువాత మాత్ర మెట్లు రాఁగలదు?

881 ఇంద్రలోకమనఁగ నిందర్జాలమనఁగ, నిందర్పదవియనఁగ నిన్నియొక్కటె కలియుఁగమున నరులు కానరు భ్రమచేత, విశ్వదాభిరామ వినురవేమ॥

ఇంద్రలోక శ్చేంద్రజాలం వేమేందర్ పదవీ తథా ।
ఏతత్సర్వం సమం భ్రాంత్యా న పశ్యంతి నరాః కలౌ ॥

తా॥ ఇంద్రలోకమన్నను, ఇంద్రజాలమన్నను, ఇంద్రపదవియన్నను నొక్కటే. భ్రాంతిచేఁ గలిని మానవులు దీనిని గుర్తింపఁ జాలకున్నారు.

882 అస్థిరమగుమేని కదరుపాటులనొంది, పెక్కువిధులచేతఁ బెంచిపెంచి అగ్నికిచ్చు లేక యడవినక్కలకిచ్చు, విశ్వదాభిరామ వినురవేమ॥

అస్థిరం దేహ మాలోక్య వేమ! దర్పసమన్వితః ।
సమ్య క్సంవర్ద్య దత్తేఽంతే వహ్నయే వా శివాళయే॥

తా॥ అస్థిరమగు నీశరీరమును నదరిపడుచు ననేకవిధములఁ బెంచిపెంచి తుదకు నగ్నికో యడవినక్కలకో సమర్పించును.

883 క్షమగలట్టియతఁడు సాధుశైలోభ్లిు, నోర్పుఁబోలునట్టిదుర్వ్రఁగలదె?
కన్నెవచ్చు మేలు లెన్నైన నొనగూడు, విశ్వదాభిరామ వినురవేమ॥

క్షమావాన్ యాతి సాధుత్వం నాస్తి కాఽపి క్షమా సమా।
క్షమయా వేమ! కీర్తి స్స్యాత్ శ్రేయాంసి బహుళానిచ॥

తా॥ ఓర్పునుబోలు మంచిగుణము మఱొకటిలేదు. ఓర్పుగలవాఁడే సాధువనఁబరగును. తేజశ్శాలియగును. లాభములఁబొందును.

884 హేమనగము చేత నెప్పుడుఁగలవాఁడు, వెండికొండమీఁద వెలయువాఁడు
ఎత్తవలసె బిచ్చ మేమనవచ్చురా, విశ్వదాభిరామ వినురవేమ।

యస్య హస్తే కాంచనాద్రిః నివాసో రజతాచలే।
సోఽపి వేమావశో భూమౌ భిక్షార్థం వ్యచరత్ ఖలు॥

తా॥ బంగారపుకొండ(ధనుస్సుగా)చేతియందుఁగలవాఁడు. వెండికొండ మీఁదఁ గాపురముఁ జేయువాఁడు సగు శివుఁడు బిచ్చమె త్తవలసివచ్చెను. ఇఁక జెప్పెదిదేమి!

885 సుఖము లెల్లఁదెలిసి చూడంగ దుఃఖముల్, పుణ్యములును బాపపూర్వముఁ గొంతమీఁదిదొంగ కోర్కులవిధమ ట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

సుఖాని వేమ! సర్వాణి దుఃఖాంతాని తథైవ చ
పుణ్యాని పాపరూపాణి మూలే చోరమనోరథాః॥

తా॥ సుఖములును దుఃఖముఁ గల్గించునవే. పుణ్యకార్యములును బాపముఁ గల్గించునవే. సంసారికాంక్షలు కొంతవేయఁబడిన దొంగయొక్క కోరికలవంటివే సుమా.

886 సాహసమునవైన సత్యముఁజేసైన, మోహబుద్ధివిడిచి ముక్తిఁబొందఁగ
వచ్చు సుదిని గురునిఁ బెలుచేయియుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

సత్యేన సాహసేనాపి త్యక్త్వా మోహమతిం బుధ!।
జ్ఞాత్వా ముక్తిం వేమ! చిత్తే గురుం స్థాప్య ప్రవర్తయ॥

తా॥ సాహసముచేఁగాని ఋజుత్వముచేఁగాని మోహమును విడి ముక్తి మార్గము నెఱిఁగి మనస్సును నిలిపి సద్గురువు నాశ్రయించి తరింపుము.

887 సవతితల్లిచూడ సాకులనెఱుపును, స్వంతతల్లికలెను సైపడెపుడు
వింత లణఁచి లోన విజ్ఞానమందుము, విశ్వదాభిరామ వినురవేమ॥

సపత్నీజననీ వేమ ! సదా రంధ్రగవేషిణీ।
న స్వమాతేవ సహతే హ్యభాగ్యంతో జ్ఞాన మాప్నుహి ॥

తా॥ సొంతతల్లి సహనముఁజూపినట్లు సవతితల్లి చూపక చాడీలుచెప్పును. కన్నతల్లివంటి నీయంతఃకరణమును నమ్మి విజ్ఞానమందుము. సవతితల్లి వంటి వింతల (బాహ్యాదృశ్యముల) నమ్మకుము.

888 సక్తికలుగుపనులు చక్కఁగానెఱవేరు, భక్తికలుగుపూజ ఫలమునిచ్చు
యుక్తికలుగుమాట యొప్పును భువిలోన, విశ్వదాభిరామ వినురవేమ॥

సక్త్యా సమ్య క్క్రియా లభ్యా భక్త్యా పూజా ఫలప్రదా।
యుక్త్యా చ సహితం వేమ ! వచనం రాజతే సదా ॥

తా॥ సామర్థ్యముకల పనులు నెఱవేరును. యుక్తికలుగుమాట శోభిల్లును. భక్తికలుగుపూజ ఫలితమిచ్చును.

889 శ్వాస లాగి విడిచి సాధింపనేర్చిన, మోసపోక ముక్తి మూటఁగట్టు
దోసకారిగుణము గాసిఁబెట్టకపోదు, విశ్వదాభిరామ వినురవేమ।।

యో వేమ ! నిర్జితశ్వాసః సాధితుం శక్నుయాత్ ఫలమ్ ।
స ముక్తిం యాతి నిర్మోహో దుర్గుణః కిం న బాధతే ?॥

తా॥ దుర్గుణము బాధపెట్టకపోదు. వాయుసాధకమున మనస్సును లొంగఁదీసిన మోసపోక ముక్తి మూటఁగట్టవచ్చును. (పి) మనః కృతం కృతం మన్యే న శరీరకృతం కృతమ్, యేనై వాలింగితా కాంతా తేనై వాలింగితా సుతా।

890 వీరశైవధర్మవిధము లెతింగియుఁ, బ్రహ్మవిద్యమోఁదఁబరఁగనేని
బెలఁగి పులికి బంటు సింగపుఁబిల్లయా, విశ్వదాభిరామ వినురవేమ॥

య స్తు ధర్మాన్ వీరశైవాన్ వేత్తి న బ్రహ్మవర్త్మని ।
యది తిష్ఠే చ్చరే ద్వేమ ! సింహో వ్యాఘ్రశఠో యథా॥

తా॥ త్యాగబుద్ధికల వీరశైవధర్మమెఱిఁగి యాపై బ్రహ్మవిద్యమీఁద నాసక్తి కలిగినఁ బులికి సింగపుఁబిల్ల బంటుగా నున్నట్లుండును.

991 రాయిరాయిఁజేర్చి రాముఁగా రాయఁగా, నున్నయైనయట్టు లన్ని పనులుఁ
బాటుఁజేసినంత పరిపాటియగునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

శిలాయాం శిలయా వేమ! ఘర్షి తాయాం ముహుర్ముహుః।
స్నిగ్ధం యథా తథా కార్యకరణాత్ స్యాత్ప్రయోజనమ్॥

తా॥ రాయియు రాయియు జోడించి రాపాడించిన నున్నగా నగునట్లు సమస్తకార్యములు సాధించినకొలఁది నెఱవేరఁగలవు.

992 బంటుతనముఁగాదు బలముతోఁ గట్టఁగా, వెంటనుండి మనసు వెలలఁబరచు
నింటగెల్చి రచ్చ నిల గెల్వవలెనయా, విశ్వదాభిరామ వినురవేమ॥

న పౌరుషం బలా ద్వేమ? బహిశ్శత్రువిదారణమ్।
వ్యథతేఽంతర్మనో గేహే జిత్వా వీధ్యాం జయే త్ఖలు॥

తా॥ మనస్సు తనతోనుండి బాధల నొందించును, అది జ్ఞానము చేతనేకాని శరీరబలముతో లొంగదు. ఇంటగెల్చి రచ్చ గెలువవలెను.

993 ఆయణు నుదయసంఖ్య యస్తమానపుసంఖ్య, జననమరణసంఖ్య జాతిసంఖ్య
దీని నెఱిఁగి యోగి ధీరుఁడైయుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

సూర్యోదయాస్తంభావానాం జాతీనాం మృత్యుజన్మనామ్।
సంఖ్యాం జ్ఞాత్వా వేమ! యోగీ ధీరస్సన్ వర్తతే సదా॥

తా॥ ఎన్ని సూర్యోదయములు, ఎన్ని సూర్యాస్తమయములు, ఎన్ని జననములు, ఎన్ని యుపాధులు, వీని నెఱింగియే యోగి ధీరుఁడగును.

994 సతులఁజూడఁజూడ సంసారి కాఁగోరు, సుతులు పుట్టఁ బుట్ట వెతలఁబడును
గతులుఁజెడఁగఁజెడఁగఁ గర్మమంచేదును, విశ్వదాభిరామ వినురవేమ॥

ముహుర్దృష్ట్వాసు యోషిత్సు వేమ! సంసారితాం వ్రజేత్।
సుతోదయే వ్యథా మీయాత్ భ్రష్టః 'కర్మేతి, రోదితి॥

తా॥ స్త్రీలఁ జూచినకొలఁది సంసారి కాఁగోరును. పిల్లలు పుట్టిన కొలఁది కష్టములపాలగును. కలిసిరానప్పుడు 'నాకర్మ' అని యేడ్చును.

896 మానసమున మంచి మల్లెపూలచవికె, భావిదోటఁజేసి పాలఁగూడి
భోగినయ్యెదవనఁ బోయెఁబో కాలంబు, విశ్వదాభిరామ వినురవేమ।।

మల్లికామండపం వాపీం వనం నిర్మాయ కన్యయా ।
రమేఽహమితి వేమైవం చింతత స్సమయో గతః ॥

తా॥ మనస్సులో "మంచి మల్లిపూలతోటవేసి యందలి మూతియొడ్డున నరపపై చక్కని కన్నెపిల్లతో హాయిగాఁ గాలము గడుపుదు" నని యను కొనుచుండఁగనే కాలము తీరిపోవును.

897 మర్మమెఱుఁగలేక మతములు కల్పించి, యుర్విజనులు దుఃఖమొందుచుండ్రు
గాజుటింటఁ గుక్క కళేబరపడురీతి, విశ్వదాభిరామ వినురవేమ॥

మర్మానభిజ్ఞా వేమోర్వ్యాం కల్పయిత్వా మతాని చ ।
శోచంతి హి జనాశ్చైవ భ్రాంతాః కాచకృతే గృహే ॥

తా॥ గాజుటింటఁ దన ప్రతిబింబములఁ జూచి కుక్క కలవరపడునట్లు రహస్య మెఱుఁగక మతములు కల్పించుకొని జనులు దుఃఖ మొందు చున్నారు. (వి) ఉద్ధరే దాత్మ నాఽత్మానం, నాత్మాన మవసాదయేత్, ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః॥ (గీత)

898 మంచిగంధముఁగన మనసురంజిల్లును, ఎంతొవాసనను చెన్నుచుందు
తామెఱుంగలేరు తమపూర్వవాసనల్, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాళు చందనే దృష్టే మనో హృష్యతి గణ్యతే ।
తద్వాసనా న జానంతి స్వయం స్వాః పూర్వవాసనాః ॥

తా॥ మంచిగంధపు వాసన మనస్సును రంజింపఁజేయ 'నాహా! యెంత మంచివాసన, అని వర్ణింతురు. కాని తమ పూర్వవాసనల గమనింపరు.

899 పూతగడ్డికేల పుట్టించె వాసన?, కనకము తనకేమి కల్లఁజేసె?
బ్రహ్మచేతలెల్లఁ బాడైనచేతలు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమోశీనరఘూసస్య కిం సుగంధః ప్రకల్పితః? ।
స్వస్మై హేమ్నాపరాద్ధం కిం? బ్రహ్మచేష్టా నిరర్థికాః ॥

తా॥ బ్రహ్మ అప్పురువట్టివేళ్ళకు సువాసనఁ గల్పించి బంగారము తన కేదియో యపకారముఁ జేసినట్లు దానికి లేకుండఁ జేసెను. ఇట్లే బ్రహ్మ చేతలన్నియు నిష్ప్రయోజనమైనవే సుమా!.

899 నింగికెగయువాఁడు నెటిలోకమునలేఁడు,బంగుఁదార్గువాఁడు బలియఁబోఁడు
కొంగయోగములను గోర్కు లడంగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అభ్రగామీ న లోకేఽస్తి న బలియాన్ కలంజభుక్ ।
బక యోగైఃకిం తు వేమ! వాంఛానాశో భవేత్ఫలు? ॥

తా॥ ఆకాశమున కెగురు యోగిలేఁడు. బంగుఁదార్గువాఁడు బలియఁడు, బక ధ్యానములఁ గోరికలు చావవు.

900 కంటిమంటచేఁ గాముని దహియించి, కామమునను గడమ గౌరిఁగూడె
నట్టి శివునికైన నంటెను గర్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

నేతార్గిన్నా స్మరం దగ్ధ్వా పశ్చాద్వేమ్నాతికాముకః ।
గౌరియుక్తోఽభవత్కర్మ తమీశమపి సజ్జతే ॥

తా॥ కంటిమంటచే మన్మథుని దహించి శివుఁడు తుదకుఁ గామమునకుఁ దట్టుకొనలేక గౌరినిఁగూడి యర్ధశరీర మిచ్చెను. అట్టి పరమశివునికైతము కామకర్మ లొంగఁదీసివేసెను.

901 హరికిదొరకెనందు రాసిరియప్పుడే, దొరకఁగాదె? విషము హరున కరయ
నెవనికెట్టులగునొ యెవ్వఁడెఱుంగును?, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాప్తా శ్రీర్హరిణా వేమ! విషఃప్రాప్తఃపురారిణా।
కో విజానాతి లోకేఽస్మిన్ కస్య కా ప్రాప్తిరిత్యహో!॥

తా॥ ఒకేసమయమునఁ బాలసంద్రమున శివునకు విషమును, విష్ణు మూర్తికి మహాలక్ష్మియు దొరకె నందురు. ఎవనికర్మప్రాప్తి యెట్టిదో యెవరికిఁ దెలియును?

902 పాటివాఁడు నిన్ను సాధింపఁగాలేఁడు, నైవమెపుడు నీకుఁ దప్పకున్న
భారతంబులోని పరమార్థ మిదెకదా ? విశ్వదాభిరామ వినురవేమ॥

దైవానుకూల్యయుక్తం త్వాం న శక్తా స్సాధితుం పరే
యనుక్తం భారతే వేమ! పరమార్థ మిదం హి తత్ ॥

తా॥ దైవము నీకనుకూలముగనున్న నిన్నెవరును సాధింపఁజాలరు. భారతమందలి పరమార్థమిదియే.

908 విత్త మొకనికిచ్చి వితరణగుణమునఁ, జిత్త మొకనికిచ్చి చెఱిచినాఁడు
బ్రహ్మచేఁతలన్ని పాడైనచేఁతలు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమైకస్మై ధనం దత్త్వా పరస్మై దాతృతాగుణే।
చిత్తం దత్త్వా భ్రంశయతే బ్రహ్మచేష్టా నిరర్థికాః ॥

తా॥ బ్రహ్మ ధన మొకనికి దాతృత్వము మఱి యొకనికి నిచ్చి పాడు పనిఁజేసెను. వాని చేఁతలన్నియు నిట్టివే.

904 మాన్యు తగినదైన మహితమౌవస్తువుఁ, గా నొనర్తు రట్లుఁగాకయున్నఁ
గాల్తు రట్లుఁగాదె కర్ములకును బాట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉచితం దారుఫలకం వస్తు కుర్వంతి సుందరమ్ ।
నోచే ద్వేమ ! దహంతీహ కర్మిచేష్టా స్తథావిధాః ॥

తా॥ భ్రమాను మంచిదైన మంచిమంచి పనిముట్ల కుపయోగింతురు. లేకున్నఁ దగులఁబెట్టుదురు. అట్లే దుర్మార్గుల పాట్లుండును.

905 మతియు దధిని ఘృతము, భ్రమానులం దనలంబు, సౌమ్యసుమములందు సౌరభంబుఁ
దిలలఁదైలమట్లుఁ దేజరిల్లుఁ జిదాత్మ, విశ్వదాభిరామవినురవేమ॥

ఘృతం దధ్ని తరుష్వగ్నిఃవేమ ! పుష్పేషు సౌరభమ్ ।
తైలం తిలేషు చ యథా చిదాత్మా రాజతే తథా ॥

తా॥ చిచ్ఛక్తి (పరమాత్మ) పెరుగున నెయ్యి, భ్రమానులో నగ్ని పుష్పమునఁ బరిమళము, నూవుల నూనెయు నున్నట్లు సర్వత్రయుండును. (వి) తిలమధ్యే యథా తైలం, క్షీరమధ్యే యథా ఘృతమ్, పుష్పమధ్యే యథా గంధః ఫలమధ్యే యథా రసః। కాష్ఠాగ్ని వత్ప్రకాశేత ఆకాశే వాయువ చ్చరేత్, తథా సర్వగతో దేహీ దేహమధ్యే వ్యవస్థితః ।ఉ। గీత।

906 దశరథుండు రామధరణీశుఁబట్టంబుఁ, గట్టఁజేయుఁదలఁపఁ గైక జడలు
తలఁపు మనదికాని దైవమదివేఱె, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! రామస్యాభిషేకయత్నం దశరథోఽకరోత్ ।
జటా దధౌ తదా రామఃపృథక్ చింతా పృథ గ్విధిః ॥

తా॥ దశరథుడు రామునకుఁ బట్టాభిషేకముఁ గట్టఁ బ్రియత్నింప నతఁడు జడలు ధరించుస్థితి సంభవించెను. అలోచన మనదికాని దైవికము వేఱుగనే యుండును.

907 చిలుకగర్భమందు శ్రీశుకుఁ డుదయించి, మునివరేణ్యులందు ముఖ్యుఁడయ్యె
పత్తికాయఁ జిత్రపటములుఁ బుట్టవా, విశ్వదాభిరామ వినురవేమ॥

శుకో భూత్వా శుకీగర్భే ముఖ్యోఽభూ ద్వేమ ! మౌనిషు ।
చిత్రవస్త్రాణి జాయంతే న కార్పాసఫలేషు కిమ్ ? ॥

తా॥ ప్రత్తికాయవలనఁ బ్రపంచవిచిత్రవస్త్రములు ప్రయోజనమునట్లు సామాన్యవ్యక్తులవలననే విశేషవ్యక్తులును బుట్టుదురు. చిలుకకడుపున శ్రీశుకుఁడు జన్మించి మునిశ్రేష్ఠులయందు ముఖ్యుఁడాయెను.

903 నీచగుణములెల్ల నిర్మూలమైపోవు, గొదువలేదు సుజనగోష్ఠివలన
గంద మలఁదఁ బేనికింపడఁగినయట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

సాధుగోష్ఠ్యా వినశ్యంతి నిశ్చేష్టా నీచగుణా అపి ।
న లోపో గంధలేపే దుర్గంధో ప్రాయతే క్వచిత్ ॥

తా॥ గంద మలఁదికొనిన పిదపముకం దగ్గవునట్లు సుజనగోష్ఠివలన నీచగుణములన్నియు నిర్మూల మగును.

909 టక్కరులనుగూడి యెక్కసక్కెములాడ, నిక్కమైనఘనుని నీతిచెడును
ఉల్లితోటఁబెరుగు మల్లిమొక్కలకరణి, విశ్వదాభిరామ వినురవేమ॥

కపటైర్యది పాపైర్ఘనోఽపి విగుణో భవేత్ ।
పలాండుకవనే వేమ ! మల్లికేవ ప్రవర్తితా ॥

తా॥ ఉల్లితోటలోఁ బెరుగు మల్లెమొక్కలవలె నీచులతో నెక్కసక్కెములాడు ఘనునకు గౌరవము చెడును.

910 కేగుపుచ్చను భువి కేయెల్లఁదొక్కిన, మురగ కంతకంత పెరుగుచుండు
నొరులు చీయుటన్న నోఁగ సిగ్గడుగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

బహుబీజా యథైధాంసి నిశి పాదహతా ప్యహో !।
తథా వేమ ! పరైర్దుష్టా విద్యాస్మిన్ గర్వితస్త్రపామ్ ? ॥

తా॥ రేగుపుచ్చను (బహుబీజమును) రాత్రియంతయుఁ ద్రొక్కినను నాశనముకాక పెరుగుచునే యుండునట్లు నీచుఁ డెన్ని తిట్లుతిన్నను సిగ్గుపడక నీచకార్యములే తఅచు చేయుచుండును.

911 ఓర్పులేనిభార్య యున్నఫలంబేమి?, బుద్ధిలేనిబిడ్డ పుట్టనేమి?
సద్గుణంబులేని చదువుపదియేలను?, విశ్వదాభిరామ వినురవేమ॥

ఉమావిహీనయా వేమ! భార్యయా కిం ఫలం భవేత్ ? ।
కిం జాతేన కుపుత్రేణ విద్యయా కిమవద్యయా ? ॥

తా॥ ఓర్పులేనిభార్య యుండిన, బుద్ధిలేనిబిడ్డ పుట్టిన, సద్గుణములేని చదువుఁ జదివిన నేమిలాభము?

912 ఖలులు తిట్టిరనుచుఁ గలవరపడనేల?, వారితిట్లనేమి వాసిచెడును?
సజ్జనుండు దిట్ట శాపంబదౌనయా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఖలా శ్శపంతీతి వృథా వేమ! ఖేదేన కిం ఫలమ్ ? ।
తచ్ఛాపై ర్నప్రథాఽపైతి శాప శ్శపతి సజ్జనే ॥

తా॥ దుష్టులు తిట్టినదానఁ జెఱుపులేదు. కాన కలవరపాటు పడనక్కర లేదు. సజ్జనులుతిట్టిన నది శాపమగును.

913 దానధర్మములను దగరేపురేపని, కాలవ్యయముఁజేయుఁ గష్టజనుఁడు
తానునేమియగునొ తనబ్రితుకేమొనొ, విశ్వదాభిరామ వినురవేమ॥

దానాదిషు నయేత్కాలం శ్వశ్వ ఇత్యేవ కష్టధీః ।
కిం స్యా ద్వేహ స్వయం వేమ! కిం స్యాద్వా స్వీయజీవనమ్॥

తా॥ దానధర్మములను రేపు రేపు అని యజ్ఞాని కాలవ్యయముఁ జేయును. తా నేమగునో! బ్రితు కెట్టిదగునో! రేపటిసంగతి యేమో!

914 ఎల్లలోకములను నేవస్తువున్నదో, తల్లిపిల్లసందుఁ దగులునదియె
నిస్తరంగవార్ధి నియతిని జూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వలోకేస్తి యద్వస్తు మాతాశిశుగతం హి తత్ ।
నిస్తరంగాబ్ధిసమయా నియత్యా వేమ! పశ్య తత్ ॥

కా॥ తల్లి పిల్ల మధ్య యేపేర్మికలదో యాపరమాత్మసంబంధమే యెల్లలోకముల నిండియున్నది. గంభీరజలధివోలె నిశ్చలమనస్సునఁజూడు.

915 వలయునన్నరాదు వద్దన్నఁబోదది, తొలిసలిపినకర్మ ఫలమటుంచు
నుల్లమందు భగవదుండుటే ధర్మంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

యదీచ్ఛతి న పేమైతి నాపైతి యది నేచ్ఛతి।
ప్రాక్కర్మఫలమిత్థేవ నశోచేద్ధి తతో వ్యాధి॥

తా॥ పురాకృతకర్మఫలము కావలెనన్న వచ్చునదియు పోవలెనన్నఁ బోవునదియుఁ గాదు కాన హృదయమందు భగవదుండుటయే ధర్మము.

916 తనకుఁబొద్దుపోని తరుణంబనైనచో, విసుకతీర వదికవిద్యలైన
గతిత వినదె ప్రియునికొఱకుఁ గాకధ్వని?, విశ్వదాభిరామ వినురవేమ॥

విద్యార్థికాపిప్రోషితవార్తా యది కాలో నగచ్ఛతి।
కాకధ్వనిం వల్లభాయ (ప్రేమ! నశ్యతోని కిమ్?॥

తా॥ వినుట కిష్టములేకపోయినను గాలక్షేపమునకైనను మంచి చెడ్డలు వినుట మంచిది. ప్రియునిరాకకు సిరీసుచుప్రియురాలు కర్ణకఠోర మైనదైనను గాలక్షేపముకొఱకుఁ గాకిరుతమును వినుటలేదా?

917 అగ్నిశిఖలయందు సమరంగ మువ్వురా, సుభనమోద ధ్యాన మమరనునిచి
ఆహుతియుగువెన్క వాయుని నర్పింపుము, విశ్వదాభిరామ వినురవేమ॥

అగ్నిజ్వాలాసు సమతా సుఖే ధ్యానమీవచ।
నిధాయ సమతానాథే హోమకార్యమథ సదాశివమ్॥

తా॥ ఈశ్వరధ్యానమున సుఖకారమును, జ్ఞానాగ్నియందు భస్మముఁ గావించి పిమ్మటఁ బరమేశ్వరుఁ [illegible] సము. (వి) వివర్మ? యత్రీతి కరం మురారేఁ। 2 కంకణగ్రహ పర్యంతి [illegible] కార్యం కిం? కిం విశేయం? మలినమ్ శివార్చా॥ (సం) మిడి,

918 ఆశలనెడితాళ్ళ సఖిలజంతువులును, కట్టఁబడును గావ నిట్టలమున
జ్ఞానమనెడియది బూని కోయుఁగానా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆశాపాశైర్నిబద్ధాయే సర్వా హేమ! జంతవః।
తతో జ్ఞానాసినా తే హి [illegible] వ్యాః బలు సర్వశః॥

తా॥ ఆశలనుతాళ్లచే జీవి బంధింపఁబడుచున్నది. కాన జ్ఞానమను కత్తిచే నాతాళ్లఁగోసి బంధవిముక్తుఁడు పగుము.

919 **జల్లిమాటలనుచు జగమునఁదిరిగెడు, కల్లగురుఁడుకట్టుఁ గర్మచయము**
పల్లు పురుగుచేరి ఫలవింపఁజేయుదా?, విశ్వదాభిరామ వినురవేమ॥

వదన్ ప్రగల్భవాక్యాని వేమాగురు రటన్ భువి ।
బధ్వా కర్మసు బాధేత దంతవిష్టఃకృమి ర్యథా॥

తా॥ పంటిలోఁబురుగుచేరి బాధఁ గల్గించునట్లు కల్లబొల్లిమాటలఁ బలికి లేనిపోని కర్మల సంటఁగట్టి గురువను మోసగాఁడు లోకమునకు బాధఁ గల్గించుచున్నాఁడు.

920 **అదిమి మనమునిల్పి యానందకేళిలో, బ్రహ్మమయుఁడు ముక్తిఁబడయఁగోరు**
జివ్వరుచులచేత జీవుండు చెడునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! బ్రహ్మమయ శ్చేతో నియమ్యానందకేళిషు ।
నిధాయ ముక్తిం లభతే జీవో జివ్వరసై ర్హతః ॥

తా॥ జివ్వాది అల్పసుఖములకు మరిగి జీవుఁడు చెడును. ముక్తిని గోరి మనస్సునిల్పి బ్రహ్మానందమయుఁడు ఆనందకేళిలో నోలలాడును.

921 **అనువుఁగానిచోటఁ బనిగొనిజూడము, నాడి కూడి యోడి యడవిఁజొచ్చు**
ఘనునిజాడఁజూచి కపుము మూర్ఖత, విశ్వదాభిరామ వినురవేమ॥

ద్యూతక్రీడానిర్జితస్య ప్రవిష్టస్య తతో వనమ్ ।
ఘనస్య పద్ధతిం దృష్ట్వా వేమ! వర్జయ మూర్ఖతామ్ ॥

తా॥ దుర్వ్యసనములయందలి మూర్ఖత ద్యూతాదుల నాడి యోడి వనవాసముఁజేసిన ఘనులజాడ తెలిసియైన విడుపుము.

922 **ఇంగితమునందుఁబుట్టి యింగితమెఱుఁగని, జనులనెంచి చూడ స్థావరములు**
జంగమాదులనుట జగతిని బాపంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ఇహోద్భూయ జనా వేమ! యే విజానంతి నేంగితమ్ ।
స్థావరాఇతి తే జ్ఞేయా న వాచ్యా జంగమా ఇతి ॥

తా॥ ఇంగితజ్ఞానశూన్యులు (పరాభిప్రాయమును గుర్తెఱుంగని ఛాందసులు) తిరిగెడి జంగమసృష్టిలోనివారైనను వారిని స్థావరములలో (చలించని మొద్దులలో) జమకట్టుటయే మంచిది.

923 ఉత్తతిత్తి దీని యుపయోగములులేవు, తిత్తికొఱకుఁజెడును దేవులాడి
కత్తిమీఁదసాము కడతేరలేఁడయా, విశ్వదాభిరామ వినురవేమ॥

అనయా నోపయోగాస్స్యుఃవేమేయం రిక్తభస్త్రికా ।
నశ్యే ద్భ్రాంత భ్రమభస్త్రై ర్యదుస్సాధ్యం ఖల్వసివ్రతమ్॥

తా। ఉత్తతిత్తి దేహము దీనిధారణోపయోగము జ్ఞానసాధనమే. మానవుఁడీతిత్తికొఱకే ప్రాకులాడి చెడుచున్నాఁడు; కాని కత్తివాయిపై సామైన నియమనిష్ఠల పాటింపఁజాలకున్నాఁడు.

924 బకనిఁజెఱుతుననుచు నుల్లమందెంతురు, తమకుఁగల్గుచేటుఁ దామెఱుఁగక
తమ్ముఁజెఱుచువాఁడు దైవంబులేఁడొకో!, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆత్మనాశ మజానంత ఈహంతే పరనాశనమ్ ।
స్వేషాం నాశకరం దైవం నాస్తి కిం? వేమ! చింతయ॥

తా। ఎదుటివానిని బాడుఁజేయవలెనని దుష్టుఁడు తనమనమున నాలోచించుచుండును. కాని తన్నుఁ బాడుఁజేయువాఁడు దైవమొకఁడున్నాడనిమాత్రము తలంపఁడు.

925 కఫముమీఁతి మతీయుఁగనులుమూతలుపడి, బుద్ధితప్పి చాలఁబుడమిమఱచు
వేళలందు నిన్ను వెదకుటసాధ్యమా?, విశ్వదాభిరామ వినురవేమ॥

కఫరుద్ధో మీలితాక్షో నష్టబుద్ధి ర్గతస్మృతిః ।
యదీహ వర్తతే వేమ! సాధ్యం కిం త్వద్గవేషణమ్?॥

తా। ప్రభూ! కఫము కంఠమునకుఁదాకఁ గన్నులు మూతలుపడ బుద్ధిలేక స్మృతి తప్పునప్పుడు నిన్నుఁ దలఁప సాధ్యపడఁగలదా? కాన సదా నిన్ను స్మరించుట మంచిది.

926 చెఱుకు తీపిలేమిఁ జెత్తనాఁబడునట్లు, పరగఁగుణములేని పండితుండు
దూఱుఁబడును గాదె? దోష మటుండఁగ, విశ్వదాభిరామ వినురవేమ॥

ఇక్షు ర్మాధుర్యరహితో నిస్సారఇతి కథ్యతే ।
నిర్గుణో నింద్యతే సూరిః వేమ! దోషోఽస్తు దూరతః॥

తా। తీపిలేని చెఱుకును జెత్తయనునట్లు సద్గుణములేని పండితునిఁ బామరుఁడనుటయే మంచిది.

927 శ్రవణపుటములున్న సార్థక్యమేమయా, వినఁగవలయుఁ బెద్దలనెడివిన్ని
వినఁగవినఁగనీకె విశదంబు నాఁజుమ్మ, విశ్వదాభిరామ వినురవేమ॥

కిం శ్రోత్రవత్తా సార్థక్యం? శ్రోతవ్యా విబుధోక్తయః।
శ్రుతేశ్రుతే వేమ! సర్వం తవైవ విశదం భవేత్ ॥

తా॥ పెద్దలవాక్యములు వినుచుండినచే చెపులున్న యుపయోగము. వినుచున్నకొలఁది యందలి విషయము నీకే బోధపడఁగలదు.

928 రాతిబొమ్మలేల రంజైనవళువలు, గుళ్ళుగోపురములుఁ గుంభములును,
కూడుగుడ్డ తాను గోరునా దేవుండు? విశ్వదాభిరామ వినురవేమ॥

కిం శిలాయా దుకూలై శ్చ గోపురై రాలయైస్తథా।
అపి కుంభై ర్వేమ! వాంఛేత్ కిమన్నాద్యఖిలం చ సా ॥

తా॥ రాతిబొమ్మకు మంచిమంచిదుస్తులు గుళ్లు గోపురములు కుంభములు దేనికి? కూడు గుడ్డ దేవుఁడు గోరునా?

929 తఱువఁదఱువఁబుట్టుఁ దరువునం దనలంబు, తఱువఁదఱువఁబుట్టు దధి ఘృతంబు
తఱువఁదఱువఁబుట్టుఁ దనువునఁదత్త్వంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

మథితేమథితే వేమ! వృక్షే సంజాయతేఽనలః।
తథా దధ్ని ఘృతంచైవ తత్త్వం శుద్ధం తనావపి ॥

తా॥ తటుచినకొలఁది వ్రేమానున నగ్ని. పెరుగున నెయ్యి, శరీరమునఁ బరమాత్మ తెలియఁబడును.

930 ముక్తిఁగానలేని మూర్ఖ జనులకెల్ల, బట్టబయలుఁజేసి పరమపదము
దారిఁజూపు బుధుఁడు దైవంబుకాఁడొకో, విశ్వదాభిరామ వినురవేమ॥

అపశ్యతాం వేమ! ముక్తిం మూర్ఖాణాం పరమంపదమ్।
సున్యక్తం యో దర్శయతే స బుధః కిం న దైవతమ్?॥

తా॥ ముక్తినిఁ దెలిసికొనలేని మూర్ఖులకుఁ బరమపదమార్గవ ఁజూపు ఁబుధుఁడు దైవము కాదా?

931 కలియుగంబునందు ఘనతకు సైన్యంబు, ఘనత వైశ్యమునకుఁ గల్గుచుండు
శ్రేష్ఠభక్తులుడిగి జనులుండ్రుకావున, విశ్వదాభిరామ వినురవేమ॥

జనా శ్శ్రద్ధాభక్తిహీనా యతో వేమ ! భవంత్యతః।
ఘనతాయాః కలౌ నైచ్యం నైచ్యస్య ఘనతా భవేత్ ॥

తా॥ కలియుగమున జనులకు శ్రద్ధాభక్తులు లేకుండుటవలన ఘనతకు నైచ్యము నైచ్యమునకు ఘనత విపరీతపద్ధతిని గల్గుచుండును.

932 పరులఁదిట్టినంత పాపకర్మంబబ్బు, విడువ దెన్నటికిని శ్వేమందు
పరుఁడు పరుఁడుఁగాఁడు పరమాత్మయేనయా, విశ్వదాభిరామ వినురవేమ।।

పాపకర్మ సమాప్నోతి వేమేహ పరదూషణాత్ ।
పరః పరో న భవతి పరమాత్మా హి కేవలమ్ ॥

తా॥ పరుఁడు పరమాత్మయే. పరుని (ఇతరుని) దిట్టినఁ బాపము సంభవించి విడువకుండును. (వి) తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపా మ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు।। గీత।।

933 అతిహితమగునట్లు లాడినమాటకు, సంతసింతు రెల్ల సత్పురుషులు
అధికభాషణంబు లాయాసదంబులు, విశ్వదాభిరామ వినురవేమ।।

యథోచితేన వాక్యేన మోదంతే సర్వసజ్జనాః ।
వేమాధికాని వాక్యాని వృథాయాసఫలాని హి ॥

తా॥ మిక్కిలిహితవగునట్లు లాడిన మితమైన మాటలకు సజ్జను లానందింతురు. అధికసంభాషణ మాయాసముఁ గల్గించునదిమాత్ర మగును. (వి) పథ్యం మనోహారి చ దుర్లభం వచః।।

934 కూర యుడుకువెనుక కూడునాకఁపేర, నెఱుకగల్గి మనుపె యేరవలయు
స్థలముఁదప్పువెనుక ధర్మంబుపుట్టునా?, విశ్వదాభిరామ వినురవేమ।।

ఘాసస్య శాకపాకాంతే న పృథక్కరణం మతమ్ ।
ప్రాగ్వేమైవ పృథక్కుర్యాత్ కతో ధర్మః స్థలే గతే ? ॥

తా॥ ఆకుకూరలలోని గడ్డి పురుగులు మొదలగువానిని గూర యుడుకుటకుముందే యేరవలయును. అట్లే తరుణము తప్పకుండ ధర్మమును జేయవలయును.

935 గుణముతీరులేక కులమెల్లఁజెడిపోవు, స్త్రీలనడతవలన సిగ్గుఁబోవు
చవిటినేలవలన జలమెల్లఁజెడిపోవు, విశ్వదాభిరామ వినురవేమ॥

గుణాభావే కులం నష్టం స్త్రీదుర్గత్యా త్రపా గతా ।
ఊషరక్షేత్రగం వేము! జలం భ్రష్టత్వ మాప్నుయాత్ ॥

తా॥ చవిటినేల జలము, స్త్రీలనడతవలన సిగ్గు, గుణముతీరులేక కులముఁజెడును.

936 జిక్కిసెక్కివీధిఁ జిక్కఁగావెలువడఁ, గుక్కలెన్నో వెంటఁ గూయఁదొడఁగు
ఘనుని ధైర్యలేని కాపురుషులయటు, విశ్వదాభిరామ వినురవేమ॥

అశ్వ మారుహ్య రథాన్తరయాం గచ్ఛంతం వేమ! పూరుషమ్ ।
భషంతి పృష్ఠతో శ్వాన [illegible] విశ్వ దభిరామ ॥

తా॥ గుర్రముసెక్కి [illegible] వానిని వెంటఁబడి కుక్కలు మొఱుగునట్లు గొప్పవానిఘనతఁ కోపప్పలేని [illegible] చేయుచుండురు.

937 ఫక్కిఁడెలిసిపలుక నొక్కవాక్యసుదాలు, పెక్కులేల వట్టి పేరులరయ
దిక్కుగల్గుమొగ్గిమ్మనొక్కటి [illegible] వేలదా, విశ్వదాభిరామ వినురవేమ॥

విజ్ఞాయ ఫల్కం ప్రోక్తేన వాక్యేన నైకేన చాప్యలమ్ ।
బహుప్రలాపైఃకిం వేమ!? ఏకాలం గతియుజ్ఞతిఃఁ ॥

తా॥ పెక్కుపేలుడుమాటలకన్న సరియగుపద్ధతితోఁగూడినయొక్కమాటయే మేలు. అల్లే భక్తికల నమస్కారమొక్కటే యైనను మంచిదే.

938 అల్పుఁడైననేమి యధికుఁడైనను నేమి, చెప్పవలయుఁనీతిఁ జెప్పినాఁడ
హరుని యెఱుకలేక యాతఁ డల్లాడునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

భవే దల్పో వాధికోవా వక్తవ్యం కథితం మయా ।
వినాజ్ఞాం వేమ! దేవస్య పత్రం చలతి కిం భువి? ॥

తా॥ ఆభగవంతుని యాజ్ఞ లేనిది యొక్కయాకైనఁగదలదు. అల్పుఁడవగుదువుగాక. అధికుఁడవగుదువుగాక చెప్పవలసినమాటఁ జెప్పివేసితి (వి) ఉపస్థితే ప్రాణహరే కృతాంతే కిమాగుకార్యం సుధియా ప్రయత్నాత్? వాక్కాయచిత్తైఃసుఖదం యమఘ్నం మురారిపాదాంబుజచింతనం చ॥

939 కంకుభట్టనంగఁ గాషాయములఁగట్టి, కొలిచె ధర్మరాజు కోరి విరటుఁ
గాలకర్మగతులఁ గనిపెట్టలేరయా, విశ్వదాభిరామ వినురవేమ॥

సిద్ధవే వేమ! కాషాయైః కంకుభట్టాఖ్యయా పురా।
విరాటం ధర్మజోఽసేవీ గతయః కాలకర్మయోః॥

తా॥ ధర్మరాజంతటివాఁడు కాషాయవస్త్రములధరించి కంకుభట్టు అను పేర సామాన్యరాజగువిరటుని సేవఁజేసెను. ఏకాలమున కేకర్మ దాపురించుఁగలదో యెవరు కనిపెట్టఁగలరు?

940 కట్టెయందునిప్పుఁ గాననిచందమో, తనువునందు నాత్మ తగిలియుండు
మిఱుగుఁడెలిసి పిదప మార్కొనవలెనయా, విశ్వదాభిరామ వినురవేమ॥

నేంధనే దృశ్యతే వహ్నిర్న్యథాత్మాపి తనౌ తథా।
మర్మజ్ఞాత్వా వేమ! పశ్చాత్ కుర్యాత్తదవలంబనమ్॥

తా॥ కట్టెయందు నిప్పు కనఁబడకుండ నున్నట్లు శరీరమున బ్రహ్మపదార్థము (ఆత్మ) దగిలియున్నది. దాని మర్మ మెఱిఁగియందైక్యమగుటకుఁ బ్రయత్నించవలసు.

941 ధరణిగ్రహములు రాశిఁ జరియింపమండియు, సంచిచెడుగుఁ గానుపించుమండఁ
బురుషయత్నమునుచుఁ బొంగుదురేలయా?, విశ్వదాభిరామ వినురవేమ॥

భూమౌ గ్రహాఃసర్వేషు సర్వేషు వేమ! రాశిచక్రేషు।
సదసత్ఫలాని దృశ్యంతే మన్యంతే కిం స్వపౌరుషమ్?॥

తా॥ పుట్టినప్పుడే నవగ్రహములు ద్వాదశరాశుల సంచరించుపద్ధతి ననుసరించి జాతకచక్రము తయారగుచుండ నజ్ఞానులు తమపురుష ప్రయత్నమని యేల పొంగుదురో తెలియకున్నది.

942 ధర్మబుద్ధిచేత దైవంబుఁదెలిసినఁ, గాలుఁడేమిచేయఁగలఁడు ప్రజల
ధర్మమంటి వెంట దైవంబుగానుండు, విశ్వదాభిరామ వినురవేమ॥

దైవే జ్ఞాతే ధర్మబుద్ధ్యా కింకుర్యా దంతకః ప్రజాః।
ధర్మః పృష్ఠగతో వేమ! సదా దైవాయతే ఖలు॥

తా॥ ధర్మబుద్ధిచే దైవమును దెలిసికొనిన మనల యముఁ డేమియుఁ జేయఁజాలఁడు. ధర్మమే వెంటనుండి దైవముగ గాపాడుచుండును. (వి) పరోపకారార్థ మిదం శరీరమ్.

943 వెండికొండ పసిడికొండయందనకుండ, దేవుఁడేలపోయి తిరిపెమెత్తె
దైవబలము కాని తనబల్మికాదయా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! రాజతసైమాద్రీ యస్యా స్త్యస్య విభుః కథమ్?।
భిక్షార్థ మచర త్పర్వం బలం దైవస్య నాత్మనః॥

తా॥ దైవబలమేకాని మనబలము పనిచేయదు. వెండికొండ(నివాసము) బంగారపుకొండ (ధనుస్సు) తనకున్న విస్తారు విచ్చమెత్తుకొనలేదా? (వి) ధిక్ ధిక్ వృథా పౌరుషమ్.

944 హంస మానసోద మంటకుతిరిగిన, యట్లు కర్మచయము నంటకుండ
యోగి తిరుగు సకలభోగంబుతోడను, విశ్వదాభిరామ వినురవేమ॥

మానసాం బ్వస్పృశన్ హంసో యథా వేమ! సదా చరేత్।
అసక్తః కర్మసు చరేత్ తథా భోగాన్వితో యతిః॥

తా॥ హంస మానస సరస్సున నీరంటకుండ సంచరించినట్లు సకల భోగములు కల్గియు యోగి భోగలంపటుఁడుకాక సంచరించును. (వి) యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి, శుభాశుభపరిత్యాగీ భక్తిమా న్య స్స మే ప్రియః। గీత।

945 తనువనఁదగునింటఁ దగశత్రుమిత్రుల, దెలియఁదేనివాని తెలివదేల?
తెలిసి చక్కఁబరుపఁ దివ్యామృతంబదే, విశ్వదాభిరామ వినురవేమ॥

దేహరూపే వేమ! గేహే శత్రుమిత్రాణి తత్స్థితః।
అజానతః కిం జ్ఞానేన? తద్ధి సమ్యక్కృతేఽమృతమ్॥

తా॥ ఈశరీరమనునింటిలోఁగల కామక్రోధాదిశత్రువుల, శమదమాది మిత్రుల పద్ధతిఁ దెలియనితెలివి యెందులకు? తెలిసి యాంతరంగికములగు గందరగోళములఁ జక్కఁజేసినఁగాని దివ్యానందామృతము లభింపదు.

946 ఆవుచన్నుదీతికి యాపాలఁగాచిన, జేరిపెరుగు వల్ల చేర్లుఁగలుఁగు
దవిలి లోనఁగల్గు నవనీత మట్లురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! ధేనుస్తనా ద్దుగ్ధే తప్తే పయసి తత్క్షణాత్।
దధితక్రాహ్వాయం చాంతః నవనీతం తథా పరమ్॥

తా॥ ఆవుపాలఁబితికి కాచి తోడుఁబెట్టినఁ బేరుకొని గట్టిదగు పెరుగగును. పెరుగుఁదఱచినఁ జల్లయు, వెన్నయు, లభించును. అట్లే యాంత రంగిక పరిశోధనవలనఁగాని యాత్మజ్ఞాన నవనీతము లభింపదు.

947 ప్రణవమెఱుఁగనతఁడు భక్తుండుకానేరఁడు, జ్యోతిఁజూడనతఁడు యోగికాఁడు నిత్యమెఱుఁగనతఁడు నిర్వాణికాఁడుఁగా, విశ్వదాభిరామ వినురవేమ॥

నాజ్ఞాతసర్పిణోఽ భక్తో నాజ్యోతిర్దర్శనో మునిః।
న వేత్తి నిత్యం యో వేదు! నిర్వాణీ న భవేద్ధి సః॥

తా॥ ప్రణవనాదమెఱుఁగనివాఁడు భక్తుఁడును జ్యోతినిఁగాంచని వాఁడు యోగియు శాశ్వతపదార్థమును దెలియనివాఁడు మోక్షకామియుఁ గానేరఁడు.(వి) తైలధారావదచ్ఛిన్నం దీర్ఘఘంటానినాదవత్,అవాచ్యం ప్రణవస్యార్థం, యస్తం వేద సవేదవిత్,అనాహతస్య శబ్దస్య తస్య నాదస్య యో ధ్వనిః,ధ్వనే రంతర్గతం జ్యోతిః జ్యోతి రంతర్గతం మనః॥ ఉ। గీత।

948 గురువుశిష్యుఁడనఁగఁ గొనలెట్టు మొదలెట్టు, గురువుశిష్యుఁడనెడి గుఱుతులెల్లు గురునకుండఁదగిన పరువులేకుండిన, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆద్యంతౌ తత్త్వతో వేమ! కౌ స్యాతాం గురుశిష్యయోఃా।
యదినస్యాద్గురోశ్శక్తిః కో భేదో గురుశిష్యయోఃా? ॥

తా॥ గురున కుండఁదగిన పరువులేకుండిన గురుశిష్యులకుఁగల భేదమేమి?

949 తాఁడుమెడనువేసి తనకు శూద్రత్వంబు, పోయెననెడిదెల్ల బుద్ధిలేమి మదినిలుపఁ తాఁడు నుతికెక్కెఁదెచ్చునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

సూత్రం ధృత్వా గళే వేమ! శూద్రతా నిర్గతాత్మనఃా।
ఇతిభావ స్తు మూఢత్వం తేజస్వీ స్యా జ్జితేంద్రియఃా॥

తా॥ త్రాడును మెడలోవేసికొని నాకజ్ఞానము నశించినదని పలుకుట సరియైన బుద్ధిలేకపోవుటయే. మనస్సును నిల్పలేక జ్ఞానవిహీనత నున్నఁ ద్రాడు బ్రహ్మవర్చస్సు నీయఁగలదా?

950 బాల్యచనులు పూలబంతులఁబోల్తురు, పాలుమాలినట్టి భ్రాంతులవని మాంసఖండ మందు మురిసేమియున్నది?, విశ్వదాభిరామ వినురవేమ॥

వఞ్చోఽా వేమ! కన్యాయాఃపుప్పగుచ్ఛసమావితి।
వర్ణయం త్యలసా భ్రాంతాఃకిం స్యాత్తన్మాంసఖండయోఃII

తా॥ మాంసపుముద్దలగు కన్యలస్తనములఁ బనికిమాలిన భ్రాంతికల కాముకులు పూలబంతులనియు మఱవేవోయనియు వర్ణింతురు. (వి) ఏతన్మాంసవసాదివికారం మనసి విచింతయ వారంవారమ్॥ భజగోవిందం॥

951 బాల్యమందు నీవు బహువిధంబులఁబట్టి, చప్పరించినట్టి స్తనములపను
మోహమింతయేల? మూఢాత్మ! తెలియుఁరా, విశ్వదాభిరామ వినురవేమ॥

బాల్యే త్వం బహుధా వేమ! యాఃస్తనావపిబ స్స్వయమ్।
తద్గతేన విమోహేన కిం? మూఢాత్మన్! విచింతయII

తా॥ మూఢజీవా! బాల్యమందు నీవు చప్పరించిన స్తనములకొఱకై మోహ మేలరా? ఆలోచించు. (వి) కో దుర్జయఃసర్వజనైఃకిం? మనోజఃI

952 విటునిఁజేరఁగోరి వీధినిమదినుంచు, పడఁతిరీతిఁబరముఁబ్రీతికనగను
గుణములన్నిమఱచి గుర్తించి చూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రాప్తుకామా విటం వీధ్యాం దత్తచిత్తేవ కామినీ।
అగుణస్సన్ పరం గంతుం వేమ! విద్వాన్ యతేతవైII

తా॥ విటునిఁ గూడుటకు వానిరాకకై వీధినిమదినుంచు విటకత్తెవలె నన్నిగుణములు మఱచి పరమాత్మధ్యానముననే మునిఁగియుండ వలెను. (వి) జ్ఞానాద్ధ్యానం విశిష్యతే। గీత।

953 జిహ్వారుచులఁగోరు జీవించునంతకు, సతియుఁబతియుఁగోరు సుతధనంబు
వ్యవహరుఁడుఁజూడ నందఱుఁగోరును, విశ్వదాభిరామ వినురవేమ॥

యావజ్జీవం రసం జిహ్వా వాంఛే ద్వేమేవా దంపతీ।
వాంఛేతాం పుత్రకధనం వాంఛే త్సర్వాన్ హుతాశనఃII

తా॥ జీవించియున్నంతవఱకు స్త్రీపురుషులు జిహ్వకై రుచులనే కోరుచున్న, సంతానమునకై సంసారమునే కోరుచున్నఁ, దుదకగ్ని హోత్రుఁడు తనలోఁ గలుపుకొనుటకే కోరును.

954 దోఁపునిచ్చువాఁడు తులలేనిసిరిదాత, దోఁచుకొన్నవాఁడు దోగ్రహియగును
పాగ్రపుఁజూపువాఁడె పరమపూజ్యుండగు, విశ్వదాభిరామ వినురవేమ॥

సర్వదో నిస్తులో దాతా దోగ్ధాహీ సర్వాపహారకః ।
గమ్యం గమయతే వేమ ! య స్సపూజ్యో మహాన్ గురుః ॥

తా॥ దోచుకొన్నవాడు ద్రోహి. దోపునిచ్చువాడు నెఱదాత. అట్లే తన కాధారుఁడగు పరమాత్మను బూపువాఁడే పరమపూజ్యుఁడు.

955 భవము పూర్వకర్మఫలము ననుభవింపఁ, గలిగెననుచు మదిని గట్టిపరచి
కష్టసుఖములేని కలిగినఁ దలఁగకు, విశ్వదాభిరామ వినురవేమ॥

పురాకృతం కర్మఫలం భోక్తు మేష భవోఽభవత్ ।
ఇత్యాకల్ప్య మనో వేమ ! సమదుఃఖసుఖో భవ ॥

తా॥ పురాకృతకర్మఫలితమనునే యీపుట్టుక, కష్టసుఖములుఁ గల్గుచున్నవని తలంచి మదిని గట్టిచేసి ద్వంద్వసహిష్ణుత గలిగియుండుము. (వి) పుణ్యైర్వినా న హి భవంతి సమీహితార్థాః॥

956 సంపదగలమనకుఁజూడ పరిచేదియును లేదు, అట్టిబలధనీక మనువుఁగాదు
అనువుఁగాని నీక మదియేమిచేయును, విశ్వదాభిరామ వినురవేమ॥

సాగరేణ సమం కించిత్ విద్యతే వేమ ! నాపరమ్ ॥
సోపయోగాయ తన్నీరం తార్యశ్నేన కిం ఫలమ్? ।

తా॥ సముద్రముగొప్పది చాలనీరుకలది. కాని యానీరు పనికివచ్చునది కాదు. పనికిమాలినవస్తు వెంతపెద్దదైనను దానిచే బ్రయోజనమేమి?

957 సాధనంబులేక సమకూరదేదియు, బోధలేనివిద్య పొంగెపుడు
పాదుగొల్పిమదిని భావించి చూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

సాధనేన వినా వేమ ! న కించిదపి సిద్ధ్యతి ।
విద్యానాస్తి వినా బోధం విమృశ్య హృది చింతయ ॥

తా॥ సాధనములేక పని జరుగదు. బోధలేక విద్యరాదు. కాన నిశ్చల మనమున సద్గురుబోధతోఁ దత్త్వముగ్రహించి తరించుము.

958 సాధుజనులఁబటి సంతాపమొందింప, కులవినాశమొందుఁ గూరిమనుఁడు
సాధుజనులపూజ సాయుజ్యమిచ్చును, విశ్వదాభిరామ వినురవేమ॥

సజ్జనాన్ యది బాధేత కులం నశ్యే ద్దురాత్మనః ।
పూజా సాధుజనానాం స్యాత్ వేమ! సాయుజ్యదాయినీ ॥

తా॥ సాధులబాధించిసక్రూరునకు సమూలనాశనమును, బూజించిన పుణ్యాత్మునకు, సాయుజ్యమును గల్గును.

959 సురలు మానులెపుడు సరవి వర్తింతురు, ధర్మమార్గమొకటి తారకముగ
అట్లు కానివార లసురులై చెడిరయా, విశ్వాభిరామ వినురవేమ॥

తారకో ధర్మమార్గస్స్యా దితి దేవా మహర్షయః।
వర్తంతే వేమ! నశ్యంతి తద్భిన్నా అసురాదయః॥

తా॥ ధర్మమే తారకమార్గముగఁ దరించినవారు సురలు. అట్లు కానివా రసురులు.

960 తల్లిదండ్రి లాత్మతనయు లన్నలు తమ్ము, లెలమి బంధుభృత్యు లెల్లజనులు
కలిగివర్ధిలంగ ఘనతతోనుండుము, విశ్వాభిరామ వినురవేమ॥

పితరా వాత్మజసంయాః భ్రాతరో భృత్యబాంధవాః।
యథా వేమ! ప్రవర్ధంతే తథాభ్యుదయవాన్ భవ॥

తా॥ బాబూ! తల్లి తండ్రి పుత్రులు అన్నలు తమ్ములు బంధువులు సేవకులు సమస్తజీవులు సుఖులై యుండులాగున సగౌరవముగ మెలంగుము. (వి) సర్వేజనాస్సుఖినోభవంతు॥

961 మఱుతునేమొయనుచు మది సుజనుండెప్డు, నెవరొనర్చుమే లదెంతవైన
మాఱుమేలుఁజూచి మర్యాదఁ గాంచును, విశ్వాభిరామ వినురవేమ॥

విస్మరామీతి వా వేమ! భావయన్ సుజనో హృది।
ఉచితాం ప్రత్యుపకృతిం కుర్వన్ ప్రాప్నోతి గౌరవమ్॥

తా॥ మంచివాఁ డెప్పుడును మఱతునేమోయని తన కితరు లొనర్చు మేలెంతటిదైనను మాఱుమేలు త్వరలోనే చేసి మర్యాదఁ గాంచును.

962 చేయఁదగినవేళఁ జేయఁడికార్యంబు, వేగపడియొనర్ప విషమదౌను
బుడమకాయ చేదు పుదిసినఁదీపయా, విశ్వాభిరామ వినురవేమ॥

వేమా ర్హసమయే కార్యం సహసా యది కుర్వతే।
విషమం స్యాద్ధి గోతుంబ శలాటుగహణం యథా॥

తా॥ బుడమకాయ పచ్చిది చేదు. పండుతీపి. అట్లే తరుణమురాకముందే యొందరపడిచేసినకార్యము విఫలము,

968 అరయ నాస్తియనక యడ్డుమాటాడక, తిట్టువడక మదిని గొట్టుకొనక
తనదికాదనుకొని తాఁబెట్టునది పెట్టు, విశ్వదాభిరామ వినురవేమ॥

నాస్తి త్యకథయన్ వేమ ! నిషేధమపి చాబ్రువన్ ।
అశోచన్ హృది నాత్మీయమితి దానం వదాన్యతా ॥

తా॥ "ఇదినాదికాదు. అర్థిది" అని సంతోషమున సంతృప్తితోఁ బెట్టు నదిపెట్టుకాని యడ్డుమాటలఁజెప్పి లేదనియు కసరి మనస్సును జీకాకుఁ బరచుకొని తప్పనిసరియై పెట్టునది పెట్టుకాదు.

969 కామచింతఁజిక్కి కనుగానఁజేరవు, నియమనిష్ఠవిడిచి నీతిమీరి
తామసంబు నడఁచి తన్మయమొందురా, విశ్వదాభిరామ వినురవేమ॥

కామచింతానతో వేమ ! మదాంధ స్త్వం న పశ్యసి ।
నిష్ఠాం చ నియతిం త్యక్త్వా తమస్థత్వా పరం వ్రజ ॥

తా॥ కామచింతఁబట్టి కండ్లుమూసికొని నియమనిష్ఠలవిడిచి నీతిని మఱచి తామసమున నడిచిన గమ్యస్థానము గొంఁడఁజాలదు. కానమంచి మార్గమున సంచరించి తన్మయ మందుము.

965 ఫలములేనికార్యములు సేయ నొల్లరు, కలజనంబులెల్ల నిల జనంబు
ఫలమమంచిదైనఁ బరమందు ముదమొందు. విశ్వదాభిరామ వినురవేమ॥

ఫలాభిరహితం కార్యం కర్తుం నేచ్ఛంతి మానవాః ।
యది సాధు ఫలం వేమ ! పరే ముద మవాప్నుయాత్ ।

తా॥ ఫలితములేనిది మంచిపనియైనను జనులు సేయనొల్లరు. సత్కార్యమునకు సత్ఫలితమే యుండును. ఇట్టి విశ్వాసముతోఁ బరమాత్మను బొంది సంతసింపుము.

966 ఇతరచింతలన్ని వెతలని మదిసెంచి, జతుఁమంటురీతి జగమునమఱచి
సతత మాత్మయందె సంయ్యటలాడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

అన్యచింతా వ్యథా జ్ఞాత్వా జతుకస్పర్శవత్ జగత్ ।
విస్మృత్య వేమ ! సమ్యక్తం మాత్మారామ స్సదా భవ

తా॥ మెత్తనిలక్కకే యితరములంటుకొనునట్లు మెతకనునమున యితరచింతలునుగల్గుఁ అట్టియితరాలోచనలన్నియు బాధనుగల్గించునఁ

కాన మనస్సును దృఢపరచి లోకవిషయముల నంటనీక జగత్తునే మఱచి యెల్లప్పు డాత్మానందముననే ప్రవర్తింపుము. (వి) యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా, యత్రచైవాత్మ నాత్మానం పశ్య న్నాత్మని తుష్యతి।। గీత।।

967 గురువుఁగలుగ నాత్మగురుఁ తెఱింగెదనని, కాలమెల్ల రిత్తగడుపుచుండ్రు
గురువుదొరకునపుడు కూలును దేహంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

గురౌ ప్రాప్తే తాత్మవిద్యాం జానామీతి వృథా జడః।
కాలం నయతి వేమైతదంతరే ప్రపతే త్తనుః॥

తా॥ సద్గురువు దొరకునప్పుడే యాత్మవిచారణకుఁ గృషిచేయుదునని కాలము వృథా చేయరు. చులోపల చేసి ముంతలన నేమి సేయంగలవు? అంతస్సాడియే గురు పగుఁ.

968 కాశి మధుర కంచి గయ ప్రయాగంబులేమొ, వాసతోన పని నాత్మఁజూచి
వాసనలనెఱుఁగమి వట్టి వెట్టిచికిరి, విశ్వదాభిరామ వినురవేమ॥

కాశీ గయా ప్రయాగాం స్తే కాంచీం చ మధురాం తథా।
సేతుం చిద్వ్యాపి వేదేహ దృష్టిలాభ్ర హ్యాసంస్కృతిః॥

తా॥ నీలోపమును గుర్తించి నిరీక్షించుకొనక కాశి మధుర కంచి గయ ప్రయాగ సేతువులు సేవించితినంటె వట్టి వెట్టిచాకిరి చేయుటవంటిదే యగును. (వి) సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని, ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ గీత॥

969 భోగవాంఛచేతఁ బోలుపేదో యిఱుఁగక, పోరిమాబుద్ధినోరుల మూఁటుపడును
సాహసించువాఁడు సర్వదా చెడునయా, విశ్వదాభిరామ వినురవేమ॥

అసమీక్షినవి ద్ధేమి! భోగవాంఛాపరో నరః।
ద్రోహాత్ పరాన్ సాహసయితుం యతమానో వినశ్యతి॥

తా॥ భోగవాంఛచే యుక్తాయుక్త వివేచనజ్ఞానము శూన్యమై ద్రోహ బుద్ధిచే నితరులదూఁటుటకు సాహసించువాఁడు సర్వదాచెడును.

970 కీవిలేదటంచు డెందంబులోనెంచి, జ్ఞానినెఱుఁగలేని మానవుండు
డాంబికపనకు లొంగి డయ్యును గడపట, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆర్భటీ వేమ! నాస్తతి చాజానన్ జ్ఞానినం నరః।
దాంభికస్య వశో భూత్వా తదంతే ప్రాప్నుయా చ్ఛ్వనమ్॥

తా॥ నిరాడంబరుఁడగు జ్ఞానిని గుర్తించనివాఁ డాడంబరపుగొడ్డు మాయజాలములఁబెక్కి తుద కేడ్వఁగలఁడు.

971 తనవిపత్తుఁదెలియఁ దప్పించుకొనఁజూడ, నెట్టిమనుజుఁడైన నెట్టులైన
నరకబాధవినుచు నరయఁడాధర్మంబు, విశ్వదాభిరామవినురవేమ॥

జ్ఞాతాయాం వేమ! చాపస్తా తాం వారయితు మిచ్ఛతి।
నరకం కథంచిల్ లంఘ్యత్వాద్ న వేత్తి నరకవ్యథామ్॥

తా॥ మనుజుఁ డెట్టి నాపదవచ్చినఁ దానిని దప్పించుకొనుటకుఁ బ్రయత్నించును. కాని నరకబాధ లన్నిసార్లు మిన్నను వానినుండి తప్పించుకొనుధర్మమార్గము మాత్రఁ బోఁడయఁడు.

972 పన్నవనముఁజూచి యిచ్చను గాముకుల్, చిచ్చులోఁబడుదురు క్షితితలమున
నిచ్చగించుఁజేయు నెమ్మిగా మోహంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రసాదం కామురా బడ్డ కాముంగాన్ని నిపతంతి హా।
సంతతం వేమ! సమోహాగ్ని పతంతి బహుధా రతిమ్॥

తా॥ ప్రసాదంబర్గముగాంచి కాములుఁ బోరిపడి మిడుతపలెఁ గామాగ్నిఁ బడిపోవ మగుచుఁజూచాఁడు. మోహమే యట్టి కోరికను బెంపొందించునదియని మాత్రము తలియఁజాలకున్నాఁడు. (వి) యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి, తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి। గీత।

973 ధీర! యీడుదాని నాబ్రహ్మ సృష్టించె, బుసుపొలేటి పెనుభూతమట్లు
దానిపలను బడని వానినిఁగాంతుమే?, విశ్వదాభిరామ వినురవేమ॥

నస్రజాంసకం! స్త్రియం బ్రహ్మా మదోన్మత్తసమాం సృజామ్।
యో వేమ! నాభిమా యయాం న మతో వ్యస్య న మృత్యతే॥

తా॥ పురుషులఁ జిక్కించుకొనఁ జేసినపాపముపలఁ బ్రహ్మ యీడుదానిని సృష్టించెను. దాని వలలోఁబడని పురుషుఁడే కనుపించఁడు. (వి) స్త్రీ యంతర్గం కేన సృష్టం విష మత్యుగ్రమయం ప్రాణిహరోకస్య। భర్తృ

974 వరునిబిందువునను నాతిగర్భముదాల్చు, రాతియుప్పుచేత రసముగట్టు
బుద్ధిదెలివియున్న భువనముల్ దాల్చదా, విశ్వదాభిరామ వినురవేమ॥

స్త్రీ పుంసుక్లాభ్ గర్భిణీ స్యాత్ ఆకీజేన రసం తథా।
యది నేమ! జ్ఞానయుక్తా బుద్ధి ర్ధత్తే న కిం జగత్?॥

తా॥ పురుషవీర్యమున స్త్రీ గర్భమును ధరించును. రాతియుప్పుచే బాద రసము తోడుకొనును. అట్లే బుద్ధి జ్ఞానమును గల్గియున్న లోకములనే ధరించగలదు.

975 చదువుజదువకున్న సౌఖ్యంబులునులేవు, చదువుజదువునేని సరనుడగును
చదువుమర్మమెఱిగి చదువంగజూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమానధీగవిద్యానాం న సౌఖ్యాని భవంతి హి।
అధీతవిద్య స్సరహో విద్వాన్ భవ మర్మవిత్॥

తా॥ చదివిన జ్ఞానియగును. చదువకున్న సుఖము కనబడదు. అట్టి సుఖమును గల్గించు జ్ఞానముగోరి చూడిన చదువునే చదువుము. (వి) పశోః పశుః కో? న కరోతి ధర్మం, ప్రాధీతశాస్త్రోపి న చాత్మబోధం।శం। మణి।

976 తావుదెలిసినవాడు తా నీలువెంబడి, నేవిధమునైన నిరవుజేరు
భావమెఱుగకున్న బరమెఱుంగుట యెట్లు?, విశ్వదాభిరామ వినురవేమ॥

స్థానం త్వాత్మనోఽన్యేన కథం చిత్ప్రాప్నుయాత్ పరమ్?।
వేమ! భావానభిజ్ఞోహి కథం వేత్తి పరం జనః?॥

తా॥ గమ్యస్థానము దెలిసిన వీలువెంబడి యెప్పుడో యొకప్పుడు చేరగలడు. కాని దానిస్థితిదేమి దెలియకున్న నెట్లు చేరగలడు?

977 మత్స్యచిత్తులు తమమర్మంబుదెలియక, చిత్తచలనమంది చెడిరి భువిని
భక్తిలేనివాడు పరమాత్మ నెఱుగునా?, విశ్వదాభిరామ వినురవేమ॥

అజానంతో వేమ! మర్మ మత్స్యచిత్తా నిరంతరమ్।
నశ్యంతి చిత్తచాపల్యా దధక్తో వేత్తి కిం పరమ్?॥

తా॥ మత్స్యులు యథార్థముదెలియజాలక చపలచిత్తులై చెడుచున్నారు. భక్తిలేనివాడు పరమాత్మ నెట్లు తెలిసికొనగల్గును? (వి) అహర్నిశం కిం సరిచింతనీయం? సంసార మధ్యాత్మ విచారమత్రం॥

978 పతులఁగవయుటకును, సుతులఁబడయుటకు, వెతలఁబడుట యెంతో వెఱిఁతనము
నేలనున్న రాయి నెత్తి కెత్తినయట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

స్త్రీసంగాయ సురోత్పత్త్యై వ్యథతే వేమ! మానవః।
ఉన్మాదస్తు మహోన్మత్త ఘట్టో రిరసి భూశిలామ్॥

తా॥ నేలమీఁదరాయిని నెత్తికి నెత్తుకొనునట్లు స్త్రీలను బొందుటకుఁ బిల్లలఁగనుటకు వెతలఁబడుట యెంతగనో వెఱ్ఱితనము. (వి) కాస్థా న కార్యా? సతతం భవాన్యై। శం। ముం।

979 హీనికలుగఁబోదు హీను సుగిసెంచెను, వానికబ్బు పరము వసుధయందుఁ
బూని నిష్ఠమీఱి పాదలక్ష్యుండును, విశ్వదాభిరామ వినురవేమ॥

యది ధ్యాయే ద్ధృది విషం న హోని స్తస్య విద్యతే।
పరం సిద్ధ్యతి వేమేహ ధృతనిష్ఠ స్సుఖీ భవ॥

తా॥ పరమేశ్వరు మదిని ధ్యానించువారి కెన్నటికిని హోని కలుగదు. భవిష్యత్తు (పరము) కూడ బాగుపడఁగలదు. తత్పరపడక నిశ్చల మనస్కుఁడవు కమ్ము.

980 పరులమేలుఁజూచి పలుగాకివలెనెట్లు, వట్టిమాటలాడువాఁడధముఁడు
అట్టివానిబ్రతుకు నదియేలమట్టికా?, విశ్వదాభిరామ వినురవేమ॥

పరాభ్యుదయ ముద్వీక్ష్య సర్వదా వేమ! కాకవత్।
అధమో నిష్ఫరోక్తి స్యాత్ మృత్తుల్యం తస్య జీవనమ్॥

తా॥ ఇతరుల మేలుఁజూచి యసహనమున వ్యర్థాలాపములఁ బలుకు దుష్టుని బ్రతుకు మట్టియగుటకే పనికివచ్చును. (వి) విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని, శునిచైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః॥ గీత।

981 చిన్ననాటినుండి చేసినసత్కర్మంబు, పిన్నపెద్దలకును బెట్టిగివచ్చు
మంట మింట నడుమ మతినిల్పిచూడుము, విశ్వదాభిరామ వినురవేమ॥

బాల్యాత్ప్రభృతి యత్కర్మ కృతం తత్ బాలవృద్ధయోః।
పర్యాతి వృద్ధిం వేమేదం రోదస్యాం పశ్య ధీరధీః॥

తా॥ భూమ్యాకాశముల మధ్యప్రదేశమంతయు గాలించిచూచినఁ జిన్ననాటినుండియుఁ జేసిన మంచిచెడుకర్మల ఫలితమే వయస్సుతోఁ బాటు పెరుగుచు వచ్చుచుండుటఁ గానఁగను.

982 పునుగుపిల్లికేలపుట్టించె వాసనల్ ? దానిమహిమలేమి ధరణిలోన
బ్రహ్మచేతలన్ని పాడైనచేతలు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ! గంధబిడాలస్య చక్రే కిం గంధసౌరభమ్? ।
కిం తన్మహత్త్వం మేదిన్యాం బ్రహ్మచేష్టా నిరర్థికాः ॥

తా॥ పునుగుపిల్లి యేమంతగొప్పదని దానిపృష్ఠమునకు బ్రహ్మ సువాసనఁ గల్పించెను? బ్రహ్మచేతలన్నియు నిట్లే నిష్ప్రయోజనములు విచిత్రములు నైనవి.

983 నేననువచనంబు నీవనఁగావచ్చు, నీవు నేనవఁబడు నిష్ఠఁదెలియ
నేను నీవె నీవె నేనన వచ్చురా, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమాహమితి యద్వాక్యం తద్ధి త్వమితి చోచ్యతే ।
అహం త్వం చేతి నిష్ఠాతः అహం త్వం త్వమహం ద్రువమ్ ॥

తా॥ పరికించిన నేను, నీవు, అను పదము లొకనికే చెల్లును.

984 చిత్రదీపమువలెఁ జింతను దిగఁద్రొక్కి, మిత్రముగను మనసు మెలకువెట్టఁగి
శత్రుగుణములెల్ల సాధించుటయె ముక్తి, విశ్వదాభిరామ వినురవేమ॥

చిత్రదీపసమాం చింతాం వ్యుదస్య విమలం మనः ।
మిత్రం కృత్వా దుర్గుణానాం ముక్తి ర్వేమ! నివారణమ్ ॥

తా॥ చింత, దీపపుబొమ్మవఁటిది. నిశ్చలమనమున దానిని దిగఁద్రొక్కి మనస్సుతో మైత్రిఁ జేసికొని శత్రుగుణముల జయించుటయే ముక్తి.

985 అచలతత్త్వమనఁగ ననుభవగమ్యంబు, చూచిచెప్పరాదు సూక్ష్మమదియె
మదికిఁదోఁచుఁగాని మర్మమెన్నఁగరాదు, విశ్వదాభిరామ వినురవేమ॥

సూక్ష్మం వేమాచలం తత్త్వ మనుభూత్యేక వేదితమ్ ।
వక్తుం దర్శయితుం చాపి న శక్యం ద్యోతతే హృది ॥

తా॥ అచలతత్త్వ మనుభవయోగ్యమైనది. సూక్ష్మమైనది. మనస్సునకు మాత్రము తట్టునది. కానఁ జూపుటకును జెప్పుటకును సాధ్యముకాదు.

986 ప్రాణులందు శివుని భావించనేరక, యోగమందు రేల? భోగులార!
యోగమందుఁగలదె? భోగమందున్నట్లు, విశ్వదాభిరామ వినురవేమ॥

అదృష్ట్వా ప్రాణిషు శివం యోగఇత్యేవ యోగినः ।
కథయత్యో యథా భోగే కిం యోగోఽస్తి తథా శివः ॥

తా॥ అంతటఁ బ్రాణులందున్న పరమేశ్వరుఁ గాంచుచుండిన భోగములున్నను నాటంకములు కావు. యోగమునకు సన్న్యాసులే కానక్కరలేదు. భోగమునకు యోగము సరిపోదు. (వి) సన్న్యాసఃకర్మయోగశ్చ నిఃశ్రేయసకరా వుభౌ, తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే॥

987 నాసికాగ్రమందు నయనముగా గుఱినిల్పి, వాసిగాను జూడ వశ్యమగును
కాశికంచులఁగనఁ గడగంస్థులడనేల, విశ్వదాభిరామ వినురవేమ॥

లక్ష్యం కృత్వా నాసికాగ్రే సమ్యగ్దృష్టే వశం భవేత్ ।
కాశీం కాంచీం చ సంత్రస్టుం వేసు ! కిం నిష్ఫలశ్రమైఃగి॥

తా॥ కాశి, కంచి, చూచుట కవస్థలుపడితి మున ముక్తిరాదు. నాసికాగ్రమున గుఱి నిలిపినఁ గొంతవఱకు వశ్యము కాఁగలదు (వి)సంత్రేష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ,.....యుక్త ఆసీత సుత్పరఃగి॥

988 దొమ్మరాటవాని దోర్బలమెల్లను, బొట్టకూటికొఱకె పట్టినదగు
అదియె యోగికమన నానందమందఁడా ?, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! కుడింభరిత్రాణాయ దోర్బలం వంశనర్తినఃగి ।
తదేవ యోగినో లభ్యం చేద్ధ్రివార్తానందదాయకమ్॥

తా॥ దొమ్మరాటవాఁడు బొట్టకూటికి శరీరసాధకమున కెంత యోశ్రమపడుచున్నాఁడు. అంతశ్రమ యోగిపడిన నానందముఁగాంచునుకదా?

989 జీవి మిగులఁగల్గి చెక్కుమ్మలెత్తించి, యూళ్ళనేల ముక్తి యుత్తమమగు
మంచితోవకొఱకు మహినియత్నింపుము, విశ్వదాభిరామ వినురవేమ॥

ప్రతిష్ఠాప్య ధ్వజాగ్రే వేమ ! విక్రమార్థ్యో మహీతలమ్ ।
శానేతచే న్నాస్తి ముక్తిఃయతస్వ విమలాధ్వనే॥

తా॥ జీవితో బెండాల స్తూపముల నెత్తించి యూళ్లేలుచుటినన్నంత మాత్రమున ముక్తిరాదు. మంచిత్రోవకొఱకు యత్నింపుము.

990 టక్కుమాటలాడి చిక్కులఁబెట్టిన, నిక్కమెఱుఁగఁబడదు నిర్వహింప
చక్కనైన జ్ఞానసారంబుఁదెలియుమీ, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమ ! కూటవచాం స్యుక్త్వా యది భేదం కరిష్యసి ।
తత్త్వం న జ్ఞాయతే సమ్యక్ జ్ఞానసారం వినాఽవ్యయమ్॥

తా॥ మోసపుమాటలఁబలికి చిక్కులఁ గల్పించుకొన్న నిక్క మెఱుఁగఁబడదు. కాన చక్కనైన జ్ఞానసార మెఱుఁగుటకే ప్రయత్నింపుము. (వి) న హి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే, అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః॥ (గీత)

991 చలముఁబట్టి మదిని జనియించుగుణముల, తతిని దుర్గించి వేఱఁ దమకమడిగి
సత్ముగాను బుద్ధిసవరింప నదె ముక్తి, విశ్వదాభిరామ వినుర వేమ॥

హృజ్జాతం గుణసంజాతం చిత్వా యత్నేన నిస్పృహః।
బుద్ధిం విశుద్ధాం కుర్యాచ్చేత్ తేపు! సా ముక్తిరేవ హి॥

తా॥ పట్టుదలతో మనమునఁబుట్టు గుణముల నంతరింపఁజేసి బుద్ధిని సరిచేసికొన్న నదియే ముక్తి. (వి) హిరణ్మయే పరే కోశే విరజం బ్రహ్మ నిష్కళమ్, తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతి స్తద్వ దాత్మవిదో విదుః॥

992 చెవులలోనఁబుట్టు రవమె యాకాశంబు, కన్నులఁగనునదియె కళలజ్వాల
ముక్కులోని గాలి ముక్తిఁదోర్చివయా, విశ్వదాభిరామ వినుర వేమ॥

నాదమేవ శ్రవోజాత మాకాశో వేమ! కథ్యతే।
నేత్రదృష్టా కళాజ్వాలా నాసావాయుశ్చ ముక్తిదః॥

తా॥ చెవి మూసినఁ దెలిచిన వినఁబడు ప్రణవశబ్దము పుట్టుచోటే యాకాశము. కన్ను మూసినఁ దెలిచిన కనఁబడు కళయే తేజస్సు. ముక్కు మూసినఁ దెలిచిన నుండు పోనివాయువే గాలి. అట్టిస్థితియే ముక్తి.

993 ఆదిసోమభౌమ మాదిగా బుధుఁగూడి, గురువు శుక్రుఁడు శని గురుతులెన్నో
ఎన్ని దినములైన నిల నొక్కరూపమే, విశ్వదాభిరామ వినుర వేమ॥

భాను స్సోమ: కుజ స్సౌమ్యో గురు శ్శుక్ర శ్శనిః క్రమాత్।
దినసంజ్ఞాకరా వేమ! దివసం త్వేకరూపకమ్॥

తా॥ ఆది, సోమ, మంగళ, మొదలగు వారముల పేర్లు వేర్లైన్ని యున్నను దినస్వరూప మొకటే. అట్లే పరమాత్మయు నొకఁడే.

994 గుజ్జుమనకుఁదగిన గుఱిపైనకొతున్న, గుజ్జు మిలను నడుమ గూఁ డుఁగర్ర
గుజ్జుము తనయొ ఁజిగురణ మేల నొయిదో, విశ్వదాభిరామ వినుర వేమ॥

దజ్ఞే వేమాశ్వికే పాపే గుణీ నస్తి వర్తతే హాయః ।
స్వకీయదేహస్య గుణం న జానాతి కుతో హాయః? ॥

తా॥ రౌతుకొలఁది గుఱ్ఱము నడచును. కాని తన యొంటిగుణము దెలియఁజాలదు.(సమర్థుఁడగు గురువువలన ముక్తి శీఘ్రముగలభింపఁగలదు

995 భ్రూనిలోన నగ్ని మఱియుండఁగావచ్చు, నగ్నిలోన భ్రూని కలవియుగునె?
మాంసనిలోనియగ్ని మర్యాద సంసారి, విశ్వదాభిరామ వినురవేమ॥

స్థాతుం శక్యస్తరా పగ్నిరగ్నౌ తు న తథా తరుః ।
ధృతవృక్షాగ్నిమర్యాద స్సంసారీ వేమ ! సంచరేత్ ॥

తా॥ భ్రూనిలో నగ్నియుండును. కాని యగ్నిలో భ్రూనుండనేరదు భ్రూనులోని యగ్నివలె దేహములోని సంసారి మర్యాద వహించును.

996 మేఘమడ్డమైన మిహిరునిఁజెఱచును, చిత్తమడ్డమైన స్థిరముఁజెఱచు
మఱపుమడ్డమైన మహిమంబుఁజెఱచురా, విశ్వదాభిరామ వినురవేమ॥

ఆచ్ఛాదయతి వేమార్కం మేఘరోధస్తథా స్థిరమ్ ।
చిత్తావరోధస్సంరోధో మహిమానం చ విస్మృతేః ॥

తా॥ మేఘమడ్డమైన సూర్యకాంతిని, చిత్తమడ్డమైన స్థిరత్వమున అజ్ఞానమడ్డమైన ప్రభావమును, బాడుఁజేయును.

997 బిగియు దృష్టి నెపుడు బింబమందుంచిన, మనసమందు నెలుక మగ్నమగున
లగ్నచిత్తమమర రక్షించుచుండురా, విశ్వదాభిరామ వినురవేమ॥

బింబస్థాచేత్ స్థిరా దృష్టిః మగ్నా స్యా న్మనసే స్మృతిః ।
లగ్నం చిత్తం పరే లక్ష్యే వేమ ! రక్షతి సర్వదా॥

తా॥ పరమాత్మయందే నిశ్చలదృష్టియుంచిన నెలుక మనమున లీనము కాఁగలదు. అ ట్లెలుకతోఁ గూడిన మనస్సే సర్వదా రక్షించును.

998 నేయివిధము లరయ వేఁనపద్యము లల్లవచ్చు వానినరసిచూడ
చూడఁజూడఁగల్గుఁ జొద్యమౌ జ్ఞానంబు, విశ్వదాభిరామ వినురవేమ॥

వేమప్రోక్తాని పద్యాని దదత్యర్థం సహస్రశా ।
దర్శం దర్శం లభేత్తాత్ర వేమ ! జ్ఞానం మహోద్భుతమ్ ॥